Vol. VIII

No. 4

9th September, 1978.
(Saturday)
18 Bhadra, 1900 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT
CONTENTS

PAGES

Oral Answers to Questions. .. 351

Short Notice Questions and Answers .. 375

Written Answers to Questions (Starred). .. 389

Written Answers to Questions (Unstarred) .. 391

Point of Information :

re : Admissibility of Adjournment motion on Law and Order situation in some areas of Hyderabad City .. 399

Matters under Rule 329 :

(1) Hardships to consumers due to "work to rule" adopted by A.P.S.E.B. Employees .. 411

(2) Need to allot Bus bodies building work to private companies instead of Allwyn Company .. 413

Calling Attention to Matters of Urgent Public Importance.

(1) Regularisation of the services of Temporary Supervisors in Irrigation and Power Department .. 419

(2) Discontententment in Podili and Kanigiri taluqs out of apprehension of non-availability of water under fresh investigation .. 425

Papers placed on the Table :

re: Decisions of the Business Advisory Committee .. 429

[Contd. on 3rd Cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS HYDERABAD.

1978

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker:	..	Sri D. Kondiah Chowdary
Deputy Speaker	..	Sri K. Prabhaker Reddy
Panel of Chairmen	..	1. Sri A. Eswara Reddy
		2. Smt. M. N. Vijayalakshmi Devi
		3. Sri S Alwar Das
		4. Sri K. B. Siddayya
		5. Sri S. Sambiah
		6. Sri K. Govinda Rao
Secretary :	..	Sri K. Sriramachari
Joint Secretary:	..	Sri E. Sadasiva Reddy
Deputy Secretary	..	Sri D. L. Narasimham
Assistant Secretaries :	..	1. Sri M. Ramanadha Sastry
		2. Sri S. Purnananda Sastry
		3. Sri R. N Sharma
		4. Sri Md. Ghouse Khan
		5. Sri T. L. Balaram
		6. Sri M. Viswanatham
		7. Sri P. Bashaiah
		8. Sri A.V.G Krishna Murthy
		9. Sri V. S. R. Sarma
Chief Reporter :		Sri Habeeb Abdur Rahman

CONTENTS—(Contd.) PAGES

Annual Financial Statement (Budget) for 1978-79 :

Voting of Demands for Grants . Social Welfare, Tribal Welfare, Women and Child Welfare, Tourism. .. 432

Statement by the Minister for Municipal Administration :

re : Strike by the Health employees working under Municipalities . 495

Annual Financial Statement (Budget) for 1978-79 :

Voting of Demands for Grants · Social Welfare Tribal Welfare, Women and Child Welfare, Tourism .. 497

(Discussion Contd·)

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Twentyfifth day of the Second Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 9th September, 1978.

The House met at Half-Past Eight of the Clock
(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Pension to the Legislators who Resigned During Steel Plant agitation in Nov. 1979

387

*954 (Q) Sri K. Govinda Rao (Anakapalli):-Will the Minister for Minor Irrigation be pleased to state :

(a) whether a representation made by Sri K. Govinda Rao. M.L.A. dated 6-5-1978 had been received by the Government on the question of pension for Legislators who resigned during steel plant agitation in November, 1966, and

(b) if so, the action taken thereon?

చిన్న తరహా నీటి పారుదల, ఎన్నికల శాఖమంత్రి తరఫున ఆబ్కారీశాఖ మంత్రి (శ్రీ పి.గంగారెడ్డి) :—(ఎ) అందించండి.

(బి) శాసన సభ్యులుగా ఒక వీడాది కంటె తక్కువ కాని కాలంపాటు పని చేసిన శాసన సభ్యులకు పింఛను ప్రయోజనాలు విస్తరింప జేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, ఈ విషయంలో త్వరలోనే తగిన శాసనం చేయబడుతుంది.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపురం) :—స్టీల్ ప్లాంట్ ఆందోళన సందర్భంలో కొంతమంది రాజీనామా చేశారు. ఆ రాజీనామా చేసిన వారికి సంబంధించిన జి.ఓ. జారీచేశారా?

మిస్టర్ స్పీకర్ :—ఆ విషయంలో త్వరలోనే శాసనం చేయబడుతుందని అన్నారు.

---

* An asterisk before the name indicates confirmation by the member.

(శ్రీ సిహెచ్, రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—4 సంవత్సరాల పైన 9 మాసాలు ఉన్నవారికి 5 సంవత్సరాలకు పింఛన్ వస్తుందా లేక 4 సంవత్సరాలకు వస్తుందా?

(శ్రీ పి. గంగారెడ్డి :—6 మాసాలు గాని లేక 6 మాసాలకు ఒక్కరోజు ఎక్కువ ఉన్నాసరే 1 సంవత్సరంగా టిగ్రిట్ చేస్తాము. 6 మాసాలకు తక్కువ ఉంచే టిగ్రిట్ చేయము.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :— స్టీల్ ప్లాంట్ ఆందోళన విషయంలో రాజీనామా చేసినవారికి పెన్షన్ ఫలానా వారు ఇచ్చిన విజ్ఞప్తి పరిశీలించినవారికి అందిందా అంటే, పెన్షన్ విషయం మొన్న ఎసెంబ్లీలో ఒక చట్టం చేశారు, దానిగురించి సమాధానం చెబుతున్నట్లు కనిపిస్తున్నదినాకు.

మిస్టర్ స్పీకర్ :— 5 సంవత్సరాల లోపల 4 సంవత్సరాల తరువాత స్టీల్ ప్లాంట్ విషయంలో కొందరు రాజీనామా చేశారు. అప్పట్లో 5 ఏళ్ళు అవుతేనే గాని పెన్షన్ రాదు అన్నప్పుడు వారు మిస్ అయినారు. ఇప్పుడు ఒక్క సంవత్సరం చేసినా కూడా పెన్షన్ ఇస్తారు. నాలుగున్నర సంవత్సరాలు చేస్తే మొత్తం 5 సంవత్సరాల పెన్షన్ వస్తుంది. 6 నెలలు అంతకు ఎక్కువ ఉంచే సంవత్సరం పెన్షన్ ఇస్తారు, 6 నెలలకు తక్కువ ఉంచే ఇవ్వరు అని చెబుతున్నారు.

(శ్రీ ఎమ్. ఓంకార్ :—అది ఎప్పటి నుంచి అమలులోకి వస్తుంది?

(శ్రీ పి. గంగారెడ్డి :—సేలరీస్ పెన్షన్స్ బిల్లు వస్తుంది. అది పాస్ కాగానే అమలులో పెడతాము.

CONSTRUCTION OF ANOTHER ROAD BRIDGE ON KRISHNA RIVER AT VIJAYAWADA

388—

1379 Q.—Sarvasri Ch. Rajeswara Rao and A Venkateswarlu (Vinukonda) :-Will the Minister for Roads and Buildings be pleaeed to state :

(a) whether the road-bridge on Krishna River at Vijayawada (Prakasam Barrage Road) may not be able ro stand the strers and strain for long owing to the increase in vehicular traffic,

(b) whether the Government have taken up with the Central Government a proposal to construct another road bridge at Vijayawada.

(c) if so, the estimated cost of the bridge,

(d) whether the Union Government has accepted the State Government proposal; and

(e) if so, whether the Union Government would bear the total cost of the bridge or a portion of it ?

Minister for Roads & Buildings (Sri M· Manik Rao): –(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Rs. 8.50 crores.

(d) The proposal is stlll under consideration of Government of India.

(e) The Union Government has to bear the entire cost of the bridge as it is located on National Highway.

(శ్రీ సిహెచ్, రాజేశ్వరరావు :— ఇది పెద్ద ఖర్చుతో కూడినప్పుడు, ఇంత జాతీయ ప్రాధాన్యత కలిగినప్పుడు కేంద్రప్రభుత్వాన్ని ఈ ఖర్చు మొత్తం భరించడానికి రాష్ట్రప్రభుత్వం అభ్యర్థించిందా?

(శ్రీ ఎమ్. మానిక్ రావు :—ఇది విజయవాడ నేషనల్ హైవే నెం.5 లో ఉంది. ప్రత్యేకంగా ఇరిగేషన్ డిపార్టమెంట్ వారు ఇప్పుడు ఉన్న బ్యారేజి ప్రక్కన ట్రాఫిక్ బాగాపెరిగిపోయింది అల్టర్ నేటివ్ ఏర్పాటులు కావాలన్నప్పుడు కేంద్రప్రభుత్వానికి వ్రాసాము. అక్కడ నుండి డైరెక్టరు జనరల్ వచ్చి రెండు స్థలాలు చూశారు. దానికి కరస్పాండెన్సు జరిగింది. మేము ఇచ్చిన సైటు ఇంకా కిందికి కావాలని కోరినాము. వారు వచ్చి చూసిన తరువాత ఒక ఎస్టిమేటు చేశారు.

(శ్రీ పి. వెంకటరావు(నూజివీడు):— స్థలం ఎక్కడ నిర్ణయం చేశారు ?రైల్ కమ్ రోడ్డు బ్రిడ్జిగా మీరు ఆలోచిస్తున్నారా ? లేక వట్టి బ్రిడ్జిగానే దీనిని ఆలోచిస్తున్నారా ? ఎందు కంటే రైల్వే ట్రాఫిక్‌కు కూడా వేరే ట్రాక్ అవసరం ఉంది. అది కూడా పరిశీలనలో పెట్టుకుని చేస్తారా ?

ఎమ్. మానిక్‌రావు:— దానికి రైల్వేవారు వప్పుకోలేదు. ఇప్పుడు వచ్చేది మైలు 268-288 గుంటూరు విజయవాడ సెక్షన్ మధ్యలో వస్తుంది.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు) :—చాలా కాలం క్రిందట కేంద్రానికి ప్రతిపాదన పంపినట్లు చెప్పారు. ఇటీవలి కాలంలో రైల్వేవారు అక్కడ టులైన్ రైల్వే బ్రిడ్జి కడతామని రాష్ట్రప్రభుత్వానికి తెలియజేసినప్పుడు దానితోఈ రోడ్డు బ్రిడ్జిని లింకప్ చేయమని రాష్ట్రప్రభుత్వం ఆడిగిందా ? అడిగితే ఏమి సమాధానం చెప్పారు ? అలా చేస్తే డబ్బు చాలా కలిసివస్తుంది. సుమారు 3 కోట్ల రూపాయలు కలిసివస్తుంది కాబట్టి, కేంద్ర ప్రభుత్వం కొంత భరించడానికి, రాష్ట్ర ప్రభుత్వం కొంత భరించడానికి వీలుంటుంది కాబట్టి ఈ విషయం ఆలోచించి కేంద్రప్రభుత్వానికి తెలిపారా ? సమాధానం ఏమన్నా వచ్చిందా ?

(శ్రీ ఎమ్. మానిక్ రావు:— నేషనల్ హైవేకు వాళ్ళ టులైన్సు ఇప్పటి వరకు ఇస్తూ వచ్చారు. ఈ బ్రిడ్జికి ఫర్ డే 55.681 టన్నుల లోడ్ ఉన్నది. దానివల్ల ఈ ట్రాఫిక్ పెరిగిపోతుంది. దీనికి 2 లైనులు సరిపోవని 4 లైనులు ఉండాలని రెండు కేంద్రప్రభుత్వం, రెండు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకోవాలని గౌరవసభ్యులు అంటున్నారు. కేంద్రప్రభుత్వము వారి మీద ఒత్తిడి పెడితే వారు ఒప్పుతున్నారు. డైరక్టరు జనరల్ గారు వచ్చినప్పుడు నేను ప్రత్యేకముగా చర్చించాము. మీరు ఎలాగైనా చేయండి, దీనికి మంజూరు ఇవ్వాలని కోరినాము. 8-40 a.m.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (పరవాడ).—రీసెంటుగా ఆర్. అండ్ బి మినిస్టర్సు కాన్ఫరెన్సు అయింది. యూనియన్ మినిస్టరుగారు ఇక్కడికి వచ్చారు. అప్పటిలో ప్రత్యేకించి పెరసనల్ గా వారితో చెక్ చేస్తానని మంత్రిగారు చెప్పారు. అది ఏమయింది? చర్చిస్తే రెస్ పాన్సు ఏమయినా కనపడిందా? లేకపోతే తిరిగి చూస్తాము, చేస్తాము ఆలోచిస్తాము అనే పద్ధతి నడుస్తున్నదా?

(శ్రీ యమ్. మానిక్ రావు:—అసలు భగవంతుడి కన్నా పూజారి అవసరం ఉంటుంది. పూజారి ఒప్పుకుంటే భగవంతుని అవసరమే ఉండదు ఇంక. అసలు గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఇంజనీర్సును కనివిన్స్ చేస్తున్నాను. రెండు టైర్సు సరిపోవని కన్‌విన్సు చేస్తే ఇప్పుడు వారు ఒప్పుకుంటున్నారు అంటే, It is a reasonable case that the State Government has given. మొన్న వారి ఆఫీసర్సు వచ్చినప్పుడు వారు ఒప్పుకున్నారు. వారు ప్లానింగు కమిషన్ ఆఫీసర్సుతో కూడా డిస్కస్ చేస్తాము అన్నారు. నేను కూడా దీనికోసం నాలుగైదు రోజులలో ఢిల్లీ వెడుతున్నాను. ఫర్‌దర్‌గా డిస్కస్ చేస్తాను.

(శ్రీ పూల సుబ్బయ్య:—భగవంతుడు ఒప్పుకుంటే పూజారి చేసేది ఏమి ఉంది. అసలు ప్రభుత్వం వారు ఒప్పుకున్నారా. వారి దగ్గర నుంచి రిప్లయి వచ్చిందా అనేది చెప్పండి.

మిస్టర్ స్పీకర్:—పూజారి తలుపు తీయనిదే దేవుడు ఏమి చేస్తాడు?

8 40 a m

(శ్రీ పూల సుబ్బయ్య:—తలుపులు తెరిచే ఉన్నాయి. హెవీ లోడ్ ఉంది. స్ట్రెస్ అండ్ స్ట్రెయిన్ ఉంటోంది. బ్రిడ్జి కావాలి అన్నప్పుడు వారు తప్పకుండా దృష్టిలో పెట్టుకొని ఇవ్వాలి. దీనికి ఎందుకు డిలే చేస్తున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి అక్రద్ద జరుగుతున్నదా?

(శ్రీ యమ్. మానిక్ రావు:—రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఒత్తిడి పెట్టాలో అంతా పెడుతోంది. I am putting my pressure and my weight also.

(Laughter)

High Court Decision on Reduction of Municipal Taxes in Nellore

389—

* 1649 Q.—Sri M. Venkaiah Naidu :-Will the Minister for Municipal Administration be pleased to state,

(a) whetherit is a fact that the High Court of Andhra Pradesh on presentation of a Association have ordered for reduction of Municipal Taxes; and

(b) if so, whether the Government will issue orders in view of the High Courts decision and revise its policy of exhorbitent taxation ?

(శ్రీ వి. నాగేశ్వరరావు (మునిసిపల్ పరిపాలనాశాఖమంత్రి) :—

(ఎ) లేదండి. నెల్లూరుజిల్లా ఇంటియజమానులు, విద్యుచ్ఛక్తి వినియోగదార్ల సంఘం మరికొంతమంది. ఆస్తిపన్నులను పెంచుతూ నెల్లూరు మునిసిపాలిటీ చేసిననిర్ణయాన్ని సవాలుచేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్సు దాఖలు

చేశారు. రిట్ పిటిషన్లలో ప్రస్తావించిన మెయిన్‌టెనెన్స్ బిల్లుకు బిల్లుకు అనేక యుదా ర్థాలలో వివాదం వచ్చినట్లయితే, రిట్ పిటిషనర్లు తమ అభ్యంతరములను గురించి రిట్ పిటిషన్లలో విచారణ కోరవచ్చునా ? లేదా ? అనేవిషయం కోర్టు పరిశీలించే దుకు వీలుగా అవసరమైన సమాచారాన్ని అందజేయవలసిందిగా హైకోర్టు పిటిష నర్లకు ఒక అవకాశం ఇచ్చింది నెలకుపైగా గడిచినప్పటికి హైకోర్టు ఉత్తరు వులో కోరినవివరాలు పిటిషనర్లు కోర్టుకు అందజేయలేదు. అందువల్ల మునిసి పాలిటీల చట్టంలో కల్పించిన అప్పీలు దీనికి సరియైన మార్గమని ఆ రిట్ పిటిషన్లు చెల్లవని హైకోర్టు భావించింది. రిట్ పిటిషన్లలోని వివాదాంశాలను రిట్ పిటిష నర్లకు లభ్యమయ్యే మరేదేని ఇతర కారణాలను ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టంలో కల్పించబడిన అప్పీళ్ళలో పేర్కొంటూ ఆ అప్పీళ్ళను అప్పిలేటు కమీషనరుకు చ్చాలు చేసుకోవలసినదిగా తీర్పు ఇస్తూ రిట్ పిటీషన్లను హైకోర్టు కొట్టివేసింది.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు.— నాకు తెలిసిన ఇన్‌ఫర్‌మేషన్ ప్రకారం హైకోర్టు పెంచిన పన్నులో 50 శాతం తగ్గించినట్లు పత్రికలలో వచ్చింది. నేను చదివాను, టాక్స్ చేయర్స్ అసోసియేషన్ ప్రతినిధులుగారు నాకు చెప్పారు. హైకోర్టు ఈ విధంగా జడ్జిమెంటు ఇచ్చింది దానిని రిట్ పిటీషనర్లకు అంటే హైకోర్టులో ఎవరయితే రిట్‌లో ఉన్నారో వారికి మాత్రమే వర్తించేలా చేస్తున్నారు, అలా కాకుండా దీనిని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అందరికీ వర్తించేలా చూడాలని చెప్పారు. మంత్రిగారు దాని గురించి విచారణ జరిపిస్తారా ? ఒకవేళ హైకోర్టు నుంచి అటువంటి జడ్జిమెంటు రాలేదు అన్నప్పుడు మున్సిపాలిటీ వారు పెంచిన 100 శాతం కంటె ఎక్కువగా ఉన్న పన్నును తగ్గించే ప్రతిపాదన ఏమయినా ప్రభుత్వం దగ్గర ఉందా?

శ్రీ వి. నాగేశ్వరరావు :—హైకోర్టు వారు కొట్టివేసిన తరువాత ఈ పిటిషన్‌దారులు మరల అపీలు చేసుకున్నారు. అప్పుడు వుల్ పెంచి వారు పాత పన్ను, పెంచిన పన్నులో సగము వసూలు చేసుకోవచ్చునని నెల్లూరు మున్సి పాలిటీ వారికి ఆదేశము యిస్తూ తీర్పు చెప్పారు. ఆ తీర్పు పరిశీలించగా నెల్లూరు మున్సిపాలిటీ వారు పెంచిన పన్నులు సగము పన్ను వసూలు చేస్తున్నారు. కాని మొట్టమొదట ఇచ్చిన తీర్పు అవిధంగా లేదు. తరువాత అపీలు జరిగిన దానిమీద వచ్చిన తీర్పులో అలా ఉంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—మొదటి పిటీషనో, తరువాత పిటీషనో మాకు ఎందుకు? హైకోర్టు తీర్పు ఇచ్చింది, ఒప్పుకున్నారు, మంచిదే. ఎవరయితే పెంచిన పన్ను గురించి హైకోర్టుకు వెళ్లారో వారికి మాత్రమే దానిలో 50 శాతము వసూలుకు ఒప్పుకున్నారు. మిగతా వారు ఖర్చులు పెట్టుకొని కోర్టుకు వెళ్ళే సౌలభ్యము లేనివారు కాబట్టి మిగతా వారందరికి ఇది వర్తించేటట్లు ఉత్తరువులు జారీ చేస్తారా?

శ్రీ వి. నాగేశ్వరరావు : కొత్త కౌన్సిలు వచ్చిన తరువాత ఆ కౌన్సిలు ఛెయర్మన్‌ను కలిసి టాక్సేషన్ గురించి తెల్సుకోవలసిందని అజ్జడ్జిమెంటులోనే ఉంది.

అలాగ ఉదహరించడం జరిగింది. అందువల్ల ఎలక్షన్సు జరిగి కొత్త కౌన్సిలు వచ్చి వారి సాధకబాధకాలు చూసుకొని, ప్రజా ప్రతినిధుల అభిప్రాయాన్ని లేకరించి వారు ఏ విధంగా నిర్ణయిస్తారో. ఆ విధంగా రిజల్యూషన్స్‌పాస్ చేస్తే అవి తీసుకొని ఈ ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకురావాలనే ఉద్దేశములో ఉంది.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—నేను అడిగిన ప్రశ్న మీకు అర్థమయింది కదా ? ఎలక్షన్సు జరిగి ఛైర్మన్ వస్తే ఆయన తగ్గిస్తాడు. ఆ నమ్మకం ఉంది. కాని హైకోర్టు ఉత్తరువును దృష్టిలో పెట్టుకొని మరల కొత్తకౌన్సిల్ వచ్చేలోపల హైకోర్టుకు పోని మిగతా వారికి కూడా ఇది వర్తించేలా చూస్తారా ? అటువంటి ఆలోచన ఉందా ?

(శ్రీ వి. నాగేశ్వరరావు :—ఇప్పుడు ఏమీ ఆలోచన లేదు. కొత్త కౌన్సిలు వచ్చిన తరువాత ఆలోచన చేస్తాము.

మిస్టర్ స్పీకర్ :—వారు అడిగిన ప్రశ్న ఏమిటంటే హైకోర్టులో కొంత మంది పిటిషనులు వస్తే 50 శాతం పన్ను మాత్రమే వసూలు చేయాలని తీర్పు వచ్చింది. దానిని రిట్ పిటిషనుదారులకే కాకుండా మిగతా వారందరికీ వర్తించేలా ఉత్తరువులు ఇస్తారా అని అడుగుతున్నారు.

(శ్రీ వి. నాగేశ్వరరావు :—హైకోర్టు వారు కొత్త కౌన్సిల్ వచ్చాక వారు నిర్ణయం తీసుకోవాలని తీర్పులో ఉంది. అందువల్ల ప్రభుత్వము కూడా ఎట్లా తీసుకోవాలా అని ఈ విషయము లా డిపార్టుమెంటు వారిని అడుగుతూ ఉంది. ఈ లోపల ఏదో ఒక నిర్ణయం తీసుకుంటాము.

(శ్రీ సిహెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—హైకోర్టు వారు ఒక ప్రిన్సిపుల్ యాక్సెప్టు చేశారు. పన్ను రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయని 50 శాతం వసూలు చేయమన్నారు. దీనిమీద ప్రభుత్వం నిర్ణయం తీసుకునేబదులు ఎప్పుడో కౌన్సిల్ వస్తుంది వారు చూస్తారు అనడం ఏమి సమంజసంగా ఉంది. ఆ ప్రిన్సిపుల్‌ను గవర్నమెంటువారే అంగీకరిస్తే ఆ క్రెడిట్ వారికే దక్కుతుంది. గవర్నమెంటువారు వెంటనే ఈ విషయంలో నిర్ణయం తీసుకొని ప్రజలకు రిలీఫ్ కలిగించాలి. అంతేకాని కొత్త కౌన్సిలు వచ్చాక అక్కడి ప్రజలు ఓటు చేశారా లేదా అని అప్పుడు చేసేకన్నా ఈ గవర్నమెంటే వెంటనే రిలీఫ్ ఇచ్చే ఏర్పాటు చేయడానికి ఏమి ఆటంకము ?

(శ్రీ వి. నాగేశ్వరరావు :—ఇది జనరల్‌గా చేసిన రివిజన్ కాదు. ఎక్కడయితే తక్కువ పన్ను వసూలు చేస్తున్నారో, వారికి మాత్రమే ఎక్కువ చేస్తామని నోటీసులు జారీ చేయడం జరిగింది. ఆ జారీచేసిన సందర్భంలో వాడు కోర్టుకు వెళ్లాడు. కొంతమందికి జారీ చేస్తే వాళే కోర్టుకు వెళ్ళారు. ఈ అన్ని విషయాలను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటాము.

(శ్రీ పూల సుబ్బయ్య :—పాపము వారికి లీగల్ పొజిషను తెలియదేమో! ఒక ఎగ్రీవుడ్ పెరసన్ కోర్టుకుపోతే రిలీఫ్ అతనికి మాత్రమే ఇస్తారు. అయితే అది న్యాయముగా జనరలైజు చేయాలి. లేకపోతే మల్టిప్లిసిటీ ఆఫ్ స్యూట్స్‌కి దారితీసి నష్టాన్ని, కష్టాన్ని కలుగజేస్తుంది. కాబట్టి మంత్రిగారు కొంచెము

ఆలోచనచేసి దీనిలో ఎవరు కోర్టుకి వెళ్లారో వాంకే కాకుండా ఇన్ క్లిన్సిపుల్ ఏక్సెప్టు చేసి అందరికి వర్తించేలా చూడాలి. దానిని జనరలైజు చేసి ఇవ్వడం వల్ల న్యాయము జరుగుతుందేకాని నేను పట్టిన కుందేటికి మూడే కాళ్ళని అంటే న్యాయము ఒరగదు. అందువల్ల హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 50 శాతం పన్ను మాత్రం వసూలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలి, ఆ విధంగా మంత్రిగారు జి. వో. ఇస్యూ చేయిస్తారా?

(శ్రీ పి. నాగేశ్వరరావు:—ఎవరికైతే పెంచుతామని నోటీసు ఇవ్వడం జరిగిందో వారు మాత్రమే కోర్టుకు వెళ్లారు. ఇది జనరల్ గా రివిజన్ చేసినది కాదు.

(శ్రీ పూల సుబ్బయ్య:—ఇది జనరలైజు చేయకపోతే మల్టిప్లిసిటీ ఆఫ్ న్యూట్సుకు దారితీస్తుంది కదా! ఇప్పుడు నాకు రిలీఫ్ ఇచ్చారు, అది వారికి ఇవ్వలేదు. వారు కోర్టుకు పోతారు కదా!

(శ్రీ వి. నాగేశ్వరరాజు:—వారికి నోటీసు యిచ్చారు కాబట్టి వారు 8-50 a.m. వెళ్ళారు.

(శ్రీ కె వి. సుబ్బారెడ్డి (నెల్లూరు):—మంత్రిగారు చెప్పినది వాస్తవంగా కన్పించలేదు. డిప్యూటి కమీషనర్ను ప్రత్యేకంగా ఈ పన్నుల విధానాన్ని సవరించేదానికినెల్లూరులో నియమించడం జరిగింది. వారు ప్రతి వార్డులో రివిజన్ గా తీసుకొనిచేశారు చాల అవినీతి వున్నది. ఆర్.ఐ., బిల్ కలెక్టర్ చాలా అవినీతిగా ప్రవర్తించారు. 16 రూపాయల కంటె తక్కువ యింటికి మినహాయించమని ఆర్డరు జారీ చేసినప్పటికి వారికి మినహాయింపు దొరకలేదు. ఒకటి రెండు కాదు 100 రెట్లు పన్ను అధికం చేశారు. అందరూ వ్యాయస్థానానికి వెళ్ళే వసతి లేకుండా బాధ పడుతున్న విషయం వాస్తవం. చాల అక్రమాలు ఉన్నాయి. కోర్టుకు పోయినవారికి అది వర్తిస్తుంది మిగతా వారికి కూడ వర్తించేటట్లు చూడాలి. అది చేస్తారా?

(శ్రీ వి. నాగేశ్వరరావు:—ఈ విషయాలన్నీ ఎగ్జామిన్ చేస్తామని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—ఎవరికైతే పెంచారో వారు రివిజన్ పైల్ చేశారు. రివిజన్ పైల్ చేసిన వారికి తగ్గిస్తున్నారు, పెంచిన వారి సంఖ్య బాదాపు రెండు వేలు వున్నది. 70 మంది మాత్రమే కోర్టుకు వెళ్లారు. డబ్బులు ఉన్నవాళ్ళు. అందుచేత ఎవరైతే పెంచినా కోర్టుకు వెళ్ళలేకపోయారో వారికి అసిమిలర్ గ్రౌండ్స్ మీదే 50 పర్సంట్ తగ్గించడానికి హైకోర్టు తీర్పును వర్తించమని అడుగుతున్నాము.

(శ్రీ వి. నాగేశ్వరరావు:—ఫైనాన్షియల్ కమిట్ మెంట్ ఎంత వున్నదో అది చూసుకొని చేస్తాము.

Writ Petition Filed In High Court by Tax Payment Association, Warangal for Reduction of Taxes

390—

*6— W Q. — Sarvasri M. Venkaiah Naidu and C. Janga Reddy (Shyampet) —Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that the Tax Payment Association, Warangal has filed writ petition in the High Court of Andhra Pradesh which has ordered for reduction of Taxes to old rates, and

(b) if so, whether the Government will issue order in view of the High Court Order and revise its policy of exhorbitant taxation and stop the collection of taxes by force ?

(శ్రీ వి.నాగేశ్వరరావు:-(ఎ)వరంగల్లు పన్ను చెల్లింపుదార్ల సంఘం, మరో 55 మంది ఇతరులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు సుప్రీం కోర్టు విధించిన నిబంధనలను రెస్పాండెంటు అయిన వరంగల్లు మునిసిపాలిటీ దృష్టిలో పెట్టుకొనలేదనీ, 1965, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టంలోని 87వ విభాగపు నిబంధనల పరికారం, భవనాలను నెల నెలాగాని, ఏటేటా గాని అద్దెకిస్తే, వచ్చే వార్షిక అద్దెను లెక్కలోనికి తీసుకోవలసిన బాధ్యత మున్సిపాలిటీపై ఉన్నదని ఆ రిట్ పిటీషనును తీర్మానించేటప్పుడు హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.

అంతేకాకుండా రెంటు కంట్రోలరు, ఆ భవనాలకు సరైన అద్దె నిర్ణయించని పక్షంలో, రెంటు కంట్రోలరు చట్టంలోని సూత్రాల ననుసరించి అట్టి భవనాలకు సరైన అద్దెను నిర్ణయించే స్వేచ్ఛ మునిసిపాలిటీకి వుంటుందని అట్లు నిర్ణయించబడిన అద్దెను గురించి పిటిషనర్లు రివిజను లేదా ఇతర విధముగా రెస్పాండెంటు అయిన మునిసిపాలిటీని అభ్యర్థించవచ్చుననీ, ఆ విధంగా పిటీషనర్లు పెట్టుకొన్న కేసులను, ఆ మునిసిపాలిటీ విడిగా పరిశీలించి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, సుప్రీంకోర్టు విధించిన నిబంధనలను దృష్టిలో పెట్టుకొని పన్ను నిర్ధారణ చేయాలని కూడా హైకోర్టు తన తీర్పులో వెల్లడించింది.

(బి) ప్రభుత్వం ఉత్తరులు జారీచేసే విషయం ఉత్పన్నం కాదు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— హైకోర్టు స్పష్టంగా తీర్పులో చెప్పినది మునిసిపాలిటి వారు పన్నులు ఈ విధంగా పెంచడం పొరపాటు. వారికి నిర్దేశించిన పద్ధతిలో పన్నులు పెంచలేదు. అధిక పర్సంటేజ్‌లో పన్నులు పెంచారు. ఈ ఆర్డర్‌ను స్టే్క్ చేసి ఓల్డ్ రేట్స్ రివైవ్ చేయమని కోర్టు ఆర్డరు యిచ్చినది కాని అదే విధంగా కలెక్టు చేస్తూ ఉన్నప్పుడు ప్రశ్నే ఉత్పన్నం కాదని మంత్రిగారు చెపితే ఎలా ?

శ్రీ వి. నాగేశ్వరరావు :—ఇంతకుముందు ఈ పన్ను ఎవరికైతే పెంచారో వారికి రివిజన్ నోటీసు యిచ్చారు. వారు కోర్టుకు వెళ్లారు. ఇది జనరల్ రివిజన్

కాదు. యాక్టు ప్రకారంగా ఫలానా విధంగా నిర్ణయించి రివిజన్ చేసిన పన్ను కాదు. తక్కువ ఉన్నచోట రివైజ్ చేసే దానికోసం నోటీసు యిచ్చిన వాళ్ళు కోర్టుకు వెళ్లారు. వారికి ఈ జడ్జిమెంట్ యివ్వడం జరిగింది. జనరల్ రివిజన్ కాదు. జనరల్ రివిజన్ అయితే అన్నిటికి చేయవచ్చు. ఎవరికైతే తక్కువ పన్ను ఉన్నదని ఉద్దేశ్యం కలిగి మునిసిపాలిటి వారు నోటీసు యిచ్చారో వారు కోర్టుకు వెళ్ళారు. వారికి ఆదేశాలు యివ్వడం జరిగింది జనరల్ రివిజన్ కాదు అని మనవి చేశాను. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని, ఫైనాన్షియల్ యింప్లికేషన్ కూడ దృష్టిలో పెట్టుకొని యాక్టు చేయాలని ఉద్దేశ్యం వున్నది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—వారి చెప్పిన పాయింట్ మాకు అర్థం అయింది. కాని మేము చెప్పిన పాయింట్ వారికి అర్థం కాలేదు. ఎవరికైతే పన్నులు పన్నులు పెంచారో వారు కోర్టుకు వెళ్లారు. వారికి తగ్గింది. ఎవరైతే పన్నులు పెంచినా కోర్టుకు వెళ్ళకుండా ఉన్నారో వారందరికి హైకోర్టు తీర్పు వర్తించమని అడుగుతున్నాము. జనరల్ రివిజన్ కాదు. డిస్ క్రిమినేషన్ చూపించకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకొనే లోపల ఎవరికైతే పన్నులు పెంచారో వారి దగ్గర పన్ను కలెక్షన్ ఆపమని ఆదేశాలు యిస్తారా ?

శ్రీ వి. నాగేశ్వరరావు :—పెంచబడినవారు ఎవరైతే ఉన్నారో వారు రివిజన్ పెటిషన్ పెట్టుకోవచ్చు. రివిజన్ పెట్టుకొన్న వారికి తగ్గించవచ్చునని మునిసిపాలిటికి ఆదేశాలు ఉన్నాయి. వారికి తగ్గించడం జరిగింది.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :—జనరల్ రివిజన్ పశ్న కాదు. జనరల్ రివిజన్‌లో మారుతుంది. మారవచ్చు. బేసిస్ ఆఫ్ యింపోజిషన్ ఆఫ్ టాక్సెస్ క్వశ్చన్ చేశారు. ఆ ప్రిన్సిపుల్, ఆ క్రైటిరియా ఏ బేసిస్ వున్నదో ఆ క్రైటిరియాను క్వశ్చన్ చేశారు. దానిమీద కోర్టు తీర్పు యిచ్చినది. ఆ బేసిస్ కరెక్ట్ కాదని ఆ బేసిస్‌నే క్వశ్చన్ చేశారు. ఇది హైకోర్ట్ అప్‌హోల్డ్ చేసినది. ప్రిన్సిపుల్ సరి కాదు అని కోర్టు తీర్పు యిచ్చినది. కాబట్టి ఆ ప్రిన్సిపుల్‌ను అందరికి యూనిఫారమ్‌గా అప్లయి చేయాలి. ఇండిపిడ్యుయల్ రెమిడి కాదు. ఇండిపిడ్యుయల్ రెమిడి అయితే ప్రతి ఒక్కరు కోర్టుకు వెళ్లాలి. ప్రిన్సిపుల్ మీద క్వశ్చన్. ప్రిన్సిపుల్‌కు సంబంధించినది కాబట్టి ప్రతి ఒక్కరికి ఆటో మాటిక్‌గా వర్తించేటట్లు తక్షణంచర్యలు తీసుకొనేటందుకు ఆలోచన చేస్తారా?

శ్రీ వి. నాగేశ్వరరావు :—తీర్పు ఇచ్చిన వారికి రివిజన్ యిచ్చాము. తక్కిన వారికి ఏవిధంగా చేయాల్సినది ఆలోచన చేస్తాము.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—ప్రభుత్వం ఉత్తరువులు జారిచేసేవరకు పన్నుల కలెక్షన్ ఆపుతారా?

శ్రీ సిహెచ్. జంగారెడ్డి :—ఎవరైతే కోర్టుకు వెళ్ళివారో వారికి తగ్గించాము. మిగతా వారు కోర్టుకు పోతే వారికికూడ తగ్గించమని ఆదేశాలు తీసుకొచ్చాము అంటున్నారు. ఎవరికెవరికైతే పెంచినారో వారందరికి హైకోర్ట్ తీర్పునుసరించి తగ్గించమని వెంటనే ప్రభుత్వం ఆర్డర్స్ జారీ చేస్తుందా?

(శ్రీ వి. నాగేశ్వరరావు :—చేస్తాము.

9-00 a. m. (శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల):—అధ్యక్షా, ఒక వ్యక్తికి అన్యాయం జరిగినప్పుడు రీజినల్ కోర్టులో దావా వెయ్యవచ్చు. అలాగే హైకోర్టులో రిట్ వేస్తాడు. మీకు తెలుసు—జడ్జిమెంట్ ఇన్ రెమ్, జడ్జిమెంట్ ఇన్ పర్సోనమ్—వ్యక్తిగతంగా వచ్చిన జడ్జిమెంట్ అయినప్పుడు వ్యక్తిగతంగా అది వర్తిస్తుంది. ఇక్కడ, ఎప్పడయితే హైకోర్టుకు వెళ్లారో—హైకోర్టులో సూత్రంపై జడ్జిమెంట్ చెబుతారు. కోర్టుముందు-వున్న మనిషిని గురించిగాక, ప్రిన్సిపుల్‌పై జడ్జిమెంట్ చెబుతారు. ఆ ప్రిన్సిపుల్‌ను దృష్టిలో పెట్టుకొని, వారు యిచ్చిన గైడ్ లైన్స్ దృష్టిలో పెట్టుకొని మనం చేసే పద్ధతిని మార్చుకోవలసి వున్నది. కనుక యెక్కడెక్కడయితే యిటువంటి రివిజన్ సక్రమముగా జరగలేదని తీర్పు యిచ్చారో—వాటికి సంబంధించి జనరల్ రివిజన్ లేకపోతే—వారు అప్పీల్ చేయకపోయినప్పటికీ, రిట్ పెటిషన్ పెట్టని వారికి కూడా రివిజన్‌కు అవకాశం వీలు వుందా అనేది ఆలోచించాలి. ఆ విధంగా ఆలోచిస్తారా?

(శ్రీ వి. నాగేశ్వరరావు:—గౌరవ సభ్యులు మనవిచేసిన విషయాలు దృష్టిలో పెట్టుకొని తప్పకుండా ఆలోచన చేస్తాం.

Training abroad for the Municipal Commissioners in Civic Administration.

391—

*1407 Q.— Sri S. Alwar Dass (Visakhapatnam-1):— Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether the Government are aware of the fact that officers temporarily deputed from other departments are being sent to undergo training abroad, utilising the aid provided by the internal agencies to train Municipal Commissioners in Civic Administration and the officers so trained are being surrendered to the parent Departments immediately after their return from the training; and

(b) the steps to be taken to stop such misuse of foreign aid ?

(శ్రీ వి. నాగేశ్వరరావు:—

(ఎ) అవునండీ. అఖిల భారత సర్వీసులకు చెందిన ఒక అధికారి విదేశాల్లో శిక్షణ పొందిన తరువాత. విజయవాడ మునిసిపాలిటీకి కమీషనరు మరియు ప్రత్యేక అధికారిగా 1 1/2 సంవత్సరాలు పని జేశారు. ఆంధ్రప్రదేశ్ పరిపాలనా సర్వీసుకు చెందిన మరొక అధికారి ఆ శిక్షణ నుండి తిరిగి వచ్చిన మీదట. అయనను పరిపాలనా కారణాలపై ఉప కార్యదర్శి (ప్రొటోకాల్) గా నియమించడం జరిగింది.

(బి) విదేశీ సహాయాన్ని దుర్వినియోగం చేయడం లేదు.

(శ్రీ యస్. అల్వార్ దాస్:— అధ్యక్షా, మన పురపాలక సంఘాల పరిపాలనను ఇంప్రూవ్ చేయడానికి, మన పట్టణాలను అభివృద్ధి చేయడానికి ధోహదం

అవుతుందనే మంచి ఉద్దేశంతో యీ ఇంటర్నేషనల్ ఏజెన్సీస్ మనకు యీ సౌకర్యాన్ని కలగజేశాయి, అయితే డెప్యూటేషన్ పై వచ్చిన ఐ. ఎ. ఎస్. ఆఫీసర్సు, ఎ. పి. ఎన్. ఓ లు తమ ఇన్ ఫ్లూయెన్స్‌ను ఉపయోగించి పర దేశాలలో సంచరించడానికి, ఒక టూరిస్టు క్రింద. లేక హనీమూన్ క్రింద వెళ్లి రావడానికి ఉద్దేశించినట్లుగా, ఇన్ ఫ్లుయెన్స్ చేసి వారు వెళ్ళడం, నాలుగు మాసాలు తిరగడం, అక్కడ నుంచి రాంగానే కలెక్టరుగానో, డెప్యూటీ సెక్రెటరీగానో, వారి ఇన్ ఫ్లుయెన్స్ వుపయోగించి వెళ్ళడం, అందుచేత యీ ట్రెయినింగ్ అంతా నిరర్థకం కావడం జరుగుతున్నది. మంత్రిగారు యిది దుర్వినియోగం చేయడం లేదు అన్నారు. మొన్న విశాఖపట్టణం స్పెషల్ ఆఫీసర్ వినాయక్ గారు ఇంగ్లండ్‌కు వెళ్ళి రాంగానే వెంటనే డెప్యూటీ సెక్రటరీగా వెళ్ళిపోయారు. ఇది దుర్వినియోగం కాదా? అట్లాగే అరోరా, ఐ ఎ.ఎస్. గారు, వీరు కూడా యిట్లాగే ట్రెయినింగ్‌కు వెళ్ళారు. రాంగానే విశాఖపట్టణం మునిసిపాలిటీ వదిలి వెళ్ళిపోయారు. ఇదంతా దుర్వినియోగం కాక ఏమిటి? అని నేను అడుగుతున్నాను. ఇటువంటి ఆఫీసర్సును మళ్ళీ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్‌లోకి తీసుకొచ్చి వారి వుపయోగం పొందుతారా? ఇది దుర్వినియోగం కాదా? అనేది నా మొదటి ప్రశ్న, రెండవది వీరి సర్వీసెస్ వుపయోగించుకోవడానికి తిరిగి యీ డిపార్టుమెంటుకు వీరిని తీసుకువస్తారా? మూడవది-ఇట్లా డెప్యూటేషన్ గాకుండా, మునిసిపల్ డిపార్టుమెంటు నుంచే సరాసరి పంపించడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? అని అడుగుతున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు:—అధ్యక్షా, మునిసిపాలిటీ కావాలనే కావివ్వండి, వారు డెప్యూటేషన్ కోరడంవల్లగానివ్వండి యిద్దరిని యీవిధంగా పంపించడం జరిగింది. ఒకరు జి.పి. రావు, ఐ.ఎ.ఎస్., వారు విజయవాడ స్పెషల్ ఆఫీసర్‌గా పని చేస్తుంటే వారిని పంపించడం జరిగింది. వారు తిరిగి వచ్చిన తరువాత, మరల అక్కడనే నియమించి, సంవత్సరంన్నర తరువాత, వారిని అక్కడ నుంచి బదిలీ చేసి కరీంనగర్ కలెక్టరుగా నియమించడం జరిగింది, రెండవ వారు వి.కె.ఆర్. వినాయక్ గారు, ఆంధ్రప్రదేశ్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఆఫీసర్‌గా ఉన్నారు: వారిని విశాఖపట్నం మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా నియమించడం జరిగింది, ఆ సైములో వారిని కూడా ఒక కోర్సు ట్రైనింగుకు పంపించడం జరిగింది. ఆ కోర్సు అయిన తరువాత వారు తిరిగి వచ్చారు. తిరిగి వచ్చిన తరువాత, వారి మదర్ డిపార్టుమెంటు అయిన జి.ఎ.డి కి వారిని తీసుకున్నారు. ఎప్పుడయినాసరే, ఏ డిపార్టుమెంటు నుంచివెళ్ళారో ఆ డిపార్టుమెంటుకు తిరిగి రావలసిన వారే కాబట్టి, ఆ డిపార్టుమెంటు వారిని తీసుకోవడం జరిగింది. ఆ డిపార్టుమెంటులో కూడా వారిని మంచి పోస్టులో వెయ్యవలసి వచ్చింది, ఖాళీగా వున్నందువల్ల.

Sri S. Jaipal Reddy (Kalwakurty) :—Sir, he is repeating the answer which he has given. He is wasting the time of the House by repeating the answer. The mother department of all IAS officers is GAD. They are bound to come back to GAD some day or the other. దింట్లో కొన్ని ప్రివిపుల్ ఇన్‌వాల్వ్ అయివున్నాయి. మునిసిపాలిటీల నుంచి ప్రొఫెషనల్ ట్రైనింగ్‌కు ఫారిన్ పంపించడం ఆసలు విషయం. ఐ.ఎ.ఎస్ ఆఫీసర్

జనరలిస్ట్, అతని మదర్ డిపార్టుమెంట్ జి.ఎ.డి. అటువంటి సందర్భంలో చెంపా రరిగా వచ్చిన వారిని. యూ రేర్ అపర్చునిటీ యిచ్చి, మరల ఆ అపర్చునిటిని యుటిలైజ్ చేసుకోకుండా వారిని జీ.ఎ.డి పంపించడం, యింత అనార్కి ఎందుకు క్రియేట్ చేస్తున్నారని వారు ప్రశ్న వేశారు, బి.కి ఫండ్సు మిస్ యూజ్ కావడం లేదు అని చెబుతున్నారు; మళ్లీ ప్రశ్న వేస్తే మళ్లీ అదే జవాబు చెబుతున్నారు. దీని అర్థం ఏమిటి ? ఒక్క మునిసిపల్ డిపార్టుమెంటులో నే కాదు, అన్ని డిపార్టు మెంట్సులోనూ పరిస్థితి యిదేవిధంగా వుంది. వారు డెప్యుటేషన్ పై వస్తారు, ఈ రేర్ అపర్చునిటీ, యూ ఫారిన్ ట్రెయినింగ్ అపర్చునిటీ వీరికేయివ్వాలి. వారు తిరిగి రాగానే వేరే డిపార్టుమెంట్సుకు వెళ్లిపోతారు. సీతాపతిగారు ఎ.వి.యస్ ఐ.డి.సి కి ఎం.డి గా ఉండేవారు, వారి ఫారిన్ ట్రిప్ కాగానే వారిని లిడ్ కాప్‌కు వేశారు. అలాగే బి.పి ఆర్. విరల్ గారు ఉస్మానియా యూనివర్సిటి రిజిస్ట్రారుగావుండగా. ఆయన ఫారిన్ ట్రెయినింగ్ కాంగానే డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ యిట్లా నడుస్తున్నది గవర్నమెంటు, ఈ పద్ధతి మానివేస్తారా ? అని ప్రశ్న వేస్తే దానికి సమాధానం చెప్పకుండా, మదర్ డిపార్టుమెంట్‌కు పంపించామని చెబితే—You are confirming the allegation by repeating the answer.

Mr. Speaker :—I think it is better to put it to the Chief Minister. మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ ఏమి చెయ్యగలడు ? జి.ఎ.డి. కావాలి అంటే వీరు వారిని పంపించవద్దు అని ఎట్లా అనగలరు ?

Sri. S. Jaipal Reddy :—So far as training in Municipal Administration is concerned it was the Municipal Administration Minister to decide as to who should be sent to foreign for training.

శ్రీ యస్. అల్వార్ దాస్ :—వారిని తిరిగి తీసుకురావడానికి మీరు ఏమి ప్రయత్నాలు చేస్తున్నారు అని కూడా నేను అడిగాను.

శ్రీ వి. నాగేశ్వరరావు :— జి. ఎ. డి. వారు వారిని తీసుకున్నారు. అది వారి మదర్ డిపార్టుమెంట్, ఇప్పుడు వారిని తీసుకోవలసిన అవసరం మాకు లేదు, మేము అడగడం లేదు, మాకు అవసరమైనప్పుడు తీసుకుంటాము.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి :—అన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. పార్లమెంటరీ పద్ధతి ప్రకారం గవర్నమెంటులో కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ వుంటుంది. జి.ఎ.డి కూడా వీరి క్రిందనే ఉంటుంది. ఇటీజ్ ఎబావ్ అన్నట్లుగా వారు చెబుతున్నారు. చీఫ్ సెక్రటరీ ప్రతి మినిస్టర్‌కూ సబార్డినేట్ అయివుంటాడు, వారలా చెబితే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ :—వారిని తిరిగి మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్‌లోకి తీసుకు రావడానికి ప్రయత్నిస్తారా ? అని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ వి. నాగేశ్వరరావు :—జి.ఎ.డి నుంచి మునిసిపాలిటీకి వచ్చారు. మళ్ళీ జి.ఎ.డికి వెళ్ళిపోయారు. అవసరమైనప్పుడు తీసుకుంటాము, ఇప్పుడుమన వద్ద అవసరం లేదు కాబట్టి, వారు తీసుకెళ్ళారు.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె).—అవసరం లేకపోతే వారిని ట్రెయినింగ్‌కు ఎందుకు పంపించారు ?

శ్రీ యం మాణిక్ రావు :—గౌరవసభ్యులు చెప్పినట్లుగా కాదు. ఇది మన స్టేట్ నుంచే యిట్లా అని కాదు. There is all India pattern. The Government of India ask the State Government to send the panel of names. Out of that two or three people go. The question is after getting training and when he comes to the State he should not be changed. That is a point. As suggested by the Member I also agree on that. But in some places we want the existing man to continue. Thanks This man comes after 8 months, 6 months or 11 months training ; he was disturbed. Since it has happened in this department, in future, we will keep in view the opinion of the Member.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :—ఇకముందైనా ఈ విధంగా కాకుండా ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లను పంపే బదులు డిపార్టుమెంటల్ ఆఫీసర్లనే పంపుతారా ? 3.m.

Sri M. Manik Rao ;— Government of India ask only I. A. S. Officers.

శ్రీ ఎస్. ఆళ్వారుదాసు :— మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషను నుంచి కమిషనర్లుగా పనిచేసే వారిని పంపాలని అన్నారు కాని ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లనే పంపాలని అనలేదు. ఒకసారి ఎ.పి.ఎస్. పి. ఎస్ వారిని పంపారు. కమిషనర్లను పంపాలని అన్నప్పుడు డిపార్టుమెంటులో ఎంతోమంది ఉండగా పెంపరరీగా కొంత కాలం మాత్రమే అక్కడ ఉండే వారిని ఎందుకు పంపవలసి వచ్చింది ? వారిని తిరిగి తెప్పించి వారి సర్వీసెస్ ఉపయోగించుకుంటారా ? ఇకముందు డిపార్టుమెంటులో ఉన్న వారినే పంపుతారా ?

శ్రీ వి. నాగేశ్వరరావు :—గౌరవ సభ్యుల సలహా బాగానే వుంది. ఆలోచించి ఏ మేరకు చేయవలెనో చేస్తాము.

శ్రీ పి. వెంకట్రావు :— మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషను డిపార్టుమెంటులో మాత్రమే కాదు మిగతా డిపార్టుమెంటులలో కూడా ఇదే విధంగా జరుగుతుంది. ప్రభుత్వం పరిశీలించి వారి వారి ఇన్‌క్రిమెంట్స్‌ను బట్టి కాక అవసరాన్ని బట్టి పంపే పద్ధతి ఆలోచిస్తారా ?

శ్రీ వి. నాగేశ్వరరావు :— మంచి సలహా, ఆలోచిస్తామని అన్నాము.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి (విశాఖపట్టణం-2) :— విశాఖపట్టణం మునిసిపాలిటీకి ఎప్పుడూ ఐ.ఏ.ఎస్. వారిని వేసే వారు. అక్కడ ఈశ్వరీకరణ స్థితిలో నాయక్ గారిని వేసారు. ఇప్పుడున్న కమిషనరు ఐ.ఏ.ఎస్. కేడరుకు చెందిన వారు కాదు. ఆయనను అక్కడ వేయడం వల్ల మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషను చక్కగా జరగడంలేదు, మంత్రిగారి బంధువుమని చెబుతూ అక్కడ ఎడ్మినిస్ట్రేషను సరిగా జరగడంలేదు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి తెచ్చారు, కనుక అక్కడ ఐ.ఏ.ఎస్. ఆఫీసరును వేస్తారా ?

(శ్రీ వి. నాగేశ్వరరావు :—ఇంతకుముందు ఐ.ఏ.ఎస్. ఆఫీసరును వేయాలని నిర్ణయం మార్చారు. ఇప్పుడు ఆ నిర్ణయం మార్చారు. మునిసిపల్ ఎడ్మిని స్ట్రేషను నుంచి సీనియర్ ఆఫీసర్‌ను వేయాలని నిర్ణయం తీసుకున్నారు.

DECLARATION OF A. P. AS SURPLUS STATE IN POWER GENERATION

392—

*1793 Q.–Sri A. Eswara Reddy (Tirupathi) :—Will the Minister tor Finance and Power be pleased to state :

(a) whether the State of Andhra Pradesh is declared as an surplus State in the matter of power generotion;

(b) whether it is also a fact that APSEB is cutting power supply in certain areas; and

(c) if so, the reasons therefor ?

ఆర్థిక విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ జి. రాజారాం) :–(ఎ) రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి అవసరాలను పూర్తిగా తీర్చడంలో మన రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించింది.

(బి) లేదండీ. అన్ని ప్రాంతాలకు ఎట్టి కోత లేకుండా విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతున్నది.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :— ఈ ప్రశ్న వేసిన ఆరు నెలలకు జవాబు చెబుతున్నారు. నిన్న యూనియను మినిస్టర్ రామచంద్రన్ గారు చెప్పారు "It would not only be self—sufficient in power but also be treated as surplus State by the end of the current (Fifth) plan." తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌లను సర్‌ప్లస్ స్టేటులుగా పరిగణిస్తాం అంటున్నారు. వేరొక ప్రక్క ఇంటరప్షన్స్ జరుగుతున్నాయి.

(శ్రీ జి రాజారాం :— సర్‌ప్లస్ స్టేటు అనలేదు. కోతలు ఎక్కడా లేవు. There are no staggerings for supply of power regularly to all the customers.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— మంత్రిగారు సర్‌ప్లస్ అనే మాట ఉపయోగించలేదు. ఈ నాడుండే అవసరాలు తీర్చే శక్తి ఉండవచ్చును కాక రాష్ట్రంలో పెరుగుతున్న అవసరాలు తీర్చడానికి ఆరవ ప్రణాళిక చివరికి మనం స్వయం సమృద్ధి సాధిస్తామని మంత్రి గారు అంచనా వేస్తున్నారా ?

(శ్రీ జి. రాజారాం :— డిమాండు పెరుగుతున్న దృష్ట్యా మన రాష్ట్రంలో అనేక ప్రాజెక్టుల నిర్మాణం జరుపుకుంటున్నాము. ఆరవ ప్రణాళిక చివరకు స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా కొంతవరకు సర్‌ప్లస్‌గా ఉండవచ్చునని ఆశిస్తున్నాము.

శ్రీ జి. సుందర రామయ్య (అల్లూరు) :— మన పర్ కాపిటా కన్‌సంప్షన్ 75 యూనిట్లు ఉన్నప్పుడు అది స్వయం సమృద్ధి అవుతుందా ? డిమాండు పెరగడానికి తేలిగ్గా కనెక్షన్స్ ఇవ్వడానికి ట్రాన్స్‌మిషన్ లైన్స్, ఉన్న జనరేటింగ్ కెపాసిటీ యుటిలైజ్ చేయడానికి పథకాలు ఆలోచించి ఎక్జిక్యూట్ చేయబోతున్నారా ?

శ్రీ జి రాజారాం :— మన పర్ కాపిటా కన్‌సంప్షన్ 75 యూనిట్లు కాదు, ఇప్పుడు 100 యూనిట్లు దాటాము. ఉత్పత్తి ఐన విద్యుచ్ఛక్తి వినియోగానికి ఈ సంవత్సరం పెద్ద ఎత్తున 22 కోట్ల ఖర్చుతో ట్రాన్స్‌మిషన్ లైన్స్ వేస్తున్నాము.

శ్రీ పి శ్రీరామమూర్తి (ఆముదాలవలస) :—రాజారాం గారు విద్యుచ్ఛక్తి మంత్రి ఐన తరువాత మన ఉత్పత్తి 600 మె.వా. నుండి 1100 మె.వాట్లకు పెరిగింది. కాని డిస్ట్రిబ్యూషన్ ఈక్వల్‌గా జరగడం లేదు. శ్రీకాకుళం జిల్లాలో 27 శాతమే ఎలక్ట్రిసిటీ వచ్చింది. ఎప్పుడు అడిగినా శాసన సభ్యునికి రెండు గ్రామాలు అంటారు. ఈ లెక్కన చేస్తే మెనుకబడిన జిల్లాలలో 25 సంవత్సరాలైనా విద్యుద్దీకరణ పూర్తి కాదు. అటువంటి చోట్ల ఎక్కువగా చేస్తారా?

శ్రీ జి. రాజారాం :—ఇప్పుడు మన ఉత్పత్తి 1658 మె. వాకు పెరిగింది. గ్రామీణ విద్యుద్దీకరణ విషయంలో వెనుకబడిన ప్రాంతాలను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపడుతున్నాము—మినిమం నీడ్స్ ప్రోగ్రాం క్రింద క్లస్టర్ స్కీము క్రింద, వెనుకబడిన ప్రాంతాలను ఇతర ప్రాంతాలతో సమానంగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట) :—స్వయం సమృద్ధి అంటే నిర్వచనం ఏమిటి ? ఇప్పుడున్న పరిస్థితులలో క్లస్టర్డ్ స్కీం అంటే గ్రామం వరకు వెళ్ళి స్తంభం పాతడమేతప్ప లోపలికి తీసుకుపోవడంలేదు. కాగితం మీద ఆ గ్రామం ఐనట్లు వ్రాసుకుంటున్నారు. విద్యుదీకరణ ఐన గ్రామాలలో కూడా బావుల కోసం ఇండ్ల కోసం పెట్టుకున్న అప్లికేషన్లు ఎన్నో ఉండిపోతున్నాయి. దరఖాస్తులు కూడా ఇవ్వడంలేదు. స్తంభం కూడా పాతడంలేదు. దేనిని ఆధారంగా చేసుకుని స్వయంసమృద్ధి అంటున్నారు. విద్యుదీకరణ ఐన గ్రామాలు ఎన్ని ఉన్నాయి? కనెక్షన్స్ కావాలని డిమాండు ఎంత ఉంది?

శ్రీ జి. రాజారాం :—గ్రామీణ విద్యుదీకరణ జరుగుతున్న సంగతి తమకు తెలుసు. విద్యుచ్ఛక్తి కొరతకాదు కారణం. దీనికి సంబంధించి వేరే కారణాలున్నాయి. ప్రతీ సంవత్సరం సుమారు రెండువేల గ్రామాలు చొప్పున చేస్తూ పోతున్నాము. ఒకేసారి అన్నీ చేయడం సాధ్యంకాదు. ఈమధ్య బావులకు కనెక్షన్స్ కొంచెం తక్కువగా ఇస్తున్నాము. కండక్టర్ల కొరతవల్ల ఆట్లా జరుగుతోంది. దానిని సరిచేయడానికి ప్రయత్నం చేస్తున్నాం ఈనాడు రాష్ట్రంలో 28 వేల పంపు సెట్లు అప్లికేంట్లు ఉన్నారు. ఈ సంవత్సరం 40 వేలు టార్గెటు పెట్టుకున్నాం.

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు :—గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమంలో పవరు నిలిపడగా ఉన్నప్పటికి ఎక్కువ గ్రామాలు విద్యుదీకరణ కాకపోవడానికి కారణం హైటెన్షన్ లైన్స్ కాస్టు వయబులిటి లెక్కలోనికి వచ్చేందుకి ఎక్కువ కంట్రిబ్యూషను కావలసి వస్తున్నది. హైటెన్షన్ లైన్సు ఎక్టుచేసే కార్యక్రమం ఎలక్ట్రిసిటి బోర్డు తీసుకుని వయబిలిటీకి లెక్కలోనికి తీసుకోకుండా ఉంటే ఎక్కువ గ్రామాలకు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. అవిధంగా చేస్తారా ?

(శ్రీ) బి రాజారాం :—విద్యుదీకరణ చేస్తూపోతూ వుంటే అన్నిగ్రామాలు లాభసాటిగా వస్తాయి. ఒక గ్రామము నుంచి 20 మైళ్ళలో వున్న మరొక గ్రామము ఎలక్ట్రిఫై చేయాలంటే అన్ రెమ్యూనరేటివ్ అవుతుంది. ప్రక్కన వున్న గ్రామాలకు చేస్తున్నప్పుడు ఇంకొకగ్రామానికి యిస్తే రెమ్యూనరేటివ్ అవుతుంది. యిది పెద్ద సమస్యకాదు.

Declaration of A.P. as forward State in the Matter of rural Electrification

393—

*1794 Q.—Sri A. Eswara Reddy :—Will the Minister for Finance and Power be pleased to state.

(a) whether the State of Andhra Pradesh is declared as a forward State by Government of India in the matter of rural electrification; and

(b) if so, on which basis?

9-20 a.m.

(శ్రీ) జి.రాజారాం :—(ఎ)గ్రామీణ విద్యుదీకరణ విషయంలో మన రాష్ట్రాన్ని ఏ ఏ రాష్ట్రంగా గ్రామీణ విద్యుదీకరణ సంస్థ వర్గీకరించింది.

(బి) అఖిల భారత స్థాయిలో జరిగిన విద్యుదీకరణ ఆధారంగా, గ్రామీణ విద్యుదీకరణ సంస్థ అన్ని రాష్ట్రాలను ఆయా రాష్ట్రాలలో జరిగిన విద్యుదీకరణ. అఖిల భారత సరాసరి కంటె ఎక్కువగా వుంటే 'ఏ ఏ' రాష్ట్రాలుగాను. తక్కువగా వుంటే 'ఏ బి' రాష్ట్రాలుగాను వర్గీకరించింది. విద్యుదీకరణలో మన దేశపు సరాసరి స్థాయిచే దాటిన వాటిని అభివృద్ధి చెందిన రాష్ట్రాలుగా ఉంటే ఏ ఏ రాష్ట్రాలుగాను, మిగిలిన వాటిని ఏ బి రాష్ట్రాలుగాను వర్గీకరించింది.

(శ్రీ) ఎ. ఈశ్వరరెడి :.. దీనిలో గమ్మత్తు వుంది మెయిన్ విలేజెస్ చేస్తారు. హేమ్‌లెట్స్ చేస్తారు. దాని ప్రకారమయితే ఫార్వర్డ్ స్టేటు అని చెప్పాలి. మొత్తముగా పరిశీలిస్తే బ్యాక్‌వర్డ్ స్టేటుగా నడుస్తున్నది. హేమ్‌లెట్స్ చేసి మెయిన్ విలేజెస్ మానివేయడం జరుగుతున్నది. దానికి ఏమి చెబుతారు.

(శ్రీ) జి. రాజారాం :—దీనిలో గమ్మత్తు ఏమీలేదు. మన రాష్ట్రంలోని 27,443 గ్రామాలకు కోడ్ నంబర్సు వున్నాయి. విద్యుదీకరణ జరిగిన 16,000 గ్రామాలను చూస్తే ఆల్ ఇండియా ఎవరేజికంటే దాటి వుంటుంది. 32,000 హేమ్‌లెట్స్ వున్నాయి. కనుక ఆల్ ఇండియా ఏవరేజి దాటిలేదని మన రాష్ట్ర ప్రభుత్వ వాదన 32,000 హేమ్‌లెట్స్ చూస్తే మనము 31 శాతానికి వస్తాము.

దీనినిబట్టి బ్యాక్‌వర్డ్ స్టేటుగా ట్రీట్ చేయాలని వాదిస్తున్నాము. సదరన్ స్టేట్సు వరకు పవర్ మినిష్టర్సు కాన్ఫరెన్సులో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. వారు కేంద్ర విద్యుచ్ఛక్తి సంస్థవారికి చెప్పి ఈ ప్రాజెక్ట్స్ విద్యుదీకరణ ఒప్పు కోవలసినదిగా కోరుతారు.

Rural Electrification in Rayalaseema

394—

*372 Q.—A. Eswara Reddy:—Will the Minister for Finance and Power be pleased to state:

(a) whether it is a fact that the erstwhile Rayalaseema Development Board had allotted Rs. 760 lakhs to the A.P.S.E.B. for rural electrification in Rayalaseema; and

(a) whether the entire money has been spent or lapsed?

(శ్రీ జి. రాజారాం :—(ఎ) అవునండి. రూ. 767.80 లక్షలు కేటాయించబడింది.

(బి) 1978 మార్చి వరకు రూ. 729.34 లక్షలు ఖర్చుచేయబడింది. మిగిలిన రూ. 38.46 లక్షలలోను రూ. 18 00 లక్షలు 1978-79 సంవత్సరం బోర్డు బడ్జెటు అంచనాలో కేటాయించబడింది. అవసరమైన మిగతా రూ. 20.46 లక్షలు కూడా 1978-79 సవరించబడిన అంచనాలో చేర్చడానికి ప్రతిపాదించ బడింది. ఖర్చుకాకుండా ఏ మొత్తము మిగిలిపోలేదు.

(శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :.... 767 లక్షలకు సంబంధించినది అన్‌స్పెంట్‌గా పోతోంది రాయలసీమలోని కడప, కర్నూలు జిల్లాలకు విద్యుద్దీకరణకోసము కేటాయించినప్పుడు అన్‌స్పెంట్‌గా వుండిపోతే ఎట్లా? ఇటువంటి సమయములో కొంచెము ఎలా చేయాలి?

మిస్టర్ స్పీకర్ :—ఖర్చు కాకుండా మిగిలి పోలేదు అంటున్నారు.

(శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—లాప్స్ అయిన అమౌంట్ ఎట్లా ఉపయోగిస్తారు?

మిస్టర్ స్పీకర్ :—లాప్స్ కాలేదంటున్నారు.

(శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—అన్‌స్పెంట్ అని చెప్పండి. వెర్బల్ జగ్లరీగా వుంది కాని ఏని జరగడములేదు.

(శ్రీ వూల ఘబ్బయ్య :—రాయలసీమ బోర్డు వారు కేటాయించారు. అయితే 2.5 రిటరన్ రాలేదని ఈ డబ్బును ఖర్చుపెట్టలేక పోయామని చెబుతున్నారు. 12.5 రిటరన్ ప్రాంతాలకు వర్తింపచేయకుండా ఈ మొత్తమును ఖర్చు పెడతారా?

(శ్రీ జి. రాజారాం :—12.5 లేదు ఏమీ లేదు. రు 767 లక్షలు కేటాయిస్తే రు. 729 లక్షలు ఇదివరకే ఖర్చు అయినది తక్కిన రు. 34 లక్షలలో 18 లక్షలు 78-79 లో పెట్టాం. అదనంగా కావలసివస్తే రు. 20 లక్షలు ఈ

సంవత్సరం ఖర్చు పెట్టడానికి సిద్ధముగా వున్నాం మిగిలేది ఏమీ లేదు. అనేక సందర్భాలలో రాయలసీమ బోర్డువారు ఈ ప్రశ్న తెస్తే లెక్కలు చూసుకోండి డబ్బు అంతా ఖర్చు పెట్టిస్తాను అంటే వారు సంతృప్తి పడ్డారు.

IRRIGATION POTENTIAL UNDER POCHAMPAD PROJECT

395—

*267 Q.—Sri S. Jaipal Reddy (Kalwakurti): -Will the Minister for Major Irrigation be pleased to state :

(a) the extent of land under irrigation potential under the Pochampad Project upto April, 1978,

(b) whether the target prescribed has been achieved; and

(c) the original schedule for cement lining of the canal and whether this has been kept up ?

(శ్రీ జి.వి. సుధాకరరావు (పెద్ద తరహా నీటి పారుదల శాఖా మంత్రి):-

(ఎ) పోచంపాడు ప్రాజెక్టు క్రింద 1977 జూలై ఆఖరుకు 2.49 లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించబడింది. 1978 జూలై నాటికి మరో 6000 ఎకరాలను కూడా నీటి పారుదల క్రిందకు తేవ డం జరిగింది. దీనితో ఆ ప్రాజెక్టు క్రింద మొత్తం 2.55 లక్షల లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించబడింది.

(బి) అవునండీ.

(సి) కాలువలోపలి భాగానికి సిమెంటు వేసే పని 42/4 మైలు (68.50 కి. మీ.) వరకు కేటాయించబడింది. ఈ కాంట్రాక్టు ఆంధ్రప్రదేశ్ స్టేట్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషనుకు ఇవ్వబడింది. ఒప్పందం ప్రకారం, ఈ పని 1978 జూన్ ఆఖరుకు పూర్తి చేయ వలసివుంది. అయితే అమెరికా, బ్రిటన్ రష్యా దేశాలనుండి యంత్రాలుదిగుమతి కావడంలో జాప్యంజరిగినందున మరియు తదితర అనివార్య పరిస్థితుల వల్ల, కార్పొరేషను 1978 జూన్ ఆఖరుకు పనిని పూర్తి చేయలేకపోయింది. గడువు కాలం 1978 జూన్ ఆఖ రుకు పెంచబడింది. ఎదో బహుకొద్ది పాటి పని తప్ప. మిగతా పని అంతా పూర్తి చేయబడింది. 42/4 మైలునుండి 72/1 మైలు వరకు కాలవలోపలి భాగానికి సిమెంటు వేసే పనిని కూడా వివిధ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగింది. ఆ ఏజెన్సీలు పనిని చేపట్టాయి. ఈ ఏజెన్సీలు 1979 జూన్ వాటికి పనిని పూర్తి చేయాలని నిర్ణయించ బడింది.

SUPPLY OF WATER TO DROUGHT PRONE AREAS OF NALGONDA AND MAHBOOBNAGAR DISTRICTS FROM SRISAILAM PROJECT

396—

*1448–J Q — Sarvasri P. Goverdhan Reddy (Munugodu) and K. Narsimha Reddy (Bhongiri).— Will the Minister for Major Irrigation be pleased to state ·

(a) whether it is a fact that Government of Andhra Pradesh have submitted a case to the Krishna River Water Tribunal to supply the water to Drought prone areas of Nalgonda and Mahoobnagar Districts from Srisailam Project; and

(b) if so, the action taken in the matter ? 9-30 a. m.

(శ్రీ జి. వి. సుధాకరరావు:—

(ఎ) ఈ విషయంలో నల్గొండ, ఖమ్మం, జిల్లాలలోని ప్రాంతాలకు, వరంగల్లు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని కొన్ని భాగాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక విచారణాంశాన్ని దాఖలు చేసినమాట వాస్తవమే. అయితే, మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి చేయలేదు.

(బి) ట్రిబ్యునలు ఈపథకంక్రింద కృష్ణానది నుండి ఎట్టి నీరు కేటాయించ లేదు. అందువల్ల ఎట్టి తదుపరి చర్య తీసుకోలేదు.

(శ్రీ పి. గోవర్ధన రెడ్డి :—కృష్ణానది జలాల విషయంలో హైదరాబాదు స్టేటుకు, మద్రాసు స్టేటుకు ఒక ఎగ్రిమెంటు జరిగింది. దాని ప్రకారం నల్గొండ కమ్మం జిల్లాలకు నీరు సప్లయి చేశారా ? కృష్ణానది నీరు తెలంగాణా ప్రాంతానికి రావలసిన భాగం ప్రకారం పంపిణి చేయటానికి ఇంకా ఎన్ని ఎకరాలకు నీరు సప్లయి చేయవలసివుంది ? శ్రీశైలం రిజర్వాయరు నుండి అయితే మహబూబ్ నగర్‌కు వస్తుంది కనుక ఆ రిజర్వాయరు ద్వారా సప్లయి చేయించటానికి ప్రభుత్వం ఏదైనా ప్రణాళిక రూపొందించిందా ? రూపొందించక పోతే వెంటనే ఒక సర్వే పార్టిని వేసి సర్వే చేయిస్తారా ?

(శ్రీ జి. వి. సుధాకరరావు :—ప్రతి విషయంలో సర్వే చేయడం ప్రతి విషయంలో ఇన్వెస్టిగేషన్ జరిపించడం, ఏది సాధ్య మయితే అది చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ :—తరువాత ప్రశ్న...

(శ్రీ పి. గోవర్ధన రెడ్డి .—ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ఇది చాలా ముఖ్యమైన ఇస్యూ. దీనికి మీరు టైమ్ ఇవ్వాలి అధ్యక్షా,

(శ్రీ ఎన్. కైపాల్ రెడ్డి :—అధ్యక్షా, ప్రశ్నలు ఇదే రోజేషనులో వుండటం వల్ల కొందరి మంత్రుల ప్రశ్నలు ఎప్పుడూ ఆఖరున ఉండటం వల్ల అవి మూల

పడుతున్నాయి. ఎంత ప్రధానమైన ప్రశ్న అయినప్పటికే సమాధానాలు రాని ప్రమాదం వుంది కనుక ఇది కూడా రోజేషన్ పద్ధతిలో వుంచే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—ఏమి చేసినా అంతే 25 నుండి 20 కి తగ్గించాము. 20 నుండి 15 చేశాము, 15 నుండి 10 చేసినా అదే జరుగుతుంది. వున్న క్రైమ్‌ను ఎడ్జెస్ట్ చేసికోవాలి.

(శ్రీ) పి. గోవర్ధనరెడ్డి :— మహబూబ్‌నగరు జిల్లా విషయం చెప్పలేదు.

(శ్రీ) జి. వి. సుధాకరరావు :—నేను నా సమాధానంలో మెహబూబ్‌నగర్ గురించి చెప్పక పోవడానికి కారణం మహబూబ్‌నగర్ కెనాల్‌కు, శ్రీశైలం సౌత్ కెనాల్ గ్రావిటి ఫ్లో ద్వారా నీరు రాదు. అందుకొరకు మహబూబ్‌నగర్ విషయం చెప్ప లేదు. మహబూబ్‌నగర్ నీరు అవసరం లేదని కాదు. వేరే విధానంగా వేరే పద్ధతులలో మహబూబ్ జిల్లాకు నీరు తీసుకునే అవకాశం లేదనీ గాదు. కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ ముందు మహబూబ్‌నగర్ గురించి చెప్పబడింది. మూడు ప్రాజెక్టుల గురించి చెప్పబడింది. ఒకటి భీమా ప్రాజెక్టు. రెండు అప్పర్ కృష్ణా ప్రాజెక్టు. మూడు తుంగభద్ర లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ దురదృష్టవశాతూ ఈ మూడు ప్రాజెక్టుల హెడ్‌వర్క్స్ కర్నాటకల్లో వుండటం వల్ల కర్నాటకవారు మనకు నీరు ఇవ్వటానికి నిరాకరించారు. దానిని ట్రిబ్యునల్ వారు ఒప్పుకున్నారు. అయితే మహబూబ్‌నగర్ జిల్లా దుస్థితిని ట్రిబ్యునల్ గ్రహించి మహబూబ్‌నగర్ కొరకు 7.80 టి.ఎమ్.సి, నీరు జ్యూరాల ప్రాజెక్టు క్రింద కట్టుకోవలసిందని చెప్పారు ఈ ప్రాజెక్టు ఇన్వెస్టిగేషన్‌లో వుంది. దానివల్ల కర్నాటకలో కొంత ప్రాంతం మునిగిపోతుందని అన్నారు, మన ఇంజనీర్లు 2 వేల ఎకరాలంటే కర్నాటక ఇంజనీర్లు 5, 6 వేల ఎకరాలన్నీ అన్నారు. అయినా శుభవార్త ఏమిడంటే భూమి ముణిగినా అభ్యంతరంలేదని కర్నాటక ప్రభుత్వం వారు అంగీకరించారు. కనుక జూరాల ప్రాజెక్టు తీసుకోటానికి ఎలాటి ఆటంకము లేదు. ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. అది త్వరలో పూర్తి అవుతుంది. సి.పి.డబ్ల్యు.సి.కి పంపబడుతుంది. ప్లానింగ్ కమీషన్ ఆరవ్ర ప్రణాళికలో డబ్బు కేటాయించినప్పుడు జూరాల ప్రాజెక్టు తీసుకోబడుతుంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాంతాల దుస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టుకు తగినంత ప్రాముఖ్యత ఇవ్వాలనే ప్రభుత్వ ఉద్దేశం.

మిస్టర్ స్పీకర్ :—తరువాత ప్రశ్న.....

(శ్రీ) ఎన్ నరసింహారెడ్డి (ముషీరాబాద్) :—అధ్యక్షా, మీరు ఈ విధంగా చేస్తే బాగుండదు.

మిస్టర్ స్పీకర్ :—మీరు కూర్చోండి.

(శ్రీ) ఎన్. నరసింహారెడ్డి :—ఈ స్థానంలో వుండి తెలంగాణా ప్రాంతం విషయం వచ్చినప్పుడు మీరు ఈ విధంగా వ్యవహరించడం బాగుండదు. మాకు మాట్లాడే అవకాశం లేకపోతే మంచిగా వుండదు.

మిస్టర్ స్పీకర్ :—మంచిగా వుండకపోతే you do whatever you like.

(శ్రీ) ఎన్. నరసింహారెడ్డి :— తెలంగాణాలో నల్గొండ చాలా వెనుకబడిన ప్రాంతం. దానిగురించి మంత్రిగారు పరైన సమాధానం చెప్పలేదు. మీరు అవకాశం ఇవ్వకపోవడం అన్యాయం తెలంగాణా ప్రాంతాన్ని మీరు నిర్లక్ష్యం చేయటం కాగా వుండదు.

తెలంగాణ ప్రాంతాన్ని నెగ్లక్ట్ చేస్తున్నారు. అన్ని విషయాలలో అన్యా 9-40 a.m.
యం చేయడం జరుగుతున్నది. మీరు యీ విధంగా చేస్తే న్యాయం కాదు.

మిస్టరు స్పీకరు:— మీరు దయచేసి కూర్చోవాలి.

Please resume your seat. I am not going to yield on toat point. This is not the way how to behave. I will ask the Member to withdraw from tue house. There is no other way. Please withdraw that statement. Question hour is over.

(శ్రీ) ఎన్. నరసింహా రెడ్డి :— క్వశ్చన్ అవర్ యీజ్ ఓవర్ అంటే తెలంగాణాకు యీ విధంగాxxx వ్యవహరిస్తే మాత్రం అన్యాయం.

Sri C. Janga Reddy– (Rose to speak)

Mr. Speaker :I requast Mr. Janga Reddy to resume its seat. జంగారెడ్డి గారు మీరు ఏకిభవించడం తప్పు. It is very bad Mr. Narsimha Reddy. You must resume your seat Mr. Janga Reddy. It is not the question of Telangana. I request the Leader of the Opposition.

దయ వుంచి మీ సభ్యులను అదుపులో పెట్టుకోవడం మంచిది. This is not the way to behave.

(శ్రీ) గొతు లచ్చన్న (సోంపేట) :— ఏ సందర్భములో యీ ప్రశ్న వచ్చింది?

మిస్టరు స్పీకరు :— మహబూబ్‌నగరుకు వాటరు యిచ్చే విషయములో గోవర్ధన రెడ్డి ప్రశ్న వేశాడు. ఇంకొక ప్రాజక్టు వుంది దాని ప్రకారం మీకు వస్తున్నాయా అంటే దాని యిన్వెస్టిగేషను జరుగుతున్నది అని జవాబు చెప్పారు. I have gone to the next question because already 10 minutes are over after the question-hour అని చెబితే వారు చెప్పింది, మా తెలంగాణాకు అన్యాయం జరిగింది, ఆ ప్రశ్నకు సమాధానం తెబుకారాxxx అని దీర్ఘమైన మాట మాట్లాడుతున్నారు. అది చాల పొరపాటు అని మేము భావిస్తున్నాము.

(శ్రీ) ఎన్. నరసింహా రెడ్డి :— మా ప్రాంతములో అన్యాయం జరుగుతున్నది గనుక బాధపడుతున్నాము.

Mr. Speaker -This is not the way to conduct oneself. ఈ రకంగాxxx" I am saying that these words would be expunged from the record?. అయినప్పటికీ ఆది పార్లమెంటరీ సాంప్రదాయానికి విరుద్ధం. వది నిమిషాలు అలు పోతుంది. తెలంగాణా విషయములో ఒక సభ్యుడు మెంటరీ అడిగారు. దానిపట్టxxx అనే మాట సభ్యులు చెప్పడం చాలా దురదృష్టకరము.

---

xxx Expunged as ordered by the Chair.

(శ్రీ) గౌతు లచ్చన్న :—xxx అనే మాట సమర్థనీయం కాదు. ఇంపార్టెంటు ప్రశ్న అన్నప్పుడు తగిన పూర్తి సమాధానం రానప్పుడు అధ్యక్షుల వారు పోస్ట్‌పోన్ చేస్తే మరొకసారి దాని గురించి మాట్లాడుకోవచ్చు.

మిస్టరు స్పీకరు :— ఇప్పటికి పది నిమిషాలు దాటిపోయింది. ఈ ప్రశ్నకు సమాధానం రాలేదని యింకొక రోజు వాయిదా వేస్తే బాగుంటుందని చెప్పవచ్చు. సమాధానము వచ్చేవరకు xxx అంటే ఎట్లా?

(శ్రీ) గౌతు లచ్చన్న :— ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టరు స్పీకరు :— వారు అడుగాలి.

(శ్రీ) గౌతు లచ్చన్న :— ఎవరైనా అడుగవచ్చు.

మిస్టరు స్పీకరు :— నేను చెప్పినదానిని వినకxxx అనే మాటను మీరు సమర్థిస్తున్నారా?

(శ్రీ) గౌతు లచ్చన్న :— సమర్థించడం లేదని చెప్పాను.

(శ్రీ) వి బి. తిరుమలయ్య (విశాఖపట్నం) :— పాయింటు ఆఫ్ ఆర్డరు వారి పార్టీ లీడరు వున్న తరువాత ఆ లీడరు మాటలు వినకుండా వుంటే ఎట్లా? వారి లీడరు అదుపులో పెట్టుకోకుంటే ఎట్లా?

(శ్రీ) గౌతు లచ్చన్న :— మా సభ్యులు లీడరు అదుపులో లేరని చెబుతున్న వారు సభానాయకుల అదుపులో ఎంతమంది వున్నారో వారు చెప్పాలి.

(చాలా మంది గౌరవ సభ్యులు లేచి నిలబడిరి)

(శ్రీ) ఎస్. జయపాల్ రెడ్డి :— దానికి నిదర్శనం అదే.

Mr. Speaker :— Let us proceed with the business. Question hour is over. All the answers to the remaining questions, will be placed on the Table of the House. Now I am going to the next item on the Agenda

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, సాధ్యమైనంతవరకు ఎక్కువ ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడం ఉప ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడం అవసరమనే విషయం చెప్పనక్కర లేదు. సమయం అయిపోయిన తరువాత సమయాన్ని కాపాడాలనే తొందరలో తమరు వేరే ఎజండా తీసుకోడానికి ప్రయత్నం చేసినప్పుడు మేము ఆందోళన వ్యక్తం చేసిన మాట నిజం. ముఖ్యమైన ప్రశ్నకు యింకా వివరాలు కావాలని కోరుతున్నప్పుడు— ఆ సందర్భములో సమయం కాపాడాలనే తొందరలో వున్నప్పుడు—తెలంగాణాకు గాని ఏ ప్రాంతానికి గాని అన్యాయం జరిగితే—తమరు అన్యాయం చేస్తున్నారనే వాదన వాదనే కాదు. ఐనా: సభ్యుల వుద్దేశం అదే. ఇది సందర్భశుద్ధి లేదని మనవి చేస్తున్నాను. ప్రశ్నల ప్రాముఖ్యతను గమనించి సమయం యిస్తే మంచిది. వాయిదా వేస్తే యింకా మంచిది. తెలంగాణాకు కావలసిన వివరాలు కోరుతున్నారు. అది దృష్టిలో పెట్టుకొని సహకరించాలి.

××× Expunged at ordered by the chair

డాక్టరు యం. చెన్నారెడ్డి —ఒకటి మనవి చేస్తాను. ఈ సందర్భముతో ఒక సూచన చేయ దలచుకున్నాను. గౌరవ సభ్యులు చెప్పారు. ఆర్డరు ఆఫ్ మినిస్టర్సులో ప్రతిసారి కొన్ని డిపార్టుమెంట్సు మిగిలిపోతున్నాయి అని. కాబట్టి రొటేషన్ ప్రకారం చేయండి? ఒక్కొసారి ఒకరమైన క్వశ్చన్సుకు ప్రైయారిటి వస్తుంది. దానివల్ల కొంత సాటిస్‌ఫాక్షన్ వుంటుంది. ఒక సైము పెట్టినప్పుడు ఆ సైము దాటిపోతే-ఆ పాంతానికి అన్యాయం అయిందని అనుకున్నప్పుడు మరొక రూపములో హౌస్ ముందుకు తీసుకురావచ్చు, చర్చించవచ్చు. గౌరవ సభ్యులయొక్క బెదరింపులు, గట్టిగా కేకలు పెట్టి మాట్లాడడం గాని మీరు యిచ్చిన రూలింగు మీద చెప్పడం గాని మంచిది కాదు. వారు అంగీకరిస్తున్నారు. రొటేషను పెట్టి చేంజ్ చేస్తే నెక్స్ట్ సైము యిరిగేషన్ మొదట రావచ్చు. డిస్కషన్ చేసుకోవచ్చు, మాకు అభ్యంతరం లేదు.

(శ్రీ) గౌతు లచ్చన్న :—అందువల్ల యీ ప్రశ్నను మరొకసారికి వాయిదా వేయండి.

మిస్టరు స్పీకరు :—లచ్చన్నగారు. ఏ ప్రాంతానికి అయినా ఒక xxx నిర్ల క్ష్యం అనే ప్రశ్న ఎప్పుడు వుదయించ లేదు. సప్లి మెంటరీలకు అవకాశం యివ్వకపోతే మమ్మల్ని గాగ్ చేశారంటారు, యిస్తే ఒక ప్రశ్నకు 15, 20 నిమిషాలు తీసుకుంటారు. ఇంపార్టెంటు ఏదో నిర్ణయిస్తే, మీకు యింపార్టెంటు అంటారు. అందుకని యిక మీదట ఏ ప్రశ్నకు ఎంత సైము పెట్టుకోవాలో మీరు కొంత నిగ్రహముతో చూచుకోవాలని చెబుతున్నాను. క్వశ్చన్ అవరు కావడముతోనే మిగిలిన ప్రశ్నలకు ఆన్సర్సు టేబులుమీద పెట్టబడుతాయని మనవి చేస్తున్నాను లేనిపోని అపోహలు ఎందుకు? ఎవరికైనా గౌరవసభ్యులకు తృప్తికరంగా సమాధానం రాలేదంటే పోస్ట్‌పోన్ చేయమని అడగండి, దాని గురించి చూద్దాము.

(శ్రీ) గౌతులచ్చన్న .—ఈ ప్రశ్నను దయచేసి పోస్టుపోన్ చేయండి అని అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకరు .—దాని గురించి ఆలోచన చేద్దాము

(శ్రీ) గౌతు లచ్చన్న :—ఆలోచన చేద్దామంటే...

Mr Speaker - Because it is over. పునర్విచారణ చేయాలిగదా. అది యింపార్టెంటు ప్రశ్న అయినప్పుడు వాయిదా వేసుకొని యింకొకసారి మాట్లాడుకుందాము.

Mr. P. Janardan Reddy (Kamalapur) :—Sir, it is very important.

Mr. Speaker :—There is a way of putting the question. దాన్ని అతిక్రమిస్తే సభా మర్యాద ఎట్లా వుంటుంది?

(శ్రీ) ఎన్. నరసింహారెడ్డి:—నేను ఒక సప్లి మెంటరీ అడిగాను. నేను ఎప్పుడు లేచినా మీరు ఎలా చేయరు.

××× Expunged as ordered by the chair.

మిస్టరు స్పీకరు:—మీరు దయచేసి కూర్చోండి.

(శ్రీ) ఎస్. నరసింహారెడ్డి:—కూర్చుంటాను గాని నేను యీ రోజు ఒక క్వశ్చను వేస్తే దానికి సమాధానం చెప్పకుండా డ్రాగాన్ చేస్తేఎట్లా?

మిస్టరు స్పీకరు:—నేను చెప్పిన విషయాలలో వుంటే రూల్సు క్రింద తీసుకురండి. నాకు అభ్యంతరం లేదు. నాకు అందరు సమానమే.

(శ్రీ) పి. అప్పారావు (రామచంద్రాపురం) :—

x x x x x x

(శ్రీ) ఎస్. జయపాల్ రెడ్డి:—ఒక పని చేయండి. మీకు అవకాశం రాక పోతే యిటు ప్రక్కకు రండి.

మిస్టరు స్పీకరు:—అప్పారావుగారు, మీ సూచన గ్రహించబడుతుంది.

(శ్రీ) ఎస్. జయపాల్ రెడ్డి:—అధ్యక్షా, కోపములో సాంప్రదాయ మార్చారు. సమయం అయిపోయిన తరువాత అన్సరు చదవాలి. అంత ముఖ్య మైన ప్రశ్న వుంటే అధ్యక్షులవారు డిస్క్రిషను వుపయోగించు సప్లి మెంటరీకి అవ కాశం యివ్వవచ్చు. అదే సంప్రదాయం వుండాలి. సమాధానాలు చేబులు మీద పెట్టుంతే సాంప్రదాయం మంచిది కాదు.

9-50 a m.

మిస్టర్ స్పీకరు :-ఒక సాంప్రదాయం పెట్టుకున్నప్పుడు అందరం పాటిం చాలి కదా? Every body must play the game according to the rules.

Sri S. Jaipal Reddy:-There are occasions when rules are violated also.

Mr. Speaker : —When rules are violated anarchy will prevail.

(శ్రీ) గొతులచ్చన్న: ఎదో ఒక నిర్ణయం తీసుకొని కేకలువేస్తున్నాము అని ఒక అభిప్రాయం సభలో వ్యక్తం అయింది. ఇప్పుడు పార్లమెంటులో, రాజ్య సభలో చేసే అల్లర్లు చేయాలనే ఉద్దేశం మాకులేదు, అటువంటి సాంప్రదాయాన్ని అవలంభించాలని మాకులేదు, కొత్తగా వచ్చినటువంటి సభ్యుడు పూర్వపుసాంప్ర దాయాలు తెలుసుకొలియకో ఒక బోగట్టా అడిగినప్పుడు, అడగడానికిలేదని ఇంకొకసారి అడగండని-స్పీకరుగారు సర్దుబాటు చేసుకొని వెళ్లాలి. స్పీకరు గారి సర్దుబాటుమీద అసెంబ్లీరెసొల్యూషన్సు ఆధారపడి ఉంటుంది. ఆదికూడా మీరు ఆలో చించాలి,

మిస్టరు స్పీకరు :— ఎంత సర్దుబాటు చేయాలన్నా, ఎంత ఓర్పువహించినా ఎవరి ఇష్టంవచ్చినట్లు వారు ప్రవర్తిస్తున్నారు. దానిని అదుపులో పెడితే మంచిదని నేను భావిస్తున్నాను.

(శ్రీ) గొతు అచ్చన్న:— నాకు తెలిసినంత వరకు స్పీకరుగారికి కొంతమంది సభ్యులగురించి ఏదైనా అభిప్రాయం కలిగితే తమ ఛాంబరులోకి పిలిపించి ఇదే బాగోలేదని చెప్పే ఆచారాలు ఉన్నాయి. నాకు అనుభవం ఉంది. మా అను భవంకూడా మీరు అర్థం చేసుకోవాలి. అర్థంచేసుకొని సభను నడిపించుకోవలసిన

×××Expunged as ordered by the chair.

బాధ్యతమీది. అది ఒక పక్షం వారిది కాదు, అన్ని పక్షాలు చేస్తూఉంటారు, అది సర్దుబాటు చేసుకోవాలి.

మిన్టరు స్పీకరు :— ఏ పక్షంవాళ్లూ చేయకూండా ఉండాలనేదే నేను చెబుతున్నాను.

(శ్రీ) గౌతులచ్చన్న :—అది చేయకుండా చేయాలనే నేను మనవి చేస్తున్నాను.

మిన్టరు స్పీకరు :—ఒక్కొక్కసారి ఎంతచెప్పినా, ఎంత మర్యాదగా చూసినా, ఎంతచేసినా దానిని అతిక్రమించినప్పుడు స్పీకరు ఏమి చేయగలడు?

The only other alternative is to take note as to who is not desirable which I will never take.

SHORT NOTICE QUETIONS AND ANSWERS

FILLING UP OF THE VACANCIES OP SUPERINTENDING ENGINEERS IRRIGATION AND POWER DEPARTMENT

401—A

S.N. Q. No. 2285—U. Sarvasri M. Venkaiah Naidu, G. Sundera Ramaiah, B Niranjan Rao (Malleswaram), Nallapareddi Sreenivasul Reddy and Ch Laxmaiah (Lakshettipeta) :—Will the Minister for Major Irrigation be pleased to state.

(a) the number of vacancies of superintding Engineers in the Irrigation and Power Department in in the State,

(b) the rersons for the delay in filling up of the said posts;

(c) whether provisional Common Gradation List of Executive Engineers has been Published in the Andhra Pradesh Gazette (Part I–Extraordinary) dated 15—5—1978 and

(d) when the said posts of superintending Engineers be filledup?

పెద్ద తరహా నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ) జి. వి. సుధాకరరావు:—

(ఎ), (బి), మరియు (డి): నీటిపారుదల శాఖలో 9 సూపరింటెండింగు ఇంజనీర్ల పదవులు ఖాళీగా వున్నాయి.

8 ఖాళీల విషయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను ఇన్ చార్జి సూపరింటెండింగు ఇంజనీర్లుగా బదిలీ చేయడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. 9వ ఖాళీ విషయం పరిశీలనలో వుంది. 1976 జనవరిలో ఆమోదించబడిన సవరించిన కామన్ గ్రేడేషను లిస్టుపై కొంతమంది ఎగ్జిక్యూటివు ఇంజనీర్లు సుప్రీంకోర్టు నుండి స్టే ఉత్తర్వులు పొందడం వల్ల సూపరింటెండింగు ఇంజనీర్ల పదవులలోగల ఖాళీలను భర్తీ చేయడానికి ఆలస్యమైంది.

(సి) లేదండి. 15—5—1978 తేదీగల ఆంధ్రప్రదేశ్ గెజెట్టు అసాధారణ సంచిక 1వ భాగంలో ప్రచురించబడిన కామన్ గ్రేడేషన్ లిస్టు, కేవలం అసిస్టెంటు ఇంజనీర్లకు సంబంధించినదే.

(శ్రీ) ఎమ్.వెంకయ్య నాయుడు :—తొమ్మిది సూపరింటెండింగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిలో 8 ఎగ్జిక్యూటీవు ఇంజనీర్లను ఇన్‌చార్జి సూపరింటెండింగు ఇంజనీర్లుగా వేస్తామని మంత్రిగారు అంటున్నారు. సూపరింటెండింగు పోస్టు ఎంత ప్రాముఖ్యమైనదో మంత్రిగారికి తెలుసు. 8 పోస్టులను ఖాళీగా వుంచడంవల్ల మొత్తం అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడే అవకాశం ఎక్కువగా వుంది. ప్రభుత్వ కామన్ గ్రేడేషను లీస్టు గెజిట్‌లో పబ్లిష్ చేసింది.. సీనియారిటీ ప్రకారం. ఈ సీనియారిటీ ప్రకారంగా పబ్లిష్ చేసి నటువంటి లీస్టును యాక్సెప్ట్ చేసి వెంటనే వారికి ప్రమోషన్సు ఇవ్వకుండా ఇన్‌చార్జి సూపరింటెండింగు ఇంజనీర్లను పెట్టవలసిన అవసరం ప్రభుత్వానికి ఎందుకు వచ్చింది?

(శ్రీ) జి.వి.సుధాకర రావు :—ఈ సమస్య చాలా వివాదాస్పదమైనది. కామన్ గ్రేడేషను లీస్టు గురించి అంతకు ముందు పేరే ఒక లిస్టు ఉండేది సర్వీసు ఇంటర్ ప్రిటేషను తరువాత కేంద్ర ప్రభుత్వం వేరే రూపంలో ఇచ్చింది ఇచ్చిన తరువాత ఈ గ్రేడేషను లీస్టు తయారు చేయబడింది. అయితే అడ్మినిస్ట్రేటీవ్ ట్రిబునల్ వారు దీనివల్ల ఎవరికైతే నష్టం జరుగుతుందో వారినుంచి అభిప్రాయాలు రిప్రజంటేషన్సు తీసుకోమని అన్నారు. వారి అభిప్రాయాలు తీసుకొంటున్నాము. ఈ మధ్య కొంతమంది సుప్రీం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు కేరళకు సుప్రీం కోర్టు రూలింగు ఇచ్చింది. ఇప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చెంపరతీ సర్వీసెస్ ఇంటర్ ప్రిటేషను క్రింద ఏమి ఇచ్చిందో అది కేరళాకు వర్తించదని చెప్పారు, ఇప్పుడు సుప్రీం కోర్టు ఏమి చెబుతుందో తెలియదు. ఈ విషయం అడ్మినిస్ట్రేటీవ్ ట్రిబ్యునల్ ముందు కూడా ఉంది అది అక్కడ ఉన్నప్పుడు, అడ్మినిస్ట్రేటీవ్ ట్రిబ్యునల్ ఆజ్ఞ లేనిదే ప్రభుత్వానికి ఎలాంటి మార్పులు చేసే అధికారం లేదు. మా దగ్గర ఇన్ని ఖాళీలు ఉన్నాయి, దానిని గురించి ఏమి చేయాలి అని ఎడ్మినిస్ట్రేటీవ్ ట్రిబ్యునల్‌ను అడుగగా ఇన్‌చార్జి ఎరేంజిమెంట్సు చేసుకోవచ్చు అని అన్నారు. అందువల్ల సీనియర్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లను ఇన్‌చార్జి సూపరింటెండింగు ఇంజనీర్లుగా చేయడం జరిగింది. ఇది సుప్రీం కోర్టు, అడ్మినిస్ట్రేటీవ్ ట్రిబ్యునల్సు ముందు వుంది ఈ సమస్యను సుప్రీం కోర్టు, అడ్మినిస్ట్రేటీవ్ ట్రిబ్యునల్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసేవరకు మన ప్రభుత్వం ఈ విషయంలో చేసే అవకాశం లేదు.

10-00 a.m.

(శ్రీ) ఎట్.వెంకయ్య నాయుడు :—ఇది చాలా అన్యాయం. ఈ 8 సూపరింటెండింగు ఇంజనీరు పోస్టులను ఎవరైతే కామన్ గ్రేడేషను లీస్టు ప్రకారం వస్తున్నారో వారంతా ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు. ఈ 8 సూపరింటెండింగు ఇంజనీరు పోస్టులు ఆంధ్ర వారికి వస్తున్నాయని ఈ ప్రభుత్వం ఈ లీస్టును తొక్కిపెట్టిందని ఆరోపణ చేస్తున్నాను. కామన్ గ్రేడేషను లీస్టు ప్రకారం పొమ్మని సుప్రీం కోర్టు రూలింగు ఇచ్చింది. అయినప్పుడు ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తున్నది? ఈ సమస్యకు అంతం ఎప్పుడు జరుగుతుంది? ఈ పోస్టులను ఎప్పటికి ఫిల్ అప్ చేస్తారు? ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లను ఇన్‌చార్జిగా వేసాము అంటున్నారు. కామన్ గ్రేడేషను లీస్టు ప్రకారం ఎవరైతే వస్తున్నారో వారిని ఇన్‌చార్జి సూపరింటెండింగు ఇంజనీగా అప్పటి వరకు వేస్తారా?

(శ్రీ జి.వి.సుధాకర రావు :—కామన్ గ్రేడేషన్ లిస్టు ప్రభుత్వం దృష్టిలో ఉండదు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆ లిస్టు పబ్లిష్ అయిన తరువాత 9 నెలలలో రిప్రజంటేషను తీసుకొని మేము విచారిస్తాము. అంత వరకు వాయిదా వేయమని అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ చెప్పడం వల్ల ఆ లిస్టు చేయలేదు. ఇది తెలంగాణా, ఆంధ్ర అన్న గౌరవ సభ్యులు చెప్పడం చాలా పొరపాటు. ఈ సర్వీసు మాటర్సు ఏవైతే ఉన్నాయో అవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినవి. అక్కడ తెలంగాణా ఆంధ్ర అని పక్షపాతం రాదు. అలాగే సుప్రీం కోర్టులో కూడా ఉండదు. అలాగే అడ్మినిస్ట్రేటివ్ ట్రిబునల్‌లో ఉండదు డిసెయిల్స్ కావాలంటే నా దగ్గర ఉన్నాయి. అవి ప్రాతమూలంగా ఇవ్వజాలతాము. కొంత మంది ఆంధ్ర ఇంజనీర్లే సుప్రీం కోర్టుకు పోతున్నారు. ఇది ఆంధ్ర, తెలంగాణా అని కాదు. ఇది వ్యక్తుల రక్షణ.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—నేను అడిగింది వారు అర్థము చేసుకోలేదు. ఈ 9 మంది, కామన్ గ్రేడేషన్ లిస్టు ప్రకారం గెజిట్‌లో పబ్లిష్ చేయబడిన వారందరూ కూడా ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారు. అందువల్ల ఈ ఆలస్యము జరిగింది అని నేను చెబుతున్నాను. అంతేగాని సుప్రీం కోర్టు ఆంధ్ర, తెలంగాణా భేదము పెట్టుకుంటుందని నాకు భయం లేదు. అలాంటి ఆలోచన లేదు ఈ 9 మంది సూపరింటెండింగు ఇంజనీర్లను మీరు సూపరణీగా ఇన్‌చార్జిగా ఎందుకు వేయకూడదు? దీనికి ప్రభుత్వం వెనుకాడ వద్దని నేను అడుగుతున్నాను. మంత్రి గారిని దీనికి సమాధానం చెపుతారా?

(శ్రీ జి. వి. సుధాకర రావు :— రిప్రజెంటేషన్స్ వచ్చినాయి. ఆ రిప్రజెంటేషన్స్ గురించి ఎంతవరకు ఎడ్వయిజరీ కమిటీ కేంద్ర ప్రభుత్వం ఆలోచించదో, దానిమీద నిర్ణయం తీసుకోరో అంతవరకు మేము పబ్లిష్ చేసిన 7వ గెజిట్ నోటిఫికేషను అమలులో పెట్టేందుకు వీలులేదు. సెంట్రల్ గవర్నమెంటు సెక్షన్ 5 ఇంటర్‌ప్రెటేషను క్రింద గ్రేడేషన్ లిస్టు చేయబడింది. అయితే దానికి వెంటనే, ఎవరైతే దీంట్లో నష్టపోతున్నారో ఎవరికి అయితే బాధ కలుగుతుందో వారి దగ్గరనుంచి, వాళ్ళ సమాధానాలు, వారి అబ్జక్షన్స్ తీసుకోవలసి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంది, ట్రిబ్యునల్‌కి చెప్పింది, ఆ ప్రకారం ఎంతవరకు అయితే ఆ మేటర్ డిస్‌పోజు కాదో అంతవరకు ఈ లిస్టు ప్రభుత్వం దృష్టిలో లేనట్లే పాటించవలసి వస్తుంది. ఆ లిస్టులు ఏమి చేయాలి? ఏమి చేయాలి అంటే దానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ని సీనియారిటీబట్టి వాళ్ళని ఇన్‌చార్జి, అది కూడా వాళ్ళను ఎడిషనల్ పెట్టలేదు; లేకపోతే అఫీషియల్ పెట్టలేదు. ఇన్‌చార్జి అని పెట్టినాము. రేపు రాబోయే సూపరింటెండింగు ఇంజనీర్సుకి వారికి ఎలాంటి నష్టము కలగకుండా ఇప్పుడు తాత్కాలికంగా పని జరగాలి అని చెప్పి సూపరింటెండింగు ఇంజనీరు యొక్క పని నిర్వహించాలి అని చెప్పి సీనియారిటీ లిస్టు ప్రకారం ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సుని తీసుకొని వారికి ఈ పని అప్పగించడం జరిగింది. అయితే ఒక విషయం ఉంది ఒకతను ఎలక్ట్రిసిటీ బోర్డుకి వెళ్ళిపోయాడు. ఒకాయన ఆంధ్రప్రదేశ్ కన్‌స్ట్రక్షన్స్ కార్పొరేషనులో ఉంటాము నాకు ఆ గొడవ వద్దు అన్నాడు. ఈ మాదిరిగా జరిగింది. లిస్టు చేయు

బడింది. దీంలో ఎలాంటి పక్షపాతముగాని ఏలాంటి ప్రాంతీయతగాని లేదని నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— అట్లాంటప్పుడు ఎందుకు గెజిట్‌లో పబ్లిష్ చేయాలి ? గెజిట్‌లో పబ్లిష్ చేయడం అంటే ప్రభుత్వం దాన్ని ఇన్ ప్రిన్సిపుల్ ఒప్పుకుంది అని అర్థం కాదా ? కేంద్ర ప్రభుత్వము, గెజెట్‌లో పబ్లిష్ చేసిన ప్రకారము యు గో ఎహెడ్ అని ఆదేశాలు ఇచ్చింది మంత్రి గారు లేదంటారేమిటి ?

Central Government is nowhere in the picture now. It is over That Chapter is over.

రాష్ట్ర ప్రభుత్వము ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ని చేసి రిక్వెస్టు చేసి వీలైనంత తొందరలో సూపరెంటెండింగు ఇంజనీరు పోస్టులను ఫిలప్ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వము ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ముందు తమ వాదాన్ని ఎందుకు వినిపించదు ?

Sai G V. Sudhakara Rao.— Part I Extraordinary dated so and so - revised provional list. Representations have been received from certain officers The Government of India has to finalise seniority list after the representations received against the revised provisional list by the State Advisory Body. The State Advisory Body scheduled to meet on 29th and 30.h August 1978 has been postponed and it likely to meet soon. So the G.O. has yet to be finalised.

(శ్రీ పి. జనార్దనరెడ్డి :— ఈ కామన్ గ్రెడేషన్ లిస్టు తయారయింది. మామూలుగా అన్యాయం జరిగిందని కొన్ని అప్పీల్స్ వస్తాయి. దానిని సవరించే అవసరం ఉంటుంది. ఇప్పుడు ఆ కామను గ్రెడేషను లిస్టు ఫైనల్ కాలేదు కనుక సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్‌ని ఇన్‌చార్జిగా పెట్టాము అన్నారు. ఇప్పుడు వెంకయ్యనాయుడుగారు అనేది ఏమిటంటే కామను గ్రెడేషను లిస్టులో ఎస్. యి. లను ప్రమోట్ అయిన వాళ్ళను ఏ బేసిస్ మీద చేసినారు. వారి సీనియారిటీ లేనిది వారిని కామను గ్రెడేషను లిస్టులో ఎట్లా మీరు సెలెక్టు చేశారు. ఇప్పుడు మంత్రి గారి జవాబులోనే సీనియరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను సూపరెంటెండింగు ఇంజనీర్లుగా ఇన్‌చార్జి పెట్టాము అన్నారు. వీరికి రాకుండా కామను గ్రెడేషనులో ఉన్న వారు ఎట్లా వస్తారు ? మీ స్టేటుమెంటులోనే కాంట్రడిక్షను వస్తోంది.

(శ్రీ జి. వి. సుధాకరరావు :— అట్లా కాంట్రడిక్షను ఏమీ లేదు. దీనికి ఒక పెద్ద చరిత్ర ఉంది. 1956లో అసిస్టెంటు ఇంజనీర్ల సీనియారిటీ లిస్టు తయారైంది. ఇప్పుడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల సీనియారిటీ లిస్టు, ఇది వేరే కేటగిరీ. ఇది మొదలు అసిస్టెంటు ఇంజనీర్ల లిస్టు కామను గ్రెడేషను క్రింద తయారయింది. దీనిని పూర్తి చేయాలి. ఇప్పుడు వారి సీనియారిటీ ఉంది. ఆ లిస్టు కాంట్రవర్సీలో పడింది అని కాదు. ఇదేమో సెపరేట్ లిస్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సుది. మన లిస్టు ప్రకారం వారు సీనియర్సు వాళ్లు రెండు మూడు కేటగిరీస్ ఉన్నాయి. 1956 లో తయారయిన లిస్టు గురించి ఇప్పుడు తగాదా లేదు. ఇప్పుడు ఉండే ఎగ్జిక్యూటివ్

ఇంజనీర్సుకి మేము సీనియారిటీ లిస్టుతయారుచేశాము కాబట్టి, ఇప్పుడునేనుచెప్పేది ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సుకి ప్రమోషనుగా కాదు. ఈ రెండూ తీర్మానం అయిపోయాక ఆ లిస్టు ప్రకారం సూపరెంటెండింగు ఇంజనీర్లు కావలసి వస్తుంది గాని ఇప్పటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు ఉండే అవకాశం ఉండదు. అందుచేత ఇప్పుడు తగాదాలు పడినవారు చేయాలనా, తగాదాకి సంబంధం లేకుండా తీర్మానం చేయాలనా ? తగాదాలలో ఉంది కాబట్టి ఈ పని, సూపరెంటెండింగు ఇంజనీర్లు చేసే బాధ్యత అది అట్లానే స్థంభించిపోవాలా లేక ఉన్న లిస్టు ప్రకారం వారినే ఒక వ్యక్తిని తీసుకోవాలనా ? ఎవరితో ఈ పని తీసుకోవాలి, ఇది సమస్య. ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు ఈ గ్రేడేషను లిస్టుతో సంబంధం లేదు. వాళ్ళకి సీనియారిటీ లిస్టు వేరే ఉంది. దీనికీ దానికీ సంబంధం లేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఇది చాల అన్యాయం. ఇవి అన్నీ ఫైనలైజు అయ్యేవరకు చాల కాలం పడుతుంది. అసలు ఈ గవర్నమెంటు ఫైనులో జరుగుతుందో జరగదో నాకు అనుమానం అలాంటప్పుడు ఈ లోపల మీరు పబ్లిష్ చేసిన కామను గ్రేడేషను లిస్టు ప్రకారం, మీ గెజిట్ ప్రకారం ఎవరికైతే సీనియారిటీ ఉందో వారికి ఎందుకు ఇన్‌చార్జి ఎస్. యి. లుగా ఇవ్వకూడదు ? అనే నేను మొదటి నుంచీ అడుగుతున్నాను. దీనికి మంత్రిగారు సమాధానం చెప్పడం లేదు.

శ్రీ జి.వి.సుధాకరరావు :— మేము పదే పదే మనవి చేసేది ఏమిటంటే మేము నోటీసై చేసిన లిస్టుని అధారము చేసుకొని మేము చేసే వీలు లేనే లేదు. ఎందుకంటే యిదితప్పు మాహక్కులు కొన్ని దెబ్బతిన్నాయి. అని చెప్పి సుప్రీం కోర్టుముందు వాదన జరుగుతోంది, ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ముందు వాదన జరగుతోంది. వాళ్ల అభ్యంతరాలు ఏమిటో క్షుణ్ణంగా తెలిసిదిగా చెప్పబడింది. కేంద్రప్రభుత్వం అభ్యంతరాలను గురించి ఆలోచిస్తుంది. ఇంత తగాదాలో ఉన్న సమస్యను తీసుకొని గవర్నమెంటు వదో లిస్టు ఇచ్చింది లిస్టు ప్రకారం చేయమని అంటే మేము చట్టానికి వ్యతిరేకంగా పోయినవారము అవుతాము. ఎవరైతే వారి హక్కులు దెబ్బ తిన్నాయి అని అంటున్నారో వారికి కూడా అన్యాయం చేసిన వారము అవుతాము. అందుకొరకు ఈ లిస్టు విషయం గవర్నమెంటాఫ్ ఇండియా సుప్రీమ్ కోర్టు నిర్ణయం తీసుకొని చెప్పిదో ఆ లిస్టు, అంతవరకుఈ కామన్ గ్రేడేషన్‌లిస్టు సెక్షన్ 5 రిగ్యులర్ సర్వీస్ ఇంటర్ ప్రెటేషన్ తీసుకొని ఒక లిస్టు తయారు చేయబడింది. దాని తరువాత గవర్నమెంటాఫ్ ఇండియా సెక్షన్ 5 రీ ఇంటర్ ప్రెట్ చేసి, ఇట్ ఇన్‌క్లూడ్స్ టెంపరరీ, ఎమర్జన్సీ. అఫీషియేటింగు సర్వీస్ అని చెప్పింది. దీనిని తీసుకొని, గవర్నమెంటాఫ్ ఇండియా చెప్పిన ప్రకారం దానిని తీసుకొని ఇప్పుడు చెప్పిన కొత్త లిస్టు చేయబడింది. అయితే ఈ క్రొత్త లిస్టు క్రింద కొంత మంది హక్కులు దెబ్బ తిన్నాయని వాదన జరుగుతున్నది. సుప్రీమ్ కోర్టు ఈ సందర్భంలోనే ఇటువంటి ఈ ఇంటర్ ప్రెటేషన్‌కి సంబంధించి వుట్టి అన్న కేసులో కేరళలో ఒక జడ్జిమెంటు ఇచ్చింది. ఆ సర్వీస్ రూల్సు ప్రకారం ఈ టెంపరరీ అఫిషియేటింగు ఇది తీసుకునే వీలు లేదు. రిగ్యులర్ సర్వీస్ మాత్రమే అన్న దృష్టితో ఒక జడ్జిమెంటు సుప్రీమ్ కోర్టు ఇచ్చింది. రేపు అదే జడ్జిమెంటు

సుప్రీమ్ కోర్టు ఇప్పుడు ఉన్న పెటీషన్స్‌కి వర్తిస్తుందో లేదో అది మనం చెప్పడానికి వీలు లేదు. కేసు, కేసు విషయాలను బట్టి సుప్రీమ్ కోర్టు నిర్ణయాలను తీసుకుంటుంది. సుప్రీమ్ కోర్టు ముందు ఆంధ్ర అఫిషియల్స్ ఉన్నారు, తెలంగాణా అఫిషియల్స్ ఉన్నారు. ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ముందు వారు ఉన్నారు. ఎవరు తెలంగాణో ఎవరు ఆంధ్రయో తెలియదు. ఎంతమట్టుకు అయితే ఈ లిస్టు ఎప్రూవ్ కాదో సెంట్రల్ గవర్నమెంటునుంచి, అంతమటుకు మేము ఈ లిస్టు ఆధారము చేసుకొనివేమి చేసినా కూడా అన్యాయం చేసినట్లు చట్ట విరుద్ధముగా చేసినట్లు ఆవుతుంది కాబట్టి ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సునే ఉన్నవాళ్ళనే సీనియారిటీని పట్టుకొని తాత్కాలికంగా పని జరుపుకునేందుకు ఈ ఏర్పాటు చేసినాము. అదనంగా చార్జి లేదు, ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సుకి ఎలాంటి హక్కులు లేవు. కేవలం సూపరింటెండింగు ఇంజనీరు చేసే, ఆయనకు ఉన్న అధికారాలు బాధ్యతలు నిర్వహించడంమట్టుకే ఇన్‌చార్జి అని పెట్టుకున్నాము ఎడ్‌హాక్ అని చెప్పలేదు. ఎడిషనల్ అని చెప్పలేదు. వాళ్ళు ఉత్త ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

Running A Social Welfare Hostel with 60 Students Instead of Over Strength

401—B

S. N. Q. No. 2285-C . Sri B. Sammaiah (Put by Sri M. Omkar):- Will the Minister for Social Welfare be pleased to state :

(a) whether it is a fact that there is a proposal before the Government to run a Social Welfare Hostel for only 60 students instead of over strength;

(b) if so, when it will come into force. and

(c) the extra expenditure that will be incurred by Government, the staff required district-wise and the number of Hostels that will be opened under this scheme ?

పాంథిక సంక్షేమ, ఆదివాసి సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె వి ఆర్. ఎస్: వత్స్యనాభరాజు) :—

(ఎ) కాదండీ.

(బి), (సి) : ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

ADMISSIONS IN THE HOSTELS FOR THE YEAR 1978-79

401—C.

S N Q. No. 2285-A: Sri B. Sammaiah (put by Sri M Omkar):- Will the Minister for Social Welfare be pleased to state:

(a) the district-wise number of applications received for admission in the hostels for the year 1978-79 in the State, district-wise from Harijan and Girijan male and girl students:

(b) the district-wise number of students got admissions in the hostels from total applications and the number of students that are still to get admission.

(c) whether there is any proposal of the Government to give admission in the hostels for the remaining students by increasing the strength of hostels adequately with immediate effect

(d) if so, when: and

(e) if not, how the remaining students will be enabled by the Government to meet their needs?

(శ్రీ కె.వి.ఆర్ ఎస్. పద్మనాభరాజు —(ఎ) మరియు (బి) ఈ సమాచారం సభా సమక్షంలో ఉంచండి.

(సి). (డి) మరియు (ఇ) :—ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

(Statement)

PAPER PLACED ON THE TABLE OF LEGISLATIVE ASSEMBLY *VIDE* S N Q 2285-A BY SRI B SAMMAIAH, M. L. A.

PARTICULARS OF APPLICATIONS RECEIVED ETC., FOR ADMISSION INTO GOVERNMENT DENOTIFIED TRIBL HOSTELS.

Sl No.	District	No. of applications			No. admitted			Balance applications		
		Boys	Girls	Total	Boys	Girls	Total	Boys	Girls	Total
			Nil			Nil			Nil	
1.	Srikakulam ..	..	..	..	..	..	..	..	..	..
2.	Visakhapatnam ..	14	..	14	14	..	14	..	..	..
3.	East Godavari .	45	..	45	45	..	45	.	.	.
4.	West Godavari ..	64	..	64	.	..	.	64	.	64
5.	Krishna	59	.	59	21		21	38	..	38
6.	Guntur ..	..	..	..	..	.	..	.	.	..
7.	Prakasam	30	..	30	3	..	3	27	..	27
8.	Nellore ..	21	..	21	11	..	11	10	.	10
9.	Chittoor ..	14	..	14	14	..	14	..	..	..
10.	Cuddapah	60	..	60	50	..	50	10	..	10

11.	Anantapur	154	..	154	114	..	114	40	..	40
12.	Kurnool	63	..	63	28	..	28	35	..	53
13.	Hydarabad	75	16	91	75	16	91	..	..	..
14.	K. V. Rangareddy (Rural)	..	..	..	..	..	..	..	..	..
15.	Medak ..	..	..	..	..	..	..	..	..	.
16.	Nizamabad	224	..	224	104	..	104	120	..	120
17.	Adilabad	80		8	35		35	45	..	45
18.	Karimnagar	23	..	23	23	..	23	..	..	..
19.	Warangal	153	..	153	98	..	98	55	..	55
20.	Khammam	29	27	56	9	27	36	20	..	20
21.	Nalgonda	276	..	276	169	..	169	107	..	107
22.	Mahboobnagar	412	70	482	328	50	378	84	20	104
		1,796	113	1,909	1,141	93	1,234	655	20	675

PARTICULARS OF APPLICATIONS RECEIVED ETC., FOR ADMISSION INTO GOVERNMENT SCHEDULED TRIBE HOSTELS

Sl. No.	District	No. of applications			No. admitted			No. of balance applications		
		Boys	Girls	Total	Boys	Girls	Total	Boys	Girls	Total
1.	Srikakulam	210	20	230	210	20	230	..	..	..
2.	Visakhapatnam ..	123	41	164	123	41	164	..	..	..
3.	East Godavari ..	851	22[illegible]	1,077	851	226	1,077	..	..	.
4.	West Godavari	525	344	869	525	344	869	..	..	..
5.	Krishna	156	108	264	101	71	172	55	37	92
6.	Guntur .	682	223	905	492	171	663	190	52	242
7.	Prakasam . .	838	262	1,100	838	262	1,100	..	..	.
8.	Nellore	295	55	350	253	53	306	42	2	44
9.	Chittoor	93	22	115	93	22	115	..	..	..
10.	Cuddapah	625	75	700	525	50	575	100	25	125
11.	Anantapur .. .	270	60	330	190	37	227	80	23	..

12.	Kurnool	..	..	190	..	190	104	..	104	86	..	86
13.	Hyderabad (U)		..	43	..	43	43	..	43	..	..	..
13	K. V. Rangareddy (Rural)		..	121	43	164	95	43	138	26	..	26
14.	Medak	..	..	143	..	143	56	.	56	87	..	87
15.	Nizamabad	..	..	440	..	440	340	..	340	100	..	100
16.	Adilabad	..	..	244	27	271	191	27	218	53	..	53
17.	Karimnagar	..	..	126	11	137	126	11	137	..	..	..
18.	Warangal	..	..	498	20	518	273	20	293	225	..	225
19	Khammam	..	..	345	24	369	270	20	290	75	4	79
20.	Nalgonda	..	..	545	77	622	397	62	459	148	15	163
21.	Mahboobnagar	..	..	651	239	890	556	231	787	95	8	103
				8,014	1,877	9,891	6,652	1,711	8,363	1,362	166	1,528

PARTICULARS OF APPLICATIONS RECEIVED ETC., AS PER ADMISSIONS INTO GOVERNMENT SCHEDULED CASTE HOSTELS AS ON 7TH SEPTEMBER, 1978.

S. No. and Name of the district.	Boys.			Girls.		
	Applications received	Admissions given.	Pending.	Applications received.	Admission given.	Pending.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
1. Srikakulam	1,155	640	515	198	138	60
2. Visakhapatnam	959	796	163	101	86	15
3. East Godavari	1,072	886	186	592	509	83
4. West Godavari	2,124	2,094	30	1,043	1,043	

5.	Guntur	1,048	669	379	508	367	141
6.	Krishna	1,638	797	841	939	583	336
7.	Prakasam	2,463	2,463	..	437	437	..
8.	Nellore .. .. .. Information is awaited from District Officers.						
9.	Cuddapah .. .. .. Do.						
10.	Kurnool	1,883	673	1,210	395	190	205
11.	Anantapur	2,474	1,477	997	415	297	118
12.	Chittoor	1,121	860	261	158	150	8
13.	Adilabad .. .. .. Information is awaited from District Officers.						
14.	Hyderabad	90	296	304	22	17	5
15.	Khammam	258	150	108	30	..	30
16.	Karimnagar	933	815	118	88	81	7
17.	Mahabubnagar	582	582	..	62	62	..

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
18. Nalgonda	1,599	682	917	218	145	73
19. Nizamabad	2,092	2,092	..	382	382	..
20. Medak	1,165	978	187	220	207	13
21. Warangal	1,396	476	920	151	16	135
Total :	24,552	17,416	7,136	5,959	4,710	1,240

(శ్రీ సిహెచ్. జంగారెడ్డి :—ఈ విషయం ఇదివరలో ఒకసారి అసెంబ్లీలో 10-10 a.m. వచ్చినప్పుడు 10 రోపల లోపల నిర్ణయం తీసుకుంటామని మంత్రిగారు చెప్పారు. విద్యార్థులు రోడ్ల మీద తిరుగుతున్నారు. ముఖ్యమంత్రిగారు సిటీలో లేదు కనుక వాళ్లకు అందరికి హాస్టలు వసతి కల్పించే విషయంలో నిర్ణయం తీసుకుంటామని మంత్రిగారు వాగ్దానం చేశారు. ఇంకా కన్‌ఫిడెన్స్ చేస్తున్నామంటే వచ్చే సంవత్సరం తీసుకుంటారా నిర్ణయం. హాస్టల్సులో ఉన్న సీట్లకంటే ఎక్కువ అప్లికేషన్సు వచ్చాయి కనుక కొత్త హాస్టల్సు పెట్టాలా, లేక సీట్లు పెంచాలా ముఖ్యమంత్రిగారితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని వేరే ప్రశ్నకు సమాధానం ఇస్తూ మంత్రిగారు వాగ్దానం ఇచ్చారు. ఆ పిల్లలంతా ఇళ్ళకు పోయి కూర్చున్న తరువాత నిర్ణయం తీసుకుంటారా?

(శ్రీ కె. వి ఆర్. ఎస్. పద్మనాభరాజు :—కొందరి సంవత్సరం ఉన్న విద్యార్థులను రేటిపై చేస్తూ ఇంకో 5 శాతం ఎక్కువ చేశాము ఈ సంవత్సరం. ఇంకా డిమాండు ఉందని మాసులో అడిగారు, అది పరిశీలనలో ఉంది. అది అలోచిస్తున్నాము.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—5 శాతం పెంచడం అనేది చాలా తక్కువ. ఈనాడు అభివృద్ధి అవసరము ఎక్కువగా ఉన్న దృష్ట్యా 25 శాతం పెంచడానికి ప్రభుత్వం వెంటనే డబ్బు కేటాయించి ఎడ్మిషన్సు ఇస్తుందా ?

(శ్రీ కె. వి ఆర్. ఎస్. పద్మనాభరాజు :—కొందరి సంవత్సరపు 80 వేల విద్యార్థులను ఈ సంవత్సరం రేటి పై చేస్తూ ఎక్స్‌ట్రా 5 శాతం ఇనేకిజ్ చేశాము. ఇంకా 5 శాతం చేయాలా, 10 శాతం చేయాలా దాని ఫైనాన్సియల్ ఇంప్లికేషన్సు చూస్తున్నాము. నిర్ణయం కూడా వెంటనే తీసుకుంటాము.

WRITTEN ANSWERS TO QUESTIONS (Starred)

Collection of Sales Tax on Jaggery

397—

*1034 Q.-Sri G.V. Rattaiah (Mangalagiri):—Will the Minister for Major Irrigation be pleased to state.

(a) whether it is a fact that the Sales Tax on jaggery to be collected from 1970-71 to 74-75 has been imposed on ryots ;

(b) whether it is also a fact that after 1975 the Act was amended to facilitate the collection of the sales tax from traders following the agitation launched by ryots; and

(c) whether orders have been issued to the Department not to impose and collect the arrears from ryots for the period commencing from 1970-71 to 74-75 as per the ameded Act ?

A.—

(a) If ryots manufacturers of jaggery effected direct sales of jaggery during 1970-71 to 74-75 they are liable to pay sales tax.

(b) Yes Sir.

(c) No Sir.

Construction of Houses for S.Cs. in A.P.

398—

*64 Q.-Sri Nallapareddi Sreenivasul Reddy:—Wili the Minister for Social Welfare be pleasad to state :

(a) whether there is any proposal to construct houses for the Scheduled Castes in Andhra Pradesh ;

(b) if so, the details of the proposal; and

(c) when will the proposal materialise ?

A.—

(a) Yes Sir,

(b) the following proposal are under consideration·

(i) sanctioning of Rs. 350/- to each beneficiary in rural area in kind to put up a modest structure as recommended at the recent conference of Collectors.

(ii) The Legislative Council have passed a non-official resolution recommending the sanction of Rs. 2,000/- to each beneficiary to construct a small dwelling house in the house-sites alloted.

(c) the suggestions are under examination of the Government.

Govt. Order For Stopping of All New Constructions of Social Welfare Hostel Buildings

399—

*1964 Q.—Sri M. Omkar:—Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether it is a fact that the Government issued orders in the month of March, 1978 stopping all new constructions of Social Welfare Hostel buildings and improvement of the existing Hostel Buildings;

(b) if so, the reasons therefor; and

(c) whether it also a fact that the Government have issued orders for not taking new boarders more than 5% to the existing strength in the Social Welfare Hostels for the year 1978-79?

A.—

(a) No Sir,

(b) Does not arise.

(c) Yes Sir.

Setting Up of Munisif Courts In Agency Areas

400—

*525 Q.–Sri Bhattam Srirama Murthy:— Will the Minister for Law be pleased to state ;

(a) whether the Government intend to set up Munsif Courts in the Agency areas of the State, and

(b) if so, when?

A—

(a) No, Sir

(b) Does not arise.

Construction of Pucca Houses For Fishermen in Coastal Area of Tekkali Tq.

401—

*1868 Q.—B Narayana Swamy (Tekkali)—Will the Minister for Fisheries be pleased to state:

(a) whether there is any proposal before the Government to construct pucca houses for thousands of fishermen and other weaker sections living in the coastal area of Tekkali taluk, Srikakulam district;

(b) if so, the time by which the said scheme will be introduced; and

(c) if not, the steps taken by the Government for the protection of the said backward and depressed sections?

A—

(a) No, Sir The Fisheries Department is not having any proposal for construction of pucca houses for fishermen and other weaker sections living in the coastal area of Tekkali Taluk. Srikakulam District.

(b) & (c) Does not arise.

WRITTEN ANSWER TO QUESTION (Unstarred)

Shares of Singareni Collieries In L.I.C.

221—

327 Q.—Sri Ch. Kasaiah (Kothagudam):—Will the Chief Minister be pleased to state :

(a) whether the Singareni Collieries held shares in an Insurance Company which was later nationalised;

(b) if so, the number of shares and their value:

(c) whether compensation has been received when the Insurance Company has been nationalised;

(d) if so, the total amount paid; and

(e) if not, the reasons for delay?

392 A.—(a) Yes, Sir.

(b) 2,500 shares of Rs. 25 each Total value of Rs. 62,500.

(c), (d) and (e) The compensation payable is Rs. 82.500. The matter is under correspondence.

Grant of Lands To The Scheduled Tribes of Singaraiah Palem.

222—

813 Q.—Sri K Govinda Rao:—Will the Chief Minister be pleased to state:

(a) whether the Government are in receipt of Letter No 475/76. dated 1st December, 1976 of Sri M. Nagi Reddy, Ex. M.L A , along with the petition of Sri Sapavathy Boja Naik and 28 other Scheduled Tribes of Singaraiah Palem Thanda hamlet of Pillutla village, Palnad taluk, Guntur District for grant of lands taken over by the Government under the Land Ceiling Act; and

(b) if so, the action taken thereon?

A,—(a) It is reported by the Collector of Guntur that the letter in question was addressed to the Revenue Divisional Officer, Narasaraopet and that it was received by him

(b) It is reported that about 150 acres of land was adjudged as surplus in Pillutla village by the Land Reforms Tribunal, Gurajala in respect of 3 cases and that the lands could not be taken possession of as all the three declarants went in appeal. The petition of Sugalis would be considered when the assignment of surplus land is taken up in consultation with the Taluk Assignment Review Committee.

Loan by Land Development Bank for Irrigation Well In Chittoor

223—

1560 Q —Sri K.B Siddaiah (Putturu):—Will the Minister for Co-operation be pleased to state:

(a) whether it is a fact that since 1975 not even a single loan has been sanctioned for sinking an irrigation well by Land Development Bank or any Bank in Chittoor and Bangarupalem Taluks in Chittoor District; and

(b) if not, the number of loans and the amount granted by Land Development Bank, Chittoor in each year from 1975 to 1977?

A.—(a) Yes, Sir The taluks of Chittoor and Bangarupalem are already over exploited from the ground water point of view and any further exploitation through sinking of new wells would be detrimental to the intarsts of existing wells.

(b) Does not arise.

Taking over of Two Roads Under The Control of R. and B. Dept., In Nellore District.

224—

47 Q.—Sri Nallapareddi Sreenivasul Reddi (Venkatagiri):—Will the Minister for Panchathi Raj be pleased to state:

(a) whether orders have been passed to hand over the following two roads of the Panchayathi Raj Department to the control of the Roads and Buildings Department in Nellore District,

1. Madras—Calcutta Road to Tupilipalem.
2. Gjili to Gunupadupalem.

(b) the reasons for the abnormal delay in transferring the said roads to the Roads and Buildings Department by the Panchayathi Raj Department; and

(c) when will the roads be handed over to the Roads and Buildings Department?

A.—

(a) Yes, Sir. Orders have been issued in G.O.Ms. No. 718, Transport, Roads and Buildings, dated 2nd December, 1977 and G.O.Ms. No. 626, Transport Roads and Buildings dated 22nd September, 1977 respectively for taking over the two roads under the Control of Roads and Buildings Department.

(b) The roads have been handed over to the Roads and Buildings Department after observing all the necessary formalities, and repairs if any.

(c) The roads have already been handed over to the Roads and Buildings Department.

Protected Water Supply Scheme at Gurramkonda

225—

645 Q.– Sri Nallapareddi Sreenivasul Reddi:—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether there is any proposal to execute a protected water supply scheme at Gurramkonda in Venkatagiri panchayat Samithi of Nellore District;

(b) the estimated cost of the scheme and when will it be executed;

(c) whether the Minister for Panchyathi Raj has received a representation from Mr. N. Sreenivasul Reddy, M.L.A., in 1978 to excute the said scheme; and

(d) if so, the action taken?

A—

(a) No, Sir.

(b) Does not arise

(c) Yes, Sir.

(d) The representation has been sent to Chief Engineer (P.R.) furnishing his detailed report According to him the population of the village is only 600 not warranting the setting up of a P.W.S.

Drinking Water Scarcity in Turimerla

226—

1186 Q. Sri Nallapareddi Sreenivasul Reddi:—Will the Minister for Panchayathi Raj be pleased to state

(a) whether there is acute scarcity of drinking water in the Harijanawada and the Arundhateeyapalem of Turimerla in Rapur Panchayathi Samithi of Nellore District.

(b) if so, the action taken to provide drinking water.

(c) whether the Collector, Nellore is in receipt of a representation from Mr. N Sreenivasul Reddi, M.L.A., in 1978 to extend the benefits of Turimerla protected water supply scheme to the Harijanwada and the Arundhateeyapalem of Turimerla.

(d) if so, the action taken in this regard; and

(e) when it will be done,

A.—

(a) No, Sir they are getting water from a well of Kalichedu water supply scheme located at a distance of about half a furlong.

(b) Does not arise

(c) Yes, Sir.

(d) and (e) Under Six Point Formula, a P.W.S (Protected Water supply) has been taken up and the same is nearing completion. The Water will be supplied after completion of the scheme in the year 1978-79.

Drinking Water Scarcity in Thurupupundla of Rapur P.S.

227—

1231 Q. Sri Nallapareddi Sreenivasul Reddi: Will the Minister for Panchayathi Raj be pleased to state:

(a) whether it is a fact that there is acute scarcity of drinking water in Thurupupunda (Ramasagaram) of Rapur Panchayat Samithi in Nellore District:

(b) whether it is also fact that there are no public drinking water wells in Thurupupndla;

(c) whether the Minister for Panchayati Raj has received a representation from Mr. N Sreenivasul Reddi, M.L.A., in 1978 to supply piped water to Thurupupundla:

(d) if so, the action taken in this matter, and

(e) when will the piped water be supplied to Thurupupundla?

A.—

(a) and (b) No. Sir. There are seven public open wells and three bore wells in Thurnpupundla to cater to the needs of the villagers.

(c) No, Sir. But the representation has been received by the District Collector, Nellore

(d) The matter has been referred to the Block Development Officer, Rapur for a detailed report.

(e) Does not arise as there is no such proposal pending at present.

Drinking Water Scarcity in Vaddipalem.

228—

1306 Q.—Sri Nallapareddy Sreenivasul Reddi : Will the Minister for Panchayati Raj be pleased to state

(a) whether it is a fact that there is acute scarcity of drinking water in Vaddipalem of Madhavayapalem and Vaddipalle Devulapalle in Venkatagiri Panchayat Samithi of Nellore District:

(b) if so, the action taken so far to provide driking water in both the said places.

(c) whether it is also a fact that there is no drinking water well in Vaddipalem of Madhavayapalem and if so, the action taken so far to provide a well there, and

(d) when the drinking water problem will be solved in both the said places and how?

A.—

(a) No, Sir.

(b) Does not aries.

(c) No, Sir. There is one bore-well (rig) for Vaddipalem and Gollapalem which are adjacent to each other There are also two public open wells in Vaddepalli of Devulapalli

(d) Does not arise.

Construction of A Culvert on Alapaeru River.

229

516 Q. Sri Nallapareddi Sreenivasul Reddi —Will the Minister for Minor Irrigation be pleased to state

(e) whether there is any proposal to conduct a culvert on Alapaleru near the lands assigned to the weaker sections of Daggavolu in Venkatagiri taluk of Nellore District ,

(b) the estimated cost of the culvert:

(c) when will the work be started and completed:

(d) whether the Minister for Minor Irrigation has received a representation from Mr. N. Sreenivasul Reddi, M.L.A. in 1978 for the construction of the said culvert: and

(e) if so, the action taken in the matter?

A.—

(a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise.

(d) Yes.

The representation has been referred to Chief Engineer (Minor Irrigation) for a detailed report in the matter.

Grant of Pattas To The Banjai Lands

230—

928 Q —Sri—Poola Subbaiah. —Will the Minister for Revenue be pleased to state:

(a) whether the Government are in receipt of Lr. No. 31/75, dated 14th February,1975 and Lr. No. 42/75, dated 14th February, 1975 of Sri M. Nagi Reddy, Ex. M.L.A., along with the petition of Sri Perupogu Anandam and 86 other Harijans of Diada village, Palnad taluk, Guntur District for grant of pattas to the banjar lands D.No. 341 which is under their cultivation; and

(b) if so, the action taken thereon?

A—(a) Yes, Sir.

(b) The Collector of Guntur who has been addressed has reported that there is no person by name Sri Perupogu Anandam in Daida village, that there are encroachments by 86 persons in S.No. 341 of Daida village measuring Ac. 19-90 which is classified in accounts as Kunta poramboke. There is no ayacut under this kunta. The encroachers are all poor and elgible for assignment. The encroached extent of Ac. 17-62 can be assigned alter transfer into ayan and after completion of sub-division work. The Tahsildar, Palnad is taking action for assignment of the above land to the encroachers.

Vacancy of Civil Assistant Surgeons In Chittoor District.

231—

1426 Q —Sri K. B.Siddaiah:—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that about 20 posts of Civil Assistant Surgeons are kept vacant in various hospitals in Chittoor District;

(b) if so, the reasons therefor; and

(c) when the posts are likely to be filled up?

A.—

(a) Yes.

(b) and (c) The posts were vacant awaiting the selection of suitable candidates by the Public Service Commission for appointment as Civil Assistant Surgeons. The Andhra Pradesh Public Service Commission has recently selected the medical graduates and the Director of Medical and Health Services has since posted doctors to all the vacant posts in Chittoor District.

Non-Filling Up of Posts In Government Hospital, Puttur.

232—

1427 Q.—Sri K.B. Siddaiah:—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that one post of Woman Assistant Surgeon, one post of Laboratory Technician and one post of Family Planning Welfare Worker and two posts of thoties are kept vacant in the Government Hospital, Puttur Chittoor District;

(b) if so, the reasons therefor; and

(c) when they are likely to be filled up?

A.—

(a), (b) and (c) The post of Woman Assistant Surgeon at Government Hospital, Puttur, Chittoor District has since been filled up by posting Dr. M. Jyothi who has been recently selected by the Andhra Pradesh Public Service Commisson. The posts of family Welfare Worker and Thoties have also been filled up. Only the post of Lab Technician could not be filled up due to non-availability of candidates whih the Employment Exchange at Chittoor and efforts are being made to appoint a candidate from other areas if necessary.

Reservations of Some Posts for Telangana Personnel

233—

6-(U) Q.—Sarvasri C. Janga Reddy and M. Venkaiah Naidu:—Will the Minister for Finance and Power be pleased to state.

(a) whether the promotions given to five Inspectors and Foremen as Supervisors (El) were reserved for Telangana people;

(b) if not the reasons therefor; and

(c) if so, what is the ratio?

A.—

(a) 4 Line Inspectors and 1 Foreman were given promotion as Supervisors (El.) during March, 1978 and not 5 Line Inspectors and they were not reserved for Telangana Personnel.

(b) The posts of Surpervisors are State wide cadre in the Andhra Pradesh State Electricity Board and there is no reservation for Telangana Personnel.

(c) Does not arise.

Hostels Under The Management of Government or Integrated Tribal Development Ashram Schools In Yellavaram

234—

382 Q.—Sri D. Kondala Rao (Chintapalle):—Will the Minister for Social Welfare be pleased to state

(a) the number of hostels (Boarding and Lodging) under the management of Government or Integrated Tribal Development Ashram Schools in Yellavaram and Rampa Chodavaram (agency areas) of East Godavari District;

(b) whether the persons appointed as cooks water boys sweepers, servant maids (kamatis) and nightwatchmen in the said hostels belong to Scheduled Tribes as per the abstracts of the birth registers;

(c) the reason why the persons who do not have record sheets should not immediately be removed from service; and

(d) whether copies of birth registers will be taken into consideration for future recruitments?

A—(a) There are 14 hostels and 33 Ashram Schools run by Tribal Welfare Department and 2 Hostels and 18 Ashram Schools run by Project Officer, Integrated Tribal Development Agency. East Godavari District.

(b) The persons appointed in the posts like Cooks, Water boys Sweepers, Servant maids (Kamatis) and Night watchman are Scheduled Tribes. They were appointed as per the Certificates of Tribes, issued by Competent authority as per Government orders inforce.

(c) Since the recruitment was made as per the Scheduled Tribe Certificates issued by the Competent authorities, the question of removal from service does not arise.

(d) No. Sir.

Agency Allowance To The Forest Wild Life Management Staff Of Pakhal Taluq

235—

1326 Q—Sri M.Omkar—Will the Minister for Forests be pleased to state:

(a) whether it is a fact that the Forest Wild Life Management staff working at Pakhal in Narsampet taluq Warangal District are not being paid agency allowance though they are working in the agency area; and

(b) if so, the reasons therefore?

A.—

(a) yes, Sir.

(b) The village 'Pakhal' is not included in the list of villages in the Scheduled Areas of Andhra Pradesh State as approved in G.O. Ms No 754, Revenue Department, dated 7t August, 1969.

re: Admissiblity of Adjournment motion on law and order situation some areas of Hyderabad City.

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, హైదరాబాదులో 12, 13 రోజులుగా కర్ఫ్యూ అమలులో ఉన్న సంగతి తమకు తెలుసు. రాజధాని నగరంలో ఇన్ని రోజులు కర్ఫ్యూ ఉండవలసిన పరిస్థితి రావడం మనకందరికి బాధాకరమైన విషయమే కాకుండా ప్రభుత్వం శాంతిభద్రతలు కాపాడలేకపోయిందని ప్రజలు భావించేందుకు ఆస్కారం కలిగిస్తున్నది పౌరసత్వ ధర్మాలను, సాంప్రదాయాలను గుర్తించిన ఏ వ్యక్తి అయినా సరే ఈ సంఘటనల గురించి హర్షించడు. వాటి గురించి వివుళ్ళంగా చర్చించడం కూడా చాలా బాధాకరమయినది. ఇది సమాజంలో ఒక చీడపురుగులాగా ఉన్నది. ఎవరు ఎవరి మీద చేస్తున్నారు, ఎందుకు చేస్తున్నారు అన్న విషయం గురించి చర్చించేదానికంటే ప్రజలలో ఉన్న భయాందోళనలు ఈ సభద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనే ఈ ఎడ్జర్న్ మెంట్ మోషన్ తీసుకువచ్చాము. ప్రభుత్వం ప్రజల భయాందోళనలు గురించి కాదు. వారు గుర్తించారు. కాని ప్రజలలో మనకు ఏమీ భయం లేదు అనే భావం మాత్రం రాలేదు. ప్రజలలో మరింత భయోత్పాతాలు ఎక్కువ అవుతున్నాయి. తమ దైనందిన వ్యవహారాలు యధాతధంగా సాగించుకోగలము అన్న విశ్వాసము ఈనాడు ఇంకా ప్రజలలో లేదు. ఆ విశ్వాసం ప్రజలలో పోయింది. దీనికి కారణాలు ఏమిటి అని ఆలోచన చేసినంటే, అక్కడ స్థానికంగా ఉన్న పోలీసువారు సకాలంలో సరైన చర్య తీసుకోకపోయినందువల్ల అన్నమాట వినం పోలీసువారి మీద అనేకంటే పరిపాలనా యంత్రాంగాన్ని నిర్వహిస్తున్న ప్రభుత్వం ఈ విషయంలో విఫలమైందని చెప్పక తప్పదు. ఎందుకు విఫలం కావలసిన అవసరం ఉన్నది. పోలీసులలో ఆత్మవిశ్వాసం చెడిపోతున్నది. అందువల్ల వారు సరైన చర్యతీసుకునడానికి సిద్ధం కాలేకపోతున్నారు అనే వ్యాఖ్యానం, ఒక విమర్శ, ఒక భావం వ్యక్తం అవుతున్నది. పోలీసులు సరైన చర్య తీసుకున్నప్పుడు ఒక అరాచకాన్ని, దుర్మార్గాన్ని, ఒక అశాంతి పరిస్థితిని, సంఘ వ్యతిరేక చర్యలను అరికట్టేప్పుడు, నేరస్తుల మీద సరైన చర్య తీసుకున్నప్పుడు, అటువంటి న్యాయమైన చర్య తీసుకున్నప్పుడు, ఏ పోలీసు అధికారి మీద ఎవరూ అతను దుర్మార్గంగా, నిరంకుశంగా, మానవత్వానికి వ్యతిరేకంగా ప్రవర్తించాడని అనరు. కానీ ఈరోజు జరుగుతున్న పోలీసులయొక్క అరాచక చర్యలను; పత్రికలలో కలుగుతున్న ఆందోళనలను ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు సభాముఖంగా ప్రభుత్వ దృష్టికి, సభా దృష్టికి తేవడం కనీస ధర్మం. ఒక అరాచక చర్య మీద ప్రజలు తమ మీద ఆందోళన లేవదీశారు కాబట్టి ఏదో ఏమైతే ఫైనీ అనే దృష్టితో పోలీసు వ్యవహరిస్తున్నది నిజం అయినట్లయితే అది ప్రభుత్వం విఫలం అయిన పరిస్థితి అని చెప్పక తప్పదు. దానిని మీరు గమనించవలసియుంటుంది. అవసరమైన చర్య తీసుకోవాలి. ఇందులో ఎవరి మీద ఏమి చర్య తీసుకుంటే ఏమి అవుతుందో అనే దృక్పథంతో ప్రభుత్వం బలహీనమైపోయి వంటి ఒక విధానం అవలంభిస్తున్నదని చెప్పవలసి వస్తున్నది. ఈ ప్రభుత్వంయొక్క బలహీనత్వంవల్ల పోలీసువారు బలహీనపడతున్నారా లేక ప్రభుత్వం గట్టిగా ఉన్నా

ప్రభుత్వ ఆర్డర్లను పోలీసువారు అమలుపెట్టడంలో తమ ధర్మాన్ని వారు తప్పుతున్నారా అనే విషయం ప్రభుత్వమే చెప్పవలసిన మాట.ఈనాడు జరిగిన హత్యల గురించి మీరు గమనించే ఉంటారు. ఈమధ్యనే భారత జాతీయ నాయకురాళ్లలో ఒకరై నటువంటి ఇందిరాగాంధీగారు మన రాష్ట్రంలో పర్యటన చేస్తున్నప్పుడు ఢిల్లీలో జరిగిన రెండు హత్యలగురించి ఎంత ఆదోళనవ్యక్తంచేశారో మన అందరికి తెలుసు. ఢిల్లీ వారే కాదు భారతజాతి అంతాకూడా అందోళన వ్యక్తపరిచింది శాంతిభద్రతలకు భంగం వస్తున్నదని. వారు స్వయంగా హైదరాబాదు వచ్చిన ప్పుడు ఈ శాంతిభద్రతలకు భంగం వచ్చిన ప్రాంతాలు చూడడానికి వారికి అవకాశం లేకపోవడం చాలా శోచనీయమైన విషయం. ఢిల్లీలో జరిగిన రెండు సంఘటనల గురించి ఇక్కడ ఉపన్యాసాలు చేసారే గానీ, ఏ రాష్ట్రంలో అయితే వారు పర్యటన చేస్తున్నారో అక్కడ జరిగిన హత్యలగురించి, అశాంతి చర్యల గురించి ఒక్క మాట అయినా వారు చెప్పకపోవడంలో ఉన్న ఔచిత్యం ఎమిటో తమరు గమనించాలి. ప్రభుత్వం శాంతిభద్రతలు కాపాడటం విఫలమైందని చెప్పినంత మాత్రాన ఇది ఎవరికి గౌరవమైన భావంగా నేను భావించడం లేదు. ఇటువంటి సంఘటనలు రాష్ట్రంలో జరుగకుండా ఉండాలని, ఒక వర్గంవారు గానీ ఒక మతంవారు గానీ ఒక కులంవారు గానీ మరోక వర్గంపైన, మరోక మతం వారిపైన, మరోక కులంవారిపైన దౌర్జన్యాలు జరపడం అనేది మానవత్వానికి, మన సమాజ పురోభివృద్ధికి, నాగరిక జీవితానికి తీరని కళంకమనీ, అవి ఎన్నడూ ఎవరూ సహించరని మా పార్టీ తరపున ఈ సభాముఖంగా, తమద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను దీనికి ప్రధాన కారణం అయినటువంటి అనేక అరాచక, సంఘవ్యతిరేక శక్తులు ఉన్నాయని మనకందరికి తెలుసు. ఆ సంఘ వ్యతిరేక శక్తులు ఏ ఏసందర్భంలో ఏవిధంగా మన సమాజంలో ఒకవిధమైన అశాంతిని కలుగజేస్తున్నాయో ఉభయ పక్షాలనుండి మనకు అనేక వార్తలు వస్తున్నాయి. కమిషన్లు వస్తున్నాయి. అనేకమంది మహాజర్లు ఇస్తున్నారు. వారి ఇళ్లల్లోకి దౌర్జన్యంగా ప్రవేశించి వారి కుటుంబం మీద, స్త్రీల మీద అత్యాచారాలు చేసి, వారి సామాజిక ధర్మానికి భంగం కలిగించే రీతిగా, రాజస పద్ధతిలో వ్యవహారాలు జరిగిన సంఘటనల గురించి అనేక కమీషన్లు వస్తున్నాయి. అందుల్ల ఎవరయినా పోలీసులు ఉదాసీనతతో లేకపోతే మురాతత్వముతో
10-20 a. m. వ్యవహారిస్తున్నారు అంటే వారెవరైనా సరే అటువంటి వారిని వెంటనే అక్కడ నుంచి తొలగించాలనే మాట చెపుతున్నాను. రాష్ట్రములో ప్రతి ప్రాంతములోను పరిపాలనా విధానములో పరయిన సమాన న్యాయం జరగాలని ఆంధ్ర తెలంగాణా ప్రాంతములో ఉన్న సమస్యలు పరిష్కారం కావాలని చెప్పి జెంటిల్మాన్ ఒప్పందం అనేది ఏర్పరచడం జరిగింది. దీని ప్రకారంగా రాష్ట్రములో జోన్లు ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలను ఏడవ జోన్లో చేర్చడం జరిగింది. ఇందులో ఉద్యోగస్తులు దేవతా స్వరూపులు వీరిని ఇక్కడనుంచి కదలించడానికి వీలులేదు. ఇక్కడ పనిచేస్తున్నవాడు ఇది తమ పైత్రీవేటు ప్రావిటీగా భావిస్తున్నారు. దీనిగురించి నాకన్నా

ముఖ్యమంత్రిగారే ఎక్కువచెప్పగలరు అనినా నమ్మకం. ఇక్కడఉన్న ఉద్యోగస్తులకు తమ బాధ్యతను తాము సక్రమంగా నిర్వర్తించకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటారని, ఇక్కడనుంచి తమను తొలగిస్తారనే భయం లేనటువంటి పరిస్థితి ఈనాడు ఉందని మనవిచేస్తున్నాను. అందువల్ల మీరు ఈ విషయంలో తీవ్రంగా ఆలోచించాలి. మేము ఆడ్ జరన్ మెంటు మోషన్ ఇవ్వడానికి మరొక కారణం ఈనాడు హైదరాబాదు సిటీలో ఉన్నవారే కాకుండా నిత్యము ఇక్కడికి పనుల మీద వచ్చేవారు ఆసేకమంది ఇక్కడ శాంతిభద్రతలులేవు వాటికి చాలా భంగము వాటిల్లుతుందనే భావిస్తున్నారు. వారికి కూడా ధైర్యము కలిగేలా తగిన చర్యలు తీసుకోవడానికి ప్రయత్నంచేసి ఇక్కడికి వచ్చేవారికి కూడా ధైర్యం కల్గించేలా మీరు ఇవ్వాలని కోరుతూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, శాంతిభద్రతల పరిస్థితి రోజు రోజుకూ క్షీణిస్తూ ఉంది. రాష్ట్రం మొత్తంమీద క్షీణిస్తూ ఉంది. ఏ ప్రాంతములో చూసినా ఎవరికీ రక్షణ లేదు. ఎవరికీ శ్రేయస్సు లేదు. ప్రాణాలకు భంగము వాటిల్లే ఎన్నో ప్రమాదాలు, ఎన్నో ఉదంతాలు. ఇలా ఎంతకాలం కొనసాగుతుంది, ఎందుకు కొనసాగుతుంది ? ఇదివరకు ఇలా లేదు. ఇప్పుడు ఎందుకు వచ్చింది ? వస్తే ఎందుకు ఆపలేదు ? ఎందుకు ఈ రకంగా మితిమీరిపోతూ ఉంది. ఈ ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పవలసి ఉంది. ప్రతిపక్షాలు ప్రభుత్వ మునకు ఇవ్వవలసినటువంటి సహకారం ఇవ్వడం జరిగింది. వీటిని రెచ్చ గొట్టేందుకు, రాజకీయంగా వీటిని ఉపయోగించుకొనేందుకు ఎవరూ ఏమీ ప్రయత్నించడంలేదు. కాని పరిస్థితులు అదుపుతప్పిన తరువాత ప్రతి ఘణం ఈ దుర్ఘటనలు జరుగుతూ ఉన్నప్పుడు దీనిని తప్పనిసరిగా ప్రభుత్వము, ప్రతి పక్షాలు నోట్ చేయవలసి ఉంటుంది. ఈవేళ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో, ఒక అతని ని ఈ సిటీలో కత్తితో పొడిచేసినట్లు వచ్చింది. ఎన్నో ఘటనలు జరుగుతున్నాయి. రిపోర్టు అయ్యేవి కొన్ని. కానివి కొన్ని. ఇటువంటివి ఎప్పుడు ఆగిపోతాయి? ఎందుకు ఆపలేదు? ఇది ఏమిటో మాకు అర్థం కావడం లేదు. ఇది జనానికి ఆందోళన కలిగిస్తున్నటువంటి పరిస్థితి. ఒక విపరీతమైన పరిస్థితి. అందులో హైదరాబాదులో జరుగుతున్న ఘటనలు కూడా చూడాలి. చూసేట్పుడు ఇది ఇంతకుముందు కూడా అసెంబ్లీలో చర్చకు వచ్చింది. వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారుచెప్పారు. పొరపాటు ఎవరిది అన్న ప్రశ్న కాదు కారణాలు ఏమిటి అన్నది ప్రశ్న కాదు. ఇది అదుపులోఉండాలి, ఇది ఆగిపోవాలి. ఈ రీతిగా శెచ్చు పెరిగిపోవడానికి వీలులేదు. వీటికి వెంటనే అంతము చూపాలి. అందరూ సమైక్యంగా వీటిని అణచిపెట్టాలి. ఇది ఏ రూపములోనూ జరక్కుండా, వ్యాపించకుండా మనము నిరోధించాలి. ఎవరితో చెప్పాలి. అందరము సహకారం ఇస్తాము అన్నాము. అయినా ఎందుకు ఆగలేదు. 12 రోజులు అప్పుడే అయ్యాయి. 13 వ రోజు వచ్చింది. కర్ఫ్యూ ఇంకా నడుస్తూనే ఉంది. ఒకప్పుడు 144 వ సెక్షను పెడితే సరిపోయేది. 1, 2, 3 రోజులు కర్ఫ్యూకాదు.

కర్ఫ్యూ పెట్టవద్దని చెప్పే సాహసం నాకు లేదు. ఎందుకంటే ఎప్పుడు ఏమి ముంచుకు వస్తుందో! అందువల్ల వద్దని ఎలా చెప్పాలి. అందుకనే చెప్పడానికి సాహసించడం లేదు. కర్ఫ్యూ పెట్టి పోలీసుల బలాన్ని చూపించినా లేకపోతే మిలిటరీ సర్వ సిద్ధంగా ఉందని చెప్పి బెదిరించి ఏదో అదుపులో పెడదాము అంటే అది కూడా జరిగేటట్లు కనపడడం లేదు. అందుచేత ఈవేళ ప్రభుత్వం మీద ఏదో ఒక రకమైన విశ్వాసం పబ్లిక్‌కి ఉండాలి. వారిమీద కూడా ఒక నమ్మకం ఉండాలి. ప్రభుత్వంతాలూకు, వారుచెప్పేటటువంటి లక్ష్యాలను, ధ్యేయాలనుఅందిస్తున్నారని, చేపడుతున్నారని నమ్మకం ప్రజలలో ఏ కొంచెమైనా ఉండి వారు దీర్ఘకాలిక సద్భావంలో నడవాలి. కేవలం పోలీసుల వల్ల తగ్గుతుందా? ఇదివరకు ఎప్పుడూ లేదు. గత నాలుగుగైదు సంవత్సరాలలో ఎప్పుడైనా ఒక ఘటన. ఈ ఘటనలు ఇప్పుడు జరుగుతున్నాయి. ఇప్పుడు శాంతి కమిటీ అని చెప్పి ఒక కవచాన్ని వేసుకొని వచ్చినా ఆగడం లేదు. ఏదో మూలలో పొరపాటు ఉంది. ఏదో దోషము ఉంది, ఏదో లోపము ఉంది. ప్రజలను తనతో తీసుకువెళ్ళడానికి కావలసిన నైతిక అర్హత పోయిందా అసలు ఈ ప్రభుత్వానికి? వారికి సంక్షోభితమయిన వాతావరణము లేకుండా ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పగలిగేటటువంటి నైతిక స్థాయి కోల్పోయారా వీరు? ఏమిటి అర్థం కావడం లేదు. ఈవేళ కొంతవరకు ఉద్రిక్తతతగ్గింది. పరిస్థితిఅదుపులోఉంది. నిన్నటిపత్రికలప్రకారం కొంత ఉద్రిక్తత ఉంది. ఈవేళ పత్రికలలో కొంత తగ్గినట్లుగా వచ్చింది. మేము అక్కడికి ఇప్పుడు పోవడంలేదు. ఇదివరకువెళ్ళివచ్చాము. పత్రికలలోవార్తచూస్తే పరిస్థితి అదుపులో ఉందని తెలుస్తున్నది. ఈ రకంగా ఉంటే సంతోషమే. ఇట్లాగే పరిస్థితి ఉండడానికి ఏమి చేయాలన్నా మాకు ఏమీ అభ్యంతరము లేదు. కాని ఎవరు ఎన్ని చెప్పినా ఆపగలిగిన నేర్పో, శక్తో, సమర్థతో లేకపోవడం గురించి ప్రభుత్వం తాలూకు వైఫల్యాన్ని మేము ఖండించక తప్పదు. విమర్శించక, నిరసించక తప్పదు. ప్రజలు పెట్టుకొన్న ఆశ అడియాశ అవుతోంది. లా అండ్ ఆర్డర్ మెయిన్ టెనెన్సు ప్రభుత్వ కనీస ధర్మం. అది కూడా నెలకొల్పలేని పరిస్థితి ఏర్పడిందని, మా తాలూకు ఆశాభంగాన్ని అసంతృప్తిని ప్రకటిస్తూ ప్రభుత్వం తన కనీస ధర్మాన్ని కూడా నిర్వర్తించలేకపోయిందని ఇంకొకసారి వేర్కొంటూ ఈ సందర్భంలో ఈ సమయం ఇచ్చినందుకు కృతజ్ఞతలు చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :— అధ్యక్షా, ఈ సభను వాయిదా వేయాలనే తీర్మానాన్ని నాలుగు ప్రతిపక్షాలు, అపోజిషను లీడరు గారి తరఫున ఇవ్వడానికి ప్రధాన కారణం శాంతి కమిటీలు వేసినప్పటికి, ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నప్పటికి 18 రోజులు కర్ఫ్యూ సాగుతూ వచ్చినా ఎంత కాలము ఇలా తమ వృత్తులు చేసుకోడానికి బైటకు వెళ్ళకుండా ఉండాలి, ఈ ప్రమాదము ఏమిటి అనే ఆందోళన కలుగుతోంది. అంతేకాకుండా కొన్ని ఘటనలు జరుగుతున్నాయి. వాటిని నేను ఇప్పుడు ఈ శాసన సభలో పెట్టడం సరయినది కాదు. దాని వల్ల పరిస్థితులు విషమించే ప్రమాదం ఉంది. అందుకనే వాటిని సభలో పెట్టడం లేదు. కాని సంఘములో మాత్రం వాతావరణం తీవ్రమవుతూ ఉంది

రెండు మతాల మధ్యన, మతాలని పేరు చెప్పుకొని వారి మధ్య ద్వేషము పెరుగుతూ ఉన్నటువంటి వార్తను ఒకరి మీద ఒకరు చెప్పుకొని అల్లర్లు జరుగుతే దానికి బాధ్యత వహించవలసిన అక్కడి స్థానిక నాయకులు, పలు కూడి కలిగిన వారు దానిని అదుపులో పెట్టలేకపోయారు అనేది వచ్చి పెద్ద ఇండోళన ప్రజలలో కనపడుతోంది. ప్రభుత్వం ఈ విషయంలో తగిన చర్య తీసుకోలేదు. ఎవరిని ఏమి చేస్తే ఏమి ప్రమాదం వస్తుందో అనే భయముతో దీర్ఘాయుసును లయ్యారు. ఈ ఘటనలకు పెనుకాల ఉన్న వారి మీద చర్య తీసుకుంటే వారి స్థితి మరింత విషమిస్తుందో ఏమో, దానివల్ల ఆల్ ఇండియా వాతావరణం పెడి పోతుందేమో, అందుచేత ఇంకా కొంత కాలము ఇట్లానే నిదానంగా పోతే బాగుంటుందనే అభిప్రాయం కావచ్చు. కాని ప్రజలలో ఉన్న వాతావరణాన్ని, ప్రజలలో ఉన్న భయాందోళనలను ఈ సందర్భములో శాసనసభ జరుగుతూ ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులుగా మనము ఇక్కడ ఉన్నప్పుడు, అందులో ప్రతిపక్షాలుగా ఉన్న మేము ప్రభుత్వానికి ఎన్ని చిక్కులు ఉన్నా ప్రజలయొక్క అభిప్రాయాలు ఖచ్చితముగా చెప్పి, మన శాసనసభ, మన ప్రజాతంత్రము చేయవలసి వచ్చినప్పుడు, ఈ శాసనసభలో అటువంటి విషయాలు చర్చించకుండా ఊరుకుంటే మేము కర్తవ్యాన్ని నెరవేర్చిన వారము కాదు. ఇవి ఏమి జరుగుతున్నది, నోరు మూసుకొని కూర్చున్నారా అనే వాతావరణం 10-30 a.m.
వస్తున్నది. అందుచేత మేము అన్ని పార్టీల వాళ్ళము కలిసి దీనికి పరిమితంగానే ప్రభుత్వదృష్టికి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. ప్రతిపక్ష నాయకులలో ముఖ్యమంత్రిగారు సమావేశం జరిపి జరిగింది. అప్పుడు కూడ యిదే విషయం చెప్పాము. మీరు తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవడం లేదు అనే వాతావరణం వస్తున్నది. ఇంత జరుగుతూ ఉంటే గుండాలు, సంఘ వ్యతిరేక శక్తులు ఏ మతానికి చెందిన వ్యక్తులైనా, దీని వెనకా ఆర్థిక శక్తులు, రాజకీయాలను ప్రభావితం చేయగల శక్తులు ఉండి రెచ్చగొడుతూ ఉంటే తప్ప కేవలం మతానికి చెందిన గుండాలవల్ల జరగడం సాధ్యంకాదు. మీరు మీ డిపార్టుమెంటు ఆ రిపోర్టు తీసుకోవాలి. తగిన చర్యలు తీసుకోవాలి. ఏమైనా దీనిని ఆపకపోతే సంఘ వ్యతిరేక చర్యలు మతకలహాలను రెచ్చగొట్టే కార్యక్రమం ఆపకపోతే మనం విఫలం అయిపోతాము. మైనారిటీల వారు తప్పు చేస్తున్నప్పటికి కూడా వారిని రక్షణ చేయాలన్నా కూడ తగిన చర్యలు తీసుకోవలసి ఉంటుంది. మైనారిటీ వర్గం వారిని రెచ్చగొడుతూ ఉంటే తగిన చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఏ చర్యలు ఇప్పుడు తీసుకోవలసింది మేము ప్రతిపక్షాలమ్ము కూర్చుని చేయలేము. అధికార పార్టీ వారు చేయలేరు. ముఖ్యమంత్రిగారు వారికి అనుకూలం ఉన్న ఉద్యోగస్థులను అధికారం చేసుకొని చేయాలి. ఫలితం ప్రమ్మటికి ఇవాళటివరకి ఘటనలు తప్ప చేయగలిగినప్పుడే ప్రభుత్వం సఫలం అయిందని చెప్పగలం. ఇవాళటికైనా కాకుండా ముఖ్యమంత్రిగారికి బహిరంగంగా ఈ సభాముఖంగా నేను చెప్పి ఘటనలు నివారణ కలిగించాలి. మేము నిద్రపోవడం లేదు. ప్రభుత్వాన్ని ఉద్యుక్తులను చేస్తూ ఉన్నాము, ప్రభుత్వ సహకారం ఆ విధంగా వస్తే దానికి మేము

ఎడ్జర్న్‌మెంటు మోషన్ ప్రతిపాదన చేయడం జరిగింది. ఒకటి రెండు రోజుల వార్తలు, యిలాంటి ఘటనలు జరగడంలేదు అని. సబ్జిమండి ప్రాంతంలోనే కాకుండా క్రొత్తగా వ్యాపించిన స్థలాలలోకూడ కర్ఫ్యూ తీసివేశాము. జాగ్రత్త కోసం కొంతకాలం అంగీకరించవలసి ఉంటుంది, అంగీకరిస్తాము అన్నారు. కర్ఫ్యూ 12 రోజులు పెట్టారా, 13 రోజులు పెట్టారా అని కాదు. అవసరం అయితే రెండు రోజులు పెడతారు అనేదికాదు. ఏ మాత్రం యిటువంటి ఘటనలు తల ఎత్తకుండా చేయడానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకున్నా ప్రతిపక్షాల వాళ్లం బలపరచడానికి తయారుగా ఉన్నాము. ఎందుకు యింతకాలం జరుగుతున్నది? ముఖ్యమంత్రిగారు దానికి బాధ్యులైన పోలీసు ఉద్యోగస్థులతో ఆలోచించి చేయనందుకు ఆ మాత్రం విఫలత బహిరంగంగా అంగీకరించినా. అంగీకరించకపోతే ఇటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పాము. ఆ ఉద్దేశ్యంతోనే ఈ ప్రతిపాదన చేయడం జరిగింది.

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా. గత రెండువారాల నుంచి హైదరాబాద్ పట్టణంలో కొనసాగిన అల్లకల్లోలం అల్లరులు శాంతి భద్రతలకు భంగాన్ని కలిగించడమే కాకుండా రాష్ట్రంలో చాల సంవత్సరాలుగా చాలకాలంగా సమసిపోయిన మతకలహాల స్వరూపాన్ని పైకి తీసుకురావడం చాల దురదృష్టకరం. న్యాయంగా చెప్పాలంటే చరిత్రలో దేశంలో వచ్చిన మతకలహాల పుట్టుపూర్వోత్తరాలు చూచినా మతాలకు మతాలకు కలహం లేదు. అటువంటి ఆస్కారము లేదు. అవసరంలేదు. కొంతమంది స్వార్థపరులు, ధనాఢ్యవర్గాలు, వెస్టెడ్ యింటరెస్ట్స్ ఉన్నవారు, తమయొక్క సంకుచిత స్వార్థాలను సాధించుకోడానికి ఏ ఆయుధం ఉపయోగించాలని మతకలహం అనేది సులభసాధ్యం కాబట్టి దానివల్ల అరాచకాన్ని, అల్లకల్లోలాన్ని రెచ్చగొట్టి, ఆ ఆయుధాన్నే ఉపయోగించి మన రాష్ట్రంలో 75. 80 పర్సంట్ ఉన్న అవిద్య అజ్ఞానంలో ప్రజలను మభ్యపెట్టి తమ స్వార్థాలను సాధించుకుంటున్నారు. హైదరాబాద్ పట్టణంలో యిన్నాళ్లు లేనిది యిప్పుడు ఎందుకు ప్రజ్వరిల్లింది? రాష్ట్ర వ్యాపితంగా ఉన్న సమస్యలతో కలిపి చూద్దాము అంటే అది పెద్ద విషయం. దానిలోకి పోదలచుకోలేదు. రాష్ట్రవ్యాపితంగా అక్కడక్కడ జరుగుతున్న అరాచక చర్యలను దీనికి ముడిపెట్టి చూడడం అంత పెద్ద న్యాయంకాదు. తొందరగా దీనిని కర్టెయిన్ చేసి పారేస్తే మంచిదని భావించే వాళ్ళలో మా పార్టీ వున్నది. పోలీసు చర్య తీసుకొని పోలీసు సిబ్బందిని పకడ్‌బందీ చేస్తే బాగా ఉంటుందని శాంతిరక్షణ సమావేశంలో చెప్పాము. ఈ మధ్యకాలంలో యింత ప్రత్యేకమైన ప్రయత్నం జరిగిందా? హిందువులు ముస్లిమ్‌లు కొట్టుకొన్నారా అనేది కాదు. హిందువులు, ముస్లిములు వెనుక స్వార్థపరులు, ఆ రాజకీయ స్వార్థమా, వ్యాపార స్వార్థమా అనే లోతుకుపోయి శాశ్వతపరిష్కార వేదిక పైన చెప్పడం సరైనది కాదు. రాజకీయ స్వార్థాలు కలిగిన ముస్లిమ్ దురాగ్రహులు, హిందువు దౌర్జన్యపరులు తమ స్వార్థాలు సాధించుకోడానికి ప్రయత్నాలు చేసినారు అని చేస్తున్న వ్యక్తులతో సమానా దృష్టిలో ఉన్నాము.

ఆది యిక్కడ చర్చించడం సందర్భ శుద్ధి కాదు. అలాంటి సంఘాలు పని చేస్తున్నాయని స్పష్టంగా ముఖ్యమంత్రి గారు గమనించే ఉంటారు. ఇంకా దాని లోతుకు వెళ్ళి పరిష్కారానికి పూనుకోవాలి. వచ్చే మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో, శాసనసభ ఎన్నికలలో వచ్చిన గాయాలు కోపతాపాలు వాటిని లెక్క చూసుకొని మత కలహాలు రెచ్చగొట్టడం ప్రజాస్వామ్య పద్ధతులకు వ్యతిరేకం అని వాటితో సంబంధం ఉన్న రాజకీయ పార్టీల వారు ఇత్తెహాదుల్ ముస్లిమీన్, సి.పి.ఐ., సి.పి.ఐ. (ఎమ్), జనతా, కాంగ్రెస్ (ఐ), కాంగ్రెస్ పార్టీలు, వాని వాని రాజకీయ పార్టీ ప్రమేయాలతో ఈ పద్ధతుల ద్వారా కతలు సాధించడానికి, ఆ లెక్కలు సరిచేయడానికి పూనుకోవడం సరైనది కాదని దానికి సంబంధించిన రాజకీయ పార్టీలకు దీని వెనుకనున్న వారికి మనవి చేస్తున్నాను. ఇంతకంటె కఠినంగా చెప్పలేను. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి పోషించుకోవాలి. భంగం కలిగినప్పుడు అందరము కలిసి పువరుద్ధరించుకోవాలి గాని స్వార్థాలను, రాజకీయ కక్షలను సాధించుకోడానికి ప్రజాస్వామ్య వాతావరణాన్ని కలుషితం చేయడం పనికిమాలిన పని అని మనవి చేస్తున్నాను. ప్రతిపక్షాలను విశ్వాసంలోకి తీసుకొని తొందరగా ప్రయత్నం చేసినట్లయితే యింత జరిగిన నష్టాన్ని నివారణ చేయగలిగే వాళ్లము. దానిని కంట్రోల్ చేయడంలో విఫలం చెందిందని తెలుస్తున్నది. సంఖ్యా బలం తక్కువ అవడం చేతనో మరే కారణం చేతనో విఫలం అయింది. వాతావరణం కలుషితం చేయడమే అదే పనిగా పెట్టుకుంటే పోలీసు వారికి శాంతి భద్రతలు రక్షించడం సాధ్యం కాకపోతే ఆ మూల కారణాలను వెతికి దానిని ఎంత తొందరగా పరిశీలన చేస్తే అంత మంచిదని మనవి చేస్తున్నాను. పోలీసు సిబ్బందిని కూడ వకడ్‌బందీగా అవసరమైన పద్ధతులలో నియమించాలని, కంట్రోల్ చేయాలని మనవి చేస్తున్నాను. జరిగిన కథను మరచిపోయి దాని వెనక ఉన్న కారణాలను నివారించడానికి అందరము కలిసి పూనుకోవాలని మనవి చేస్తున్నాను.

10-40 a.m.

● డాక్టర్ ఎం. చెన్నా రెడ్డి :— అధ్యక్షా, గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు యీ సందర్భంలో, యీ దుర్ఘటనలను ఆపడానికి, పరిస్థితిని బాగుపరచడానికి ఏవిధంగా సహకరిస్తూ వచ్చారో, వారు యీపూట చేసిన ఉపన్యాసాలు కూడా ఆవిధంగానే వున్నాయని నాకు చాలా సంతోషంగా వుంది. వారు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ తెచ్చినా, వారి ఉద్దేశంలో నిర్మాణాత్మకమైన సలహాలు చెప్పడానికి, మనకు వుండే పరిస్థితిని బహిరంగంగా ప్రజలముందు చెప్పుకోవడానికి ఒక అవకాశంగా వుపయోగించుకోవడానికి వుద్దేశించినట్లుగా కూడా కనబడుతున్నది ఈ పరిస్థితులలో నేను వారితో రెండు పర్యాయాలు — నేరుగాను, సెపరేట్‌గాను మరొక పర్యాయం సిటీలోవుండే హిందూ, ముస్లిమ్ నాయకులను పెద్దసంఖ్యలో ఈద్ వండుగనాడు సమావేశపరచిన సంగతి వ్రాతికలలో కూడా వచ్చింది. ప్రతిసారి ఒక చర్య తీసుకోవడానికి ప్రయత్నం చేశాము. గౌరవనీయులైన భాట్టం శ్రీరామమూర్తిగారి ఉపన్యాసం చిన్న వాక్యాలతో, తీవ్రంగా బాగావున్నా కొన్ని కఠినమైన మాటలు చెప్పారు. ఇన్నిరోజులుగా కర్ఫ్యూ

వుండడంవలన పడిన బాధల గురించి చెప్పారు. అది యదార్థంకాదు. కర్ఫ్యూ పెట్టడంవలన బీద ప్రజలకు చాలా యిబ్బంది కలుగుతుందనే విషయం ప్రభుత్వం బాగా గుర్తు పెట్టుకునే ప్రయత్నిస్తున్నదని మనవి చేస్తున్నాను, గౌరవ నీయులైన సుందరయ్యగారు చెప్పినట్లుగా, మేము ఇప్పుడు అన్నిచోట్లా కర్ఫ్యూ తీసివేసి ఒక్క రెయిన్ బజారులో మాత్రం అదికూడా రాత్రి పూట పెట్టడం జరిగింది. ఒక్కొక్కచోట మూడురోజులు, నాలుగురోజులు, అయిదురోజులు వున్నమాట నిజమే మేము అవలంభించే పద్ధతి కొంత మందగమనంగా కనబడినప్పటికి, మేము తీసుకుంటున్న చర్యలు కొంత మందగమనంగా కనబడినప్పటికి, చాలా ఆలోచన చేసి, ఒకే అభిప్రాయంగా—అది సరియైనది కాకపోవచ్చు. చర్యలు తీసుకున్నప్పుడు, ఇందులో రకరకాలైన పద్ధతులు వుంటాయి. తీవ్రంగా ఒకేసారి పెద్దఎత్తున చర్యతీసుకోవడం ఒక పద్ధతిలేదూ, మేము జాగ్రత్తగా ఆలోచించి యిది చేస్తే దీని పరిణామాలు ఫలితంగా వుంటాయి. అనేది ఆలోచించి చేయడం జరుగుతున్నది. కారణాలు చాలా వున్నాయి. ఒక లొకాలిటీలో ఒక పెద్ద దెబ్బ గొట్టినంతమాత్రంచేత సరిపోదు, దానిపరిణామాలు వుండవచ్చు. ప్రత్యేకించి హైదరాబాద్ పాతపట్టణం, విస్తృతమైన పట్టణం, చాలా చిన్న చిన్న సందులు గొందులతో కూడినప్రాంతం, దీనిచరిత్రలో వున్న అనేకమైన దుర్ఘటనలు మేము మనస్సులో పెట్టుకున్నాం. ఈ నాడు దేశంలో నేను వేరే విధంగా చెప్పడంకాదు, మరొక రాష్ట్రంలో కంపేర్ చేయడం కాదు, నేను ఎవరితోనో శభాష్ అనిపించుకోవడానికి చెప్పడం కాదు, ఇక్కడ యీ విధంగా జరిగినందుకు నాకు చాలా బాధగావుంది, దీనికి ముఖ్యమంత్రిగా నేను సిగ్గుపడుతున్నాను. ప్రతి పక్షనాయకులు, ప్రజలు ఆశించినట్లు చేయగలిగితే నేను అదృష్టవంతుణ్ణి అనుకుంటాను. కాని, మొత్తం దేశం పరిస్థితి చూస్తే మనం అంత ఆందోళన పడవలసిన అవసరం లేదు. ఇట్లా నేను చెబుతున్నానంటే-ఇటీజ్ నాట్ ఎ కంపారిజన్, ఇయామ్ నాట్ ట్రయింగ్ టు పేక్ పెట్టర్. ఒక ఎట్మాస్ ఫియర్‌లో వయోలెన్స్ వుంటుంది, సస్పిషన్ వుంటుంది. ఎకనమిక్ ఇన్‌స్టెబిలిటీ వల్లకావచ్చు, జనరల్ ప్రాస్పెరిగామ్స్ ఇంపార్టు లేక పోవడంవలన కావచ్చు, ప్రజల యాస్పిరేషన్స్ తీరక పోవడం వల్ల కావచ్చు, దీనికి అనేక కారణాలు వుంటాయి. కమ్యూనల్ అనేది గౌ: రాజేశ్వరరావుగారు చెప్పిన మాట నిజం-నిజంగా, యీ విధంగా ఎక్కడ అయినా దానిపోక సాకుగా పెట్టుకుని చేస్తున్నారనుకుంటాను అనేక కారణాలు వుంటాయి. అనేక పరిస్థితులవలన అక్కడక్కడా యిటువంటివి జరగవచ్చు, ఎకనమిక్ రైవల్రీ కావచ్చు, మరొక ఫోర్సు కావచ్చు, ఇవి యీజీ సెంటిమెంట్సు కాబట్టి ఎక్స్‌ప్లాయిట్ చేస్తారు.

నిజామాబాదులో కూడా జరిగినది అన్నారు సభ్యులు. నిజామాబాదులో ఏమి జరిగింది? అక్కడ ఒక అమ్మాయిని రేప్ చేశారు, ఒక కమ్యూనిటీవాళ్ళు ఛాన్స్ ఆ అమ్మాయిని రేప్ చేసిన తరువాత—ఇద్దరూ డిఫరెంట్ కమ్యూనిటీకు చెందినవారు కాబట్టి అక్కడ దానికి యీ స్వరూపం వచ్చింది, తప్పుకాదు

యిటువంటి సంఘటనలలో పరిరక్షణకు పోలీసు తీసుకునే చర్యలు, ఆ ఎట్మాస్ ఫియర్ ఇంపార్ట్ ఎడ్మినిస్ట్రేషన్ రోల్ పై కూడా అప్లయ్ అవుతుంది. ఈ విషయా లన్నీ దృష్టిలో పెట్టుకుని ఆలోచించాలి. అందువలన, ఎక్కడ వీరి జరిగినా అది కమ్యూనల్ అని చెప్పడం సరి కాదు. some two undesirable fellows have misbehaved and therefore this has happened. అందువలన యీ వరిణా మాలు వచ్చాయి ఒక కమ్యూనిటీవారు ప్రొవోకేషన్ తీయడం, ఒక కమ్యూనిటీ వారు ఎగ్జామిన్ చేయలేదనడం యిదంతా జరిగింది. అయినప్పటికి, దీనిని ఆ విధంగా ఆలోచించవలసివుంటుంది

ఇంక, హౌస్‌లో మొన్న చర్చ జరిగినది, పాలిటెక్నిక్ దగ్గర ఐస్సు యాక్సిడెంట్. ఎంత సేపటికి పోలీసువెళ్లారని అడిగారు. నేను చెప్పాను. But even though we could improve, we want to improve we want to increase our mobile organisation better than what it is to-day. May put a little more mobile vehicles. That is different matter. We want to improve and we are going in that direction. అరెస్టు చెయ్యలేదా? చేశాము. 867 మందిని అరెస్టు చేశాము. రిలీజ్ చేశాము. ఇంకొక చోట ఇత్తెహాద్ ముసిల్మిన్ నాయకులు, 30–40 మంది నాయకులు రాత్రి 11 గంటలకు రేపు పొద్దున్న ఈద్, ప్రార్థనలు వున్నవి అంచే వారి రిలీజ్ గురించి నేనొక నిర్ణయం తీసుకున్నాను I have taken a risk. Some people may not like it but my officers were also there. You may call this a wrong thing, but I have taken a risk. It has not failed. It has not failed the Government. ఆ నిర్ణయం తీసుకుని 140 మంది వున్నారు. వారి నందరినీ వదిలిపెట్టడం జరిగింది. I am playing on the safe side. మాకు కాన్ఫిడెన్స్ వచ్చింది. రెండు లక్షల జనాభా మక్కా మజీద్‌లో, ఇతర అనేక మజీద్‌లలో సమావేశాలు ప్రశాంతంగా జరుపుకొనడం జరిగింది. అలాగే గవర్నర్ చవితిపండుగవున్నది. ఇది మామూలు పండగకాదు. ఇదిచాలా ఇమోషనల్ స్వభావం గలిగినది గుడికి వెళ్ళి రణం పెడితే సరిపోయే పండుగ కాదు. పెద్ద పెద్ద విగ్రహాలు పేటపేటనా పెట్టి, చాలా పెద్దసంఖ్యలో ప్రజలు సమావేశమయ్యే పండుగ. ఈ మధ్య హజామీయా అనే అతన్ని మీదు నుంచి బయటకులాక్కొచ్చి కొట్టారు. అతను చనిపోయాడు. I am not giving any justification. పబ్లిక్‌తోను, హౌస్‌తోను యీ విషయమై మేర్ చెయ్యడానికి నేనీ వివరం చెబు తున్నాను. ఆయన భార్యనుంచి సెపరేట్‌గా ఉన్నాడు. ఆ భార్య యింకొక చోట, ఇంకొక మతస్థునితో ఉంటున్నది. అంతేకాదు, ఆయన కూతురు ఆయన అల్లుడితో వుండడం లేదు. ఆయన మనుమరాలు-గ్రాండ్ చైల్డ్ అది ఉంది. మనుమరాలు కావచ్చు, మనుమడు కావచ్చు-ఆ గ్రాండ్ చైల్డ్ మదర్‌తోనే వున్నది. అయితే ఆ డాటర్ సెపరేట్ అయివున్నది. ఆ గ్రాండ్ చైల్డ్‌ను తీసుకుపోవడానికి జరిగిన ప్రయత్నం ఆ ఉదంతం, ఆ చరిత్ర అంతా దీని వెనక వుంది.

అలాగే మరొకయాక్సిడెంటు, ఒకతను సైకిల్ పైపోతుంటే కొడితే యాక్సి డెంటుజరిగింది.ఇప్పటికి అన్‌ఐడెంటిఫైడ్‌గాఉన్నాడు. హిందువు అని తెలుస్తున్నది.

జాగా కెన్షన్ వుంది. ఉదాహరణకు రేవ తేదీన, గణేశ్ చవితి నాడు హిందువులు గణేశ్ విగ్రహాన్ని పెట్టుకుని కర్రలతో, ఆయుధాలతో ఊరేగింపుగా పోతుంటే వారు తమను ఎటాక్ చేస్తారని ముస్లిములు అనుకోవడం సహజం-పోలీసు మధ్యలో వుండి ప్రశాంతంగా జరిపించింది. ఆ కెన్షన్ క్రమంగా తగ్గింది.

నేను మధ్యాహ్నం వరంగల్లుకు వెడుతున్నాను, లేకపోతే నేను కూడా వారితో వచ్చేవాడిని. ఆ ప్రాంతంలో ప్రజలంతా నిర్భయంగా తిరుగుతున్నారు. ఒక్క కోయిన్ బజార్ లోమాత్రం నైట్ కర్ఫ్యూఉన్నది. నేను అపోజిషన్ లీడర్సును, సభ్యులను, ఎవరు వచ్చినారే, అందరినీ ఇన్ వైట్ చేస్తున్నాను. వారిని చూడవలసిందిగా కోరుతున్నాను. ప్రజలు భయంలేకుండా తిరుగుతున్నారు. రాత్రిపూట యిబ్బంది కొంత తక్కువగావుంటుందని, ఎకనమిక్ యాక్టివిటీ తక్కువగా వుంటుందని రాత్రిపూట పెట్టాము. I invite all the opposition leaders and even any of our Assembly Hon. Members to accept my invitation we will arrange transport. I will ask the I. G. P. Police Department, Home Department at about 4 p. m.—
10-50 a.m. మీరు కూడా ఒకసారి తిరగండి అని చెబుతున్నాను. ఒక మూల సూత్రీకరణ మాట చెప్పారు. వెనుక ఏమైనా ఫోర్సెస్ ఉన్నాయా, పొలిటికల్ ఫోర్సెస్ ఏమైనా ఉన్నాయా, కమ్యూనల్ ఫోర్సెస్ రెలిజియస్ ఆర్గనైజేషన్సు ఏమైనా ఉన్నాయా, ఇండివిడ్యుయల్స్ ఎవరైనా ఉన్నారా అనేది. అంతే కాదు. గౌరవ సభ్యులు ఇక్కడ చెప్పలేదు కాని నాతో కొంతమంది చెప్పారు. This is being done by your own party people who want to discred it the Government అని కూడా వాకు చెప్పారు. ఎనెర్జ్ చేసారు, స్టేటుమెంటు ఇచ్చారు. అన్ని పాసిబిలిటీలు ఉంటాయి. అన్నిటిపైన దృష్టి పెట్టి ఆలోచిస్తున్నాము. We have come to a final conclusion అని చెప్పలేను. పెట్రోల్ పోస్టులను పెంచినాము. ఆ లోకాలిటీలలో పోలీసు బందోబస్తు పెంచాము. డోసల్ సిస్టం వల్ల పోలీసులను పంపరేమో అన్నారు. రిస్ట్రిక్షన్ ఉన్న మాట నిజమే కాని I want to assure this House and people that we would exercise all careful scrutiny and continue to do it and also increase the vigilence in the interest of Law and order and in the interest of Public, the Govt. is ever ready. మిడ్ స్ట్రీంలో మారిస్తే ఇబ్బంది అవుతుంది. అక్కడ ఉండే పోలీసు ఆఫీసర్లు హిందువులు కనుక ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఈ రోజు నేను వస్తుంటే ఒక లొకాలిటీకి చెందిన ప్రజలు 50-60 మంది వచ్చారు, మా ఇంటికి వచ్చారు. చాలా దయనీయంగా వారు కనిపించారు. అక్కడ ఉండే సబ్ ఇన్స్పెక్టరు ముస్లిం కనుక మమ్మల్ని కాపాడాలని అవస్థ పెడుతున్నాడు, లోపలకు తీసుకువెళ్ళి పెడుతున్నాడు అని చెప్పారు. ఇటువంటివి కొన్ని ఉన్నాయి. వెంబడే యాక్షన్ తీసుకోడానికి కూడా లేదు. It may not be considered as a matured action అట్లాంటి ఇండిఫరెన్స్ కూడా చేయలేదు. కమిషనర్‌కు ఐ.జి.పి. కి స్పష్టంగా చెప్పాం—but keep a watch on all these things, allow them to work, make note and if necessary take action as drastic as

possible యాక్షన్ ఇప్పుడే తీసుకుంటే ఇబ్బంది ఇవ్వడు అమలులో పెట్టే సమయం వచ్చినప్పుడు - Not merely transfers, but even some stringent action will be taken. మంగల్‌హాట్ ఏరియా సాధారణంగా ఇత్తెహాద్ ముస్లిమీన్ వారికి పోయే నియోజకవర్గంలోనిది. ఈ సారి మాత్రమే కాంగ్రెసు-ఐ కి వచ్చింది. సహజంగా పొలిటికల్ కాన్‌ఫ్లిక్ట్ ఉండవచ్చునే భావం కలుగవచ్చును. ఎన్నికల సమయంలోను పోస్టు-ఎన్నికల సమయంలోను ఒక సిట్యుయేషన్ వచ్చింది. ఎన్నికల ముందు వచ్చే కేసుల గురించి వద్దన్నది గురించి చెప్పారు.

As a Government policy, I have already started examining those cases and I went to take a policy decision about withdrawing all such cases... ఇది ఒక ఎట్‌మాస్ఫియర్‌కు ఉపయోగపడుతుందనే విశ్వాసంతో చెప్పే మాట. ఈ డెలికసీలు, ఇంటిగ్రిటీలు ఉన్నాయని మీకు తెలుసు అతే tne Government has to act usefully. ఒక పక్కన నిజామాబాద్, మరొక పక్కన విశాఖపట్టణం. విశాఖపట్టణంలో జరిగిందేమిటి? బస్సులో నాపై చెందిన వారికి పోర్టు ట్రస్టు వర్కర్లకు తగాదా. ఒకరి కాలు మరొకరు తొక్కారని. మొదటిది చిన్నదిగానే ఉంటుంది, and I must also acknowledge the leaders of opposition and the House, for their unanimous view that stringent action should be taken in doses. We take firm and further action పక్షి పక్షంలోని నాయకులు ఇటువంటి సందర్భాలలో ఎగైన్ తీసుకోకుండా కంప్లీట్‌గా సహకారం చేస్తున్నారు. దానితోబాటు పక్షం తీసుకునే విజిలెన్సుతో ఈ పక్షం వారు చూపించే శ్రద్ధతో మొత్తం ప్రజలం సు, as a House and all the representatives of people at large are one in that స్ట్రింజెంట్ యాక్షన్ ఇన్ డోసెస్ డిస్క్రిషన్ ఉపయోగించి చేస్తున్నాం కాని భయపడేది కాదు. ఒక భయం నాకు కూడా ఉంది. ఎక్కడైనా గట్టి దెబ్బ కొట్టినప్పటికీ అనవసరమైన మిస్ అండర్ స్టాండింగ్ వల్ల ఎటువంటి చిక్కు రాకూడదనే పద్ధతిలో పోతున్నాము. One thing. I want to assure the House and all the representatives of the people that-ప్రభుత్వం వీలైనంతవరకు ప్రజల సహకారం అర్థిస్తున్నది. జనరల్ ఎట్‌మాస్ఫియర్‌లో వయలెన్స్ తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము పోలీసు సిబ్బంది రివైటలైజ్ చేయాలి, డీమోరలైజ్ కాకూడదు. ఉపన్యాసాలన్నీ వింటే చాలా ఉపయోగించాయి. They have helped me more than the revitalisation. In respect of any other developing circumstances also as a responsible Government, I assure the Honse and the people that we shall take care....రైన్ బజార్‌లో కర్ఫ్యూరాత్రి వేళ మాత్రమే ఉంచుతున్నాము .ఇక రెండు రోజులు చూద్దాం అనుకుంటున్నాను. శనివారం, ఆదివారం నడిస్తే సోమవారం నుండి I want to declare, that there should be no curfew even in the nights and even in the Rain Bazar. ..ఎవో వివరాలు ఇచ్చి పార్టీ అంతగ్గా నష్టం కాలేదని

అంటే అంతమాత్రాన్ని హర్షంగా ఉండే మాట కాదు. చనిపోయిన వాళ్ళిద్దరు ఏ విధంగా చనిపోయింది మనవిచేసాను. మొత్తం 28 నుండి 4వ తారీఖు వరకు చివర వరకు ఎక్కడా కర్ఫ్యూ పెట్టలేదు. ఐదు రోజులలో తీసివేసే పద్ధతిలో జరిగిందని మనవిచేస్తూ గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు ఎడ్జర్న్ మెంట్ మోషనును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము.

شری سلطان صلاح الدین اویسی :۔ یہ بات غلط ہے ۔ اب کی دفعہ مجلس اتحادالمسلمین وہاں سے ہارگئی اور کانگریس آئی جیت گئی ۔ پہلے بھی سے مجلس نہیں سیٹس جیت رہی ہے اور یہ کہ کرفیو کا شہر ختم کیا جائے تاکہ فسادات ختم ہوسکیں ۔

డా. ఎమ్. చెన్నారెడ్డి :—చనిపోయిన వారిలో భాజామియా లేదు. నేను చెప్పిన మాటలు రాంగ్ స్టేటుమెంటు కాకూడదు. భాజామియాను పొడిచినారు కాని అతడు హాస్పటలులో ఉన్నాడు.

Mr. Speaker:—In view of the statement made by the Chief-Minister clarifying the present position, and in view of the discussion that has taken place in the House and in view of the fact that; the 'Police Administration' is going to be discussed, and Law and Order situation is also going to be discussed on different days, (On demands)., the "Adjournment Motion" is out of order under Rule 63.

(శ్రీ) గౌతు లచ్చన్న :—ఔట్-ఆఫ్-ఆర్డరు అని తమరు రూలింగ్ ఇవ్వడం సరైనది కాదు. డిస్ ఎలా చేయవచ్చును.

మిస్టర్ స్పీకర్ :—రూల్సు క్రింద రాదు కనుక ఔట్-ఆఫ్-ఆర్డర్ అంటున్నాను.

(శ్రీ) ఎమ్. వెంకయ్య నాయుడు :—నాకు ఒక అనుమానం వస్తున్నది. తమరు డిస్ ఎలా చేస్తే మేము బాధపడము. ఔట్-ఆఫ్-ఆర్డర్ అని డిస్ ఎలా చేస్తే ఇంతవరకు జరిగింది ఏమిటి? నలుగురు ప్రతిపక్ష నాయకులు ఆర్డర్ లో పెట్టలేక పోయినట్లా?

మిస్టర్ స్పీకర్ :—అదికాదు. ఆ రూలు క్రింద రానప్పుడు ఔట్-ఆఫ్-ఆర్డర్ అంటాము.

MATTERS UNDER RULE 329

re: Hardship to consumers due to "work-to-rule" adopted by APSEB

11-00 a.m.

(శ్రీ పూలసుబ్బయ్య:- అధ్యక్షా, రాష్ట్రం మొత్తం మీద రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి ఉద్యోగులు 1-8-78 నుండి వర్క్-టు-రూల్ నిర్వహిస్తున్నారు. ఐయినప్పటికి ప్రభుత్వం కదలక సరైన చర్య తీసుకోకుండా ఉండడంవల్ల ఈ చర్య రాష్ట్రం మొత్తంగా ప్రజానీకానికి చాలా కష్టాన్ని కలిగిస్తున్నది. వారు కోరిన కోరికలు ఏమిటో ఆలోచన చేయాలి.

ఎందుకు వారు వర్క్ టు రూల్ నిర్వహిస్తున్నారు? వే రివిజన్ చేయాలవి, రెగ్యులరైజేషన్ ఆఫ్ సర్వీసెస్ కోసము. డి. ఎ. మొదలైన అలవెన్సులు కోసము. కాజువల్ లేబరు 10 సంవత్సరాలనుంచి వున్నా అదే పద్ధతిలో చేసే పరిస్థితి వుండడము వల్ల వర్క్ టు రూల్ నిర్వహిస్తున్నారు. దానిని వెంటనే పరిష్కారము చేయవలసి వుంది. నిర్లక్ష్యము చేయటవల్ల జరుగుతున్న అన్యాయం ఏమిటి? ప్రగామాలలో 3, 4 మాసాలుగా రైతులు కట్టవలసిన బాకీలను ఎవ్వరూ వసూలు చేయడం లేదు. ఒక్కసారి 4, 5 కంతులు కట్టాలంటే రైతులకు ఇబ్బంది అవుతుంది. పెనాల్టీలకు గురి అవుతారు. కన్స్యూమర్స్ బిల్లు అమౌంట్ తీసుకుపోతే తీసుకునేవారు ఎవ్వరూ లేరు. చిన్న పరిశ్రమాధిపతులు కట్టాలన్న వుడు సరియైన సమాధానము రావడం లేదు. రాష్ట్రము మొత్తముగా వున్న ఈ సమస్యను పరిష్కరించకపోవడముతో వున్న అర్థము ఏమిటి? వెంటనే ప్రభుత్వం వారి కోర్కెలను పరిష్కరించాలి. యూనియన్స్, బోర్డువారు, మంత్రివర్యులు సమావేశమై వారి కోర్కెలు ఎంతవరకు సబబుగా వున్నాయి, ఎంతవరకు న్యాయంగా వున్నాయి, ఎంతవరకు పరిష్కారము చేయగలరు అనేదయినా చెప్పాలి. 1-8-78 నుంచి వర్క్ టు రూల్ కొనసాగడం అంటే ప్రభుత్వము ఎంత నిర్లక్ష్యముగా వుందీ, వారి ఉద్యోగులు ఎంత మందకొడిగా వున్నది స్పష్టమవుతున్నది. పరిపాలనకు ఇది ఒక తారాక్షణంగా, నిదర్శనముగా వుంది. వర్క్ టు రూల్ లేకుండా చేయాలి, ప్రజలకు ప్రయోజనము కలుగచేయడానికి వీలుగా వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

Sri G. Raja Ram :-Sir, I have not received any notice regarding this

(శ్రీ పూల సుబ్బయ్య :— 1-8-78 నుంచి వర్క్ టు రూల్ కొనసాగిస్తున్నారు. నేను మోషను కూడ యిచ్చాను.

మిస్టర్ స్పీకర్ :—నోటీసు వారికి యివ్వలేదని అంటున్నారు.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ఇంత సేపూ వింటూ కూర్చొన్నారేమి?

(శ్రీ జి. రాజారాం :—నేను విన్నాను. వాస్తవమే. ఇ. ఆర్. ఓ. లలో కొందరు వర్క్ టు రూల్ అబ్జర్వ్ చేస్తున్నారు. దానివల్ల కన్స్యూమర్స్‌కి ఎట్టి ఇబ్బంది లేదు. బిల్లు వే చేయకపోవడంవల్ల డిస్ కనక్టు చేయడంలేదు. ఎప్పుడయితే బిల్స్ వస్తాయో అప్పుడే కట్టండని, ఒక్కసారిగా కట్టడం బాధ అన్పిస్తే గతనెలలో ఏమి కట్టారో అంతే చెల్లించాలని చెప్పాం. విద్యుచ్ఛక్తి సంస్థ వారికి యూనియన్‌కు సంప్రదింపులు జరుగుతున్నాయి. తొందరలో ఆ సమస్య పరిష్కారమవుతుందనే విశ్వాసము నాకు వుంది.

(శ్రీ పూల సుబ్బయ్య:—వర్క్‌టు రూల్ అబ్జర్వ్‌చేయడానికి కారణంఏమిటి? దానికి మీ వై పు నుంచి తీసుకున్న పరిష్కారచర్యలు ఏమిటి ?

(శ్రీ జి.రాజారాం:—ఆల్ ఇండియా ఏవరేజి ప్రకారం పనిచేయాలంచె చేయము అంటున్నారు. జీతభత్యాలు వచ్చేటప్పటికి ఆల్ ఇండియా ఏవరేజి ప్రకారం యివ్వాలని అంటున్నారు. ఆల్ ఇండియా నారమ్స్ ఒప్పుకొని పని చేయాలంటున్నాం. 850 బిల్లు చేయము. 500 చేస్తామంటున్నారు. ఇంతవరకు 1000, 1500 బిల్లులు చేసినవారు వున్నారు. కాని వీరు 500 కంటే ఎక్కువ చేయము అంటున్నారు. నేను కొందరితో మనవిచేశాను సుబ్బయ్యగారితో కూడా మనవి చేస్తున్నాను. 500 ఎందుకు చేస్తారు, 5 కూడా చేయకండి, ఇంటిలో కూర్చోండి. జీతాలు ఇంటికి పంపిస్తాము. దానికికూడా ఒక లిమిట్ వుంది. Let them sit in their house, Sir. The Board will send their monthly salaries to their houses and we willmake some alternative arrengement.

(శ్రీ పూల సుబ్బయ్య:—చాలా డేమేజింగా వుంది, వర్క్‌లోడ్ పెరిగిందని వారు చెబుతున్నారు. పెరిగినదానికనుకూలంగా వేతనాలు అడుగుతారు. వర్క్ లోడ్ పెరగలేదని మంత్రిగారు అంటున్నారు. ఒక సమావేశము పెట్టుకొనిలోడ్ పెరిగినదా, లేదా, పెరిగితే ఎంత పెరిగింది అనేది చూసి పరిష్కరించ వచ్చు కదా. ఇంటికి పొండి జీతాలు పంపిస్తాము అనడము చాలా డేమేజింగ్.

(శ్రీ రాజారాం:—డేమేజింగ్ ఏమీ లేదు.

(శ్రీ పూల సుబ్బయ్య:—1. 6. 78 నుంచి వర్క్‌టు రూల్ అబ్జర్వ్ చేస్తున్నారు. ఏమీ నష్టంజరగలేదని అంటున్నారు మంత్రిగారు. మార్కాపురం, గిద్దలూరు చూసి వచ్చాము రైతులుకట్టవలసినశిస్తును ఎవ్వరూ అడగడంలేదు. తీసుకువస్తే డబ్బు తీసుకునే వారు లేరు. వారు భయపడుతున్నారు. ఇక పట్టణాలలో వున్నవారు తీసుకుపోతే రైలు ప్రకారం కొద్దిమందినుంచే తీసుకుని వాపసు పంపుతున్నారు. పెనాల్టీలు పడతాయేమో అని భయపడుతున్నారు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రావడం లేదు. దీనికి కారణము ఏమిటో తెలుసుకొనకుండా ఒక్క మాటతో కొట్టివేస్తే ఏమి న్యాయము ?

(శ్రీ జి. రాజారాం :—ఇందులో వేతనాల సమస్య లేదు వారు వర్క్ టు రూల్ అబ్జర్వ్ చేస్తున్నారు. నారమ్స్ కొరకు బోర్డు ప్రతినిధులు, యూనియన్ ప్రతినిధులు 8 మాసాలు చర్చించారు. ఆల్ ఇండియా నారమ్స్ ఒప్పుకోము, తక్కువ చేయాలని యూనియన్ ప్రతినిధులు అంటున్నారు. ఆ నారమ్స్ ఒప్పుకోకుండా ఆ స్కేల్స్, డి.ఏ. అడగడం తప్పు అని బోర్డు అంటున్నది. కేవలం నారమ్స్‌కి సంబంధించినదే సమస్య. గుమస్తా ఎన్ని బిల్లులు చేయాలనేదానిపైన చర్చలు జరుగుతున్నాయి. వారు 500 అంటున్నారు. బోర్డువారు 850 అంటున్నారు.

(శ్రీ సి. జంగారెడ్డి :—బి.పి. 986 డేటెడ్ 17-11-69 ప్రకారం 750 నుంచి 850 వరకు చేస్తున్నారు. 1000 చేయాలని బోర్డువారు అంటున్నారు. మొదట యిస్యూ చేసిన బి పి. ప్రకారం చేస్తామని యూనియన్ వారు

అంటున్నారు. ఒక్కొక్క బిల్లు కలెక్టరు 1500 బిల్లులు చేయాలని ఒక్కొక్క యల్ డిసి 1080 చేస్తున్నారు. మంత్రిగారు చెప్పినట్లు 750 చేయడానికి సిద్ధముగా వున్నారు. ఈ మేరకు స్టాఫ్ యివ్వాలని అంటూవుంటే లేదని పిరు చెబుతున్నారు. 750 బి.పి. ప్రకార చేస్తున్నారు కదా. 500 అంటారు ఏమిటి ?

(శ్రీ జి. రాజారాం :—యూనియన్ లీడర్స్‌తో నేను మాట్లాడాను. బి.పి. తీసాము. దానిలో 800 చేయాలన్నాము. దానితో సమస్య తేలిపోతుంది. సందేహం లేదు. 1000 చేయాలనడంలేదు. ఆల్ ఇండియా నారమ్స్ ప్రకారం 850 చేయాలని బి.పి. యిచ్చాము. చేయము అంటున్నారు. మాటలు జరుగుతున్నాయి.

(శ్రీ పి. జనార్దనరెడ్డి :—గ్రామాలలో రైతులు అవస్థ పడుతున్నారు.

(శ్రీ జి. రాజారాం :—రైతులు ఎందుకు సఫర్ అవుతున్నారు ?

(శ్రీ పూల సుబ్బయ్య :—4 మాసాల బాకీలు ఒక్కసారిగా కట్టాలంటే ఇబ్బంది అవుతుంది కదా. ఇంతవరకు పరిష్కారం కాలేదు. ఎంతకాలములో పరిష్కరిస్తారు ?

(శ్రీ ఎస్. శైలేశ్వర్ రెడ్డి :—ఇది ఒక్క ఉద్యోగుల సమస్య అయితే అంత ప్రాధాన్యం వుండేది కాదు. స్వానుభవం వల్ల చెబుతున్నాము. బిల్లు కలెక్టరు గ్రామాలకు రాకపోవడం వల్ల రైతులే జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు కాని, తాలూకా హెడ్ క్వార్టర్స్‌కు కాని వెళ్ళవలసివస్తున్నది. ఆ విషయంలో వారు ఇబ్బంది పడుతున్నారు. ఉద్యోగుల విషయం అయితే ఒక నెల అయినా ఫరవాలేదు కాని రైతులు ఇబ్బంది పడుతున్నారు కనుక వెంటనే ఆలోచించవలసివుంది.....

మిస్టర్ స్పీకర్ :—డిమాండు వచ్చినప్పుడు డిటైల్డుగా చెబుదురు కాని.

(శ్రీ పూల సుబ్బయ్య :—ఇది ఎసెన్షియల్ సర్వీసుక్రింద వస్తుంది. వారు స్ట్రయిక్ చేసే మొత్తం రాష్ట్రానికి నష్టం వస్తుంది కదండీ, ఈ విషయాన్ని ఎందుకు వెంటనే ఆలోచించరు ?

(2) Need to allot Bus bodies Building works to private companies instaed of Allwyn company

(శ్రీ సిహెచ్. జంగారెడ్డి :—అధ్యక్షా, అక్టోబరు రెండవ తేదీ నుండి కొత్త బస్సులను వేయటానికి ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు. మొత్తం 1500 బస్సులు వేయాలని, అందులో 500 కొత్తవి వేసి 700 బస్సులను రిప్లేస్ చేయాలని అనుకున్నారు. 150 బస్సులు విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాల్లో వేస్తామంటున్నారు. కొత్త బస్సుల బాడి నిర్మాణానికి టెండర్స్ పిలిచారు ఈ విషయంలో ఆర్.టి.సి ఆల్విన్ కంపెని వారికి మధ్య గందరగోళం జరిగింది. ఒక బస్ బాడి నిర్మించటానికి ఆల్విన్ కంపెని వారు 72 వేల రూపాయలకు అంగీకరించారు. ఎక్కడకు వెళ్ళినా తన మాటే నెగ్గాలని తనే గొప్పవాడు

అనుకొనే ఆల్విన్ కంపెని జనరల్ మేనేజర్ అజిత్‌సింగ్‌గారు స్వయంగా ప్రైవేటు కాంట్రాక్టర్లను పిలిచి 72 వేల కంటే తక్కువకు కట్టటానికి వీలులేదని చెప్పారు అయినా కూడా కొందరు ప్రైవేటు కంట్రాక్టర్లు 60 వేలకు కూడా బాడి నిర్మించటానికి అంగీకరించారు మన గవర్నమెంటు తరపున చీఫ్ సెక్రటరిగారు కూడా దీనిలో ఇన్‌వాల్వ్ అయ్యారు ఆర్.టి.సి. వారిని, ఆల్విన్ కంపెనివారిని పిలిచి, ఆల్విన్ మన స్టేటు ఇండస్ట్రీ అది మూత పడకూడదు, దానికి లాభాలు రావాలని చెప్పి 72వేలకు ఆల్విన్ కంపెనీవారికే ఆర్డర్ ఫైనల్ చేయాలని వత్తిడి చేస్తున్నారు. ఆర్.టి.సి. బోర్డు దీనికి అంగీకరించలేదు. బోర్డును రద్దు చేస్తాం, మీ అందరినీ తీసేస్తాం అని వారిని బెదిరిస్తున్నారు. ఇంతవరకు ఆర్డర్లను ఫైనలైజు చేయలేదు. అజిత్‌సింగ్‌గారు ఆర్. టి. సి. జనరల్ మేనేజరుగ వున్నప్పుడు ఆల్విన్ కంపెనికి బాడి బిల్డింగు పని ఇవ్వకూడదని వ్రాశారు. ఆయనే ఇప్పుడు ఆల్విన్ కంపెనికి మేనేజరుగా వుండి వారికే అది కావాలని కోరుతున్నారంటే ఆయన ఎక్కడ వున్నా అదే లాభపడాలని అనుకుంటున్నారన్నమాట. వారు గవర్నమెంటు పైనా, బోర్డు పైనా వత్తిడి తెస్తున్నారు. 1500 బస్సులు ఆల్విన్ వారికి ఇస్తే ఆర్. టి. సి, కి రికోట్లు నష్టం వస్తుంది. ఆక్టోబరు రెండవ తేది నాటికే పూర్తి కావాలంటే ఇవన్నీ తయారు కావడం కష్టం. ఎవరు తక్కువ కోడర్ ఇచ్చారో వారికే బాడి బిల్డింగ్ పని ఇవ్వవలసి వుంది ఆల్విన్ కంపెనీ సూపర్ డీలక్స్ బస్సుకు బాడి నిర్మించింది. దానిని వరంగల్లులో నేను చూశాను. జూన్ 11వ తేది వర్షంలో ప్రయాణం చేశాను. లోపల అంతా వర్షం కురిసింది అటువంటి కంపెనీని ప్రోత్సహిస్తున్నారు. ఎవరు తక్కువ కోడరు ఇచ్చారో ఆ కోడరునే ఫైనలైజు చేసి వారే బస్సు బాడీ నిర్మాణం చేసేట్లుగా ఆర్డరు పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

రవాణాశాఖ మంత్రి (శ్రీ ఎ. రంగారెడ్డి) :—అధ్యక్షా, జంగారెడ్డిగారు చెప్పినట్లు గవర్నమెంటు పైన గాని, మరెవరి పైన కాని ఎవరూ వత్తిడి తీసుకు రాలేరు, అధ్యక్షా, రెండూ పబ్లిక్ అండర్ టేకింగ్స్, వారు చెప్పినట్లు 72 వేలూ కాదు, 60 వేలూ కాదు. మన స్టేటులో కొన్ని యూనిట్స్ వున్నాయి. వారి కెపాసిటి కూడా ఒకరు సంవత్సరానికి నాలుగు చేస్తే ఇంకొకరు అయిదు; ఇంకొకరు పదివరకూ చేసేవారువున్నారు. గత సంవత్సరం ప్రైవేటు వారికి బాడి బిల్డింగ్‌కు ఇచ్చాము. ఒకరు కూడా షెడ్యూల్ ప్రకారం డెలివరి చేయలేదు; వారికి పది ఇస్తే రెండు ఇచ్చి 8 బ్యాలెన్స్ పెట్టారు. అందువల్ల వేరే స్టేట్స్ వారికి ఇవ్వకుండా మన స్టేటువారికే ఇచ్చి ఎంకరేజ్ చేయాలని ఆల్విన్ వారికి, మిగిలిన వారికి ఇంత అని పంచడం జరిగింది. ఆల్విన్ కంపెని, ఆర్. టి. సి. స్వంత వర్క్‌షాప్ మినహాయించి ఆటో మెకానికల్ కార్పొరేషన్, హైదరాబాదు వారికి 78 ఇస్తే 63 ఇంకా డ్యూ వున్నాయి, యమ్. జి. ఆటోమొబైల్ ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లా వారికి 32 ఇస్తే 8 డ్యూ వున్నాయి ముకుండ్ మెటల్ వర్క్స్ వారికి 12 ఇస్తే ఒక్కటి కూడా డెలివరి చేయలేదు. లేట్స్‌లోనే కొద్ది తేడా వుంది, వారు చెప్పారు ప్రతి బస్సు బాడిపై 10,20 వేలు తేడా

లేదు. వారు బహుళా తప్పుగా లెక్కవేసి వుంటారు. నాలుగు అయిదు రకాల కంపెనీలు వున్నాయి. అశోక లేలాండ్, ఒకటి వుంది, టాటా మెర్స్‌డెజ్ ఒకటి వుంది. ఇకావున్నాయి. ఎక్స్ ప్రెస్స్ సర్వీస్. సూపర్ ఎక్స్ ప్రెస్ సర్వీస్, ఆర్డినరి, సూపర్ డీలక్స్ ఇలా ఐటమ్‌వైజ్, క్యాటగిరివైజ్ కంపేర్ చేస్తే ఆల్విన్ తరువాత ఆర్.టి.సి. వర్క్‌షాప్ తరువాత ఎం.జి బ్రదర్స్ బెటర్. వాని రేటుకు వీరి రేటుకు 1800, 2000 తేడా వుంది. ఆల్విన్ పబ్లిక్ అండర్ టేకింగ్ కాబట్టి ఫుల్ కెపాసిటి ఇవ్వడంవల్ల చాలా సహాయం చేసినవారం అవుతాము. వారి వర్కర్స్‌కు సహాయం చేసిన వారం అవుతాము. వారికి సంవత్సరానికి 2 వేలు వెహికిల్స్ తయారుచేసే కెపాసిటీ వుంది రోజుకు అయిదు వెహికల్స్ డెలివరి చేయగలరు, ఇంకా కృషిచేస్తే రోజుకు పది చేసే కెపాసిటి వారికి వుంది. ఎం.జి. వారు సంవత్సరానికి 90 వెహికిల్స్ కంటే ఎక్కువ చేయలేమని చేప్పారు. ఒక ప్రైవేటు బాడి బిల్డర్స్‌కు ఇచ్చామనుకోకండి, ఇవ్వాలసిన రోజుకు నాలుగు రోజులు ఆలస్యంగా ఇచ్చాడనుకోండి నాలుగు రోజుల్లో రూట్‌లో నడిపితే మఫసిల్‌లో అయితే రోజుకు 500 రూపాయల ఆదాయం వస్తుంది నాలుగు రోజులు అలస్యం అయితే రెండు వేలు నష్టం వస్తుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని రేటులో కొద్దిగా తేడా వున్నా త్వరగా ఇస్తారని, క్వాలిటి సుపీరియర్‌గా వుంటుందని అభిప్రాయం వుంది. ఎక్కడైనా లీకేజ్ వుంటే రెక్టిఫై చేయటానికి ఇక్కడే వర్క్‌షాప్ వుంది. వేరే చోట ఇస్తే లీకేజ్ వుంటే వెహికిల్ ఆక్కడకు పంపాలి, వారు రిపేరు చేసిన తరువాత అక్కడ్నుంచి తెచ్చుకోవాలి. ఈ చార్జీలన్నీ మన నెత్తిమీద పడతాయి.ఇది గవర్నమెంటు ఇంటర్ ఫియరెన్సు అంటే ఇంటర్ ఫియరెన్స్ కూడా కాదు, కాని ఇవన్నీ దృష్టిలో పెట్టు ఫుల్ కెపాసిటీ వున్న ఆల్విన్ వారికి ఇవ్వటం బాగా వుంటుంది. ఇంకా ఏమైనా మిగిలితే చిన్నవారికి ఇచ్చే విషయం తరువాత ఆలోచించవచ్చు, రేట్స్‌లో పెద్ద తేడాలేదు. తేడా తక్కువగా వున్నా మిగిలిన విషయాలలో చూస్తే దేర్ ఈజ్ మచ్ మోర్ ప్రాపిట్ అనే ఉద్దేశం వుందని మనవిచేస్తున్నాను.

(శ్రీ పి. జనార్దన రెడ్డి —తేడా తక్కువగా వుందన్నారు. ఎంత తేడా వున్నదో చెప్పండి.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—అధ్యక్ష, ఆల్విన్స్ పబ్లిక్ అండర్ టేకింగ్, 11-20 a. m.
దానికి తప్పకుండా ప్రయారిటి యివ్వాలి. బడ్జెటింగ్ గారు ఆర్.టి.సి. జనరల్ మేనేజరుగా వున్నప్పుడు దానికి ప్రయారిటి యివ్వకపోతే ప్రయారిటి యివ్వాలని చెప్పింది మేము. అయితే స్మాల్ సెక్టరును ఎంకరేజ్ చేయవలసిన అవసరం వుంది. ఇది ఎ.పి ఎస్.ఎస్.ఐ.డి.సి ప్రోత్సాహముతో పెట్టబడింది. ఆల్విన్స్‌కు ప్రిఫరెన్సు యివ్వాలని చెప్పడం వేరు, వారి కెపాసిటి అయిపోయిన తర్వాత ఆలోచిస్తామని చెప్పడం వేరు. ఆల్విన్స్‌కు ఎ.పి.ఎస్.ఆర్ టి.సి.యే గాకుండా ఢిల్లీ ట్రాన్స్ పోర్ట్ అర్గనైజేషను కూడ బస్సులు యిస్తున్నది. Allwyns is a major organi-

sation Andhra Pradesh state alone cannot fulfil or cater to its needs.. స్మాల్ సెక్టారు అండర్ టేకింగ్ We do not know the facts for these sma sector undertakigs..

షెడ్యూల్ కీపప్ చేయడం లే-న్నారు. I am not able to agree with the facts.This is a very insinuating observation.I do not have the facts అన్నప్పుడు వారి కెపాసిటిని బట్టి రెడ్యూస్ చేయండి. కాని వారిని బ్లాకౌట్ చేయవద్దు.

(శ్రీ ఎ. వెంగళరెడ్డి:—నేను చెబుతూవుంటే I do not know the facts ..... I am not able to understand. అర్థం కావడంలేదు.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి —రూల్ రన్నురు వర్కుస్సు పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీలో మెంబరుగా వున్నప్పుడు ఎగ్జామిన్ చేసే సందర్భములో చూశాము. అవసరమైతే కెపాసిటి తగ్గించవచ్చు.

I am not agreeing with the fact and therefore I say that I am not prepared to agree with these facts and I am not challenging..... I am not going to make any statements of facts .... అ విధంగా డెసిషను తీసుకోవచ్చు, తక్కువ యివ్వాలని చెప్పవచ్చు మొత్తాన్నే బ్లాకౌట్ చేసి ఆజిత్‌సింగ్ వున్న చోటుకే యివ్వాలంటే ఎట్లా? అయన ఆ ముఖ్యమంత్రిని పట్టుకున్నాడు యీ ముఖ్యమంత్రిగారిని పట్టుకున్నాడు ఎమర్థుడు,

Iam not underestimating his capasity and over estimating my capacity. జనరల్ ప్రిన్సిపల్ స్మాల్ సెక్టరును ఎంకరేజ్ చేయాలి. If they have defaulted, reduce their quota but dont block them out.

(శ్రీ ఎ. వెంగళరెడ్డి :—ముకుంద మెటల్ వర్కుస్సుకు 12 వెహికల్స్ యిస్తే ఒకటి టచ్ చేయలేదు. లాస్టు యియర్ ఫేల్ అయినావు యీ సంవత్సరం పాసు కావాలి అని చెప్పాలా ? Nobody has kept up the schedule Sir, I am telling you the facts.

Mr. Speaker : —Shall I clarify the whole position ?

Sri A. Vengal Reddy:—Sir, Shah & Sons was given 22 and they never touched even a single vehicle or single portion.....

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—మంత్రిగారు గత సంవత్సరము రికార్డు చూసి చెబుతున్నారు. I am stating from the knowledge of the facts. We do not know the special conditions and the other things going on here. కాని యింతకు ముందు వుండే రికార్డునుబట్టి చూస్తే కరక్టు కాదు. ఆసంవత్సరంలో ఏమి డిఫికల్టీస్ వచ్చాయో తెలియదు. కాబట్టి జనరల్ పాలసీగా చూచిస్తారు

పబ్లిక్ సెక్టారు అండర్ టేకింగ్సుకే మొత్తం యివ్వాలనేది తప్పు. అటువంటప్పుడు మన ఆల్విన్స్‌కు భారత దేశంలో వుండే వేరే స్టేట్సు వారు యివ్వరు.

This policy will be evolved everywhere. Then our own Allwyn will suffer because our State is not in a position to cater to the entire needs of the Allwyn itself...

Sri A. Vengal Reddy:—Sir, I am not here to kill the private sector and small scale industries., I am not going to kill them. Just now Mr. Jaipal Reddy said that Allwyn is not depending on this! They are getting contracts from Delhi Transports and Maharashtra and so many other places and even here, there is much potential for them to live on,. R. T. C. is not only concerned with these, but with other small industries . ...

(శ్రీ వి. శోభనాదీశ్వర రావు :—హైదరాబాదులో బి. ఇ పాసైన ఒకతను స్మాల్ సెక్టారులో ఫాబ్రికాన్ అనే యిండస్ట్రీ బాడి బిల్డింగు కొరకు పెట్టాడు. లాస్టు యియర్ యిచ్చారు. ఇన్ జైములో నష్టయి చేశారు ఇప్పుడు అన్ని నేషనలైజ్ చేస్తున్నారు ప్రయివేటు బస్సులు లేవు. ఇప్పుడు వారికి యివ్వకపోతే ఎలా బ్రతుకుతారు?

Sri A. Vengala Reddy:—Please, do not come up with any other categorical policy stament in the matter.,...

(శ్రీ యం. వెంకయ్య నాయుడు:—ఆర్ టిసి వారు బస్సు బాడీస్ తయారు చేస్తున్నారు. వారి రేట్సుకు ఆల్విన్ రేటుకు తేడా వుంది. దానికి సమాధానం ఏమిటి? పబ్లిక్ అండర్ టేకింగుకు యివ్వాలంటున్నారు. ఆర్ టిని దానిని ఎందుకు టేకోవరు చేయకూడదు? ప్రయాణికుల ను డి వసూలు చేసి యింకొకరికి యిస్తామంటున్నారు. అందుకని ఆ విధంగా పర్చాటు చేస్తారా?

(శ్రీ ఎ. వెంగళ రెడ్డి:—ఆ ప్రపోజలు యింతకు ముందు వుండినది. కాని At what stage it is I do not know. It is a complex institution Sir. They are manufacturing refrigerators, scootors, etc., apart from body building. It is interlinked unit Mr. Speaker Sir. So, if we decide to take all these as a policy, we do not know what happens in future,, Sir.

(శ్రీ యం. వెంకయ్య నాయుడు:—ఆ విధంగా తీసుకోడానికి మీరు యిప్పుడు కన్సిడరు చేస్తారా? ఆ పర్టిక్యులర్ డిజైన్సు తయారు చేసే దానిని తీసుకోడానికి పున పరిశీలన చేస్తారా?

మిస్టరు స్పీకరు:—ఇప్పుడు కన్సిడరేషనులో వుంది.

Sri A. Vengal Reddy:— As Mr. Naidu puts it Sir, definitely it will be more profitable to the R.T.C., if we take over the entire Unit, which is under consideration and about the action, I will let you know or I will get it examined if possible, the feasibility of the whole takeover,

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:— స్మాల్ సెక్టారును బ్లాకౌటు చేయవద్దు. What is the answer we got Sir, He does not say as to how he is going to allow them to live.. Therefore let him make it clear Sir, and the very purpose of tabling the motion under 329 has been defeated because the information remained not clarified and the Minister do not come out in the categorical policy statement in the matter.

మిస్టరు స్పీకరు :—అల్విన్సుకే గాకు డా మిగతా వాకి యివ్వండి, కోటా తగ్గిస్తున్నారు. ఎందుకు కన్సిడర్ చేయకూడదు అంటున్నారు.

Sri A. Vengal Reddy:—Actually nothing is finalised Sri, So, as the Government and as the Minister, I feel both are the Government concerned (as they are public undertakings)..

Mr. Speaker :—Why can't you also give to some of the private sectors. when they were not able to supply both quality and quantity

శ్రీ ఎ. వెంగళ రెడ్డి .—అల్విన్సు ఫుల్ కెపాసిటి వర్కింగుకు మన స్థలయి లేదు. వారిదగ్గర వున్న సగము వర్కుర్సుచేత చేయించి సగము వర్కుర్కును వూరకనే కూర్చుండబెట్టి ప్రైవేటు వారికి యివ్వడమా, వారు కంప్లీటుగా శాటిస్ ఫై ఐయిన తరువాత మిగిలిన వర్కులోడును మిగతా వారికి యివ్వడమా?

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి —ఎప్పుడైనా పెద్ద యి డిస్ట్రీలో అల్టిమేట్ కాస్ట్ తక్కువ అవుతుంది స్మాల్ సెక్టరులో తక్కువ ప్రైస్ కే చేస్తమంటున్నారు ఆ స్మాల్ సెక్టార్సులో కూడా ఎ.పి.ఎస్.ఎ..ఐ.డి.సి. వారి లోన్సు, బ్యాంకు లోన్సు వున్నాయి. వారి అబ్బ సొమ్ము ఏమీ లేదు.

మిస్టరు స్పీకరు :—గ్రాంధికము మాట్లాడుతున్నారు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—అక్కడ కూడ పబ్లిక్ ఫండ్సు వున్నవి గాబట్టి— He must be able to appreciate the social implications. Why can't the Government come out with categorical assurance that small scale sectors and undertakings shall not backed out and that the would be considered keeping their capacity in view..

మిస్టరు స్పీకరు :—కన్సిడరు చేయడానికి ఏమి అభ్యంతరం?

శ్రీ ఎ. వెంగళ రెడ్డి :—ఎటానమస్ కాడీ ఎట్లా డైరక్షన్సు యిస్తారంటారు. యిప్పుడు మళ్ళీ బయటకు రమ్మంటారు. ఎట్లా? I will sea how much capacity they have keeping that in view....

శ్రీ పి. జనార్ధన రెడ్డి:— రెండింటికి రేట్సులో ఎందుకు డిఫరెన్స్ ఉండాలి?

(శ్రీ ఎ. వెంగళ రెడ్డి:— ఎవరైతే రూ.67 వేలు కోట్ చేసారో వారికే ఇవ్వాలని గౌరవ సభ్యులు చెబుతున్నారు. ఈ లోయస్టు కొటేషన్సు అన్నీ మన స్టేట్ వి కావు. 67 వేలు ఒకరను కోట్ చేసారు వారు కలకత్తా వారు. ఈ బాడీ బిల్డింగులో వారి క్వాలిటీ ఎట్లాగ ఉంటుందో తెలియదు, ఆర్.టి.సి. వారికి అలవాటు ఉంది ఆల్విన్‌లో బాడీ బిల్డింగు జరుగుతున్నప్పుడు ఆర్.టి.సి. వారు సూపర్ విజను చేసి పీరియాడికల్ రిపోర్టు ఇస్తున్నారు. వీరు కలకత్తా పోవడం కష్టం. వారు ఎట్లాగ చేస్తారో తెలియదు? మన స్టేట్‌లో కోట్ చేసిన వారిలో రెవ్యూ చెడ్ ఫరం—దగ్గర దగ్గరగా స్టిక్ ఆన్ అయిన వాడు ఒక్క ఎమ్ జి. బ్రదర్సు ఉన్నారు. ఎమ్ జి బ్రదర్సుకు, ఆల్విన్సుకు డిఫరెన్సు చూస్తే చాలా నేరో. దానియొక్క డిఫరెన్సుకు వీరి రేట్ ఆఫ్ డెలివరీ, క్వాలిటీ చూస్తే Advantages are more than the price party there.

(శ్రీ పి. జనార్ధన రెడ్డి:— నేరో అంటే ఎంత?

Sri S Venkata Reddy (Alamuru) — Alwyns has quoted Rs. 73,300 and M G. Brothers quoted 71,500.

(శ్రీ ఎమ్ వెంకయ్య నాయుడు:—ఆర్.టి.సి ప్రొడక్షను రేటు చెప్పండి.

(శ్రీ ఎ. వెంగళ రెడ్డి — అది కార్పొరేషనుది.

Sri S Jaipal Reddy :—Alwyns is a major industry. It has greater machinery and personnel at its disposal. Therefore, how is it that the rate of alwyns is higher than that of other Units? What is the rate of small-scale industries in our own State if all the work of the R. T. C. is entrusted to alwyns ? Let him answer. He is beating about the bush.

(శ్రీ ఎ. వెంగళ రెడ్డి :—ఆల్విన్సులోకి వచ్చేటప్పటికి వర్కర్సు, సోషల్ అబ్లిగేషన్సు చాలా ఉన్నాయి. ఆ ఓవర్ హెడ్ ఛార్జెస్ అన్ని ఎక్కువ అవుతాయి. అది జ్ఞాపకం పెట్టుకోమని మనవి చేస్తున్నాను. ప్రయివేటు వారు సోషల్ అబ్లిగేషన్సు వర్కర్సుకు ఇవ్వరు, మంచి స్టాండర్డు ఉంటుంది ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని చేయాలి. వారికి కొంత పర్సంటేజి మార్జిమ చేస్తే బాగుంటుందనే ఐడియాలో ఉన్నాము. R.T.C. bus-body building alone is not the feeding factor r for them.

Calling attention to matters of urgent public importance,

re: 1. Regularisation of the services of tempoary Supervisors in Irrigation and Power Department.

Sri G. V. Sudhaker Rao :—Due to the continuance of ban imposed on direct recruitment regular appoint to the posts of Supervisors by recruitment could not be made when recruitment fell due. As a result of this, temporary appointments had to be resorted. on repesentations recieved from temporay Supervisors for

regularisation of their services, a Special Qualifying Test was conducted in 1974 for Supervisors. The services of the Supervisors selected by the Public Service Commission in the Special Qualifyings Test were regularised.

2. The Public Service Commission has notfied 1,000 vacancies of Supervisors for appointment by direct recruitment. In response to the notification 4,042 applications were recieved. In order to reduce the number of candidates, the Commission decided to hold a screening test, as it would be impracticable to conduct an oral test for all the 4,042 candidates. In the information to the candidates, the Commission has indicated that it may screen the candidates either by holding a written test or on the basis of higher qualification and experience and interview only those whom it considers suitable.

3. Certain Associations of Supervisors have represented to Government that screening test scheduled for 3-9-1978 for selection to the category of Supervisors by the Public Service Commission may be scrapped and that orders may be issued for conducting a Special Qualifying Test for inservice Supervisors

4. The question of conducting a Special Qualifying Test for inservice Supervisors including Junior Engineers is under examination separately in the meanwhile A.P Public Service Commission as per their recruitment procedere have conducted examination on 3-9-1978,

5. While the question of postponing the screening test scheduled for 3-9-1978 for appointment of Supervisors by direct recruitment by the Public Service Commission and holding a Special Qualifying Test for temporary supervisors is under examination, certain Supervisors have filed a R M.P and Represention Petition in the A.P. Administrative Tribunal, challenging notification of Public Service Commission directing the holding of screening test It is learnt that the Tribunal dismissed the R.M.P. filed by Supervisors. The Public Service Commission has gone ahead with the conduct of screening test.

6. Orders have been issued in G.O.Ms. No. 380, General Administration (Ser. A) Department dated 2-6-1978 for conducting a Special Qualifying Test only for the Ministerial posts such as Junior Assistants in Secretartat and Lower Division Clerks, Typists, Stene-Typists in the offices of Heads of Departments of Secretariat. These orders will not be applicable to Supesvisors, who are borne in the Andhra Pradesh Engineering Subordinate Service, as the posts of Supervisors are covered by the Presidential order dated 18-10-75 and selection has to be made for each zone.

11.40. a.m. (శ్రీ పూల సుబ్బయ్య :-ఇక్కడ స్క్రీన్ చేస్తారు, ఎవరిని స్క్రీన్ చేయాలి, ఎప్పుడు స్క్రీన్ చేయాలి? 18 సంవత్సరాల క్రిందట అప్పాయింటు అయిన సూపర్ వైజరును 18 సంవత్సరాల తరువాత ఇప్పుడు చేస్తారా? లేక 10 సంవత్సరాల క్రితం అప్పాయింటు అయిన సూపర్ వైజరును ఇప్పుడు స్క్రీను చేస్తారా? స్క్రీను ఏ పద్ధతిలో చేస్తారు? కాబట్టి అలా కాదు, స్క్రీను చేసే పద్ధతిని విడనాడి, మీరు ఆది స్క్రాపు చేసి, వెంటనే వారి సర్వీస్‌లను రెగ్యులరైజు చేయండి. ఇదే

ఇందులో ఇంకొక విషయం ఉంది. వీరి విషయంలో ఒక యార్డుస్టిక్, యితర డిపార్టుమెంటుల విషయంలో ఒక యార్డుస్టిక్ ఏమిటి? ఇది క్వాలిఫైయింగు టెస్ట్. టు రెగ్యులరైజు ది పోస్ట్. నామకార్థంగా పిలుస్తారు, అది కద్దు. కాని ఇప్పుడు స్క్రీన్ టెస్టు చేస్తారట. ఆ స్క్రీనింగు టెస్టును మీరు స్క్రాప్ చేస్తారా?

శ్రీ జి విసుధాకరరావు:—పూల సుబ్బయ్యగారు రెండు విషయాలమీద తీసుకున్నారు. 18 సంవత్సరాల క్రిందట అప్పాయింటు అయినవారిని అన్నారు. నేను మనవి చేసినట్లు 1974 లో ఒకసారి స్క్రీనింగు జరిగింది. స్పెషల్ క్వాలిఫైయింగు టెస్టు పెట్టినారు. అప్పుడు ఉన్నవారిని వారు రెగ్యులరైజు చేశారు. అదే ప్రకారం యిప్పుడు చేయాలి అన్న ఒక ప్రతిపాదనకూడా వుంది. అయితే దీనిలో ఒక బాగా వుంది. ప్రెసిడెన్షియల్ ఆర్డరు ప్రకారం—అది 1975 లో వచ్చింది—దానిప్రకారం వాటికి కావలసిన రూల్స్ ఏమి ఉండాలి, ఏమిటి అని ఒక స్టేజిలో వారి అభిప్రాయం స్వీకరించింది. వారి అభిప్రాయంకూడా ఈ ప్రెసిడెన్షియల్ ఆర్డరు క్రింద వచ్చిన సబార్డినేటు సర్వీసు కాబట్టి దీనికి స్క్రీనింగు పబ్లిక్ సర్వీసు కమిషన్ చేసుకోవాలి అని చెప్పింది. అయితే ఒక మాటమాత్రం నిజం. రెండు మూడు సంవత్సరాల నుంచి తాత్కాలికంగానే కానివ్వండి శాశ్వతంగానే కానివ్వండి ఉద్యోగులు ఉన్నారు. వారు కొంతమంది యిప్పుడు నిరుద్యోగులు అయిపోయే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే స్క్రీనింగు టెస్టులో కొంతమంది అంత సమ్మతంగా సమాధానాలు యివ్వకపోవచ్చు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఓరల్ ఇంటర్వ్యూలో కొంతమందిని తీసివేయవచ్చు. ఈ మాదిరిగా దాదాపు వెయ్యిమంది ఇన్ని రోజులనుంచి ఉద్యోగములో ఉండి 2, 3, 4 సంవత్సరాలనుంచి ఉద్యోగములో ఉండి వారు ఇప్పుడు నిరుద్యోగులు అయ్యే అవకాశం లేకపోలేదు. అయితే దీన్నిగురించి ఏమి చేయాలి, ఎట్లా చేయాలి. ఇది కేవలం మంత్రులు ప్రభుత్వము గౌరవనీయ సభ్యులు వారి అభిప్రాయము మీదనే ఆధారపడి ఉండరుకదా. ఇక రూల్సు రెగ్యులరైజేషన్, ప్రెసిడెన్షియల్ ఆర్డరు యివి అన్నీకూడా ఆలోచించుకోవలసి వస్తుంది. అదే సూపర్ వైజర్సు ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కి వెడితే ట్రిబ్యునల్ వారు వారి పెటిషన్స్ కొట్టివేశారు. అవి అన్నీ సమస్యలు ఉన్నాయి. అందుకొరకు పీలైనంతమటుకు రూల్సునిబట్టి ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్‌కి అనుగుణంగా ఈ నిరుద్యోగులు కాబోయేవారికి ఏమి చేయాలి అనే బాధ మాకు కూడా ఉంది. ఇది ఎట్లా పరిష్కరించాలి, ఎట్లా చేయాలి అనే ఆలోచన మాకు కూడా ఉంది.

Sri S. Jaipal Reddy :—It is true that the special qualifying Test was held in 1974 to only those who had put in 2 years of service on that particular date in 1974 and they were allowed to appear in that context, with the result there are Supervisors who are put in four or five years of services are yet to be regularised. The hon. Minister appears to be highly appreciative of the difficulties involved in the matter. He has referred to the problem of Six Point Formula and the consequent formation of Zones. Zones were created for recruitment not for determining as to who should recruit. Six Point Formula

does not prevent the Government from recruting anybody directly They only determine as to who should be recruited and when There fore, the question of special qualifying test arose. In the case o Medical Graduates, recently this Government accepted generously to hold the Special Qualifying Test for all in service Doctors, recruitment and the Minister has also admitted that the question of Special Qualifying Test is under the active consideration of the Government. Therefore,there is nothing to discriminate poor category of Supervisors.

Secondly, they have 1400 Supevisors working on a temporary basis. As against this, the Service Commission has advertised only for thousand vacancies whereas 4000 people have applied for thousand jobs, Once you throw open the flood gates of fresh competitions, we do not know where we will land. We will have to create supernumerary posts to prevent unemployment. I therefore urge upon the Government to take a dicision and there is a need for the Government to take a dicision in regard to such people who are working temporarly. There is need for the Minister to muster up courage and squash the issues once for all.

Sri G.V. Sudhakara Rao,—I suppose, I have sufficient courage to take decisions. My courage alone is not sufficient. I must also arrive at a right conclusion. Number of issues have been raised.

Firstly, it is not necessary to go to the Public Service Commission. But here I make a submission that all appointments particularly of subordinate and higher classes will have to go before the Public Service Commission and I am sure Sir, the Hon'ble Member is still aware of the basis of the public Service Commission in the Constitution itself So, the matter had to go before the public Service Commission, Therefore, the public Service Commission has called for applications. When 4,300 people have applied, naturally, they will have to use some process of elimination. So, they have adopted the screening test. It is according to their procedure, they have adopted.

In the beginning itself in my submission I made it very clear that there are certain difficulties and these difficulties had to be looked into. But I look at them from the humanitarian aspect. From the point of view of service we also taken into consideration the legal, constitutional and administrative practices and procedures.

11.50 a.m. Hon'ble Member has referred to certain categories of services exempted from screening test subject to qualifying tests. The Advocate General has given his opinion that all those category of services which have been exempted from screening tests have also to come before the Public Service Commission one day. But under any circumstance, no one in service would be thrown out of the employment. As I explained in the beginning, this problem is there and

we will certainly try to do what is possible within the frame work of the Presidential Order, within the frame work of the functioning and responsiblities of the P.S.C. and in terms of the difficulties encountered i,e. about those who might likely tobe thrown out of the employement as a result of the screening tests of the P.S.C.

Sri S. Jaipal Reddy.—In view of the endless problems, before finalisation, why cannot the Government be generous and suspend the screening tests pending finalisation of eertain matters?

Sri G.V. Sudhakara Rao:—Mr. friend Mr. Jaipal Reddy has not followed me. I said that Screening Tests have already been conducted on 3rd of this month. But in only one Zone i.e. at Vijayawada, there was a boycot of the examination. Theresore, the screening tests have already been conducted.

Sri S.Jaipal Reddy:—We have put this question some time around 20th of last month. It may be because of the Schedule, the question could not come up before time. Even, at this stage, he can intervene and he can see as to what best he can do in this matter.

(శ్రీ) పూల సుబ్బయ్య :— పనిచేస్తున్న వారినందరిని రెగ్యులరైజ్ చేస్తామని వారు చెప్పారు. కాని స్క్రీనింగ్ టెస్టు అలాగే పెట్టి ఎలా చేయగలుగుతారు? వారు చెప్పినదానికి దీనికి కాంట్రడిక్టింగ్‌గా ఉంది. మీరు ఒకే నిర్ణయం తీసుకోవాలి. ఎప్పుడైతే రెగ్యులరైజ్ చేస్తున్నారో అప్పుడు స్క్రీనింగ్ టెస్ట్ పోయింది. స్క్రీనింగ్ అనేదే ఉండదు. అది మంత్రిగారు ఎందుకు చెప్పరు? అది పెట్టి మేము రెగ్యులరైజ్ చేస్తామంటే ఎట్లా కలవాలి ?

(శ్రీ) జి వి. సుధాకరరావు :—ఏమి కాంట్రడిక్షన్ ఉంది ? నాకు తెలియదు. నేను చెప్పింది ఏమంటే ఉద్యోగాలలో ఉన్నవారు నిరుద్యోగులు అయ్యేప్పుడు వారిగురించి ఏమిచేయాలి, వారిని ఎలా ఉద్యోగంలో ఉంచాలి అనే బాధ, ఆలోచన, బాధ్యత ప్రభుత్వానికి ఉందని చెప్పాను గాని ఏ పరిస్థితులలో అయినా ఉద్యోగంలో ఉన్నవారు నిరుద్యోగులయితే వారిని ఉద్యోగంలో పెట్టాలని ప్రభుత్వ పాలసీ అని నేను చెప్పలేదు. నేను చెప్పింది ఏమంటే ఈ పరిస్థితి ఉన్నప్పుడు ఏమి చేయాలి, వీళ్ళకు ఈ పాత ఉద్యోగం కలగాలి అని ఆలోచించుకొని ప్రభుత్వం నిర్ణయించుకొంది. ఆ దృష్టితో ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

That is the general attitude and approach of the Government.

ఆది పాలసీ నిర్ణయం అయితే ఈ స్క్రీనింగ్ రాదు. మంత్రులు గాని ప్రభుత్వం గాని ఇష్టం వచ్చినట్లు చేస్తే మరునటి రోజు వీరు మమ్మల్ని ఉరితీస్తారు. ఏమన్నా సహాయం చేయాలన్నా, ఒక మంచిపని చేయాలన్నా కూడా ప్రభుత్వం రూల్సు ఏమిటి, రెగ్యులేషన్స్ ఏమిటి, కాన్‌స్టిట్యూషనాలిటి ఏమిటి, ఎడ్వకేటు జనరల్ ఒపినియన్ ఏమిటి ఇవన్నీ కూడా దృష్టిలో పెట్టుకొని, అన్ని విషయాల

గురించి సక్రమంగా ఆలోచించి చేయవలసి వస్తుంది. లేకపోతే ఆ పని ఉద్దేశ్యం ఎంత మంచిదైనా అది మొదట్లోనే నశించిపోతుంది. కాంట్రడిక్షన్ ఏమీ లేదు. సర్వీసు కమిషన్ వారు వద్దుకోవడం లేదు. ఫలితాలు వచ్చాక ఏ రూపం దాల్చుతుంది, ఏమవుతుంది అనే దాని గురించి మేము ఎదురుచూస్తున్నాము. బోయ్ కాట్ చేశారని చెప్పాను. సర్వీసు కమీషన్ స్క్రీనింగ్ చెస్ట్ పెట్టినప్పుడు ప్రభుత్వోద్యోగులైన ఈసూపర్ వైజర్లు ఆ చెస్టుకు కూర్చోవడం వారి బాధ్యత కాదా? బాయ్‌కాట్ చేయడమేనా? ప్రభుత్వ యంత్రాంగంలో ఏమన్నా డిసిప్లిన్ ఉందా? లేదా? ఏ ఉద్యోగి అయినా తన ఇష్టం వచ్చినట్లు చేయడమేనా? క్రమబద్ధమైన పద్ధతి ఏమన్నా ఉందా? ఎవరైతే రేపు సూపర్ వైజర్లుగా ప్రభుత్వోద్యోగాలలో ఉండాలో, ప్రభుత్వ పరిపాలనను సక్రమంగా నడపాలో అటువంటివారే చెస్టు బాయ్‌కాట్ చేయడం జరిగితే ప్రభుత్వ యంత్రాంగం సరిగ్గా కుదురుకోదు.

శ్రీ ఎమ్. వెంకటగుర్యానాయుడు :—వారు చేసింది పొరపాటు, మేము కాదనడం లేదు. స్క్రీనింగ్ చెస్టుకు కూర్చోకపోవడం పొరపాటే. ఇప్పుడు జరిగిపోయింది ఏదో జరిగిపోయింది మంత్రిగారు చాలా సానుభూతితో సర్వీసు కమిషన్ పరీక్ష జరగకముందు కూడా ఏ విధంగా దీనిని అధిగమించాలి అని ప్రయత్నం చేశారు. మాకు కూడా తెలుసు. మేము వారిని అభినందిస్తున్నాము. ఇప్పుడు జరిగిపోయింది కాదా? మంత్రిగారు వారి గురించి ఏమి చేయాలని ఆలోచిస్తున్నాము అంటున్నారు పొరపాటు జరిగితే మేము గమ్మున్నగా ఉండము. కానీ రేపు సర్వీసు కమిషన్ యొక్క స్క్రీనింగ్ చెస్టు రిజల్టు వచ్చిన తరువాత వారిని వెంటనే తీసివేయడం జరుగుతుంది. ఈ లోపల ప్రభుత్వం కూడా నిర్ణయం తీసుకొని వాళ్ళకు అల్టర్‌నేటివ్ ఎంప్లాయిమెంట్ చూపించడమో లేక ఆల్టర్‌నేటివ్ వ్యవస్థ ఏర్పాటు చేయడమో చేసి ఆ తరువాత కొత్తగా వచ్చే కేండిడేట్సుకు రిక్రూట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. ఆలాంటి హామీ మంత్రిగారు ఇస్తారా?

శ్రీ పూల సుబ్బయ్య :—మంత్రిగారు రూల్సు, రెగ్యులేషన్స్, కాన్‌స్టిట్యూషనాలిటీ అంతా చెప్పారు ఈ సర్వీస్ కమిషన్ చెస్టు ఎప్పుడు వచ్చింది? ఇదివరకు కాన్‌స్టిట్యూషన్ లేదా, రూల్సు లేవా? ఇదివరకు చట్టం లేదా? ఇప్పుడు ఈ చెస్టు తీసుకువచ్చి వారిని బాధపెట్టటం ఎందుకు? Devil citing scriptures అన్నట్లుగా మీరు ఇప్పుడు అన్ని రూల్సు చెబుతున్నారు. వాళ్ళ అందర్ని ఏమి చేస్తారు? మేము అంతా వప్పుకుంటున్నాము కదా ఆ రూల్సు సడిలించి వారిని రెగ్యులరైజ్ చేయమని. మీకు ఏమి బాధ? మీకు మనసుంటే మేము వప్పుకుంటున్నాము కాబట్టి, let us liberalise the rules or scrap the rules.

శ్రీ జి. వి. సుధాకరరావు :—గౌరవ సభ్యులు తెలిపిన సూచనకు అభిమానంతో, విశ్వాసంతో కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అయితే ఇదివరకు లేనా ఈ రూల్సు, రెగ్యులేషన్స్, అంటే 1974 లో జరిగింది స్పెషల్ క్యాసే

ఫైయింగ్ షెట్టు పెట్టి తీసుకోవడం జరిగింది. 1974 తరువాత 1975 లో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వచ్చింది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం నజార్డి నేట్ సర్వీసెస్ సర్వీసు కమిషన్ ఆర్గనైజేషన్ క్రిందకు వచ్చాయి. అందుకని ఇప్పుడు ఎవరైతే ఉన్నారో వారిని సర్వీసు కమిషన్ తీసేస్తుంది. వాళ్ళకు వేరే ఉద్యోగాలు ఇవ్వాలా అసలు ఆ విషయమే స్పష్టంగా తెలియనప్పుడు, వీరు 12-00Noon పోతున్నారు ఏమి అవుతుంది తెలియనప్పుడు, వీళ్ళకు ఏమి కొత్త ఉద్యోగాలు కలిగించాలి ఏమి చేయాలి ? అయినా ఇంతటితోటి ఆ బాధ పరిపోదు. ఎందుకంటే నేను కూడా మూడు ఏళ్ళు పెంపరరీగా పనిచేశాను. ఇవేళ మనము పెంపరరీగా ఉద్యోగం ఇస్తున్నాము. ఇది కేవలం ప్రతుకుతెరువే కాదు. సీనియారిటీ, ప్రమోషను, సెంగ్తు ఆఫ్ సర్వీసు, పెన్షన్ మొదలైనవి అన్నీ ఉన్నాయి. ఇన్ని ఉంటాయి. ఈ విషయంలో పబ్లిక్ సర్వీసు కమిషన్ అంగీకరించాలి. మేము పబ్లిక్ సర్వీసు కమిషన్‌కు, హైకోర్టుకు ఆదేశాలు ఇచ్చే స్థితికి ఇంకా రాలేదు. అంతమటుకు మేము జాగ్రత్తగానే ఉన్నాము. సమస్య వచ్చినప్పుడు గౌరవ సభ్యుల సలహా సహకారాలు తీసుకొని, రూల్స్, రెగ్యులేషన్స అన్నీ పెట్టి ఒక నిర్ణయానికి వస్తాము. ఎవరికి అన్యాయము జరగదు. అంతకుమించి ఏమీ చెప్పేది లేదు.

(2) re. Discontentenfment in Podili and Kanigiri taluks out of apprehension of non-availability of water under fresh investigation.

Sri G.V. Sudhakar Rao:—As per the Joint Project Report of Nagarjunasagar Project in 1954 an ayacut of 18.58 lakh acres was proposed under Right Canal, out of which 11 74 lakh acres is included under the sanctioned I Phase of Nagarjunasagar Right Canals. The balance (18 51-11.74—6.84) 6.84 lakh acres was proposed in that report for the II Phase of Nagarjunasagar Right Canals with an utilisation of 67.75 TMC. of water and a head discharge of 7346 Cusecs. Finally, as per that report in the II Phase, the Nagarjnnasagar Right Canal was proposed to be dropoed into Pennar River near the Somasila Dam site.

2. Consequent on the award of the Krishna Water Tribunal, 281 TMC. including evaporation losses are allotted for Nagarjunasagar Project out of the total allotment of 803 TMC to the Andhra Pradesh State. With this allotment of 281 TMC of water for Nagarjunasagar Project, 132 TMC. of water only are available for Nagarjunasagar Right Canal, which under the present system efficiency will be sufficient only for the II Phase area and nothing will be left for the II Phase area. The award however, allowed the Andhra Pradesh State to utilise surplus waters available upto 2001 A.D. over and above the allocation made for various States.

3. The Chief Engineer has stated that as the water availability is only 1500 Cusecs when compared to the II Phase Nagarjunasagar Right Main Canal requirement of 7,346 Cusecs, the extension canal

has to be taken on a lower controur due to the following technical and economic considerations:-

(i) As the capacity of the extension canal is small it has to be taken with steeper bed fall on lower controur, as compared to the II Phase alignment.

(ii) The area adjacent to the II Phase main canal is steeply falling and requires more costs of canals construction and area development:

(iii) As the now proposed ayacut is only 2 55 lakh acres, as against the original II Phase ayacut of about 7 lakh acres, the canal has to be taken close to the proposed ayacut towards east in order to reduce losses and ensure better command of the ayacut

4. The matter has to be exmined by Government keeping in view the need to irrigate maximum area with the available water and to cover as such of the Drought Prone areas and is technicaly possible.

5. Government will take a decision keeping all these factors in view.

శ్రీ బి. రామసుబ్బారెడ్డి (లక్కిరెడ్డిపల్లి) —అధ్యక్షా, ఈ నాగార్జున సాగర్ మొట్టమొదట కట్టించడానికి అనుకున్నప్పుడు ముఖ్యంగా గుంటూరు జిల్లా మెట్ట తాలూకాలు, నెల్లూరు జిల్లాలోని దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు తాలూకాలకు (ఇప్పటి ప్రకాశం జిల్లా తాలూకాలు) ఇంక వేరే నీరు వచ్చే మార్గం ఏదీ లేదని చెప్పి ఇది అంతా మెట్ట పరిదేశము, రాళ్ళు, రప్పలు, కొండలు కాబట్టి ఈ నాగార్జునసాగర్ నీరు ఒక్కటే ఆధారమని చెప్పి ఆ ఉద్దేశముతో ఆ రోజు ఇన్ వెస్టిగేషన్ చేయడం జరిగింది. అదే ప్రకారం ఎలైన్ మెంటు ఫిక్స్ చేశారు. ఇప్పుడు కనిగిరి తాలూకాలో ఉన్న మోక్షా రిజర్వాయరు 15 వేల ఎకరాలకు పారుతోంది ఇది 3,4 సంవత్సరాలకు ఒకే సారి పారుతుంది. ఎందుకంటే నీరు లేదు. ఇది కందుకూరు, నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి, కావలి తాలూకాలలోని పొలాలకు కూడా ఈ చెరువునుంచి పారడానికి ప్రపోజల్ నుంచి నీరు ఇస్తామని ఆ రోజు చెప్పారు. అదే ప్రకారం కొలతలు కొలచి, బెంచి మార్కులు వేసి, రాళ్ళుపాతి, బోర్డులు కట్టారు. ఆ బోర్డులు ఈరోజుకు కూడా ఉన్నవి. అప్పటినుంచి నాగార్జునసాగర్ నీరు వస్తుందని కనిగిరి, పొదిలి, కందుకూరు తాలూకాలలోని ప్రజలు చాలా ఆశతో ఉన్నారు. కాని ఈరోజు వెలియడం ఏమిటంటే అట్లా కాకుండా ఇంకా ఏదో లోవర్ ఎలైన్ మెంటు తీసుకొనిపోయి ఇంకా కిందకి అంటే కనిగిరి-అద్దంకి ఒరిజినల్ గా మూడవంతు అనుకున్నారు. ఈ మూడవ వంతు కాకుండా నూటికి 10, 12 వంతులు అవుతుంది అన్న మాట ఇప్పుడు. ఇప్పుడు అక్కడ ఉన్న పాలేరు నది, మూసీనదుల లోయర్ పోర్షన్‌లో బాలెన్సింగు రిజర్వాయర్లు రెండు కట్టించి పీటిద్వారా కిందకి అంటే తూర్పు భాగంలో ఉన్న కందుకూరు తాలూకా, ఒంగోలు తాలూకాలకు నీళ్ళు

పారించే ఉద్దేశముతో ఉన్నారు. అక్కడి ప్రజలు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు. నేను మనవిచేసేది ఏమంటే ఈ పాలేరు, మూసి నదుల మీద మేజర్ వేసిన ఎలైన్‌మెంటు ప్రకారమే అక్కడ కూడా క్రాస్ చేస్తున్న ప్రాంతములోనే బాలెన్సింగు రిజర్వాయర్లు కట్టించే ఏర్పాటు చేయాలి. మాకు ఇప్పుడు గొల్లపల్లి రిజర్వాయరు, మార్టూరు రిజర్వాయరు అని ఇట్లా మైనర్ ఇరిగేషన్ రిజర్వాయర్లు ఉన్నాయి. ఒక్కొక్క దాని కింద రెండు, మూడువేల ఎకరాలు ఐ.డి.కింద కట్టించినవి తయారుగా ఉన్నాయి. వాటికి నీరు వదలిపెడితే ఈ బాలెన్సింగు రిజర్వాయర్లు కట్టిస్తే మాకు మెట్టసాగు అవుతుంది. మేము ఏమీ ఎరి సాగు అవ్వాలని, వడ్లు తినాలని అనడంలేదు. అందుచేత పాత ఎలైన్‌మెంటు ప్రకారం ఇస్తే కొంతవరకు ఆ తాలూకాల ప్రజలు బాగుపడతారు. అంతేకాని ఈరోజున గబుక్కుని ఒకేసారి కనిగిరి తూర్పు భాగము నుంచి తీసుకుపోతే కాలువ, చెరువు మా తాలూకాలో పారుతూఉండి వేరే తాలూకాలకు పోతుంది. మంత్రిగారు పరిశీలించి ఏదైనా కాని చేయాలి. ఎందుకంటే 10, 15 సంవత్సరాల నుంచి మా తాలూకాలలోని ప్రజలు నాగార్జునసాగర్ నీరు వస్తుంది, బాగు పడతాము అనే ఆశ పెట్టుకున్నారు. ఈరోజు ఈవార్త విన్న తరువాత ప్రజలు ఆందోళన చెందుతూ ఉన్నారు. వారు దేనికైనా ఇది కావచ్చు. అధ్యక్షుల వారిదికూడా మా ప్రక్క తాలూకాయే కాబట్టి వారికి కూడా ఈ విషయాలు తెలుసు. కాబట్టి వారు కూడా మా తరఫున చెప్పాలి. మంత్రిగారు పాత ఎలైన్‌మెంటు ప్రకారమే, నీరు ఎక్కువగా తూర్పు పార్టుకే పారే అవకాశం ఉంది, పశ్చిమానికి పారే అవకాశం లేదు కాబట్టి చేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా కనిగిరి తాలూకాలో ఎన్ని లక్షల ఎకరాలు సాగుబడి అవుతుందో కూడా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. దర్శి, పొదలి, కనిగిరి, కందుకూరు-ఈనాలుగు తాలూకాలలో కనిగిరి డి.పి.ఏ.పి కింద ఉంది. అది ఎప్పుడూ ఉత్కృష్టమైన తాలూకా. కొండలు, రాళ్ళు, రప్పలు తప్ప ఇంక ఏమీ లేదు. దీనికి ఈ నీరు తప్ప వేరే మార్గం లేదు. కాబట్టి అనుకొన్న మాగాణి సాగుబడికి నీరు ఇవ్వలేకపోయినా మెట్ట సాగుకయినా నీరు ఇస్తే ఆ తాలూకాల ప్రజలు కొంత వరకైనా బాగుపడతారని మనవి చేస్తున్నాను.

12-10 p.m.

(శ్రీ పూల సుబ్బయ్య :— అధ్యక్షా, భోస్లా కమిటి సిఫార్సుల ప్రకారంగా పొదిలి, కనిగిరి, కందుకూరు కలిసి 7 లక్షల చిల్లర ఎకరాలు పారుదల కావాలని ఆశించాము. మాకు అందిన వార్తలను బట్టి యిప్పుడు రెండు లక్షల చిల్లర ఎకరాలకే యిన్ వెస్టిగేషన్ చేస్తున్నారని తెలుస్తున్నది. అట్లా యిన్ వెస్టిగేషన్ జరిపినట్లయితే 7 లక్షల ఎకరాలకు రావు. ఎలైన్‌మెంట్ కూడ దానికి అనుగుణంగా రాదు. అందుచేత 7 లక్షల ఎకరాలను దృష్టిలో పెట్టుకొని యిన్ వెస్టిగేషను చేయాలి. ఎవైలబిలిటి ఆఫ్ వాటర్ 15 వేల క్యూసెక్స్ అంటున్నారు. ఎవైలబిలిటి ఆఫ్ వాటర్ వున్నది. ఇచ్చంపల్లి నుంచి వేస్తున్నారు. డ్రైవర్షను వున్నది. తప్పనిసరిగా కోస్లా కమిటి సూచనల ప్రకారం 7 లక్షల ఎకరాలకు నీరు

యిచ్చే విధంగా మంత్రివర్యులు ఆలోచన చేయాలని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ జి. వి. సుధాకరరావు :— అధ్యక్షా, నీళ్ళలో రాజకీయాలు లేవు. నీళ్లు అందరికీ అవసరం. మా గవర్నమెంట్ యొక్క పాలసీ ఏమంటే ఎన్ని నీళ్ళు ఉంటాయో అన్ని నీళ్ళు డ్రాట్ పోకను ఏరియాస్‌కు ఎంత వీలు అయితే అంత దూరం పంపించి ఐ. డి. క్రింద నీరు అందజేయాలని మా ఆశయం. చెక్కినకల్ మాటర్స్ అని చెప్పినా, ఖర్చులు అని చెప్పినా, వాటర్ ఎలైలబిలిటి అని చెప్పినా, కందుకూరు, పొదిలి, ఉదయగిరి మొదలైనవి డ్రాట్ పోకను ఏరియాస్ అని తెలుసు. మొదటి ఎలైనుమెంట్ ప్రకారం నీళ్ళు కావాలంటే 7,800 క్యూసెక్స్‌కు దిగింది. నీళ్ళ లిమిటేషను వున్నది. పూల సుబ్బయ్యగారు నీళ్లు ఉన్నాయని చెప్పారు. ఒక దృష్టితో నీళ్లు ఉన్నాయి. కోట్లతో వ్యవహారం చేస్తుంది బ్యాంక్. బ్యాంక్‌లో డబ్బు వున్నది. నదులలో నీళ్లు ఉన్నాయి. మన దగ్గర 1500 క్యూసెక్స్ ఉన్నది. మన స్టేటు ప్లాన్సు ఏమి ఉన్నవో చూసుకోవాలి. నదులు ప్రవహిస్తున్నాయి. వర్షాలు పడుతున్నాయి. కాని యిది సమస్యగా వున్నది. నీళ్ల గురించి కూడ ఆలోచిస్తున్నాము. డిపెండబిలిటి 75 పర్సంట్ తీసుకొన్నది 85 పర్సంట్ తీసుకుంటే నీళ్లు ఎక్కువ మిగులుతాయి. ఇదే కాదు. దీనినిగురించి చాల సమస్యలుఉన్నాయి. వాటర్ స్కీమ్ గురించి పేపరు తయారు చేస్తున్నాము. డ్రాట్ పోకను ఏరియాలకు సరిపోయేటట్లుఅందరమూ ఉన్న పరిస్థితి గ్రహించుకొని ఇదిసాధ్యం అవుతుంది, యిది సాధ్యం కాదు అని ఒప్పియ్యాలనే కృషిలో వున్నాము. ఎలైనుమెంట్ గురించి ఇంజనీర్స్ చెప్పినారు. చీఫ్ ఇంజనీర్ గారు చెప్పినారు. ఒరిజినల్ ఎలైన్‌మెంట్, యిప్పుడున్న ఎలైన్‌మెంట్, మధ్య ఎలైన్‌మెంట్. ఈ మూడు ఎలైన్‌మెంట్స్ సర్వేచేసి కొంచెం డబ్బు ఖర్చు అయినా ఫర్వాలేదు. డ్రాట్ ప్రోన్ ఏరియాకు మాగ్జిమమ్ ఎలైన్‌మెంట్ ఏదిఅవుతుందో నాగార్జున సాగర్ దగ్గర అక్టోబరులో కూర్చుని స్టడి చేద్దాము ఇంజనీర్స్‌ను పిలుస్తున్నాము. ఎంత వీలుఅయితే అంత చేస్తాము దీనికి పాఱిక దృష్టిగాని, వ్యక్తిగతం గాని ఏమిలేదు.

మిస్టర్ స్పీకర్ :—ఎంత ఎత్తు ఎలైన్‌మెంట్‌లో తీసుకువెళ్ళడానికి వీలు ఉంటుందో చూసి అట్లా చేస్తే బాగా ఉండదా?

(శ్రీ జి. వి. సుధాకర రావు :—28 టి ఎమ్ సి. నీళ్ళు కావాలని చీఫ్ ఇంజనీర్ రిపోర్టు వున్నది. తమ్మిలేరు మూసి. పాలేరు, ఈ మూడింటి మీద రిజర్వాయర్స్ కడితే 8 టి.ఎమ్.సి. నీరు వస్తుంది. మిగితా 20 టి ఎమ్. సి ఎక్కడ నుంచి తేవాలి? కృష్ణా వాటర్ తేవాలా, గోదావరి డైవర్షన్ తేవాలా? ఈ నీరుతెస్తే మహిబూబ్‌నగర్ రాజకీయాలు, నల్లగొండ రాజకీయాలు, కర్నూలు కడప రాజకీయాలు, ఎవరికి పంచాలి. ఏమి పంచాలి?

I am preparing a complete, exhaustive not where everyone can look into it and come to certain conclusions. నీళ్ళఎలైలబిలిటి

తీసుకొని మాగ్జిమమ్ చెబుతున్నాము. మాగ్జిమమ్ డ్రాట్ ప్రపోజల్ ఏరియాకు సరిపోయేటట్లు ఎలైన్‌మెంట్ చేయాలని నా ఉద్దేశ్యం. మిలిమీరి పోయిన ఖర్చులు అవుతాయి. టెక్నికల్‌గా సాధ్యం అవుతుందా అనే విషయాలు ఉన్నాయి. అవన్నీ దృష్టిలో పెట్టుకుని డ్రాట్ ప్రపోజల్ ఏరియాస్‌కు ఎన్ని నీళ్ళు పోతే అంతా నీళ్లు పోవాలని నా ఉద్దేశ్యం. నాగార్జున సాగర్ రైట్ కెనాల్ అప్పర్ రిచెస్ లోపల వెట్ ఏరియాస్ తక్కువ చేసి ఐ. డి. క్రింద మార్చి మిగిలిన నీళ్ళను క్రిందకు పోయి దర్శి, కనిగిరి మొదలైన వాటికి ఉపయోగపరచాలని నా ఉద్దేశ్యము. అందరి సహకారము ఉంటుందని ఆశిస్తున్నాను

Paper placed on the Table

re : Report on the decisions of the Business Advisory Committee.

Sri P. Ganga Reddy —Sir, with your permission, on behalf of the Cheif Miministser, I beg to place on the Table a copy of the report on the decision of the Bussiness Advisory Committee taken at its meeting held on 8—9—1978.

Mr. Speaksr :— Report placed on the Table.

Report of the Decisons of the Bussiness Advisory Committee Taken at its Meeting held on 8th September, 1978.

The following decisions were taken by the Bussiness Advisory Committee at its meeting held on 8th September, 1978 in regard to the Bussiness to be transacted in the Assembly.

9-9-1978	XXVII——Social welfare
(Saturday)	XXVIII——Tribal Welfare
	XXIX——Woman and Chid welfare
	XLIX——Tourism.

The House will sit in the evening from 4-00 p.m. for voting of above demands.

10-9-1978 (Sunday)	HOLIDAY
11-9-1978	III——Administration of justice
(Monday)	XIII——Police Administration
	XIV——Jails Administration
	XV——Stationary&Printing Department
	XVII——Fire Services.

EVENING SITTING—4-00 p.m.

4-00 p.m.	(1)	III——Administration of Justice
to		XIII——Police Administration
6-00 p.m.		XIV——Jails Administration
		XV——Stationery&Printing Department
		XVII——Fire Services

6-00 p.m. to 8-00 p m.	(2)	The Andra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1978 (L.A. Bill No 26 of 1978).

12-9-1978 (Tuesday)	XXXIII——Co-operation XXXIV——Agriculture XXXVI——Animal Husbandry XXXVII——Dairy Development
13-9-1978 (wednesday)	XXXVIII——Fisheries XXXIX——Forests.
14-9-1978 (Thursday	XXI——Medical and Health Servics
15-9-1978 (Friday)	XXXV——Minor Irrigation XLIV——Multipurpose River Projects XLV——Irrigation L——Compensations and assignments to Local Bodies and Panchayat Raj Institutitions. Private Members Bussiness.
16-9-1978 (Saturday)	NO SITTING
17-9-1978 (Sunday)	HOLIDAY
18-9-1978 (Monday)	XXXV——Minor Irrigation XLIV——Multipurpose River Projects. XLV——Irrigation L——Compeasations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions.
19-9-1978 (Tuesday)	VI——District Administration VII——Land Revenue Department VIII——Stamps and Registration
20-9-1978 (Wednessday)	IX——Excise Administration X——Commercial Taxes Administration. XIX——Political and other pensions XXVI——Civil Supplies Admininstration XXX——Relief on account of Natural Calamities.

	XXXII——Administration of Religious Endowments.
	The House will take up consideration of the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill 1978 (L A Bill No. 23 of 1978) at the evening sittings on both the days from 4-00 p.m. to 7-00 p.m.
21-9-1978	XLI——Industries
(Thursday)	XLII——Village and Small Industries
	XLIII——Mines and Minerals
22-9-1978	XXII——Housing
(Friday)	XXIII——Urban Development
	XXV——Labour and Employment
	XXXI——Relief and Rehabilitation
	XL——Community Development
	PRIVATE MEMBERS BUSINESS
23-9-1978	NO SITTING
(Saturday)	
24-9-1978	HOLIDAY
(Sunday)	
25-9-1978	XXII——Housing
(Monday)	XXIII——Urban Development
	XXV——Labour and Employment
	XXXI——Relief and Rehabilitation
	XL——Community Development
26-9-1978	XII——Treasury and Accounts Administration
(Tuesday)	XVIII——Pensions
	XLVI——Power Development
	LII——Loans to Government Servants and other Miscellaneous Loans,
27-9-1978	I——State Legislature
(Wednesday)	II——Governer and Council of Ministers
	IV——Elections
	V——General Administrative Services
	XXIV——Information and Publicity
	LI——Other Genral Economic Services,

28-9-1978 (Thursday)
1. The Andhra Pradesh Appropriation Bill, 1978.
2. Discussion and Voting of Demands for Excess Grants.

29-9-1978 (Friday)
1. The Andhra Pradesh Appropriation Bill, 1978 (Excess Granted)
2. PRIVATE MEMBERS BUSSINESS,

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1978-79
VOTING OF DEMANDS FOR GRANTS

Social Welfare
Tribal Welfare
Women & Child Welfare
Tourism

శ్రీ గౌతు లచ్చన్న:-అధ్యక్షా, సోషల్ వేల్ ఫేర్ డిమాండ్, హరిజనులు గిరిజనులు, వెనుకబడిన వారు స్త్రీలు పిల్లలయొక్క సంరక్షణ, తరువాత టూరిజం అన్నిటికి సంబంధించిన డిమాండ్ పెట్టారు. అందువల్ల వీటికి సంబధించిన వ్యవహారాలన్నిటి మీద మాట్లాడాలంటే కొంచెం వ్యవధి తగినట్లుగా ఉండాలని ముందుగానే అధ్యక్షులవారికి విన్నవించుకుంటున్నాను. హరిజన సమస్య ఈనాడు దేశం మొత్తం మీద ఆందోళన కలిగిస్తూ వున్నది ఆందోళనకరమైన వార్తలు ప్రకటనలు పత్రికలలో మనం తరచు చూస్తున్నాము. హరిజనులమీద అత్యాచారాలు జరుగుతున్నాయని. హరిజనులమీద అత్యాచారాలు జరగడం అనేది ఏ పరిస్థితులలో ఎక్కడా జరగకుండా దానిని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏవో ఈ డిమాండ్ సందర్భంగా మంత్రిగారు తమయొక్క

(Mr. Dy. Speaker in the chair)

ఉపన్యాసంలో స్పష్టపరచలేదు దానిని గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. హరిజనుల మీద గిరిజనులు గాని, లేక మరొకరి మీద మరొకరు గాని ఎటువంటి దౌర్జన్యాలకి అత్యాచారాలకు వెళ్ళకుండా ఉండాలంటే గ్రామ స్థాయిలోనే కాకుండా బస్తీలలో కూడ హరిజనులు, గిరిజనులు తదితర బలహీన వర్గాలు. వెనుకబడిన తరగతులకు ఆగ్ర జాతులకు, అగ్రవర్ణస్తులకు మధ్య పరస్పర గౌరవ భావం, సుహృద్భావం కలిగించకలిగిన కార్యక్రమం రూపొందించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదని చెప్పకతప్పదు. ఈ డిమాండ్‌లో మైనారిటీల వారి సమస్యలు అనే దృష్టితో తప్పకుండా మైనారిటీల మధ్య మెజారిటీల మధ్య వచ్చిన వివాదాలు, తగాదాలు నివారించాలంటే గ్రామీణ స్థాయి నుంచి సుహృద్భావాన్ని పరస్పర విశ్వాసాన్ని గౌరవాన్ని పెంపొందించగలిగిన కార్యక్రమం రూపొందించవలసిన అవసరం వున్నది. అది ఎంత త్వరగా జరిపి స్తే మంచిదని దానిని గురించి మంత్రిగారు తమ ఉపన్యాసంలో తగిన ప్రాధాన్యత

యివ్వకపోవడం విచారించవలసిన విషయం అని చెప్పకతప్పదు. దానిని గురించి ప్రభుత్వం తీసుకోవాలి అని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మరొకవిషయం కూడా యీ సందర్భంలో చెప్పవలసియున్నది. ఈ వెనుకబడిన తరగతుల వారికి-హరిజనులకు గాని, గిరిజనులకు గాని, స్త్రీలకు గాని-వెనుకబడిన తరగతుల వారందరికి ఫైనాన్స్ కార్పొరేషన్స్ ఏర్పాటు చేయబడినవి, ఇవి ఏర్పడిన తదుపరి 21 కోట్ల 53 లక్షల రూపాయలు ఈ ఫైనాన్సు కార్పొరేషన్ వారుహరిజనులఅభ్యున్నతికి అనేక స్కీమ్సుక్రింద రుణాల రూపంలో యిచ్చారని, తద్వారా 154 830 మంది లాభం పొందారని యీ నోట్ లో ఒక రిపోర్టు ఉంది ఇవన్నీ యీ నోట్ లో జనరల్ నేచర్ లో చెప్పారు గాని, వివరంగా ఏఏ జిల్లాలలో, ఎవరెవరికి ఏ పథకంక్రింద ఎంత ఇచ్చారో, దానివలన కలిగిన ఫలితమేమిటో చెప్పలేదు. డాక్టర్సుకు క్లీనిక్స్ సెటప్ చేసుకోవడానికి, లేదర్ వర్కర్స్‌కు లోన్స్ యివ్వడం, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకోవడానికి, లారీలుకొనుక్కోవడానికి, ట్రాక్టర్సుకొనుక్కోవడానికి, పంపుసెట్సు, ఆయిల్ ఇంజన్స్ కొనుక్కోవడానికి, స్టైపెండెనిగ్ ఆఫ్ బ్రిక్ ఇండస్ట్రీ, మొదలయిన వాటికి యిచ్చినట్లుగా చెప్పారు. ఏఏ జిల్లాలలో ఎంతఇచ్చారో చెప్పరు-మొత్తంసంఖ్య చెప్పారు. కాని, ఏఏ స్కీమ్స్ ఏఏజిల్లాలలో ఏర్పాటు చేశారో, అవి ఏర్పాటు చేయడంవలన అక్కడ వారు ఎంతవరకు అభివృద్ధి చెందారో యీ నోట్ లో తెలుసుకోవడానికి ఏమీలేదు. జనరల్ నేచర్ లో వ్రాశారు కాని, నోట్ ఇస్తున్నప్పుడు ఆ వివరాలన్నీ కూడా అందులో యివ్వవలసిన అవసరం ఉన్నది. అలాగే, స్త్రీల అభివృద్ధి కొరకు కూడా ఒక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వున్నారు. అలాగే, గిరిజనుల కొరకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. బాక్‌వర్డ్ క్లాసెస్ నిమిత్తం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్పొరేషన్స్‌లో ఎంతెంత డబ్బు ఏవిధంగా వినియోగమవుతున్నది ? అనేది మనయొక్క అసెంబ్లీ పర్‌వ్యూలో పరిశీలించగలిగిన అవకాశం లేని స్థితిలో యీ కార్పొరేషన్స్ ఫంక్షన్ కావడం చాలా దురదృష్టకరం. ఇది చాలా గర్హించవలసిన విషయం. తప్పకుండా అసంబ్లీ యొక్క పరిశీలన పర్‌వ్యూ క్రింద యీ కార్పొరేషన్స్ ఫంక్షన్ అయ్యేట్లుగా చూడాలని, అందుకు చట్టాలని సవరించడానికి దానికి సంబంధించిన మంత్రిగారు సీరియస్‌గా ఆలోచించాలని నేను చెబుతున్నాను. ఇది చాలా అవసరం, ఇది లేకపోతే, యీ డబ్బు ఏవిధంగా వినియోగించబడుతున్నదో దానిపై అసంబ్లీ జోక్యం లేకుండా పోతుంది. మనయొక్క అసంబ్లీ రూల్సు, నియమావళి ప్రకారంగా బాక్‌వర్డ్ క్లాసెస్ కమిటీ అని హరిజన వెల్‌ఫేర్ కమిటి అని, గిరిజన వెల్‌ఫేర్ కమిటి అని గిరిజన వెల్‌ఫేర్ కమిటి అని యీ విధంగా కమిటీలను ఏర్పాటు చేశారు, ఆ కమిటిస్ యీ విషయాలను పరిశీలన చేశారు. నివేదికలు యిచ్చివున్నారు. ఈ నివేదికలను నేను కొంతవరకు చూడగలిగాను, పూర్తిగా చూడలేదు. ఈ నివేదికలలో వున్నటువంటి రికమెండేషన్సును యిదిగో మేము వీటిని అంగీకరించాము, యివి అమల్లో పెట్టాము, యివి అమలు పెట్టలేకపోయినాము-అనే మాట యీ నోట్ లో లేకపోవడం చాలా గర్హించవలసిన విషయం, ఖండించవలసిన విషయం. అసెంబ్లీలో కమిటీలను వేయడం, ఆ కమిటీలు పర్యటన చేసి, ఆయా

శాఖలు చూసి, కార్యక్రమాలలో ఎక్కడ లోపభూయిష్టంగా వున్నవో స్పష్టిక రిస్తూ, కొన్ని సిఫారసులు చేసిన తరువాత. వాటిపై పుస్తకాలు అచ్చువేసి సభ్యులకు అందచేయడం తప్ప వాటిపై యిక్కడ చర్చ చేసుకునే అవకాశం లేకపోవడం, చర్చించడానికి తగిన ప్రతిపాదన గవర్నమెంటు చెయ్యకపోవడం నిజంగా గర్హించ వలసిన విషయం అవునో, కాదో మీరే సెలవివ్వాలని మనవిచేస్తున్నాను. అందు వలన, అసెంబ్లీ కమిటీలు అంచనాలు చేసిన నివేదికలపై కూడా చర్చ జరగవలసిన అవసరమున్నది హరిజనులకు సంబంధించి వేసిన కమిటీనివేదికలో 29వ పేజీలో యీ బోగస్ సర్టిఫికేట్స్ నివారించడానికి తీసుకోవలసిన కఠినమైన చర్యల గురించి ప్రస్తావిస్తున్నారు దాని గురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదో నాకు తెలియదు. అదేవిధంగా రిజర్వేషన్స్ విషయం. హరిజనులకు, గిరిజనులకు రిజర్వేషన్స్ రాజ్యాంగచట్టం, నియమావళిని అనుసరించి అది ఒక స్టాట్యూటరీ బైండింగ్‌గా మన దేశంలో అమలుజరుగుతున్నది. ఇది కూడా చాలా లోపభూయిష్టంగా అమలు జరుగుతున్నదని 61వ పేజీలో వారు స్పష్టంగా చెప్పారు. అది తమకు చదివి వినిపిస్తాను.
The Committee recommends that the shortfall or back log in the departments of Secretariat namely, Education, Industries and Commerce, Home, Irrigation and Power, Forest and Rural Development, Food and Agriculture, Finance and Plainning (Planning Wing), Finance and Planning (Finance Wing), Transport Roads and Buildings, Law, Labour, Employment and Technical Education and Panchayat Raj should be made good in future recruitment and proper maintenance of rosters in the prescribed form should be ensured.
అని యీ రికమెండేషన్ యిచ్చారు రాజ్యాంగచట్ట ప్రకారం విధిగా అనుసరించాలని నిర్దేశించబడిన రిజర్వేషన్స్ అమలులో యీ విధంగా జరుగుతున్నది. సెక్రెటేరియట్‌లోను, అన్ని డిపార్టుమెంట్సులోను దీని అమలులో చాలా లోపభూయిష్టంగా జరుగుతున్నదని,దీనిని నివారించడానికి యికనైనా ఆయా కేటగిరిస్‌కు సంబంధించి రోస్టర్స్ ప్రవేశపెట్టాలని 1978వ సంవత్సరంలో కూడామనం చెప్పుకునే స్థితిలోవున్నామంటే, యింక దీని గురించి ఏమి చెప్పాలో నాకు అర్థం కావడం లేదు.షెడ్యూల్డు కాస్ట్సు, షెడ్యూల్డు ట్రైబ్స్‌కే యీ గతి పడితే యింక మిగతా వెనుకబడిన తరగతుల యొక్క గతి గురించి నేను ప్రత్యేకంగా వివరించవలసిన అవసరం వుండదని మనవిచేస్తున్నాను. అందుచేత, శాసనసభ కమిటీలు అందజేసిన యీ నివేదికలపై చర్చించడానికి యీ శాసనసభకు లేకపోతే యింక యీ శాసనసభకు వున్న మర్యాద ఏమిటో, యీ శాసనసభ చేస్తున్న పనేమిటో,గవర్నమెంటు యొక్క దృష్టి ఏమిటో ఇందులో అంతర్భాగంగా యిమిడివున్న వారి భావమేమిటో వారే చెప్పవలసి ఉంటుంది. వీటిపై చర్చకు తప్పకుండా అంగీకరించవలసి వున్నది. బడ్జెట్ సెషన్ ముగిసి మనం ఇళ్ళకు వెళ్ళేలోపల వీటిపై తప్పకుండా చర్చకు అవకాశం కల్పించవలసిందిగా నేను మనవి చేస్తున్నాను. వీటిలో అనేక రికమెండేషన్సు వున్నాయి. వీరు రాజకీయంగా వీటిని చేశారని చెప్పడానికివీల్లేదు. మెజారిటీగల రూలింగు పార్టీకి చెందిన పెద్దలు వీటికిఅధ్యక్షులుగా

వుండి, విచారణ చేసి ప్రకాసినవీ నివేదికలు ఈ నివేదికలను అతీగతి లేకుండా జేసి, మరొక ప్రక్కన వెనుకబడిన తరగతులు, బలహీనవర్గాలు, హరిజనులు, గిరిజనులు వేదనపై మాకు అభిమానం వున్నదని గుండెలుబాదుకుంటూ పెద్ద పెద్ద కేకలు వేసి చెప్పుకున్నంతమాత్రాన లోకం నమ్మదని, మోసపోదని, యిది తప్పనిసరిగా దుష్ప్రచారంతోనే పిటిసి చర్చకు పెట్టలేదని, పిటిసి విచారించలేదని చెప్పవలసివస్తుందని నేను మనవి జేస్తున్నాను ప్రస్తుతం దీనికి సంబంధించినమంత్రి గారు పద్మనాభరాజుగారు; వారు ఇదివరకు సోషలిస్టు పార్టీలో సామాన్య ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా పెట్టుకున్న సోషలిస్టు పార్టీలో చాలా కాలం పని చేసిన యువ నాయకులు; కాస్త ఉదారబుద్ధి కలిగిన వారు కాబట్టి. వీరికాలంలో నయినా యిదివరకు జరిగిన అన్యాయాలను సరిజేయడానికి, జాగ్రత్త వహిస్తారని ఆ విధంగా జాగ్రత్త వహించలేనప్పుడు పదవిని వదిలి ప్రజలలోకి వస్తారని నేను ఆశిస్తున్నాను. దీని గురించి తప్పనిసరిగా తగిన శ్రద్ధ తీసుకోవాలని మనవి జేస్తున్నాను.ఈ రిపోర్టు విషయంలో చాలా అన్యాయం యింతవరకూజరిగింది.ఈ అన్యాయాన్నియింక ముందయినా సవరించవలసిన అవసరమున్నదని మనవి జేస్తున్నాను. గిరిజన కార్పొరేషను గురించి ఒక మాట చెప్పవలసి ఉంటుంది పొరపాటునో ప్రగాపాటునో, నేను మంత్రిగా ఉన్నప్పుడు గిరిజన కార్పొరేషను అనేది రిజిష్టర్ చేయబడింది. దాని ఆశయాలు ఇప్పుడైనా చదివితే ఎవ్వరూ అభ్యంతర పెట్టడానికి లేదు. భూలోక స్వర్గం వస్తుందన్నట్లు ఆ ఆశయాలు మనకు కనిపిస్తాయి. గిరిజన కార్పొరేషను మనం స్థాపించినప్పుడు వ్యాపార దృష్టిలేదు. రానురాను వ్యాపార దృష్టి వచ్చింది. అటవీ సంపదకు సంబంధించి వినియోగదారులకు అందే ధరల యొక్క బెనిఫిట్, పరితిళలం పరిధానంగా అడవులలో వుట్టి పెరిగిన గిరిజనులకు దక్కాలనే ఉద్దేశ్యంతో గిరిజన కార్పొరేషను ఏర్పడింది. ఇప్పుడు చూస్తుంటే అటవీ సంపద యొక్క అమ్మకం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి కాని తరగడం లేదు. గిరిజనులకు సంబంధించినంతవరకు సంతలలో కాని ఇతరత్రా కాని మొనాపలీ ఉన్న వస్తువులను తక్కువ ధరలకు తీసుకుని దొంగ చూకాల మీద తీసుకుని కార్పొరేషను నేకరిస్తుంది. ఈ మధ్యన వస్తున్న ఆదాయం ఎక్కడ హారతి కర్పూరం మాదిరి వారించుకు పోతున్నదో విచారించే వారు లేరు. నివేదికలో గిరిజన కార్పొరేషను ఏ ఉద్దేశాలతో పని చేస్తున్నది చెప్పారు తప్ప అందులో జరుగుతుండే లోపాల గురించి కాని వాటిని ఏ విధంగా సవరించాలనే దానిపై కాని ఏమీ చెప్పబడలేదు. ఇది శోచనీయమైన విషయం. వారికి తెలియనిది కాదు. మంత్రి గారైనా ఈ కార్పరేషను బ్లాక్ మార్కెటు కానికరప్షన్ కాని ఏమీ లేకుండా నడుస్తున్నదని చెప్పడానికి సాహసించరని నాకు సంపూర్ణమైన విశ్వాసం. అందరికి తెలిసిన విషయమే. తమకు కూడా తెలుసును అనుకుంటాను. హరిజనుల కంటే వెనుకబడిన తరగతుల కంటే ఇతర మైనార్టీ వర్గాల కంటే చాలా శోచనీయమైన హృదయవిదారకమైన పరిస్థితిలో ఉన్నవారు గిరిజనులు. ఎవరూ కాదనడానికి లేదు. వారి శ్రేయస్సు గురించి పెట్టిన గిరిజన కార్పరేషను గిరిజనులను

మరింత హింసలకు గురిచేస్తున్నది.25 సంవత్సరాలైనది ఈ కార్పొరేషను ఏర్పాటు చేసి. గిరిజనుల సాంఘిక, నైతిక, విద్యా, వైజ్ఞానిక పురోభివృద్ధికి కృషి చేయడం ఈ కార్పొరేషను ఉద్దేశాలలో ఒకటి. ఇంతవరకు అందుకొరకై ఎటు వంటి పరిణామిక ఈ కార్పొరేషను తయారు చేయలేదు. అటువంటి ప్రయత్న మైనా జరగ లేదు. 25 సంవత్సరాలైనప్పటికి దీనిని గురించి ఎలాంటి ఆలోచన చేయకుండా దీనితో నిమిత్తం లేనట్లు డెవలప్ మెంటుకు బ్లాకులు ఉన్నాయి కదా అనుకుని డెవలప్ మెంటు అంతా బ్లాక్‌గా మారిపోవాలనే దృష్టిలో నడుస్తున్నారు తప్ప తమ ప్రధానమైన భాధ్యతగా తీసుకోలేదు వ్యాపారం చేసి డబ్బులు సంపాదించుకుని ఉద్యోగాలను పెంచుకున్నారు. గిరిజన కార్పొరేషను సిబ్బందిలో ఎంత శాతం గిరిజనులున్నారో ఒకసారి చూస్తే మంత్రిగారు బిడియపడవలసి ఉంటుంది. అంతా గిరిజనులే, గిరిజనులు లేరు. అంతా (శ్రీ వైష్ణవులుగానే ఫంక్షన్ అవుతున్నారు. రొయ్యలు కనపడవు. ఖాళీ బుట్ట మిగిలిపోయింది. అక్కడ చాలా అరాజకం జరుగుతోంది, వెంటనే అవసరమైన చర్య తీసుకోవలసి ఉంది స్కాలర్ షిప్స్ విషయం—హరిజనులకు సంబంధించి 1976–77 లో కంటే 1977–78 లో 20 లక్షలు అదనంగా అలాట్ మెంట్ చూపించారు. 1977–78 లో కంటే '978–79 కి 80 లక్షలు అదనంగా చూపించారు. స్వరాజ్యం వచ్చిన 34 సంవత్సరాల తరువాత బడ్జెటు ప్రతిపాదనలో మొదటిసారిగా పారిభాషిక విద్య చదువుకునే వారికి కూడా ఇన్సెంటివ్ స్కాలర్ షిప్స్ ఇవ్వాలనే నిర్ణయం చేసినందుకు నేను అభినందిస్తున్నాను. మంచిది మంచిది అని చెప్పడానికి అభ్యంతరం ఏమి ఉందిో ఒకటవ తరగతి వారి నుంచి స్కాలర్ షిప్స్ ఇస్తే బడ్జెటులో చూపించిన 80 లక్షలు సరిపోతాయా అని నా ప్రశ్న. అందరూ హర్షించే ప్రతిపాదనను బడ్జెటులో పెట్టి దానిని అమలు చేయడానికి అవసరమైన డబ్బు కేటాయింపు లేనప్పుడు అది హృదయపూర్వకమైన ప్రతిపాదన అని మంత్రి గారు కూడా అనరు అనుకుంటాను. ఇటువంటి అవకతవకలు చేసేదానికంటే చేయదలచింది మనస్ఫూర్తిగా చేయండి. చేస్తామని చెప్పడం, నగంలో తాడు పేడు తేల్చకుండా తల తెగ్గొట్టే ప్రతిపాదన మంచిది కాదు. హరిజనుల పరిస్థితి ఇట్లా ఉంటే వెనుకబడిన తరగతుల పరిస్థితి చెప్పవలసిందేమి ఉంది. వెనుకబడిన తరగతుల వారు ఎప్పుడూ వెనుకబడి ఉండకపోతే వెనుకబడిన వారనే పేరు చెడిపోతుందేమోనని ప్రభుత్వానికి భయం. వారు ఎప్పుడూ వెనుకబడే ఉండాలి. మీరు బడ్జెటులో చెప్పిన ప్రకారం హరిజనులకు స్కాలర్ షిప్స్ ఇవ్వాలంటే ఇప్పుడున్న ఎలాట్ మెంట్ పెంపుదల చేయకపోతే మీ ప్రతిపాదనలు అమలు కావని చెప్పక తప్పదు.

(శ్రీ కె.వి.ఆర్.ఎస్ పద్మనాభరాజు :— గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు అపనమ్మకం వెలిబుచ్చనక్కర లేదు. 80 లక్షలే కాదు, ప్రభుత్వం ఎంతైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉందని చెబుతున్నాను.

(శ్రీ గౌతు లచ్చన్న :—గౌరవనీయులైన మంత్రి గారు ఆ విధంగా చెప్పడం సంతోషమే కాని ఆర్థిక మంత్రి గారు కమిట్ మెంట్ ఇచ్చారా అనేది

చూడవలసి ఉంది మంత్రిగారు చెబుతుంటారు. సెక్రటరీలు ఆర్డర్లు పెట్టరు. మంత్రిగారు చెప్పే మాటలకు జరిగే పనులకు సంబంధం ఉండదు. ఏమైనా మంత్రిగారు చెప్పిన మాటలకు సంతోషం. అది జరగకపోతే చాలా అపహాస్యం పాలవుతారు. ఇక హాస్టల్స్ విషయం—ప్రాథమిక విద్య నుంచి ఇన్సెంటివ్ స్కాలర్ షిప్స్ ఇస్తామని చెప్పినప్పుడు క్లోతింగ్, ఫ్రీ బోర్డింగ్ ప్రతి ఒక్కరికి లభ్యమయ్యే అవకాశం కల్పించ లేనప్పుడు మంత్రి గారి ప్రతిపాదన నిరుపయోగం అవుతుందని మనవి చేస్తున్నాను.

హరిజనులుగాని, గిరిజనులుగాని తమ పిల్లలను మగ పిల్లవాడుగాని, ఆడపిల్లగాని స్కూలుకు పంపిద్దాము, హాయిగా బ్రతుకుతారు అనే ఆశ, విశ్వాసం పిల్లల తల్లిదండ్రులకు కల్గించాలంటే ఇన్సెన్టివ్స్ పెట్టాలి. ఇన్సెన్టివ్స్ పెట్టినపుడే దానికి ప్రతి ఫలము వుంటుంది, కాని బడ్జెటు డిమాండులో ఇన్సెన్టివ్స్‌కి ప్రొవిజను చూపించలేదు. స్కాలర్ షిప్స్ గురించి కొంత పెంపుదల చూపించారు కాని ఇన్సెన్టివ్స్ చూపించ లేదు కనుక దీన్ని గురించి తప్పకుండా తగిన ప్రతి పాదన చేయవలసిన అవసరం వుంది. ట్రైబల్ వెల్ ఫేర్ కమిటీ 1977 లో యిచ్చిన రిపోర్టులోని 1, 2 పేరాలు తమ దృష్టికి తీసుకువస్తాను.

The recommendation of the Tribal Welfare committee ; which examined a Denotified Tribes Hostel at Anantapur on 24th August, 1976.

The Committee found that there were only 38 eating plates for 58 boarders. English Text Books for 9th class and Physical Science Text Book for 8th class were not supplied to the students. Tenders were called but the Regional Sales Depot at Kurnool had yet to supply the books. But allotment for the year 1976–77 reached them only in August and therefore calling for tenders was delayed.

The Committee wondered that if there was so much delay, the text books could not be supplied till September or November leaving the students only less than half the acadamic year to prepare for the examinations.

The Committee recommends that the District Tribal Welfare should examine in how many cases such delay is caused and suggest suitable remedies to avoid such delay in future and also to investigate how far such a delay in supply of text books has contributed to a fall in standards of education and ultimate failure of a large number of tribal students in the examinination.

రిపోర్టులోని ఒక భాగము మాత్రమే చదివి విన్పించాను. ప్రభుత్వము చెబుతున్న మాటలు, చేస్తున్న ప్రకటనలు, ప్రకటిస్తున్న విధానాలు అమలుపెట్టడములో జరుగుతున్న అరాచకము అసెంబ్లీ కమిటీ ప్రొవిసిన నివేదికలోని విషయాలను గమనించగలరని ఆశిస్తున్నాను. స్టాండర్డు పడిపోతున్నది. ప్రాథమిక విద్యకు విలువ లేకుండాపోతున్నది అని చెప్పడము కన్న చదువుకొనే పిల్లలకు సకాలములో టెక్స్టు పుస్తకాలు సప్లయి చేయండి. డబ్బు ఖర్చు పెడుతున్నారు. సద్వినియోగము జరగడం లేదు. పుస్తకాలు సకాలములో అందడం లేదు.

రాజధానిలో వున్న హాస్టల్స్ చూడడానికి మంత్రిగారు ఏదైనా అవకాశం కలుగచేస్తే వారి వెంట నేను కూడ రావడానికి సిద్ధముగా వున్నాను. అవి హాస్టల్సా ఏమిటా అని అడుగుతున్నాను. సభలో చెప్పుకుంటే కాస్త అగౌరవము, అవమాన కరమైన పని. సెక్రటేరియట్ దగ్గర అంధులు, వికలాంగులు నిరసన వ్యక్తము బూని, ధర్నా చేస్తూంటే సాంఘిక సంక్షేమమే మా కార్యక్రమము అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం రోజుకు 30 సార్లు సెక్రటేరియట్ దగ్గర నుంచి వెడుతూ వుంటారు వారు యిక్కడ ఎందుకు పడివున్నారనే ఆలోచన అయినా ఏమంత్రికైనా కల్గినదా? మీరు చేస్తున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమము ఏమిటి అని అడుగుతున్నాను. తప్పు అయితే జైలులో పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు. వారు ఎందుకు ధర్నా చేస్తున్నారో పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నము చేయండి. చాల ఘోరముగా వుంది. చేస్తామని చెప్పిన పని చిత్త శుద్ధితో చేయాలి. తక్కువ చెప్పి ఎక్కువ పని చేస్తే అభినందనలు ఎక్కువగా వుంటాయి. ఎక్కువ మాటలు చెప్పి తక్కువ చేస్తే అభిశంసనలు పొందుతారు. అక్షర్ధ చేయడానికి వీలు లేదు. హాస్టల్స్‌లోని పరిస్థితి చాల ఘోరంగా వుంది. గవర్నమెంటు హాస్టల్స్‌లో మిస్ మేనేజిమెంటు, కరప్షన్, మిస్ యూజ్ ఆఫ్ ఫండ్సు జరుగుతూవుంటే వేదలను ఉద్ధరించేది ఏమి వుంది? హౌస్ సైట్స్ కేటాయింపుకు ఒక కోటి రూపాయలు అలాట్ చేశారు. 10 లక్షల మందికి యివ్వడానికి ప్రొజెక్టులను పెట్టారు గ్యారంటీ చదును చేయడానికి ఒక కోటి రూపాయలంటే పదును పేరుతో నేలమట్టము చేస్తారు. 10 లక్షల మందికి కోటి రూపాయలు ఇస్తే ఒక్కొక్క స్థలానికి ఎంత అవుతుందో చూడండి. వెనుక పడిన తరగతులవారిని వెనక్కు నెడతాము. అది మా దీక్ష, ప్రతిజ్ఞ, వ్రతము అంటే ఆ తరగువు వేరుగా వుంటుంది. హరిజనులకు, గిరిజనులకు యిచ్చిన స్థలాలలో అయినా యిళ్లు కట్టుకొనడానికి ఏమి అవకాశం కల్పిస్తున్నారు? అవకాశాలు ఎక్కడ వున్నాయి? మొన్న వచ్చిన ఉప్పెన ప్రమాదములో హరిజనుల పరిస్థితి ఏమి అయినదో అందరకు తెలుసు. ఎక్కువ చావులు హరిజన కాలనీలలోనే జరిగాయి ఏదో దూరముగా వుండే పల్లెలలో ఎంచి కట్టడం అలవాటు అయినది. గుడిసెలు వేస్తారు. ప్రారంభోత్సవాలు, డిన్నర్ పార్టీలు బ్రహ్మాండంగా ప్రతికలలో వస్తాయి. చూడడానికి పోతే అక్కడ మనుష్యులు వీలులేదు. మనుష్యులు చూడడానికి వీలులేని విధంగా వుండడానికి దేవతలు వుండేటట్లు గుడిసెలు వున్నాయి అనేది మంత్రిగారు కాదంటారా? ఎన్ని ఇళ్లు కట్టారు. ఎన్ని నిలబడినాయి అనేది ఆలోచించండి ఆ కట్టడం కూడ హరిజనులలోనే ఆదిఆంధ్రులకు ఒకచోట, ఆరుంధతీలకు ఒకచోట, యస్ టి లలో ఎరుకలకు ఒకచోట, సుగాలీలకు ఒకచోట. కలిసి వుండవద్దని చనిపోయిన మహాత్మాగాంధి బ్రతికి వున్న ఈ కాంగ్రెసువారికి చెప్పారేమో తెలియదు వీరు మళ్ళీలోకి అసలు రాకూడదు. దీనికి సోషల్ ఇంటిగ్రేషన్ అని పేరు. మాల, మాదిగ, చెంచు, సుగాలీ అనే భావాలకు అవకాశం లేనిరీతిగా వారి డబ్బు వారి కోసమే ఖర్చుపెడుతూ హరిజనులు, గిరిజనులు అంతా కలసి మెలసి వుండే ఏర్పాటు గురించి ఎందుకు ఆలోచించరు? ఇప్పుడు కడుతున్న పద్ధతివల్ల ఇంటిగ్రేషన్

సాధించగలరా? అది సాధ్యము కాదు. మరింత కేటాయింపు చేస్తున్నారు. మరింత ఈర్ష్య, స్పర్ధలు పెంచుతున్నారు. వెనుక ఏనాడో నేను ఈ పోర్ట్ ఫోలియోను నిర్వహించిన పరిస్థితులలో హరిజన హాస్టల్స్‌లో 10 శాతము గిరిజనులు వుండాలని, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వారి హాస్టల్స్‌లో హరిజనులు వుండాలని, జి.ఓ. పాస్ చేయడం జరిగింది. అది ఇప్పటికీ అమలులో సాగుతున్నది. కాని సరియైన రూపకల్పన జరగడము లేదు. ప్రతి హరిజనుడు చదువుకోనే అవకాశం యివ్వాలని నిబంధన వుంది. దానిని అంగీకరించాలని గౌరవించాలని కోరుతున్నాను. లాండ్ అసైన్‌మెంట్. నూటికి 90 కేసులు యిస్తాను కాని వ్యక్తి లేదు బుజువు చేయమంటే చేస్తాను బీదవారికి భూమి యివ్వాలనేది 12-50 p m.
గవర్నమెంటు పాలసీ ఒక పేదవాడు 10 సంవత్సరాలుగా దున్న పంటూ వున్నప్పటికి అతనిని ఆ భూమినుంచి తొలగించి ప్రచారం కోసము మరొక బీదవానికి అటగడుతున్నారు. దానివల్ల జరుగుతున్నది ఏమిటో ఆ భూమినుండి వాడిని తొలగించటానికి అర్డర్స్ పాస్ చేయడం, గవర్నమెంటు జి.ఓ. పాస్ చేయడం కావాలని, బుద్ధిపూర్వకంగా, దుర్మార్గం అంటే పార్లమెంటరీ భాష కాదంటే అక్రమం అవినీతి చర్య అని చెప్పకతప్పదు.

(శ్రీ కె. వి. ఆర్ ఎస్. వి. వి. రాజు :—ప్రతిపక్షనాయకులు చెప్పినట్లు ఈనాడున్న ప్రభుత్వం సామాన్య పేదవారి తాలూకు భూమిని తీసుకోకూడదని' రెండు ఎకరాల లోపు వున్న రైతాంగం యొక్క భూమిని ముట్టుకోకూడదని నిర్ణయించడం జరిగింది ఈ మధ్య అటువంటిది నా దృష్టికి వస్తే నే అర్డర్ కూడా ఇచ్చాను. సామాన్య పేదవాడి భూమి ముట్టుకోకూడదనేది ఈ ప్రభుత్వ పాలసి.

(శ్రీ గౌతు లచ్చన్న :—అది ఈ ప్రభుత్వ పాలసి కాదు ప్రభుత్వాలు పుట్టినప్పటినుంచి వుంది, ఎప్పటికప్పుడు అమలు పెడతామని హామీ ఇస్తున్నారు. ఇది ఈ ప్రభుత్వం నిర్ణయించిన కొత్త పాలసి కాదు పాత పాలసీకి కొత్త గాపాలిష్ చేశారు తప్పపాలసీ పాతదే అయిదు ఎకరాలను రెండున్నర ఎకరాలుచేశారు తప్ప పాలసిపాతదే. ఇకముందు జరగకూడని, జరిగితే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. దానివల్ల పేదవారు పేదవాళ్ళు గాదా పడటం, కొట్లాడుకోవడం, పోలీసుల చుట్టు తిరగడం, భూమి సంగతి దేవుడెరుగు గాని ఇంట్లో వున్న సామానులు పోవడం జరుగుతున్నది. ఇటువంటి అకాచకం ఇకముందు జరగనివ్వము అని మంత్రిగారు చెప్పినందుకు వారిని అభినందిస్తున్నాను. దేశంలో అహింస వుండి కావాలని కొంతమంది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్న ప్రచారం వల్ల, ప్రకటనల వల్ల నేను చెప్పవలసివస్తున్నది చదువు వున్నా, లేక పోయినా, బి.సి.ల పేరుచెప్పుకొని, హరిజనుల గిరిజనుల పేరు చెప్పుకొని, ఆ పేరు చెప్పగానే ఉద్యోగాలు ఇస్తున్నారు మిగిలిన వారిలో వెనుకబడినవారు లేరా అని అడుగుతున్నారు. ఈనాడు బడ్జెట్లు ప్రపోజల్స్ మన ముందు వున్నాయి. వాటిని ఒకసారి చూస్తే అర్థమవుతుంది. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్ మెట్ స్కూలర్‌షిప్స్‌కు ఈ సంవత్సరం ఖర్చు పెట్టటానికి రెండు లక్షలు

ఎలాట్‌మెంట్ ఇచ్చారు. ఈ మెరిట్ స్కాలర్‌షిప్స్ మిగతా అగ్రకులాల జాతులలో బీదవారికి లేదనే భావం కల్పించే దుష్ప్రచారం తప్పు అవునో కాదో దీన్నిబట్టి ప్రతివారు అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. 80 లక్షలు వారికి కేటాయించుకున్నారు

అగ్రజాతి వర్ణస్థులలో వున్న పరిస్థితి గల పేద విద్యార్థుల స్కాలర్‌షిప్‌కు అది వినియోగించ బడుతుంది. బ్యాక్‌వర్డ్ క్లాసుల వారికి ఉద్ధరించటానికి మేము కేటాయించామని చెప్పే డబ్బులానే ఎకనమికల్లీ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వారికి కూడా అంటే వారికి వీరు దాయాదులని ప్రభుత్వం భావిస్తున్నదన్నమాట వారికి ప్రత్యేకంగా గవర్నమెంటు జనరల్ ఫండ్ నుండి ఎందుకు కేటాయింపు చేయరు అని అడుగుతున్నాను పరిస్థితి గలిగి ఏ వ్యక్తైనా పేదవాడు అయితే బలపరచి తీరాలి. అంత మాత్రాన సాంఘికంగా బలహీనపడినవాడు, అణచబడిన వాడు ఒకటే కాబట్టి వీరిద్దరిలో ఎవరికి మెరిట్ వుంటే వారికి సహాయం చేస్తామనే మాట సాంఘికంగా వెనుకబడిన వాడిని ఎప్పుడూ పాతాళలోకం లోనే వుంచాలని కుట్ర పన్ని చేస్తున్న దుష్ప్రచారం అంటే ఎంతమాత్రం తప్పు పట్టరని, అది తప్పు పట్టటానికి వీలులేని విమర్శ అని మనవిచేస్తున్నాను. చదువు వాసన లేని, నాగరికతా పరిపంచంతో సంబంధం లేని తన తల్లి దండ్రులను అమ్మా, నాన్నా అని పిలవడం కూడా చేతకాని పిల్లవాడికి, సంస్కృతి, సంస్కారం, నాగరికత, విద్య, విజ్ఞానం కలిగిన కుటుంబంలో అది పేద కుటుంబం అయితే ఆ విద్యార్థికి, ఈ విద్యార్థికి పోటీ పెడతాము, ఎవరు గెలిస్తే వారికి ఇస్తాము అనడం ఎంతవరకూ సమంజసం? ఇద్దరికే పోటీ పెడితే ఎవరు గెలుస్తారో అందరకూ తెలుసు, దారాసింగూ మొగాడే. నేనూ మొగాడ్నే. ఇద్దరూ మొగవాండ్లమే కనుక ఇద్దరకూ కుస్తీ పట్టండంలో నా ఎముకలు విరుగుతాయి. వారూ వీరు వేరు కాదని చెబితే రాజ్యాంగ చట్టాన్ని కాల్చి తగల పెట్టండి. రాజ్యాంగ చట్టంలో మీరొక మార్పు తెచ్చి దానిని ఆచరణలో అమలు చేయకపోతే అంత నీచాతి నీచమైన ద్రోహం మరొకటి లేదు. అగ్రజాతి వర్ణస్థులలో పేదవారికి రక్షణ వుండకూడదు అని ఎవరూ చెప్పటంలేదు, కాని ఆటువంటి మాటను ప్రచారంలో పెట్టటం అంత నీచమైనది మరొకటిలేదు వారికి సహాయం జరగలేదనడం సరైనది కాదు. సహాయం జరుగుతున్నది. కాని దామాషా ఎవరికి ఎంత సహాయం జరుగుతున్నదో. లెక్కలు తీసి చూడండి **స్కాలర్‌షిప్స్** రిజర్వేషన్ పనికిరావని అంటున్నారు. రిక్రూట్‌మెంట్‌కు రిజర్వేషన్ వుండటున్నారు. కనీసంవిద్యార్హత లేని వారికి ఉద్యోగం ఇచ్చిన సంఘటన నాకు చూపండి. అర్హతవుండి తృప్తి పరచినవాళ్ళకి ఆ అవకాశం కల్పించటానికి జి.వో.పాస్ చేశారు అది అమలు పెట్టటానికి కడుపు మంట ఎందుకు? అమలు కాలేదంటే ఎందుకు చర్య తీసుకోరు? మీరు చెప్పిన మాటను చిత్తశుద్ధితో అమలు పెట్టాలి, సమాజంలో ఎవరికైనా పరిస్థితి వంతులకు గౌరవమర్యాదలు జరగకూడదని కాదు. పరిస్థితి లేని వారికి పరిస్థితి సంపాదించుకోవటానికి అవకాశాలు కల్పిస్తున్నామని ధర్మనీతులు, రాజ్యరంగనీతులు చెబుతూన్నాము. పేద వాడి గురించి ఎన్నో పథకాలు చేస్తున్నామంటే కానీ

ఇమలు చేయవలసివచ్చినప్పుడు ఎన్నో అడ్డంకులు, హంపాములు పెడుతున్నాము. ఇది చిత్తశుద్ధితో చేసే సేవా అని అడుగుతున్నాను. మన ఎలాట్‌మెంట్‌లో బ్యాక్‌వర్డ్ క్లాసెన్‌కు సంబంధించినంతవరకూ స్కాలర్‌షిప్స్ విషయంలో ఎలాటి అభివృద్ధి వున్నది? నేను ముఖ్యమంత్రిగారికి ఒక ఉత్తరం వ్రాశాను. రెండు నెలలైనా సమాధానం రాలేదు కాకినాడ ఐ.టి.ఐ కాలేజీలో 76-77లో స్కాలర్‌షిప్స్ పొందిన వారికి 77-78లో రెన్యూ కాలేదు. కొత్తవారికి ఇవ్వడం దేవుడెరుగు కాని పాతవారికి రెన్యూ కాలేదు. అది నేను తెలుసుకున్నాను. ఇది నిజమా కాదా తెలియచేయండి అని ఉత్తరం వ్రాస్తే రెండు నెలలు అయినా ఇంతవరకూ సమాధానం లేదు. ఇది గుడ్డి ప్రభుత్వమా అని అడుగుతున్నాను. నేను, నా అంతట నేను స్వయంగా తెలుసుకోని వ్రాశాను. దానికి సమాధానం లేదు. ఎకనమిక్ల్లిబ్యాక్‌వర్డ్ వారికి ఈ ఏడాది ఇవ్వండి అని డైరెక్టర్ దగ్గర నుండి ఇన్‌స్ట్రక్షన్స్ వచ్చాయి. ఆ డైరెక్టర్ ఎకనమికల్లి బ్యాక్‌వర్డ్ అయివుంటాడు. అలా ఇన్‌స్ట్రక్షన్స్ వచ్చాయని చెబుతున్నారు కాని ఇంతవరకూ ఇవ్వలేదు. వెనుకబడిన వారికి ప్రభుత్వం ఏమి చేసింది? స్కాలర్‌షిప్స్ ఈ ఏడాది నుండి నాలుగు వైపులు పంచటానికి కూడా మనస్కరించకపోతే మేము వెనుక బడిన తరగతుల కోసం వుట్టాము అని చెప్పడం వారి కంటిలో దుమ్ము కొట్టటానికి చేస్తున్న రాజకీయ దుష్ప్రచారం కాదని చెప్పగలరా అని అడుగుతున్నాను. ఈ విధంగా కేసులు తీసుకుంటే అనేకం వున్నాయి. ప్లాను నాన్‌ప్లానుక్రింద హాస్టల్స్ క్రింద ఖర్చు పెట్టడానికి 178 లక్షల ప్రొవిజను పెట్టారు గత సంవత్సరము ప్రొవిజను అంతే. ఈ సంవత్సరం ప్రొవిజను అంతే బడ్జెట్ స్పీచులో 22 కొత్తగా హాస్టల్సును పెడుతున్నామన్నారు. మోసగించడానికి చెప్పే మాట కాదా? డబ్బు లేకుండా హాస్టల్సు ఎట్లా పెడతారు? ఇది మంత్రమా, తంత్రమా కుతంత్రమా? ఏ విధంగా పెడుతారు? ఆ విషయం ఆలోచన చేయాలి.

ఈ ఏడాదికి సంబంధించి వెనుకబడిన తరగతులకు 880 లక్షల 82 వేలు ప్లాను ప్రొవిజను క్రింద చూపించారు. గత సంవత్సరము అదనంగా అయినా 85 లక్షల 67 వేలు యీ కేటాయింపుల క్రింద చూపించారు పోతే మిగిలింది 800 లక్షలు దానిలో కార్పొరేషన్‌కు కేటాయించింది 113 లక్షలు ఫిగర్ చూస్తే మూడు కోట్ల చిల్లర. అంకెలు విడదీస్తే బండారం బయట పడుతుంది. 113 లక్షలు కార్పొరేషను క్రింద హారతి కర్పూరము లాగా వాడించిపోయే పద్ధతిలో వినియోగిస్తున్నారు. పోతే 70 లక్షలు హాస్టళ్ళ గురించి కేటాయించారు. మిగిలిన 174 లక్షలు పాత పద్దు క్రింద వస్తున్నాయి. ఇవి అన్ని లెక్కలు చూస్తే Percentage of plan allocation is only 1.5 to the Backward Classes,

నా ఫిగర్ తప్పు అంటారా? మీ లెక్కల ప్రకారమే బేక్‌వర్డు క్లాసెన్ వారు 40 పర్సంటు వున్నారు ప్లాను ప్రకారము వారి డెవలప్‌మెంటు కొరకు కేటాయించిన డబ్బు 1.5 పర్సంటు మాత్రమే-హారతి కర్పూరము క్రింద ఖర్చు

అయ్యేది అన్ని కలిపి—వెనుకబడిన తరగతులవారిపైన ఎంత ఉదారమైన చిన్న చూపు వుందో చూడండి. అది ఆలోచించవలసిన అవసరముంది.

ఇక వుమెన్ వెల్ఫేరు, చైల్డ్ వెల్ఫేరు విషయం. సాంఘిక సంక్షేమ రంగములో తమ జీవితాన్ని అంకితం చేసుకున్న రోడామిస్త్రీగారు మంత్రిణీ. ఆ విషయం ఎవరు కాదనడానికి లేదు. సాంఘిక సంక్షేమ సేవా కార్యక్రమాలలో ఎవరికి ఆమె తగ్గిపోయేది లేదంటే అతిశయోక్తి కాదు. ఆమె ఎక్కువ అంటే కొంత మందికి కోపం రావచ్చు. కాని అందులో జరుగుతున్నటువంటి అరాచకాలు, ఆమె ఆధ్వర్యములో కూడ, ఒక్కటి తగ్గకపోతే ఏమి చేస్తున్నారు? మొన్నే నెల్లూరు జిల్లాలోని వెంకటూరు విషయం మన ముందు వచ్చింది. ఈ సమాజములో స్త్రీ జాతి గౌరవనీయమైన జాతి అని స్త్రీ జాతికి వున్నతమైన స్థానం కావాలని జీవితాన్నే అంకితం చేసుకున్న రోడామిస్త్రీగారే ఏమి చేయకపోతే యి, కా డిపార్టుమెంటును ఎవరు మరమ్మత్తు చేస్తారు? ఎవరైనా పుడుతారా? పుట్టబోతారా? అందువల్ల ఆలోచించండి. మన నిధులు దుర్వినియోగం అయి అరాచక అప్రతిష్టపాలు చేసే పరిస్థితులు లేవని చెప్పగలరా? రుజువులు చూపించు మంటారా? అది అందరికి నిగ్గుచేటు అయిన విషయం. అందరు తల వంచుకోవలసిన విషయం. అందుకని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అనాథ పిల్లలను తెచ్చి బాగు చేస్తామని సేవా సదనాలలో పెడుతున్నారు. వచ్చి చెడిపోయినవారు ఎక్కువ అవుతున్నారా, చెడిపోయి వారు బాగు అవుతున్నారా మీరే చెప్పాలి పిల్లల సంరక్షణ జాతికి పునాది. ప్రాథమిక విద్య విజ్ఞానాభివృద్ధికి ప్రధాన పునాది. అనాథ పిల్లల సంరక్షణ, స్త్రీ జాతి సంరక్షణ పవిత్రమైనవి. దాని గురించి శ్రద్ధ వహించాలి. దానిలో అరాచకాలు జరుగుతున్నాయి. సర్వే రైజు విజిట్సు చేయండి, కలక్టర్సుకు ప్రోగ్రాం యిచ్చి పెడితే సక్రమంగానే అగుపడుతవి. ఆ సంగతి మనకు తెలుసు. జాబితాలో ఎంత మంది పిల్లలు వుంటారు, అసలు ఎంత మంది పిల్లలు వుంటారో మనకు తెలుసు. ఎన్ని పాల డబ్బాలు పిల్లలకు పోతాయి, ఎన్ని బజార్లోకి వస్తున్నాయనేది తెలుసు. వాటి గురించి శ్రద్ధ తీసుకోవాలి.

కార్పొరేషన్సు విషయం మనవి చేయాలి. ఎస్. సిలకు గాని బి. సి. లకు గాని స్త్రీలకు గాని యిచ్చే లోన్సు పైన ఆరున్నర పర్సంటేజ్ యింటరెస్ట్ చార్జ్ చేస్తున్నాయి. అది దోపిడి క్రింద రాదని చెప్పగలరా? దోపిడి అవగానే పైనాన్స్ మినిస్టరుగారు నా ముఖం చూస్తున్నారు. హౌస్ కమిటీవారి రికమండేషన్సు, నిర్ణయాలు వున్నవి, 4 పర్సంటు మార్జినల్ యింటరెస్టు వేయాలని వుంది. మార్జినల్ ఫార్మర్సు, స్మాల్ ఫార్మర్సు అని ఏవో సిద్ధాంతాలు చెబుతారు. మార్జినల్ ఎందుకు సూట్ కాలేదు? ఇకనైనా మార్జినల్ యింటరెస్ట్‌తో లోన్సు యిప్పించేదానికి పూనుకోవాలి.

Census of Backward classes to be taken through the Bureau of Economics and the Government of India does not undertae this task

అన్ని వుద్యోగాలు బేక్‌వర్డ్ క్లాసెస్ వారికి, హరిజనులకే పోతున్నాయి, వారే బ్రతుకుతున్నారు అంటున్నారు. మీరు లెక్కలు తీయండి. హరిజనులలో గాని, గిరిజనులలో గాని బేక్‌వర్డ్ క్లాసెస్ వారిలో గాని ఓవర్ రిప్రజంటేషను వుంటే నోటీసు డివ్వకుండా డిస్మిస్ చేసే రూలు పెట్టినా మాకు అభ్యంతరం లేదు. ఒక డిపార్టుమెంటులో అయినా ఓవరు రిప్రజంటేషను వుండేమో చూడండి తిరుపతి దేవస్థానములోనే దిక్కు లేదు ఎక్కడ చెప్పగలరు? రిజర్వేషను వుంది ధర్మం పాటిస్తున్నామని చెబుతారు, ఎక్కడ? ఆ సూత్రాన్ని ఒప్పుకోము తిరస్కరిస్తాము అంటే చెప్పండి, మాకు అభ్యంతరం లేదు. చేతనైతే సాధించుకుంటాము లేకపోతే మీకు బానిసలుగా పడి వుంటాము. ధర్మం చేస్తున్నామని చెబుతూ అమలు చేయడములో వక్రంగా వ్యవహరించడం కంటే ప్రజాద్రోహం, పంచమహాపాతకం మరొకటి వుండదని మనవి చేస్తున్నాను ప్రమోషను విషయములో కూడ రిజర్వేషను ఆలోచించకతప్పదు. మంత్రివర్యులకు వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. పూర్వము కర్నూలులో ప్రభుత్వం వున్నప్పటి రికార్డును పరిశీలించండి. రిజర్వేషను ప్రిన్సిపుల్ ప్రమోషన్సులో అమలు పెట్టవచ్చునా లేదా అనే దాని మీద రెండు రోజులు చర్చించి పూర్వపు ఆంధ్ర ప్రభుత్వం తీర్మానం చేసింది. సెక్రటేరియటు యావత్తులో కూడ ప్రమోషన్సులో రిజర్వేషను పెట్టినంతమాత్రాన పరిపాలనా పటుత్వానికి ఏ లోపం రాదని ఏకగ్రీవంగా తీర్మానం ఉంది. దాని గురించి చర్చ నడిపించినవాడిని 1-10 P.M,
నేను గాబట్టి స్పష్టంగా మనవి చేస్తున్నాను. మీరు విచారించండి. మినిమం కండిషన్సు శాటిస్‌ఫై చేసినవారికి మీరు రిజర్వేషను ఇస్తారు. కండిషన్సు శాటిస్‌ఫై చేయకుండా ఒక వేరు చెప్పినంత మాత్రాన ఇస్తున్నారా? స్కాలర్‌షిప్స్ ఎవరికి ఇస్తున్నారు? పాస్టీ సర్టిఫికేటు ఇచ్చిన వారికి ఇస్తున్నారు, ఆ సర్టిఫికేట్సులో మోసాలు ఉన్నాయా లేవా అంటే ఉన్నాయని చెప్పవలసిన పూచి మా మీద ఎక్కువ ఉందని మనవిచేస్తున్నాను. మేము రుజువు చేస్తున్నాము. బోగస్ సర్టిఫికేట్సు వస్తున్నాయి. కాపుకు కొండకాపులని, రెడ్డికి కొండ రెడ్డులని తీసుకొని వస్తున్నారు. 800 ఎకరాలు ఉన్న భూస్వామి మనుమడు కాని లేక సంవత్సరానికి 10 వేలు 20 వేలు రూపాయలు ఇన్‌కంటాక్సు కడుతున్న వ్యాపారి మేనల్లుడు కాని బీదవాడు అని సర్టిఫికేటు తెచ్చి ఇస్తూ ఉంటే అది ముద్దు పెట్టుకుంటున్నారు. దానినే ముందు శాంక్షను చేస్తున్నారు. ఇది కాదంటారా? ఆ సర్టిఫికేట్సు మీద చర్య తీసుకోమని అంటే తీసుకున్నారా? అదివరకు ఆంధ్ర గవర్నమెంటు స్థాయిలో ఒక ఇన్‌స్ట్రక్షను ఉంది; దొంగ సర్టిఫికేటు ఇచ్చినవాడికి, తెచ్చినవాడికి ప్రాసిక్యూషను పెట్టమని ఉంది. అవసరమైతే యాక్టును సవరించి కనీసం ఒక నెల రోజులు నాలుగు గోడలమధ్య విశ్రాంతి ఇప్పిస్తే అంతటితో ఈ రోగం బాగు పడుతుంది నిజంగా పేదవాడికి సర్టిఫికేటు దొరకదు. అతనికి తెల్ల చొక్కావాళ్ళు తెలియరు కదా. తెల్లచొక్కావాడు చెబితేకాని తహశీల్దారు కరడు కదా. లేకపోతే చేబులు వైనో, క్రిందో బరువు పెట్టాలి. బరువు పెడితేకాని సర్టిఫికేటు రాదు.

నిజంగా పేదవారికోసం పెట్టినది పేదలకు దొరకకుండా దోపిడీ జరుగుతున్నదనే సంగతి అందరికీ తెలుసు ఎందుకు చూస్తూ ఊరుకొంటున్నారు? పేదవారి మీద అభిమానం ఉంటే, విశ్వాసం ఉంటే ఎందుకు ఈ పరిస్థితిని చక్కదిద్దరు? ఇది చిన్న విషయం కాదు. దీనిని తోసిపేయకుండా సీరియస్‌గా ఆలోచించాలి. పేదవారికి ఇచ్చిన అవకాశాన్ని ధనవంతులు దోచుకునే ప్రయత్నం ఎక్కడ జరిగిందో అక్కడ కఠినమైన చర్య తీసుకొనడానికి మీ రూల్స్‌ను సవరిస్తే కాని తీసుకోలేరని మనవిచేస్తున్నాను. నేను ఉన్న కొంతకాలంలో కొంతవరకు ప్రయత్నం జరిగి ఆగిపోయింది. అందువల్ల దానిని సవరించవలసిన అవసరం ఉంది. లేకపోతే ఈ తప్పుడు పద్ధతిని అరికట్టలేరని మనవిచేస్తున్నాను.

ఇప్పుడు హరిజనులకు సంబంధించి కాంపెటెటివ్ ఎగ్జామినేషన్సుకు—ఐ.ఎ.ఎస్ ఎగ్జామినేషన్సుకు కోచింగ్ ఇవ్వడానికి ఒక ఇనిస్టిట్యూషనును మీరు ఏర్పాటు చేసారు. అలాగే బ్యాక్‌వర్డు క్లాసెస్‌లోని పేద పిల్లలకు కూడా యూనివర్సిటీలో కొంత అవకాశం కల్పించబడింది. కాని అది చాలదు. వారు కూడా సాంఘిక స్థాయికి, ఆర్థికస్థాయికి రావాలంటే రీజినల్ ఇనిస్టిట్యూషన్సును ఏర్పాటు చేయాలి. తెలంగాణా రీజియన్‌కు ఒకటి, అంధ్రా రీజయనుకు ఒకటి, రాయలసీమ రీజియన్‌కు ఒకటి ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఆ విధంగా చేసినప్పుడు కొంత వరకు న్యాయం చేసినవారం అవుతామని మనవి చేస్తున్నాను. సెంట్రల్ సెక్టారులో కూడా బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు రిజర్వేషను ఉండాలని మన ఆంధ్రా ప్రదేశ్ పూర్వపు గవర్నమెంటు వారు ఒక రికమెండేషను చేసి ఉన్నారు. అది ఇప్పుడు పర్‌స్యూ చేయమని కోరుతున్నాను. కేంద్రంలో జనతా పార్టి ఉంది కదా మీరు వెళ్లి అక్కడ చెప్పకూడదా అంటారు. ఎవరు తప్పు చేసినా తప్పు అని చెప్పే బాధ్యత జనతా పార్టియొక్క ప్రధానమైన సూత్రం. అందువల్ల మీ ప్రభుత్వం ఒక స్టాండు తీసుకున్నది కనుక దానిని పర్‌స్యూ చేయండి. మా స్థాయిలో మేము అ కార్యక్రమం ప్రారంభించి ఉన్నాము. ఈ రిజర్వేషన్సులోని ఆర్టికల్ 330 చదివితే తెలుస్తుంది అందులో కొన్ని చేయబడిన వాగ్దానాలు ఉన్నాయి. రాజ్యాంగ చట్ట నిర్మాతలు, రచయితలు షెడ్యూల్డు కాస్ట్, ట్రైబ్సుకు సంబంధించి షల్ అనే పదం ఉపయోగించారు. వెనుకబడిన తరగతులకు ఇవ్వవలసిన సౌకర్యాల గురించి చెప్పవలసిన ఆర్టికల్‌లో మె అనే పదం ఉపయోగించడం జరిగింది. అందుచేత ఈ 30 సంవత్సరాలు కూడా అలాగే ఉండిపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఉన్న కాస్త సౌకర్యం రద్దు అయింది. వెనుకటి కాంగ్రెస్ గవర్నమెంటులో, స్వరాజ్యం రాకముందు కేంద్రీ ప్రభుత్వంలో ప్రతిసంవత్సరం వెనుకబడిన తరగతుల జాబితాలు ప్రకటించే ఆచారం ఉంది. ఆ ఆచారం 1957వరకు నడిచింది. ఆ ఆచారం ప్రకారం వారు ఒక సౌకర్యం ఇచ్చేవారు. ప్రతిభతో పరీక్ష పాసైన వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఉన్నత విద్యనభ్యసించుటకు కాని విదేశాలకు వెళ్లి నైపుణ్యం సంపాదించే విద్య నేర్చుకొనడానికి కాని ప్రత్యేకమైన స్కాలర్‌షిప్స్ ఇచ్చే పద్ధతి 1957 వరకు ఉండేది. ఆ ఉన్న సౌకర్యాన్ని రద్దు చేసారు.

వెనుకబడిన తరగతుల జాబితాల ప్రకటన కూడ 1955వ సంవత్సరంనుంచి కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అప్పుడు కాంగ్రెస్ హయాము ఉండేది. దానిని పునరుద్ధరించడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. కేంద్రంలో కాంగ్రెస్ మంత్రిగా ఉన్న వంజాబురావు దేశముఖ్ నాయకత్వాన అయితేనేమి, బాబూ జగ్జీవన్‌రామ్ నాయకత్వాన అయితేనేమి దానిని పునరుద్ధరించడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి కాని ఫలితం మాత్రం సాధించలేక పోయారు. ఇప్పుడు కేంద్రంలో జనతా పార్టీ అధికారంలో ఉంది కనుక దానిని కదిపివుచ్చాలని మాకేమీ లేదు జనతా పార్టీ ఎన్నికల ప్రణాళిక మీరు పరిశీలిస్తే తెలుస్తుంది కాకాకాలేల్కర్ సిఫారసులను అమలు పరుస్తామని, వెనుకబడిన తరగతుల వారికి రాజ్యాంగ చట్టంలో కూడుపరచిన హామీలను అమలు పెడతామని ఎన్నికల ప్రణాళికలో స్పష్టంగా ఉందని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో ఇదివరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అమలు పెట్టాడానికి తిరిగి ప్రయత్నం కొనసాగించాలని ఈ సభద్వారా కోరుతున్నాను.

ఎన్‌రోల్‌మెన్స్ ఇన్‌క్రీజ్ గురించి చాలా ఆందోళన ఉంది. పబ్లిక్ ఎగ్జామినేషన్సులో ఫస్ట్ ఇన్ ది ఫస్ట్ క్లాస్ వస్తే ఎన్‌రోల్‌మెన్సులో మిస్ అయిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఈ పరిస్థితి ఎందుకు రావాలి? మన విద్యా సంస్థలలో పేపర్లు వ్రాస్తున్న వారిలో కాని దిద్దుతున్న వారిలో కాని లోపం ఉందని అంటారా? లేకపోతే ఆక్కడ ఫస్ట్ ఇన్ ది ఫస్ట్ క్లాస్ ఏమిటి? ఇక్కడ ఫస్ట్ ఇన్ ది మినిమం క్లాస్ ఏమిటి? దీనివల్ల వెనుకబడిన తరగతులవారికి; హరిజనులకు, గిరిజనులకు చాలా ప్రతిబంధకాలు ఏర్పడుతున్నాయి. కాబట్టి దానిని పునఃపరిశీలన చేయాలని కోరుతున్నాను.

రిజర్వేషన్సు గురించి ఒక మాట మనవిచేస్తాను షెడ్యూల్డు కాస్ట్, షెడ్యూల్డు ట్రైబ్సు వారికి కేటాయించిన ఉద్యోగాలకు సరిపోయేటటువంటి క్యాండిడేటు లభ్యం కాకపోతే ఆ స్థానం ఖాళీగా ఉంచాలనే ఒక నిబంధన అమలులో ఉంది. నేను తప్పు అయితే దిద్దవచ్చు. హరిజనులకు, గిరిజనులకు కేటాయించిన ఉద్యోగాలకు ఇంటర్‌వ్యూలో అర్హులు అయినవారు దొరకనప్పుడు ఆ స్థానం ఇంకొకరికి బదిలీ చేయకూడదు. అది ఖాళీగా ఉంచి మరొక ప్రయత్నం చేయాలని రూల్సు ఉన్నాయని అనుకొంటున్నాను. కాని బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికి ఆ పద్ధతి లేదు. ఎందుకు లేదు? బ్యాక్‌వర్డు క్లాసెస్ వారు బ్యాక్‌లో ఉండాలని మంత్రిగారి ఉద్దేశమై ఉండవచ్చు. అంతకన్నా నేను ఏమి చెప్పగలను? ఆ అవకాశం వీరికి ఎందుకు ఇవ్వకూడదు?

మార్కుల గురించి ఆలోచిస్తే బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు 40% ఉండాలని అంటున్నారు షెడ్యూల్డు కాస్ట్, షెడ్యూల్డు ట్రైబ్సుకు 30% మార్కులు ఉంటే వారి కేసు కన్సిడర్ చేయవచ్చు అంటున్నారు. ఈ వ్యత్యాసం ఎందుకుండాలి? దానికేమైనా కారణం ఉందా? నేను తప్పు అయితే కావచ్చు, తిరు

కుంటాను ఇది డిస్క్రిమినేషను అవుతుందో, కాదో మీరు ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

1-20 p.m. అధ్యక్షా, హాస్టల్స్ గురించి నేను ఒక మాట మరచిపోయాను. హాస్టల్స్‌లో కాస్మటిక్ చార్జెస్ క్రింద చాల తక్కువ డబ్బు కేటాయించారు ఆ డబ్బుతో ఏ వస్తువు కూడా ఈ లోకములో దొరకదు. ఒక హాస్టల్‌లో కాస్మటిక్ చార్జెస్ క్రింద ఒక విద్యార్థికి రెండు రూపాయలు కేటాయించారు ఈ రెండు రూపాయలకు సబ్బులుగాని నూనెలుగాని కొనుక్కుని వారు శిరస్సు ఒళ్లు అంతా మర్దన చేసుకొని ఇంటిలో పడుకోవచ్చు రెండు రూపాయలతో ఏ వస్తువైనా మంత్రిగారు తెప్పించి ఇస్తారా? మంత్రిగారు ఆ కంట్రాక్టు తీసుకొని వారికి ఆ రెండు రూపాయల క్రింద నూనె సబ్బు సప్లయి చేస్తే నాకు అభ్యంతరము లేదు. అందువల్ల దయచేసి వారు ఇవి అన్నీ చూడాలి, ఇప్పుడు పావర్టీ సర్టిఫికేటుకి 8000 రూపాయలు ఉన్న స్లాబుని 6000 వరకు పెంచారు. కొంతవరకు సంతోషం. సగము వరకు నేను అభినందిస్తున్నాను ఎందుకంటే ఎకనామిక్ స్టాండర్డు 9000 నిర్ణయించినా మీరు పావర్టీ సర్టిఫికేటుది 8000 ది 6000 కి పెంచారు, కాబట్టి సగమే నేను అభినందిస్తున్నాను. కాని ఈ రెండు రూపాయలు ఎందుకు పెంచరు? కనీసం 5 రూపాయలు పెట్టండి. 5 రూపాయలు పెడితే వారు వారము రోజులకి సరిపోయిన నూనె సబ్బు తెచ్చుకోగలుగుతారు. కాని రెండు రూపాయలే ఉంచితే న్యాయంకాదు. ప్రయివేటు హాస్టల్స్‌కి ఓవరు హెడ్ చార్జెస్ క్రింద అక్కడక్కడ కొన్ని గ్రాంట్సు ఇస్తున్నాము. ఈ ఓవరు హెడ్ చార్జెస్‌కి ఇస్తున్న గ్రాంటు ఇది ఓవరు హెడ్‌గా అయిపోతున్నదో లేకపోతే అక్కడ ఉన్నటువంటి విద్యార్థుల యొక్క హెడ్స్ మీదకు వస్తున్నదో కొంచెము దయచేసి పరిశీలించమని నా మనవి. మీరు ఏ ఉద్దేశము గురించి ఆ డబ్బు ఇస్తున్నారో ఆ ఉద్దేశం ఇక్కడ నెరవేరుతోందా లేదా అని పరిశీలన ఉండాలి. లేకపోతే మనం ప్రభుత్వం అని చెప్పుకోవడం పొరబాటు అంచేత ఓవరు హెడ్ చార్జెస్‌కి మీరు తక్కువే ఇస్తున్నారుగాని, ఇచ్చిన తక్కువ కూడా వారికి దక్కడం లేదు అందువల్ల దీనిని గురించి మీరు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. హాస్టల్స్‌లో 50 రూపాయలు పెరు హెడ్ ఇస్తున్నారు నేను అనేది ఏమంటే 50 రూపాయలు పెర్ హెడ్ ఇచ్చే బదులు ఆ 50 రూపాయలు దానిలో ఎంత మిగులుతాదో అది మీరు ఉంచుకోవచ్చును మీరే హాస్టల్స్ నడిపించి బోర్డు పెట్టకూడదా? మీరు ఎందుకు నడపకూడదు? 50 రూపాయలు తిండికి సరిపోతుందా? ఆర్థిక మంత్రిగారిని చెప్పమనండి. ఆయన కూడా ఒప్పుకోరు 50 రూపాయలు చాలదు అని వారే చెప్పారు. షెడ్యూల్డ్ కాస్టు షెడ్యూల్డ్ ట్రయిబ్స్ వారికి ఒకటవ తరగతి చదివే వాళ్ళకు కూడా స్కాలరుషిప్‌లు ఇవ్వడానికి ప్రభుత్వం ఒప్పుకుంది కాని ఆ ధర్మం బ్యాక్‌వర్డు క్లాసువాళ్ళకి కూడా పెడితే బ్యాక్ వర్డు క్లాసు వారు బరువు మోయలేరని ఏమో పెట్టడం మానివేసింది. బ్యాక్‌వర్డు క్లాసు వారికి 1వ తరగతి నుంచి స్కాలర్‌షిప్స్ పెంచడాని ఎందుకు అంగీకరించలేదు. ఇద్దరు మంత్రులు కూడా ఈ చర్చ సమయంలో ఇక్కడ ఉన్నందుకు సంతోషంగా ఉంది

గాని ఫలితం కనబడాలి. ఫలితం ఉండాలి. ఫలితం లేకపోతే ఎట్లా? మీ ఇద్దరూ సంప్రదించుకున్నా-జేబులు ఖాళీ అంటున్నారు. కావాలంటే ఇసుక తెచ్చి జేబులో వేయమంటే వేస్తాను. నాకు ఏమి అభ్యంతరము లేదు. ఈ విషయం వారు కొంచం ఆలోచించాలి. బ్యాక్‌వరడు క్లాసువారికి కూడా 1వ తరగతి నుంచి స్కాలర్‌షిప్పులు ఇచ్చే పద్ధతి అసలు పెట్టకపోతే, ఇది అయిన ఇవ్వకపోతే వ్యత్యాసం చూపినవారు, డిస్క్రిమినేషన్ చూపించినవారు అవుతారని అది కన్‌ఫరమ్ చేసుకొని సర్టిఫికెట్ కావాలి అంటే మేము యిప్పిస్తాము. వారు అటువంటి పరిస్థితికి రారని నా నమ్మకం. నేను రివిటిషన్ అయినా గాని, రివిటిషన్ అయితే ఉమించాలి, కార్పొరేషన్స్ క్రింద ఏదో కొంత డబ్బు కేటాయిస్తున్నారు. కేటాయించిది వారికి దక్కకుండా దుర్వినియోగం అవుతోంది. అన్ని కార్పొరేషన్స్‌లోనూ ఇది ఉరుగుతోంది. ఇచ్చిందే తక్కువ. కనీసం ఆ తక్కున అయినా ఎవరి గురించి ఇస్తున్నారో వారికి దక్కించే పద్ధతి చూడండి అని నా మనవి. ఇది జరగాలి అంటే ఈ కార్పొరేషన్ల యొక్క రైనందిన ఖర్చులు మంచి చెడ్డలు వాటిని చూసే అవకాశం ఈ ఎసంబ్లికి కలిగేట్లుగా ఈ కార్పొరేషన్ ఎవరి కొరకు పెట్టారో వారికి ఉపయోగించ బడేట్లు చట్టాన్ని సవరించాలని మనవి చేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. సుందరరామయ్య (అల్లూరు):—అధ్యక్షా, గౌరవనీయులు సోషల్ వెల్ఫేరు మినిష్టరుగారు ప్రవేశ పెట్టిన డిమాండ్సుని గౌరవనీయులు అచ్చన్నగారు చాలా నిశితంగా విమర్శించారు. అయినా విమర్శ ఉండాల్సిందే. పరుగెత్తే గుర్రాన్ని కాకపోతే ఇంక ఏ గుర్రాన్ని కొడుతారు? అందుకని ఏదో వీలు ఉన్నంతలో చేయడానికి ముందుకు వచ్చినప్పుడు ఇప్పుడు విమర్శ చాలా అవసరం. ఈ విమర్శలతో ఇంకా పకడ్‌బందిగా చేసుడానికి వీలవుంటే చేసుకోడానికి ఎంతైనా ఉంది. ఇళ్ళ స్థలాల గురించి గౌరవనీయులు అచ్చన్నగారు చెప్పినట్లు ఈ సెగ్రిగేషన్ అనేది ఇది సోషల్ వెల్ఫేర్ కంటే ఎకనమిక్ వెల్ఫేరు అనే పేరు సెగ్రిగేషన్ చేసి ఉంటే బాగుండేదేమో గాని సోషల్ వెల్ఫేరు అనే డిపార్టుమెంటు పేరు క్రింద సెగ్రిగేషన్ చేయడం బాగుండదు. The stress and the focus is being give on economic welfere rather then on social welfare. Let the stress be given on social welfare, కనీసం కొత్త కాలనీస్ ఏర్పడేప్పుడు ఏ కులానికి సంబంధించినవారు అయినా ఇళ్ళు అన్నీ ఒక కాలనీలో అందరూ కలిసి ఉండేట్లుగా ఏర్పాటు చేయాలని నేను మంత్రిగారిని కోరుతూ ఉన్నాను.

శ్రీ గౌతు లచ్చన్న:—బ్యాక్‌వర్డ్ క్లాసు వారి చదువు సంధ్యలవల్ల మీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఎంత డబ్బు అయినా ఖర్చు పెడతాము అంటున్నారు. అధ్యక్షా, మీకు తెలిసిందే. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో ఒక అప్పర్ ప్రయిమరీ స్కూలు హైస్కూలుగా ప్రమోటు చేయాలి అంటే, దాని యొక్క ఉపాధ్యాయులకు అయ్యే జీతభత్యాలు చెల్లించుకుంటాము అంటే మేము ప్రమోట్ చేయడానికి వీలు లేదు అన్న నిబంధన ఇప్పుడు అమలులో ఉంది. దీనివల్ల అనేక డిక్లేర్డ్ బ్యాక్‌వర్డ్ క్లాసు ఏరియాలో, పోని అంతకి కాకపోయినా డిక్లేర్డ్ బ్యాక్‌వర్డ్ క్లాసు ఏరియాలో ఈ ఉన్నత పాఠశాల అన్నవి విద్యావకాశం కలిగించడానికి ఆ నిబంధన రద్దు చేయించడానికి ఆర్థిక మంత్రిగారు విద్యామంత్రితో సంప్రదించి ముఖ్యమంత్రిగారిని ఒప్పించి వెంటనే త్వరగా ఆర్డర్లు పంపించాలి. దీనిని ప్రయత్నించమని ఒక మనవి. అధ్యక్షా, గ్రామాలు ఉన్న దగ్గర మెయిన్ విలేజి హరిజన వాడ మధ్యలో స్థలం ఉన్న దగ్గర ఇవి రెండూ కలుపుతూ ఏకము చేస్తే బాగుంటుందిగాని మెయిన్ విలేజి వైపుకు కాకుండా వేరే ఇంకొక వైపుకి హరిజనవాడను పెంచడంగాని కొత్త కాలనీలు పెంచడంగాని ఇది సయోధ్యగా అందరూ కలిసి ఉండడానికి వీలు కాకుండా ఉంటుందని చెప్పి నా అభిప్రాయము. నాకు తెలిసినంతలో నెల్లూరు జిల్లాలో ఒక ఊరిలో హరిజనవాడకు ఒక ప్రదేశము ఇంకా బ్యాక్‌వర్డ్‌క్లాసుకి ఊరివైపుకి ఎక్స్‌టెండు చేస్తూ ఒక ప్రదేశము ఇవ్వడము జరిగిందని నాకు వార్త వచ్చింది. అది ఎంతవరకు నిజమో నేను మళ్లీ కన్‌ఫరమ్ చేసి చెబుతాను. ఈ విధంగా రెండు ప్రక్కల పెంచుతూ సెగ్రగేషన్ ఎక్కువ చేస్తూ ఉండడం సౌఖ్యముకాదని మనవి చేస్తున్నాను ఆ తరువాత లో లైయింగు ఏరియాస్ గురించి అది నివాసయోగ్యంలో తయారు చేయడానికి కావలసిన సదుపాయాల గురించి ఒక కోటి రూపాయలు కేటాయించినట్లుగా ఇక్కడ చెప్పినారు. కోటి రూపాయలు చాల తక్కువ ఎమౌంటు. అయినా ఇది కో ఆర్డినేట్ చేసి వర్కు చేస్తే ఈ కోటి రూపాయలు కూడా సరిపోవచ్చు. ఇప్పుడు

పెర్క్యులేషన్ టాంక్సు పెడతాము అని చెప్పి మన పంచాయతిరాజ్ మంత్రిగారో ఎవరో అన్నట్లు నాకు గుర్తు. ఈ పెర్క్యులేషన్ టాంక్సు దీనితో కలిపి విలేజి ప్రక్కననే పెర్క్యులేషన్ టాంక్సుత్రవ్వి ఆ మట్టిని ఈ కాలనీ లెవెలప్ చేయడానికి ఉపయోగిస్తే ఈ కోటి రూపాయలతో పెర్క్యులేషన్ టాంకు వస్తుంది, లెవెలప్ అవుతుంది. అ దువల్ల అలాంటి కోఆర్డినేటెడ్ ప్రోగ్రాం చేస్తే ఈ ఇళ్ళ స్థలాలకు అనువైన స్థలాలు లెవెలప్ చేయడానికి వీలు ఉంటుంది. ఉపాధి కల్పన గురించి చాల వరకు కేవలం ట్రాయినింక్ సెంటర్స్ అయితేనేమి ట్రయినింగు కం ప్రొడక్షన్ సెంటర్స్ అయితే నేమి చేయడానికి కొన్ని పథకాలు ఏర్పరచినారు. కాని ఈ రోజు పెట్టిన ఉపాధికల్పనలో కొన్ని స్కీమ్స్ సబ్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎంప్లాయిమెంటుగా ఉంది గాని క్రియేషన్ ఆఫ్ న్యూ ఎంప్లాయిమెంటుగా లేదు. సబ్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎంప్లాయిమెంటు ఉపాధికల్పన క్రిందికి రాదు. అలాంటివి తీసివేసి నిజముగా క్రియేషన్ ఆఫ్ ఎంప్లాయిమెంటుకి వచ్చే స్కీమ్సు ఇందులో పొందుపరచాలి అని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ఉపాధి కల్పన, విద్యా ఈ రెండూ ఒకటిగా సమన్వయం చేసి హైస్కూలు, జూనియర్ కాలేజిలలో ఈ ట్రయినింగ్ సెంటర్సు పెట్టి, ట్రయినింగ్ కమ్ ప్రొడక్షన్ సెంటర్సుగా వాటిని డెవలప్ చేసి, ఒక పిల్లవాళ్ళు చదివేవారికి ట్రయినింగ్ ఇవ్వడం, ఇంకో పిల్లవాళ్ళు నిరుద్యోగులుగా ఉన్న చదువుకున్న వారికి ట్రయినింగ్ ఇవ్వడం చేయాలి, అట్లాగే ప్రొడక్షన్ సెంటర్సులో కూడా ఒక పిల్లవాళ్ళు ఉండే విద్యార్థులకు పనిచేసి వాళ్ళ జీవనోపాధి సంపాదించుకోడానికి అనువైన పద్ధతి నెరపాలి, ఇంకో పిల్లవాళ్ళు నిరుద్యోగులుగా ఉన్న వారికి అందులో ఉపాధి కల్పన చేయాలని కోరుతున్నాను. ఇలో చేస్తే విద్యార్థులు ఊరికే వాళ్ళు ఏదో ఇస్తున్నారు. మనం తీసుకొంటున్నాము అని అనుకోకుండా మేము పనిచేస్తున్నాము సంపాదించుకొంటున్నాము, మాకు ఇది చెందింది అనే మానస్తత్వం డెవలప్ అయి ఎంతో ఆత్మవిశ్వాసంతో వారు కాలేజీల నుంచి బయిటకి వస్తారు. Let them live as good citizens, We provide the base for the development of their activities.

1-33 p.m

MR. Deputy Speaker :—The house now stands adjourned to meet again at 4 P.M. To-day.

The House then adjourned till 4-00 p.m,

(The House reassembled at 4-00 p.m.)

(Mr. Deputy Speaker in the Chair)

ANNUAL FINANCIAL STATEMENT (Budget) for 1978-79

Voting of Demands for grants.

Social Welfare, Tribal Welfare, Women child Welfare, Tourism

(Discussion continued)

శ్రీ జి. సుందరరామయ్య :— అధ్యక్షా, నేను సాంఘిక సంక్షేమ శాఖలోని విద్యా బోధన గురించి మాట్లాడుతున్నాను. మనం సాంఘిక సంక్షేమాన్ని, విద్యార్థి దస నుంచే తీసుకోవాలన్నదే మన మంత్రిగారి ఆకాంక్ష, ఆశ కూడా. విద్యార్థి దశలోనే చిన్నతనం నుంచి ఒక కరేజ్ అండ్ ఫెయిత్ ఇన్స్టిల్ చేయకపోతే పెద్దయిన తరువాత వచ్చేది కాదు మనము హైస్కూల్సు అయితే నేమి, జూనియర్ కాలేజీలు అయితే నేమి పెట్టిన ఆ పరిసర ప్రాంతాలకు దగ్గర లోనే ఇండస్ట్రియల్ ట్రైనింగు కమ్ ప్రొడక్షన్ సెంటర్లను ఓపెన్ చేస్తే బాగుంటు దని నా అభిప్రాయం. స్టూడెంట్సుకు ఇచ్చే స్టయిఫండు వారు కొంతవరకు తరిఫీదు అయి ప్రొడక్షనులో స్కిల్ పనిచేసి, కనీసం ఒక రూపాయి పని చేసినా అది రెండు రూపాయలుగా వేసి ఇవ్వవచ్చు కాని ఏమీ లేకుండా స్టయిఫండు ఇస్తూంటే అది ఏదో ఊరికేనే వచ్చేది అనే భావం తప్ప ఎవరికైనా పెరఫార మెన్సులో సాటిస్ఫేక్షన్ ఉండదు. అందుకనే ఏదో ఒక రూపాయి విలువయిన పనిచేసినా రు. 10 శాస్తే మిగిలిన రు. 9 సబ్సిడీ అనుకుంటే బాగుంటుంది. దాని వల్ల పనిచేసే ఆ కుర్రవాడికి మొదటి నుంచి నేను పనిచేయాలనే మన స్తత్వము, ఫలానాది డెవలప్ చేసుకోవాలనే శ్రద్ధ కలుగుతుంది. అలాంటి మన స్తత్వము డెవలప్ చేయడానికి సాంఘిక సంక్షేమ శాఖవారు ఈ విధమైన కృషి చేయాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు రూరల్ ఇండస్ట్రియలైజేషన్ ఉంది. తరువాత టెక్నికల్ ట్రైనింగ్ ఉంది విద్యా బోధన ఉంది. వీటికి అన్నిటి సమన్వయ పరచి సాంఘిక సంక్షేమ శాఖ ఒక కోఆర్డినేటెడ్ డిపార్టుమెంటుగా ఈ ఫండ్సు అన్నీ ఒక తీరుగా ఉపయోగించిన రోజున ఇలాంటి పథకానికి ఆస్కారము ఉంది. స్టూడెంటు దశలో పిల్లలకు ఒక యూనిఫారమ్ పెట్టి తారతమ్యాలు లేకుండా అందరికీ ఒకే యూనిఫారమ్ వేస్తే ఇన్ఫీరియర్, సుపీరియర్ కాంప్లెక్స్సు లేకుండా వారి మన స్తత్వము డెవలప్ కావడానికి అస్కారం ఉంటుంది. ఇలాంటి యూనిఫారమ్సు కూడా అదే ట్రైనింగు సెంటర్లలో కాని ప్రొడక్షను సెంటర్లలో కాని యూనిఫారమ్సు తయారుచేయడానికి పిల్లలకు పని కల్పించవలసి ఉంటుంది. ఇలాంటిది చేసేటప్పుడు మనము పూర్తిగా స్టూడెంట్సుకు ఉపాధి కల్పన రూపంగా కాకుండా వేజెస్‌గా ఇచ్చినట్లుగా మనము అనుకుంటే స్టూడెంటు తన ఎచీవ్‌మెంటు గురించి గర్వపడడానికి వీలుగా ఉంటుం దని చెబుతున్నాను. ప్రొడక్షన్ సెంటర్లలో ప్రొడ్యూస్ అయ్యే మిగతా వస్తువులు మార్కెటు చేయడానికి ఒక ఫండు తయారుచేసి మన సాంఘిక సంక్షేమ

శాఖవాలు మిగతా డిపార్టుమెంట్సుతో అయితేనేమి, మిగతా ఆర్గనైజేషన్సుతో అయితేనేమి వీటిని సప్లయి చేయడానికి ఒక చిన్న ఆర్గనైజేషను సెటప్ చేస్తే బాగుంటుంది.

లిడ్‌కేప్ ఎడ్వయిర్ సైజుమెంట్సు మాత్రము చాలా బ్రహ్మాండంగా ఉంటున్నాయి. కాని వారి కార్యక్రమాలు గ్రామసీమలకు పోయి అక్కడ డెవలప్ కావడం లేదు. అందుకని లిడ్‌కేప్ ఆర్గనైజేషను గ్రామసీమలదాకా వ్రాకాలని నేను కోరుతున్నాను.

మిగులు భూములు అనేవి చాలా వరకు ఎక్కువభాగం—ఇంతవరకు వాటిని ఏ విధంగానూ డెవలప్ చేయకుండా ఉన్నవి ఉన్నాయి. వాటికి పెట్టారుకురు. 590 డెవలప్‌మెంటుకు ఇస్తున్నారు. ఇది ఎందుకూ చాలదు. ఇలాంటి చాలీచాలని ఎమౌంటు ఇచ్చే దానికిన్నా ఒక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషను, ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లాంటిది. అగ్రికల్చరర్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ పేరుతో ఏర్పాటు చేసి దానికి అప్పచెప్పి డెవలప్‌చేస్తే బాగుంటుంది. ఇలాంటి నదీపాయం కలుగచేసి నీటిని అటువంటి కార్పొరేషన్‌కు పొండోవర్ చేయాలని నేను కోరుతున్నాను, ఈ స్థలాలగురించి నేను ప్రొద్దున చెప్పిన విషయం కన్‌ఫరమ్ చేసుకొన్నాను. నెల్లూరు జిల్లాలో ఒక గ్రామములో అది జరుగుతోంది. హరిజనులకు ఒకవైపు మిగతా వెనుకబడిన వర్గాల వారికి ఇంకొక వైపు చేసున్నారు. ఇలాంటివి అరికట్టి ఎలాంటి సెగ్రగేషన్ జరిగిన అన్‌టచ్‌బిలిటీ పట్టు క్రింద పనిష్ చేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ, రాజారామ్ (బుగ్గారం)—సాంఘిక సంక్షేమ శాఖ పద్దులపై నిర్ణయించిన డిమాండును నేను బలపరుస్తూ అందులో కొంత పెచ్చించాలని, పరిపాలనలో కొన్ని సవరణలు చేయాలని చెప్పి సూచనలు చేయదలచు కొన్నాను. ప్రభుత్వ స్థాయిలో ఈ సాంఘిక సంక్షేమ శాఖ అతి ముఖ్యమైనదని దీనిని చాలా ధైర్యముతో చాలా ఓర్పుతో నిర్వహించవలసిన అవసరం ఉన్నది. గత 25, 30 సంవత్సరాల నుండి ఈ సాంఘిక సంక్షేమ శాఖ పద్దులను ఏదో ఒక మంత్రికి అదనముగా ఇస్తూ వచ్చారు. ఏదో కొంత బడ్జెటు ఇస్తూ నిర్వహించడం జరుగుతూ ఉన్నట్లు అర్థమౌతోంది. మేము ఎన్నో అంశములపై బయట ఉండగా మాట్లాడే అవకాశం ఈ శాసన సభకు వచ్చాక వచ్చిన అభిప్రాయాలను మీ ముందు పెట్టాను. అయితే దేశమంటే మట్టి కాదోయ్ అని మనుష్యులను తీర్చి దిద్దవలసినది ఈ సాంఘిక సంక్షేమశాఖ వారే. ఆ సామెత ప్రకారం మనుష్యులను తీర్చిదిద్ద వలసిన బాధ్యత వీరి మీద ఉంది మరి దీనికి గత ఏడాదు నాలుగు పంచవర్ష కన్నా ఎలాట్‌మెంటు ఎక్కువ చేసిన మాట వాస్తవమే. అయినా ఇంకా ఎంతో చేయవలసియున్నది. కేవలం మానవులను మానవులుగా చేయడమే ఈ సంస్థ యొక్క వ్యవహారం. అందుకు గత 8,9 ఏండ్ల నుంచి 10 సూత్రాల ఆర్థిక కార్యక్రమం క్రింద చేదో

ఒక విషయం అభివృద్ధి చెందుతుందని ఆశించాము. కాని మాటల వరకు ప్రాతల వరకే వున్నది. కాని ఆచరణలో చాల తక్కువ జరిగింది. కరీంనగర్ జిల్లా చూస్తే హరిజనులు, గిరిజనులు వెనుక తరగతుల వారికి చేసే సహాయంలో ముఖ్యంగా నివాస గృహవసతి కల్పించడంలో మాత్రం 90 శాతం ఫెయిల్ అయిందని చెప్పవచ్చు. ఆ ప్రాంతంలో ఎవరికైతే యిండ్ల స్థలాలు యిస్తాము అనిచెప్పామో, వారికోసం సోషల్ వెల్ ఫేర్ ఆఫీసర్స్ తిరిగే పెట్రోల్ ఖర్చుతో కొన్ని యిండ్లు కట్టించి యివ్వవచ్చు. ఏ గ్రామంలో చూసినా 100,200 దరఖాస్తులు వస్తే 10, 20 ప్లాట్స్ యివ్వడం, ఆ 10,20 ప్లాట్స్‌కు కలెక్టరు డిప్యూటి కలెక్టరు తాసిల్దారు అప్పులు యిస్తారేమో ననుకుంటారు. కాని యివ్వరు. ఎక్కడా కూడా చేసినది కనబడదు. గత ప్రభుత్వం చేసినదే, ఈ ప్రభుత్వం యింకా పూనుకోలేదు: ఆచరణలో చేస్తాము అని అంటున్నారు, మా మంత్రులు. మా పార్టీలో చర్చలు జరుగుతున్నాయి. చేతలలో చేస్తాము అంటున్నారుగాని ఇదంతా గత ప్రభుత్వం చేసినదేనని వారు కూడ గ్రహిస్తారు అనుకుంటాను: ఈ ప్రభుత్వం చేస్తాము అంటున్నారు. వెంగళరావుగారి ప్రభుత్వం అధికారులను తలపైకెట్టుకొని వారిసిసంతృప్తి పెట్టిన విషయం వున్నదిగానిప్రజలనుపరచిన సంగతిలేదు.ఆ విషయంలో ఆ బాధ్యత వహించక తప్పదు ఈ ప్రభుత్వం చేస్తాము ఆని చెపుతోంది. ఆ దృష్యా చూస్తే దీని మీద కేటాయించిన పెద్దగా వున్నది కెట్టింపు చేశారు అవడంలో సందేహం లేదు. అంకెలు కనబడుతున్నాయి. ప్రతిపక్ష నాయకులు చెప్పిన కొన్ని విషయాలు ఏకీభవించక తప్పదు. మా ప్రభుత్వం కూడ అంత కంటె ఎక్కువ చేయాలని కోరక తప్పదు. కోట్ల ప్రజలను తీర్చి దిద్ది యింకో 10 సంవత్సరాల నాటికైనా హరిజన గిరిజన వెనుకబడిన తత్వాలు తీసివేయాలను కుంటే యింకా ఎక్కువ మొత్తాలను కేటాయించి వారికి కొన్ని సౌకర్యాలు చేయాలి. ముఖ్యంగా విద్యా విషయంలో సంపూర్ణముగా ఒకే స్కూల్‌లో 18,20 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు ప్రభుత్వ స్వాధీనంలో చదివించితేనే తప్ప సంస్కరణలు రావు. హరిజన విద్యార్థులకు మొదటి తరగతి నుంచి 30 రూపాయలు ఇస్తాము అన్నారు. చాల ఆదర్శమైన విషయం. ఏ ప్రభుత్వం యింతవరకు చేయలేదని చెప్పవచ్చు. ఇంతటితో బాగు పడతారని చెప్పలేము. 30 రూపాయలు యిచ్చినా కూడ వారి గురించి సంక్షేమ కార్యక్రమాలు ఏర్పరచకపోతే ఆ డబ్బు ప్రాగుడులో పోసేస్తారు. మద్యనిషేధం చేయలేము. సాంఘిక దురాచారాలు ఉన్నాయి. ఈ విషయాలన్నీ చూస్తే ఈ విధంగా ఆర్థిక సహాయం చేసినంత మాత్రాన వారిని సాంఘికంగా బాగు చేయడానికి పూనుకోకపోతే వారు అట్లాగే ఉంటారు.ఏదో ఒక నాయకత్వం వహించుకుంటూ, హరిజనుల నాయకత్వం, వెనుకబడిన తరగతుల నాయకత్వం అని నాయకత్వం కొరకు వారిని ఎల్లకాలం అట్లాగే ఉంచాలనుకుంటే ఎంతకాలం అయినా పోతుంది. హరిజనుడైనా, గిరిజనుడైనా వెనుకబడిన వాడు అయినా కులతత్వం వద్దు అని అంతా అంటున్నారు కులతత్వం లేకుండా చేస్తేగానే కులతత్వాలు పోతాయి. మాటలతో పోతాయంటే ఎట్లా పోతాయి.

కుటతత్వం తీసివేస్తే మంచిదే గాని వారికి ఎంతో హాని చేసిన వారు అవుతారు వారికి మూఢ నమ్మకాలు ఉన్నాయి. హరిజనుల గురించి పెద్ద పద్దులు పెట్టిన ఆర్థిక మంత్రిగారు వెనుకబడిన తరగతుల గురించి బాగానే చేస్తారు అనుకున్నాము. కొంత రెట్టింపు చేశారు. 6, 7 కోట్ల రూపాయలు అంటే చాల తక్కువ. అది కూడ ఎక్కువ మొత్తాలు కేటాయించవలసిన అవసరం ఉండె. మొదటి తరగతి విద్యార్థికి 30 రూపాయలు యిచ్చేది వీరికి వర్తించలేదు, దురదృష్టకరమైన విషయం. చేస్తారని ఆశిస్తున్నాను. వెనుకబడిన తరగతులలో ఎఱుకల, మంగలి, చాకలి, బెస్త, బోయ మొదలైన అనేక కులాల వారు ఉన్నారు వారు ముందుకు పోయిన వారా? ఎవరో తెల్లబట్టలు వేసుకొని పర్యటనలు చేసి వెనుకబడిన వారు అనుకోడానికి లేదు. గ్రామాల వైపు పోయి ఆ ప్రజల గురించి తెలుసుకుంటే వాస్తవ విషయాలు తెలుస్తాయి. వారికి ఎందుకు ఎక్కువ మొత్తం కేటాయించ కూడదు. ఖర్చు పెట్టవద్దు అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మూఢ నమ్మకాల విషయంలో ఈ మూఢ నమ్మకాలు తొలగించాలి. వారికి వచ్చే ఆదాయంలో సగం ఈ మూఢ నమ్మకాలకే ఖర్చు అవుతుంది. పోచమ్మ, గంగాదేవి, యిట్లా ఎన్నో దేవుళ్ళు ఉన్నాయి. కనపడ్డ దల్లా దేవుడు. గట్ట దేవుడు. చిన్న పర్వతం దేవుడు. చెట్టు దేవుడు. ఏ రోగం వచ్చినా దేవుడు పేరుతీసుకొని చేస్తూ సగం డబ్బు దేవుని పేరు పెట్టి ఖర్చుచేయడం జరుగుతోంది ఆ మూఢ నమ్మకాలు తీసివేయడానికి ప్రచార సాధనాలు లేవు. చిన్న పిల్లలకు పెళ్ళిళ్లు చేస్తారు. నిజామాబాద్ జిల్లాలో సంవత్సరం పిల్లలకు, ఆరు నెలల పిల్లలకు పెండ్లి అవుతుంది. చిన్న పిల్లలను చంకన వేసుకొని వాళ్ళకు పెళ్ళి చేస్తారు. ఎందుకు ఈ దురాచారం అని చర్య తీసుకొన్న వారు లేరు. కోర్టులో కేసు పెట్టాలట. రాజకీయంగా ఉన్నవారం కేసుపెడితే వోట్లు వేయరు. మాకు వోట్లు వేయరు. ఎమ్ ఎల్.ఎ.లు, పంచాయతీలలో యివన్నీ చెపితే వారికి ఓట్లు రావు చాలా మంది పోతారు. పెద్ద అయిన తరువాత విడిచిపెట్టడం యివన్నీ జరుగుతూ వుంటే పంచాయతీ పెడతారు వెనుకబడిన వాళ్ళం అంటే యింకా చిన్నతనం చేస్తారు. హరిజన గిరిజన వెనుకబడిన తరగతులలో యిటువంటి దురాచారాలను మానిపించాలి. దేవుళ్ల పేరుతో పూజల పేరుతో ఎన్నో ఉన్నాయి. సామాన్యంగా గిరిజనుడు, పెద్ద కుటుంబంలో ఒక బ్రాహ్మణుడు ఉంటే బతుకు ఎత్తినాగాని సుఖంగానే ఉంటాడు. వెనుకబడిన కులాలలో తండ్రి తల్లి బిడ్డ పని చేసినా గాని సుఖంగా ఉండడు బ్రతికేస్తారు. బ్రతకడం మానివేయాలి. లై సెన్సులు పెట్టి 10, 20 గ్రామాలకు ఏదో ఒకటి పెట్టాలి గాని ఏ భవనం ముందర చూసినా, ఏ మందిరం ముందర చూసినా ఏ పాఠశాల ముందర చూసినా కల్లు అంగడులు ఇవన్నీ ఉన్నంతకాలం వీరు బాగుపడరు. వీరు కష్టజీవులు కష్టపడి సంపాదించినది తాగేస్తారు. ప్రతిపక్ష నాయకులు ఈ చెట్ల విషయాన్ని గీత పాంశ్రామికుల గురించి మాట్లాడుతారు గాని తాగేవారి పదార్థాలలో విష పదార్థాలు కలపవద్దు అని చెప్పడం లేదు. సంపూర్ణంగా విషపదార్థాలు కలిపిన కల్లు తాగడం లైసెన్సులు పోగొట్టుకోవడం, 10 రూపాయలు యిచ్చినా గాని

వారు తాగ్గడమే సాంఘికంగా వెనుకబడిన జాతులవారు ముందుకు పొయ్యేటట్లు లేదు. వెనుక బడిన వారి గురించి కులతత్వం కాదు ఆర్థిక స్థాయిని బట్టి అన్ని అవకాశాలు కల్పించాలి. అని కొంత మంది అంటున్నారు. ఆర్థికంగా దుర్భరంగా ఉన్న వారికి సహాయం చేయవచ్చు. వీరికికూడ గట్టి పునాది వేసి అన్ని విషయాలలో గట్టిగా చేసిన తరువాత కులతత్వం తీసివేస్తే అభ్యంతరం లేదు వెనుక బడిన కులాల వారమని చెప్పుకుంటే అనునూనం గాని కొంతకాలం కులతత్వం ఉండాలి. ఎల్లకాలం అదే పాగితిపదిక ఉండాలని చెప్పము. వెనుక బడిన విద్యార్థులకు, వెనుకబడిన తరగతుల వారికి కొన్ని కోట్ల రూపాయలు పెంచించాలని ఆర్థిక మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను 6,7 కోట్ల రూపాయలతో ఏమి కాదు. 50 కోట్ల రూపాయలు హరిజన గిరిజనులకు ఉంటే 6,7 కోట్ల రూపాయలు వెనుకబడిన తరగతుల వారికి ఉండటం బాగా లేదు. చాలా తక్కువ ఉన్నదని మనవి చేస్తున్నాను. మళ్ళీ వచ్చే బడ్జెట్ నుంచి సర్దుబాటు చేసి అయినా సరే వెనుక బడిన తరగతుల వారికి ఎక్కువ మొత్తం కేటాయించాలని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేసూ ఈ అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తు శెలవు తీసుకుంటున్నాను.

4-20 p. m.

శ్రీమతి డి. ఇందిర (తెనాలి):—అధ్యక్షా, ఈ రోజు మన ముందు వున్న డిమాండ్సులో టూరిజం డిమాండును గనుక చూస్తే - అందులో ప్రప్రథమముగా ఒకటి చెప్పాలి. "కొన్ని కొన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా స్మారక చిహ్నాలు, దేవాలయాలు, దర్గాలు యాత్రీకులను ఆకర్షిస్తాయి" అన్నారు. కాని, వేల కొలది పవిత్ర దేవాలయాలు కలిగివుండి, మైళ్ళ తరబడి సాగర తీరం కలిగి వుండి. ఎన్నో శిలాశయాలు కలిగివుండి కూడా మన రాష్ట్రంలో యాత్రీకులను ఆకర్షించ లేకపోతున్నామంటే అది ప్రభుత్వలోపమేనని నేను భావిస్తున్నాను.

ముఖ్యంగా హైదరాబాద్‌నగరాన్ని తీసుకుంటే,బాక్ డ్రాప్ ఆఫ్ రెక్కన్ బౌల్డర్స్-మధ్య మధ్య చక్కని పచ్చిక బయళ్ళతో అత్యంత సుందరమై నగరమని అంతా ప్రకటిస్తున్నారు. కాని, యీనాడు ఎక్కడ చూచినా స్కుయ్ శ్క్రిపర్స్ వస్తున్నాయి. చీమలుపుట్టలలాగా కాలనీస్ వస్తున్నాయి. వాటివల్ల రూపు రేఖలు మారుతున్న హైదరాబాద్ నగరపు సౌందర్యాన్ని రక్షించడానికి, మరింత సుందరంగా ఈ నగరాన్ని తయారుచెయ్యడానికి ఏమి ఆలోచిస్తున్నారో ఇందులో తెలియచేయలేదు. ఈ నాడు ఇండస్ట్రీస్ కూడా పెరిగిపోతున్నాయి. కమర్షియల్ లైఫ్ పెరిగిపోతున్నాది, దీని ప్రభావం మానవుడి ఆరోగ్యంపై పుంటుందని హార్ట్ డిసీజెస్ పెరుగుతాయని సైక్యాట్రిక్ పేషెంట్స్ అవుతారని వెస్టర్న్ కంట్రీస్‌లో అంటున్నారు. వీటిని తగ్గించడానికి, అన్ని రుతువుల్లోనూ, అనుకూలమయిన క్లయిమేట్‌ను వుపయోగించుకుని చక్కని పుష్పాలు, ఫలాలు వుండే ఉద్యాన వనాలను మనం పెంపొందించడం అవసరమని నేను సూచిస్తున్నాను కొంతకాలం పోతే మెంటల్ హాస్పిటల్స్ పెరలవ్ చేయవల్సి వస్తుందేమో, అందువలన అది రానివ్వకుండా చక్కని గార్డెన్స్ డెవలెప్ చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా

నేను చెబుతున్నాను. తద్వారా యాత్రీకులను మనం ఆకర్షించవచ్చునని కూడా నేను మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను.

ఇక, దీనిలో అరకు వాలీ గురించి కొంచెం ప్రస్తావించారు. ఎంతో విశాలమైన వృక్షాలతోనూ, అమాయకులైన ఆదివాసులతోనూ, అందమైన కొండలతో కోనలతో స్వభావసిద్ధమైన రామణీయకత గలిగిన ఆ ప్రదేశంలో టూరిస్టులకు ఇప్పటివరకూ ఒక్క కాటేజ్ కూడా కట్టలేదంటూ అన్నారు. అది ప్రభుత్వం వారి అసమర్థతా, అనాదరణా, అనాసక్తతా ఏమిటో తెలియజేయలేదనిమనవిచేస్తున్నాను. అరకువాలీని డెవలప్ చేస్తే, వేసవి కాలం రాగానే మంత్రివర్యులు, సామంతులు ఊటీకి పరిగెత్తకుండా ఇక్కడికే వెడతారు. అప్పుడు మనరాష్ట్రానికే వస్తుందని మనవిచేస్తున్నాను.

అలాగే, అరకు లోయలో బుద్రా కేవ్స్ వున్నాయి. కారు చీకట్లో కూడా వెలుగును ప్రసరించే స్వచ్ఛమైన, స్ఫటిక కాంతులతో మెరిసేవి అక్కడ వున్నాయి. వాటిని చూడడానికి యాత్రీకులు వేలకొలది రూపాయలు ఖర్చు పెడతారు. మన దేశంలోనేకాదు, ప్రపంచం మొత్తమీద ఏకొద్దిగానో వున్న బుద్రా కేవ్సును డెవలప్ చేయడం జరగలేదని మీద్వారా వారికి మనవి జేస్తున్నాను

అధ్యక్షా, ఇకపోతే, భీమునిపట్నంనుంచి విశాఖపట్నంవరకూ కొన్నిమైళ్ళ సాగరతీరం వుంది. కేవలంబీచ్‌కు పోతాను, లేకపోతే మద్రాసులోని మెరినా బీచ్ అంటారు. స్వభావసిద్ధమైన భీమునిపట్నం బీచ్‌ను ఆనాడు బ్రిటిష్ గవర్నమెంటు గుర్తించిందిగాని యీనాడు మన ప్రభుత్వం మాత్రం చిన్నచూపు చూస్తున్నదని చెప్పడంలో సందేహంలేదు. ఈ బీచ్ గురించి మన మంత్రిగారికి కూడా తెలిసే వుంటుంది ఈ నాగర్ తీరాన్ని అభివృద్ధి చేయవలసిందిగా వారిని కోరుతున్నాను.

రెండవ డిమాండు స్త్రీ సంక్షేమ శాఖ. స్త్రీల గురించి ఎన్నో చెబుతాం. అనాదిగా భారత స్త్రీకి ఎంతో గౌరవాన్ని యిచ్చారు ఆరాధించారు, దేవతగా పూజించారు. కాని, యీనాడు జరుగుతున్నది ఏమిటి? మన అసెంబ్లీ వేదిక కూడా స్త్రీని గురించి చర్చించే వేదికగా మాత్రం మారింది ఈనాడు స్త్రీ విషయంలో ఆరాధన పోయి ఆవేదనమాత్రం మిగిలింది. ఈ ప్రభుత్వంలో స్త్రీకి రక్షణ లేదేమో ననిపిస్తున్నది. స్త్రీకి రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాని దేనని మీద్వారా నేను వారికి మనవిజేస్తున్నాను. ఎన్నో నగరాలు, వృత్తి శిక్షణా కేంద్రాలు అన్నారు. కాని, యీ వృత్తిశిక్షణా కేంద్రాలలో వెనకటి సాంప్రదాయం ప్రకారంగా ఎక్కాలంచెప్పిస్తే, కుట్టడం యివే యింకా నేర్పిస్తున్నారుగాని, యిప్పుడు హెచ్. ఎం టి, టెలివిజన్ మొదలయినవన్నీ వచ్చాయి. సోఫిస్టికేటెడ్ మెషినరీలో కూడా వారికి శిక్షణ యివ్వడానికి వివిధ కొత్త కోర్సులను ప్రవేశపెట్టవలసిందిగా నేను మనవిజేస్తున్నాను. అంతేకాదు, ఈ కేంద్రాలు కూడా హైదరాబాద్ నగరంలోనే వున్నవి. ప్రతి జిల్లాలోనూ ఒక కేంద్రం,

ఒక గరల్స్ పాలిటెక్నిక్ ఏర్పాటుచేస్తే అక్కడి విద్యార్థినులకు వృత్తి శిక్షణలో అవకాశం దొరుకుతుందని మనవిచేస్తున్నాను.

ఇంక, ఓల్డు ఏజ్ విషయం, వృద్ధ స్త్రీలకు రాష్ట్రంలో రెండు గృహాలు వున్నాయి. ఒకటి హైదరాబాదులోను, రెండవది చిత్తూరులోను, చిత్తూరు వరకూ వారు ఎట్లా వెళ్ళగలరు, దానికి వారికి రైలు ఖర్చు ఎంతవుతుంది యీ విషయాలు దృష్టిలో పెట్టుకుని ప్రతి జిల్లాలోనూ వృద్ధ స్త్రీలకు ఒక గృహాన్ని ఏర్పాటు చేయవలసి వుంటుందని మనవిచేస్తున్నాను

అంతేకాదు, యూనిఫారమ్ తయారీ కేంద్రాలాంటివి వున్నాయి, వీటిలో తయారుచేసిన వాటిని ఎవరు కొనుగోలు చేస్తారనేది చాలా ముఖ్యమైన సమస్య. వీటిని ప్రభుత్వమే సబ్సిడీ యిచ్చి కొని, ప్రోత్సహించవలసిందిగా మనవిచేస్తున్నాను.

ఇక, శిశుసంక్షేమం, బాల్యరాజ్యసమితి 1979 సంవత్సరాన్ని అంతర్జాతీయ బాలల సంవత్సరంగా పరిగణించాలి అన్నారు, మన రాష్ట్రంలో బాలల పరిస్థితి గురించి, శాశ్వత ప్రాతిపదికపై తీసుకోదలచుకున్న చర్యలేమిటో సూచించలేదు. '79 వ సంవత్సరంలో ఏమి చేయబోతున్నారో ఏమీ వారు తెలియజేయలేదు మన రాష్ట్రంలో చిన్నపిల్లల పరిస్థితి ఏవిధంగా వున్నదో ఒక్కసారి చూడండి. ఉదయం నిద్రలేచి కాఫీ త్రాగడానికి హోటలుకు గనుక వెళ్ళినట్లయితే అక్కడ టేబుల్స్ క్లీన్ చేసేవారు చిన్నపిల్లలే పెట్రోలు బంకులకు వెడితే పెట్రోలు పోసేవాళ్ళు చిన్నపిల్లలే. ఇళ్ళలో పనిచేసేవారు చిన్నపిల్లలే. రైల్లో ప్రయాణం చేస్తుంటే రైల్వే స్వీపర్స్ చేయవలసినవని, ఒంటిమీద చిరిగిన చొక్కాలో కంపార్ట్ మెంట్ అంతా క్లీన్‌చేసి ప్రయాణీకులు యిచ్చే అయిదు పైసలు, పది పైసలు తీసుకుని వెళ్ళేవారు చిన్నపిల్లలే వీధుల్లో పేవ్‌మెంట్లమీద బూట్ పాలిష్‌చేసి జీవనం సాగించేవారు చిన్నపిల్లలే. ఈ రకంగా పలకా, పుస్తకాలు పుచ్చుకుని స్కూల్సుకు వెళ్ళి చదువుకోవలసిన వయసులోవున్న పిల్లలు యీ విధంగా వున్నారు. బాలల సదనాలు 47 వున్నాయి అంటున్నారు, బాల సదనాలు, బాల విహార్‌లు ఎక్కువ చేయవలసిన యీ సమస్య తీరదు ముఖ్యంగా వారి తలిదండ్రుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచాలి అప్పుడే వారి పరిస్థితి కూడా మారడానికి అవకాశమేర్పడుతుందని మనవిచేస్తున్నాను.

ఇక, సోషల్ వెల్ ఫేర్ గురించి చెబుతాను, చాలాసార్లు పట్టాల పండుగలు జరుపుకుంటున్నాం మనం, మా నియోజకవర్గంలో కూడా పట్టాలు పంచాము, కాని, ఆ తరువాత మళ్ళీ ఆ ప్రాంతానికి కొన్నాళ్ళ తరువాత వెడితే అంతా బీళ్ళు కనిపిస్తున్నాయి. ఎందుకని? ఇళ్ళు కట్టుకోవడానికి వారివద్ద డబ్బులేదు. మెరకచేసుకోడానికిగాను ప్రభుత్వంవారు రు. 200 లు యిస్తామన్నారు. అది ఏమైనదో మాకు తెలియడంలేదు. ఇళ్ళకొరకు లాండ్ ఎక్వయిర్ చేసేటప్పుడు కొంత లాండ్ అదనంగా ఎక్వయిర్ చేసి, అక్కడ ఒక టాంక్ తవ్వించి ఆ మట్టితో ఆ ప్రాంతం మెరకచేయవచ్చు, ఆ తరువాత ఆ టాంకులో ఫిష్‌ను పెంచవచ్చు

ఈ ఇళ్ళ సమస్య గురించి కూడా మంత్రిగారు ఆలోచిస్తున్నారని తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

4-30 p. m.

శ్రీ ఎన్. అళ్వారు దాసు :—అధ్యక్షా. టూరిజం అనేది ప్రపంచంలో మల్టి బిలియన్ వ్యాపారం, కోటానుకోట్ల డాలర్లు చలామణి అయే వ్యాపారం. ఎటు వంటి చరిత్ర, సంపద లేని చిన్న దేశాలు కూడా దీనికి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి వృద్ధి చేసుకుంటున్నాయి. టూరిజం మీదనే తన ఎకానమీని నిర్మించుకున్న దేశాలున్నాయి. ఈజిప్టు నుంచి సింగపూర్ వరకు ఎంతో ప్రకృతి సంపద కలిగి, ఎన్నో చరిత్రాత్మకమైన కట్టడాలు, రిలిక్స్ కలిగి, నూరు ప్రాంతాల సముద్ర తీరం కలిగిన మన దేశంలో టూరిజంను డెవలప్ చేయలేక పోయాం. ఈ వ్యాపారంలో మన వంతు చాలా ఎక్కువగా ఉంది. మన దేశానికి ఎక్కువగా ఉంది అనుకున్నప్పుడు మన రాష్ట్రాని ఏమీ లేదనే చెప్పాలి, మనకు వెయ్యి మైళ్ళ సముద్రతీరం ఉంది. బౌద్ధ యుగానికి చెందిన రిలిక్స్ ఉన్నాయి. హిందూ ముస్లిం సంబంధమైన హిస్టారికల్ మాన్యుమెంట్స్ ఉన్నాయి. ప్రకృతి ఇచ్చిన సంపద ఎంతో ఉంది. తూర్పు కనుమలు ఉన్నాయి. ఇన్నప్పటికి మనం వాటి ప్రాముఖ్యతను గుర్తించలేదు. దీనికి బడ్జెటులో 81 లక్షలు కేటాయించారు. దీనికి 81 కోట్లు కేటాయిస్తే 850 కోట్లు వస్తుంది. మనకు మనకు ఫారిన్ ఎక్స్‌చేంజి కావాలంటే మన దేశంలోని సంపదను మరొక దేశానికి పంపాలి. టూరిజంలో అట్లా కాదు ఇక్కడనుంచి ఏ సంపదను ఎక్స్‌పోర్ట్ చేయకుండానే ఫారిన్ ఎక్స్‌చేంజి లభిస్తుంది. ప్రభుత్వం దీనిపై ఎక్కువ శ్రద్ధ వహించాలని మనవిచేస్తున్నాను. ఇచ్చిన డబ్బును మంత్రిగారు అరకు లోను మైపాడు వరంగల్లులోను టూరిస్టు హోమ్స్ కట్టారు. సంతోషం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రెండు లాంచీలు నాగార్జునసాగరులో అట్లాగే ఉన్నాయి. ఎందుకు ఉపయోగించడం లేదో నాకు అర్థం కావడం లేదు. నాగార్జునసాగరు వద్ద ఉన్న గెస్ట్ హౌస్, విజయ విహార్ టూరిస్టు ట్రాన్సిట్ కార్పరేషను వారికి అప్పగించారు. వారేమి చేస్తున్నారో తెలియదు. వారికి కేంద్ర ప్రభుత్వం ఏమైనా డబ్బు యిస్తున్నదా? వారెందుకు యాక్టివ్‌గా పని చేయడం లేదో నాకు తెలియదు వారు యాక్టివ్‌గా పని చేసి జనతా హోటల్స్ రన్ చేస్తే టూరిస్టులను బాగా ఆకర్షించగలము. Vishaka-is the Brighton of the East అంటారు. ఈ మధ్యనే కోవలన్ వెళ్ళాను. కోవలన్ బీచ్ గురించి చాలా వింటూంటాము. విశాఖపట్టణం బీచ్‌తో కంపేర్ చేసి చూస్తే అక్కడ ఏమీ లేదు. అక్కడ ఐటిడిసి వారు కట్టిన కాటేజి, గెస్ట్ హౌస్ వంటిది ఉంది. కొబ్బరి చెట్లు ఉన్నాయి, అంతకు మించి ప్రకృతి సంపద దృష్ట్యా విశాఖపట్టణం బీచ్ చాలా మెరుగైనది. ఒక అమెరికన్ స్నేహితుడు కనిపించి చెప్పాడు విశాఖపట్టణం నుంచి వస్తున్నాను, ఇంతకంటె ఎన్నో రెట్లు అది బాగున్నది. మీ రెందుకు శ్రద్ధ తీసుకోరు, ఈ మూలన ఉన్న కోవలన్‌కంటె విశాఖపట్టణం ఎన్నో రెట్లు బాగున్నది. మీకు శ్రద్ధ లేనట్లున్నది అన్నారు. ఇంతకు పూర్వం సభ్యులు మనవి చేసినట్లు, అరకు లోయ బాగా డెవలప్‌చేయవచ్చు. సరైన రోడ్డు కూడా

లేదు. 4500 అడుగుల ఎత్తున అనంతగిరి ఉన్నది. బెంగుళూరు కంటె బాగుంటుంది. దానిని డెవలప్ చేయలేదు, హార్స్లీ హిల్సును ఎదో డెవలప్ చేస్తాం అన్నాము. ఇంతవరకు ఏమి కనబడడం లేదు విశాఖపట్టణం నుంచి భీమిలి బీచ్ వరకు కాకేజీలు కడితే ఎంతో టూరిస్టు ఎట్రాక్షన్ ఉంటుంది డాల్ఫిన్స్ నోస్, కైలాస గిరి వున్నాయి పాడేరు వంటి ప్రాంతాలున్నాయి. పెద్ద యుగానికి చెందిన రాళ్ళిక్స్ దేశమంతటికి ఆంధ్రదేశంలోనే ఎక్కువగా ఉన్నాయి. దీనిని ఎక్స్ప్లాయిట్ చేయలేకపోతున్నాము మద్రాసు మ్యూజియంలోనో లండన్ మ్యూజియంలోనో చూడడమే కాని ఇక్కడ టూరిస్టులను ఎట్రాక్ట్ చేసి బిజినెస్ చేయలేకపోతున్నాము. దీనిపై శ్రద్ధ తీసుకోవాలి. మన రిసోర్సెస్ పెట్టకుండానే డబ్బు వస్తుంది అందులో. ఎందుకు నెగ్లెక్ట్ చేస్తున్నారో తెలియడం లేదు. 80 లక్షల రూపాయిలతో ఏమి చేయగలుగుతారో మాకు తెలియదు. వారి స్టాఫ్ కైనా సరిపోతుందో లేదో. ఇందులో మంత్రిగారికి చాలా శ్రద్ధ ఉన్నట్లు కనిపించింది వారితో మాట్లాడినప్పుడు. వారికి మా సహాయం ఎప్పుడూ ఉంటుంది. తప్పకుండా ఈ రంగములో కృషిచేయాలని కోరుతున్నాను. ఇక స్త్రీకి. శిక్షణ అంశేమం ఉంది. స్త్రీకి సమానత్వం ఉందని రాజ్యాంగంలో ఉంది. ప్రాక్టికల్గా చూస్తే స్త్రీ స్థానం ఏమిటో బోధపడుతుంది. దానికి రెండు కారణాలు ఉన్నాయి మొదటిగా వారికి విద్యను మనం ఇవ్వలేదు వారి బ్రెయిన్స్ను విజ్ఞానానికి విడిచిపెట్టలేదు. ఓపెన్ చేయలేదు. Economic dependence upon man is the main cause for the slavery of the women.. ఎంతో గౌరవం ఉందని సీత, సావిత్రి పేర్లు మనం చెప్పవచ్చును. కాని ఇంట్లో చూచినప్పుడు వారి స్థానం క్రిందే ఉంటుంది. స్లేవరీ అని చెప్పను కాని చాలా ఎకనమిక్ డిపెండెన్స్ ఉంది. ఎకనమిక్ ఇండిపెండెన్స్ ఉండాలి. ఈ విషయంలో మంత్రి వర్యులు, ప్రభుత్వం కృషిచేసి స్త్రీ విద్యకు ప్రాముఖ్యత యివ్వాలి. వారి కాళ్ళ మీద వారు నిలబడేట్లు చేయాలి. అందుకు తగిన పథకాలు తేవాలి. నిన్న ఫారెస్ వీమన్ గురించి సభలో వచ్చింది. ఎదో కారణంచేత అందులోకిపోతారు. బై ఛాయెస్ కాదు. necessity or compulsion of circumstances they are products of the evils of the society and so we have got every responsibility to bring them up from this ghastly situation. ప్రతి జిల్లాకు ఒకటైనా హోం కట్టి వారినందరిని అందులో సకల సౌకర్యాలతో పెట్టి గౌరవమైన పౌరులుగా జీవించడానికి సహాయం చేయాలి. ఇది మన భాధ్యత అని మనవిచేస్తున్నాను. ప్రైసనింగ్ ఫర్ డొమెస్టిక్ వీమన్ అని మంత్రిగారు ఒకటి పెడుతున్నట్లు ఉంది. ఈ రోజులలో భార్యాభర్తలు ఇద్దరూ పని చేస్తూంటారు బిడ్డలను, ఇంటిని చూసే దిక్కు ఉండడం లేదు. పెద్ద వారు ఉండడం లేదు. రెండు మూడు వందలు ఇవ్వడానికి వారు వెనుకాడరుకాని ప్రైన్డ్ సర్వెంట్సు దొరకడం లేదు. మంత్రిగారు మంచి ప్రయత్నం చేస్తున్నారని భావిస్తున్నాను. Child is the father of the man చిన్నప్పటినుంచి మనం శ్రద్ధ ఏహించవలసి ఉంది. కమ్యూనిస్టు దేశాలలో కాని ఇతర పాశ్చాత్య దేశాలలో కాని చూస్తే తెలుస్తుంది. "from womb to tomb".. పిల్లవాడు

మనిషిగా తయారవుతాడు మన న్యూట్రిషన్ ప్రోగ్రాం ఆరు మంది పిల్లలుంటే వెయ్యి మందికో రెండు వేల మందికో ఉపయోగపడ్తుంది కాని ప్రతి ఓడ్డను న్యూట్రిషన్ ప్రోగ్రాంలోనికి తీసుకురావాలి. చిన్నప్పుడే బలహీనమైపోతే మనిషిగా పూర్తిగా అభివృద్ధి చెందడానికి లేదు. ఈ సంవత్సరం "Year of Child Welfare" అన్నారు దానిని అబ్జర్వ్ చేస్తున్నందుకు సంతోషం. 40-50 లక్షలు ఇస్తే చాలదు. ఒకటి రెండైనా మన రాష్ట్రంలో వాళ్ళకి హాలిడే హోమ్స్ ఉంటే అవి పర్మనెంటుగా ఉంటాయి తరువాత ఇంకా పెట్టవచ్చును కార్మికులుగాను కూలీలుగాను స్త్రీలు పోతున్నప్పుడు వారి పిల్లలను చూసేవారు లేరు క్రెచ్‌లు ఎక్కువ చేయాలి

సోషల్ వెల్ఫేర్ ద్వారా ప్రభుత్వము డైరెక్టుగా ప్రజలకు సేవ చేయడానికి అవకాశం వుంటుంది కళ్యాణనిధిగారి ప్రభుత్వములో ఎన్ని లోపాలున్నా ఈ విషయంలో ఎంతో కృషి చేశారు. మనకు ఆదర్శప్రాయంగా వున్నారు. పని మంత్రిగారు వారి ప్రొపోజల్స్‌ను పరిశీలించాలని మనవిచేస్తున్నాను. విశాఖపట్టణంలో స్లమ్ ఏరియాస్‌లో ఎంతోమంది నివసిస్తున్నారు ఇంతవరకు వారికి ఏమీ కృషి చేయలేదు. విశాఖపట్టణములోని మూడవవంతు జనాభా స్లమ్స్‌లోనే వుంటున్నారు. నోటిఫై చేయడానికి 22 సంవత్సరాలు పట్టినది. స్థలాన్ని అక్వైర్ చేయడానికి, పట్టాలివ్వడానికి, శుభ్రమైన ఇళ్ళు కట్టడానికి లాండ్ యటిలై జేషన్‌ను మార్చడానికి యింతవరకు కృషి జరగలేదు. మంత్రిగారికి చాలసార్లు చెప్పాను. తప్పకుండా శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఈసారి 17 కోట్ల వరకు ఎక్కువ అలాట్ చేశామని చెప్పారు. చాలా సంతోషం. నీకర్ సెడన్స్ వారి కాళ్ళమీద వారు నిలబడడానికి 20 పాయింట్ ఫార్ములా క్రింద రిక్షాలు కొనుక్కోవడానికి, ఆటోరిక్షాలు కొనుక్కోవడానికి లోన్సు ఇవ్వడం ఆవసరం. ఇందిరాగాంధి ప్రభుత్వం పడిపోయిన తరువాత బడుగువర్గాలవారికి ఎవ్వరికి అప్పులు దొరకడం లేదు. దీనిని కూడ మంత్రిగారి దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను ప్రొద్దుటినుంచి సాయంత్రము వరకు రిక్షా త్రొక్కి ఆ డబ్బు యజమానికి యిచ్చి వాళ్లు కాలే కడుపుతో పడుక్కునే స్థితి వుంటున్నది. ప్రతి సంవత్సరం యిన్ని రిక్షాలు యిప్పిస్తాము, యిన్ని ఆటోరిక్షాలు ఇప్పిస్తాము, ఇన్ని లక్షలు అప్పు ఇస్తాము అని ఒక లక్ష్యము పెట్టుకుని పని చేయాలి.

యాంటీ బెగ్గర్ ఆక్టు వచ్చింది. కాని ఇంతవరకు దీనివల్ల లాభము కలుగలేదు. హోమ్స్ పెట్టాలి, సదుపాయాలు కలగజేయాలి వారికి ట్రెయినింగ్ యివ్వాలి. దానికి 25 లక్షలు కాండ్రను చేశారు. దీనివల్ల ఏమి జరుగుతుంది? ఇది ఎక్కువ చేయాలి. ప్రతి తాలూకాలోను బెగ్గర్ హోమ్ వుండేటట్లు కృషి చేయాలి. ప్రస్తుతము జిల్లాకు ఒక హోమ్ అయినా వుండేటట్లు చూడాలి. వలంటరీ ఆర్గనైజేషన్సు సహాయం తీసుకుని బెగ్గర్ ప్రాబ్లమ్‌ని శాశ్వతం చేయాలని మనవిచేస్తున్నాను.

4-40 p m.

శ్రీ ని. రాజనరసింహ (ఆందోల్) :—అధ్యక్షా, హరిజన వెల్‌ఫేర్, విమెన్ వెల్‌ఫేర్ మంత్రులు ప్రవేశపెట్టిన.....

(శ్రీ గౌతు లచ్చన్న :— 50 : 50 అని స్పీకరుగారి ఛాంబరులో నిర్ణయించుకున్నాం. అప్పాజిషన్ ఒకరు, మరల ఒకరు రూలింగ్ పార్టీ వారు. తరువాత అప్పాజిషన్ అట్లా నిర్ణయించడం జరిగింది. బి ఎ సిలో వచ్చిన అండర్ స్టాండింగ్ అది దానిని ఫాలో అవడం ధర్మము. సందేహం వుంటే స్పీకరుగారికి ఫోన్ చేసి చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— అదే విధానాన్ని అవలంబిస్తున్నాను. ఇద్దరు రూలింగ్ పార్టీ వారు, మళ్లీ ఇద్దరు ప్రతిపక్షము వారు.

(శ్రీ గౌతు లచ్చన్న :— బి. ఎ సి. లో చేసుకున్న ఒప్పందం నిజమో అబద్దమో స్పీకరుగారిని అడగండి.

(శ్రీ సి. రాజనరసింహ :— డిమాండ్స్‌లో మా పార్టీ సభ్యులకు కూడ ఎక్కువ టైము ఇవ్వాలి.

(శ్రీ గౌతు లచ్చన్న :—నడిపించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— అంతే జరుగుతున్నది.

*Sri Munshi Abdul Aziz (Kovvur):—The time should be shared equally between the Opposition and the Treasury Benches. Here the question is about the time and not the member of persons. The Leader of the Opposition has spoken for one hour in the morning, So, that one hour should be shared by number of speakers and that time has got to be compensated to members from treasury benches.

(శ్రీ గౌతు లచ్చన్న :— చీఫ్ విప్ గారు కూడ ఆ చర్చలలో భాగస్తులు.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు :— మంత్రిగారు రిప్లయికి తీసుకున్న టైము వుంది కదా. దానితో కాంపెన్సేట్ అవుతుంది.

Mr. Deputy Speaker :— For the Minister and the Leader of the Opposition, we do not consider the time,

(శ్రీ గౌతు లచ్చన్న :— అపొజిషన్ పార్టీ తరపున చర్చను ఇనీషియేట్ చేసినవారు తీసుకొనే టైము మంత్రిగారు రిప్లయి యిచ్చేటపుడు కాంపెన్సేట్ అవుతుంది. అది ఆచారము. అట్లా కాకుండా మరొక రకంగా మాట్లాడితే ఎట్లా?

(శ్రీ సి. రాజనరసింహ :— ఈ డిమాండ్సును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. సోషల్ వెల్‌ఫేర్‌కి, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్‌ఫేర్‌కి, విమెన్ వెల్‌ఫేర్‌కి యిచ్చిన కేటాయింపు సరిపోదు. ఎందుకంటే అట్టడుగున వున్న హరిజనులు, గిరిజనులు, వెనుకపడిన జాతులవారు అసెంబ్లీ ఎన్నికలలో మా పార్టీని థంపింగ్ మెజారిటీతో గెలిపించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినందుకు కనీసం వారి వెల్‌ఫేర్ కోసము 100 కోట్లు అయినా దీనిలో రావలసివుంది. 75 కోట్లు హరిజన,

వెల్ ఫేర్ కి, 25 కోట్ల కనీసం బ్యాక్ వర్డ్ క్లాసెస్ వెల్ ఫేర్ కి యిస్తే కొంత న్యాయం జరిగేది. ఆర్థిక మంత్రిగారు మొన్ననే చెప్పారు. ఎక్కువ చేస్తామని వాగ్దానము చేశారు ఎన్నికల సమయములో అట్టడుగున వున్న ప్రజానీకానికి మనము ప్రామిస్ చేసినవి ఫుల్ ఫిల్ చేయడానికి అంటా 10 కోట్లు కేటాయిం చడం అవసరం కూడా తత్వము మీద అంతా జరుగుతోందని కొందరు చెప్పారు. ఒక వైపు అట్టడుగున వున్న వారిని వైపు తీసుకురావాలని చెబుతాము. ఇంకొక దిక్కున ముస్లిం సంఘాలు అని ఇంకో సంఘము అని పెట్టుకుంటారు. హరిజనులలో 18 సబ్ కాస్ట్స్ వున్నాయి. వెనుకబడిన కులాల కమిషన్ వేసినట్టుగా హరిజనులకు సంబంధించి కూడా ఒక కమీషన్ ని డానికి ఒక కమిషన్ వేయాలి. ఏర్పాటు చేయాలని నేనిలో కూడా అట్టడుగున వున్నవారికి వెనుకబడిన కులాలలో నిర్ణయించినట్లు ఎ బి సి డి వీటి గురించి పులుగా నిర్ణయించాలని మనవిచేస్తున్నాను. యస్. సి. లలో ఒక సెక్షన్లో, రెండు సెక్షన్లో వెళ్తున్నాయి 18 సబ్ కాస్ట్స్ కి సహాయము కల్పించడం లేదు ఈ రీతిలో మార్చి, సంస్కారులు. మాల మాదిగ అటూ వున్నాని వీరి విషయములో కూడా ఒక కమిషన్ ని ఏర్పాటుచేసి ప్రభుత్వం తీసుకొన్న అభివృద్ధి కార్యక్రమాలవల్ల ఎంతమందికి సహాయం జరుగు తోందనేది ఆలోచించాలని మనవి చేస్తున్నాను ఉదాహరణకు ఐ ఎ. ఏస్, ఐ. పి యస్. ట్రైనింగ్ కి తీసుకుంటున్నారు. దానిలో ఎంతమందికి ఈ 18 సబ్ కాస్టులకి చెందిన వారున్నారు, ఎంతమందికి ట్రెయినింగ్ యిచ్చారు? కొన్ని కమ్యూనిటీస్ నుంచి అప్లికేషన్స్ వస్తే వారికి అడ్మిషన్ యివ్వాలి పరిస్థితి వచ్చింది ఎన్నికల సమయములో చేసిన వాగ్దానాలను అమలు చేయాలి. అవి క్రమముగా జరగడం లేదు. ఫైనాన్స్ కార్పొరేషన్స్ పెట్టారు. యస్. సి. వెల్ ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ అని, బి సి ఫైనాన్స్ కార్పొరేషన్ అని మైనా మంత్రిగారు రెవ్యూ చేశారా? ఒక సెక్షన్ కో, రెండు సెక్షన్స్ కో బెనిఫిట్ జరుగు తున్నది. అట్టడుగున వున్న హరిజనులకు సహకారము కావాలి. ధనవంతులే మరింత ధనవంతులవుతున్నారు పూర్ పీపుల్ కి ఏమీ సహకారం కలుగచేయడం లేదు, సినిమా థియేటర్స్ ఎవరికి కావాలి? నేనొక ఉదాహరణ చెబుతాను స్టోన్ 4-50 p. m.
క్రషింగ్ కు డబ్బు శాంక్షన్ చేశారు. కాని అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ వారు మేము లీజ్ కు ఇవ్వము అన్నారు. మనం ఇంకా ఆర్థికంగా ఎన్లా అభి వృద్ధి చెందుతామని అడుగుతున్నాను. హుస్సేన్ సైట్స్ లిబరలైజ్ చేశారు. అయినా సిటిలో 79 నుండి పెండింగ్ గా వున్న కేసులు ఫైనలైజు కాలేదు. సైట్ షేర్ చేయటానికే ఇబ్బందులు కలుగుతున్నాయి నేను వంతిగా వున్నప్పటి నుండి జమిస్థాన్ ఫర్ లో హరిజనుల సైటు వ్యవహారం నడుస్తోంది. ఈ రోజు ఎవరో నలుగురు చేరి వీకర్ సెక్షన్ అని కలర్ ఇచ్చి ఒక సొసైటి ఫారమ్ చేశా రని ఆ హరిజనుల సమస్యను పెండింగ్ లో పెట్టారు. 400 మంది హరిజనులు గల వ్యవహారంలో ఇప్పుడు ప్రభుత్వం సైటు ఆర్డరు ఇవ్వబోతున్నట్లు రూమర్స్ వస్తు న్నాయి. హుస్సేన్ సైట్స్ ఇస్తాయని చెప్పడమే కాని ఇంతవరకూ వారికి ఎలాటి సహాయమూ చేయడం లేదు. బ్రహ్మాండమైన మెజారిటీతో గెలచి ఇక్కడ

ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత కూడా ఎల్.ఐ.సి. నుండి 10 కోట్ల రూపాయలు తీసుకువచ్చి హరిజన కాలనీ కట్టాలని ప్రయత్నిస్తే అది కూడా ఫుల్‌ఫిల్ కాలేదు. గ్రామాలలో సర్వే నెంబర్స్ చూసిన తరువాత కూడా హరిజనుల కోసం ఎక్వైర్ చేసే పరిస్థితి లేకుండా వుంది. జిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరును ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసరుగా పెట్టారు. ప్రతి దానికి జిల్లా హెడ్ క్వార్టరుకు పోవలసి వస్తున్నది అండువల్ల ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసర్ పవర్ తహసిల్దారుకు ఇస్తే వాళ్ళు జిల్లా వరకు పోవసరం వుండదు కనుక తహసిల్దారుకు అలాంటి అధికారం ఇవ్వాలని కోరుతున్నాను వైనాన్స్ కార్పొరేషన్ పెట్టారు కాని ఆ స్కీము ఏవిధంగా జరుగుతున్నాయో తెలియడం లేదు. ఎంతమందికి ఏ కార్పొరేషన్ ద్వారా సహాయం అందచేయబడిందని అడుగుతున్నాను. 20 పర్సంట్ సీడ్ మని ఇస్తే కూడా ఏ ఒక్క బాంకూ ముందుకు రావడం లేదు, డైరక్ట్ లోన్ ఎందుకు ఇవ్వకూడదని అడుగుతున్నాను. 50 కోట్లు అయినా సరే వారికి ఇచ్చిన వాగ్దానాలు ఫుల్‌ఫిల్ చేయాలని కోరుతున్నాను. హరిజన వెల్‌ఫేర్ నుండి కమ్యూనిటీ ఇరిగేషన్ వెల్స్ తీసుకున్నాము, సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద ఎలక్ట్రిసిటీ ఇవ్వమంటే దానికి ఇబ్బంది కలుగుతున్నది బిల్ పే చేయాలంటే ఎ.ఇ.గారి చెక్ మెజర్‌మెంట్ వల్ల ఇబ్బంది కలుగుతున్నది.మంత్రిగారు వీటినిగురించి సీరియస్‌గా ఆలోచించకపోతే రాష్ట్రంలో రివల్యూషన్ రావచ్చు, ఏదో ఒకటి రెండు కమ్యూనిటీస్‌కు బెనిఫిట్ కాదు 86 కమ్యూనిటీస్‌కు బెనిఫిట్ దొరకాలి, దీనికి సంబంధించి ఒక కమీషన్ వేయండి, వడ్డెర, మాదిగ, మొచి, మొత్తం 86 కమ్యూనిటీలకు ఈ సహాయం జరగాలని కోరుతున్నాము, హరిజనులలో అనేక సెక్షన్స్ వారు వున్నారు, మాల, మాదిగ, చెప్పులు కుట్టుకొనేవారు, అరంఘతులు దక్కుల్లు, మోజీలు ఇలా అనేకమంది వున్నారు. వీరందరకూ సమానంగా మేలు జరగాలి వీరికి 30 సంవత్సరాల నుండి అన్యాయమే జరుగుతున్నది, అధ్యక్షా, మీరు బెల్ కొడుతున్నారు, ఇది మా కు సంబంధించిన డిమాండు కనుక నాకు ఎక్కువ సమయం కావాలని కోరుతున్నాను, రూరల్ ఏరియాస్‌లో ప్రతి గ్రామానికి అధికారము సభ్యులుకూడా పోవలసి వస్తుంది. అక్కడ రాత్రులు కలవాలంటే వసతిలేదు. ప్రతి గ్రామంలో ఒక కమ్యూనిటీహాలు కట్టించడానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను. ప్రతి సంవత్సరం ఒక రోజును హరిజన డేగా జరపాలని అనుకున్నాము. అది ఎక్కడా జరగడం లేదు, ఎన్నికల ముందే పబ్లిసిటి జరుగుతున్నది కాని హరిజనులకు ఏమిజరుగుతున్నదో పబ్లిసిటి లేదు. దున్నేవాడికి భూమి అన్నాము, రిజాలు ఇస్తున్నామన్నాము, ఎడ్లబండి ఇస్తున్నామన్నాము కాని ఇంతవరకూ ఏమీ ఇవ్వలేదు 62 నుండి నేను శాసనసభ్యుడిగా వున్నాను ఈ డిమాండు 7 కోట్ల నుండి 50 కోట్లకు పెరిగినా ఆ ప్రకారం జనాభా కూడా పెరిగింది. జనాభా బేసిస్‌గా డబ్బు కేటాయిస్తే బాగుంటుంది, సిటిలో స్థలం కావాలంటే గజం 30 రూపాయలకు తక్కువ లేదు. ఒ సీలింగ్ ఫిక్స్‌చేసి హరిజనులకు ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేయండి అని చెప్పాము. సిటిలో ఏ గల్లిలో చూసినా హరిజనులు వున్నారు. ఏ నష్టం జరిగినా వారికే జరుగుతున్నది, సిటిలో వుండేవారికి వెంటనే ఇళ్ళు కట్టించాలని కోరుతున్నాను ఇండ్ల విషయంలో ఒక్కటే ఏజన్సి వుండాలని

మనవిచేస్తున్నాను. కట్టిన ఇండ్లు చాలాభాగం పాడైపోయాయి వర్షం వస్తే కురుస్తున్నాయి కాని వాటి రిపేరు కోసం డబ్బులేదు, వాటికి ప్రత్యేకంగా డబ్బు కేటాయించి రిపేరు చేయించాలని కోరుతున్నాను.

యాదగిరిగుట్టలో టూరిస్టు రెస్ట్‌హౌస్ అన్నారు. 40 వేల రూపాయలు సరిపోతాయో లేదో వారికే తెలుసు. అక్కడకు యాత్రికులు చాలా మంది వస్తూ వుంటారు. ఆ 40 వేలను 80 వేలు చేస్తే బాగుంటుంది. హైదరాబాదు సికింద్రాబాదుకు మధ్యన టాంక్ బండ్ వుంది. దాని క్రింద ఇందిరా నేషనల్ పార్కు వుంది. అక్కడ కూడ రెస్ట్ హౌస్ కడితే బాగుంటుంది. హిమాయత్ సాగర్‌లో రెస్ట్ హౌస్ వుంది, అక్కడ సోఫ వుంటే చైర్ వుండదు, చైర్ ఉంటే సోఫా వుండదు. దానిని రెక్టిఫై చేయాలి.

ఇక వుమెన్ వెల్ఫేరు కార్పొరేషను గురించి చెప్పాలి పట్టణాల నుండి గ్రామాల వరకు ప్రతిచోట ఆడవారు ముసలివారు కూరగాయలు అమ్ముకుంటూ వుంటారు. వారందరికి గ్రూప్ బేసిస్ మీద 500 రూపాయలు కాకపోయినా 250 రూపాయల చొప్పున అయినా లోన్సు యిప్పిస్తే బాగుంటుంది. మా తాలూకాలలో బలవీహార్లు, సిద్ధిసేట, సంగారెడ్డిలలో పెట్టారు. జోగిపేటలో కూడ పెడితే మొత్తం మెదక్ జిల్లా కవరు అవుతుంది.

ఇక ఆర్టిజన్సుకు క్రేనింగు విషయం. లెదరు ఆర్టిజన్సు, కార్పెంటర్సు, ప్రొఫెషనల్ ఆర్టిజన్సు వున్నారు. ఐ.టి.ఐ లో కొన్ని క్రేడ్స్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, మౌల్డర్సు అనేవివున్నవి లెదరు క్రేడ్ కూడ పెడితే బాగుంటుంది. ప్రొఫెషనల్‌గా చాల మంది వున్నారు, ట్రేనింగు ఫుట్ వేర్ చేసుకోడానికి వీలుంటుంది. ఆడవాళ్ళు కూడ చాల మంది చెప్పులు కుట్టేవారున్నారు. వుమెన్ వెల్ఫేరు మండి సోషల్ వెల్ఫరు నుండి వారికి సహాయం చేయాలని కోరుతున్నాను. ప్రతిరోజు ఒక ఆడమనిషి 6 రూపాయల నుండి 8 రూపాయలవరకు సంపాదించడానికి అవకాశముంది, గాబట్టి వారికి సహకారము చేయాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

5.00 p.m.

శ్రీ బి. మల్లేందర రావు (సికింద్రాబాద్–కంటోన్మెంట్):– అధ్యక్షా, సాంఘిక సంక్షేమ డిమాండ్సుకు సంబంధించి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను, గత 30 సంవత్సరాలుగా హరిజనులకు మేలు చేస్తున్నామని చెప్పి నవ్వటికి జాతిలో సమానత్వము గాని సంఘములో సమానత్వము గాని మాకు యింతవరకు రాలేదు. ఒలహీనవర్గాలకు, హరిజనులకు సహకారం చేస్తున్నానుని పదుపాయాలు చేస్తున్నామని ప్రకటిస్తున్నారు, కాని పనులు సక్రమంగా నిర్వహించబడడం లేదు. ముఖ్యంగా అట్టడుగున వున్న హరిజనులకు పైకి తీసుకు రావాలంటే హిందువులలో మార్పులు రావాలి. వారిలో ప్రేమభావం రావాలి. వారి హృదయాలలో మార్పు రావాలి. సంఘములో మాకు కూడా హక్కు వుంది. ఈరాజ్యములో మేము కూడ భాగస్వాములమే. హిందువులే లాభం పొందాలని లేదు మీ హృదయాలను మార్చుకోవాలి,

ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషను ద్వారా బ్యాంకుల ద్వారా బలహీన వర్గాల వారికి రుణాలు ఇస్తున్నామని చెబుతున్నాను. వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి స్కీమ్ను పెట్టామన్నారు. కాని ఆ స్కీమ్ సక్రమంగా జరగడం లేదు. సరైన కోఆర్డినేషను లేదు. మమ్ములను అప్పులపాలు చేస్తున్నారు. సరైన పద్ధతిలో డబ్బు చెల్లించవప్పుడు క్రమశిక్షణ ప్రకారము డబ్బు వసూలు చేసి బ్యాంకులో యిస్తే యింకా ప్రోగ్రసు చేసి అధిక సంఖ్యలో హరిజనులకు బ్యాంకులద్వారా లోన్సు యివ్వడానికి వీలుంటుంది ఈ ఎస్.సి: ఫైనాన్స్ కార్పొరేషను గాని జాతీయం చేయబడిన బ్యాంకులు గాని డి ఆర్ ఐ స్కీమ్ము ప్రకారము తక్కువ వడ్డీకి హరిజనులకు వేధ ప్రజలకు లోన్సు యివ్వాలి. విద్యార్థి వంతులైన వేదలకు-డాక్టర్సుకు గాని ఎడ్వొకేట్స్కుగాని--ప్రాక్టిసు పెట్టుకుంధామంచే డబ్బు దొరకడం లేదు. నేషనలైజ్డు బ్యాంక్సు వాళికి రుణాలు యిచ్చేట్లు చూడాలి. షెడ్యూల్డ్ బ్యాంక్సు ముందుకు వస్తుంచే మనవారు వెనక్కు పోతున్నారు. నేను సిండికేటు బ్యాంకు డైరెక్టరుగా వున్నప్పుడు చూశాను సహాయము పొందడానికి సరైన పద్ధతిలో ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వం ముందుకు రాలేదు, మహారాష్ట్ర, కేరళ ముందుకు పోయాయి.

ఈక మిషన్ స్కూల్స్లలో, కాలేజీలలో హరిజన విద్యార్థులకు అడ్మిషను దొరకడం చాలా కష్టంగా వుంది. దొరికినా కూడ అడ్మిషను ఫీజు స్పెషల్ ఫీజు కట్టడం చాలా కష్టంగా వుంది. వారి నుండి అడ్మిషను ఫీజు, స్పెషల్ ఫీజు కలక్టు చేయకుండా అడ్మిషన్లు యివ్వాలని ప్రభుత్వము నుండి ఉత్తర్వులు జారీ కావాలి. స్కాలర్షిన్స్, పుస్తకాలు, ట్యూషను ఫీజు సరైన పద్ధతిలో యివ్వడం లేదు. సెప్టెంబరు నెల వచ్చినా పుస్తకాలు దొరకడం లేదు. సిటీలోనే యీ పరిస్థితి వుంటే జిల్లాల పరిస్థితి తెలియదు.

హరిజనులకు ఇండ్లస్థలాలు కేటాయిస్తున్నామని చెబుతున్నారు. లిట్టిగేషను వున్నభూములను, మురికివాడల్లో వున్న భూములను మాకు యిస్తున్నారు. అక్కడ పరిస్థితి చూస్తే తెలుస్తుంది. మా మల్కాజిగిరి గ్రామములో నీళ్లు దొరకడం లేదు. అధ్యక్షా, మాకు ప్రెసిడెంటుగా వున్నప్పుడు తమకు తెల్లకుక్క మీకే దయతో ఒక బడిని నెలకొల్పారు. ఆ బడి తప్ప మరొకటి లేదు, మూడు వందల కుటుంబాలున్న హరిజన వాడలో రోడ్సు లేవు, లైట్సు లేవు, ఎన్నో భూములు వున్నవి. 80,84,486,486,487,490 సర్వే నెంబర్లు గల భూములు అన్ని ధనిక వర్గాలవారికి కేటాయించబడినవి. అదేవిధంగా రామకృష్ణాపురములో 218/1 లో 252 ఎకరాల భూమి వుంటే 30 ఎకరాలు జగజీవనరాం కాలనీకి, 50 ఎకరాలు వాయుపురికి, 112 ఎకరాలు సైనికపురికి, 25 ఎకరాలు రామకృష్ణ మిషను స్కూల్కు వారు పది ఎకరాలే వాడుతున్నారు.యింకా 85 ఎకరాలు ఎవరో బ్రిగేడియర్ స్వాధీనములో వున్నాయి. ఎందుకని అడిగితే వారు ఖజ్జాలో పెట్టుకున్నారు. ఈ విధంగా పరిస్థితి వుంది. ఆర్.డి.ఓ. లు, కలక్టర్లు ధనిక వర్గాలకే సహాయం చేస్తున్నారు. హైదరాబాదు జిల్లాలో యిండ్లు కట్టినతరువాత వాటిని తీసివేయాలనే పరిస్థితి వచ్చినప్పుడు కలక్టరు చుట్టూ తిరిగినాము. సక్రమ

మయిన పద్ధతిలో పట్టాలు యివ్వడం లేదు. పట్టాలు యిచ్చినా సైటిల్ డీడ్స్ యివ్వడం లేదు. రిజిస్టర్డ్ డాక్యుమెంట్సు మాకు దొరకడం లేదు.

ఇక పాకీవారి సమస్యలు. వారు ఎంతో కష్టపడి ప్రొద్దున నుండి సాయంత్రం వరకు పని చేస్తారు. వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చాలి. వారికి యిండ్ల స్థలాలు యివ్వాలి. నా నియోజకవర్గములో వాల్మీకినగర్ ఉంది. వారికి యిండ్ల స్థలాలు కేటాయించేదానికి ప్రయత్నం చేస్తున్నా పట్టేదారులు యిబ్బంది పెడుతున్నారు. మీరే ఎక్వయిర్ చేసి తప్పకుండా వారికి ఇప్పించాలని కోరుతున్నాను. అంతేగాకుండా వారికి కావలసిన పనిముట్లు, గ్లోజెస్ యూనిఫారమ్స్, మోడర్న్ ఎక్విప్‌మెంటు సప్లయి చేసి వారి పిల్లలు చదువుకోడానికి ఉచిత వసతులు కల్పించాలని కోరుతున్నాను.

5.10 p.m

అంబేద్కర్ చెప్పినట్లు మేము విద్యావంతులమై ఐక్యతలో మా హక్కుల కోసం పోరాడడానికి ముందంజ వేస్తాము. గత సంవత్సరం నిమ్నజాతుల మహా సభ ఢిల్లీలో జరిగింది. అందులో బాబూ జగజీవనరాంగారు ఒక పిలుపు ఇచ్చారు. ఈ అన్యాయాలు, అత్యాచారాలు ఈ విధంగా జరుగుతూ ఉంటే నిర్ణయ రంగాలు స్వాధీనంచేసి మేము తీవ్రంగా హిందువులతో పోటీ చేయవలసి వస్తుంది. అందువల్ల మీ హృదయాలను మార్చుకొని మాతో సహకరించి మాకు కూడా సంఘములో సమానత్వం కలిగించాలని కోరుతూ తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నెలవుతీసుకొంటున్నాను.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం (తుంగతుర్తి):—అధ్యక్షా, 3, 4 సబ్జక్టులతో కలిపి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డిమాండు పెట్టడం సరికాదని మనవిచేస్తున్నాను. అందులోనే స్త్రీలపట్ల, పిల్లలపట్ల ప్రభుత్వంయొక్క వైఖరి ఏమిటో తెలుస్తున్నది. సగ భాగంగా ఉన్నటువంటి స్త్రీలపట్ల, వచ్చే కాలానికి ఉపయోగపడే పిల్లలపట్ల ఈ ప్రభుత్వంతీసుకునేశ్రద్ధ ఎటువంటిదో బడ్జెటులో వాటన్నింటితో ఇంత ముక్క కలిపి వడవేయడంలో అర్థం అవుతున్నది. ఏ దేశంలో అయినా స్త్రీ జాతియొక్క అభ్యున్నతి, పిల్లలయొక్క అభ్యున్నతినిబట్టి ఆ దేశ నాగరికత నిర్ణయించబడుతుంది. మనకు స్వాతంత్ర్యం వచ్చి 30 సంవత్సరాలు అయినా అది ప్రభుత్వము గమనించకపోవడం శోచనీయమయిన విషయం. దానిమీద మా అభిప్రాయాలు చెప్పకతప్పదు.

స్త్రీ, శిశు సంక్షేమం ఎంతో చేస్తామని ఇందులో చెప్పుకున్నారు. ప్రభుత్వం ఇటువంటి అంచనాకు రాకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. వారికి ఎంతో చేసామని కాగితాలమీద, శాసనసభలోను ఎప్పుడూ చెప్పుకుంటూనే ఉన్నారు. అదే పాఠం ఇప్పుడూ పెట్టారు తప్ప మీరు అభ్యుదయకరమయిన మార్పులు ఏమయినా చేసారా? మీరు ఏ ఉద్దేశముతో యీ స్త్రీ, శిశు సంక్షేమాన్ని నిర్ణయిస్తున్నారో దీనినీ చూస్తే తెలుస్తున్నది. మీరు నిర్ణయించినటువంటి లక్ష్యము తప్పుగా ఉంది. మీరు కేవలము ఒక తర్గతి వరకు ఉద్దేశాన్ని నిర్ణయించారు. కేవలం అప్పర్ క్లాస్‌ను, మిడిల్ క్లాసును దృష్టిలో

పెట్టుకొని చేసారు తప్ప ఈ దేశంలో గ్రామాలలో నూటికి దెబ్బదిమంది ఉన్నటువంటి, రెక్కలు ముక్కలు చేసుకొని యంత్రాలలాగ పనిచేస్తున్నటువంటి పేద స్త్రీలకు కావలసిన సదుపాయలు ఏర్పాటు చేద్దామని ఆలోచించలేదని మీరిచ్చిన నోటు చదివితే తెలుస్తున్నది. గ్రామాలలో 250 మహిళా మండలులు పెట్టామని చెప్పారు. ఇవి సర్వసాధారణంగా స్త్రీల జీవితంలో ఇమిడి అభ్యున్నతిని సాధిస్తుందని చెప్పారు. ఇది వాస్తవానికి చాలా దూరమైన విషయం. గ్రామాలలో స్త్రీల కోసం మహిళామండలి ఉందని, అది తమకోసం పాటుపడుతున్నదని చాలామంది మధ్యతరగతి స్త్రీలకు కూడా తెలియదు. కొన్ని పట్టణాలలో కొంతమందికి తెలిసి ఉండవచ్చు. వారి జీవితంలో కొసరంత భాగాన్ని కూడా సహాయం చేయలేక పోయింది. ఇప్పుడైన దానిని మార్చడం మంచిది. ఈనాడు గ్రామాలలో స్త్రీలు, పిల్లలు ఎట్లాగున్నారంటే రెక్కలు విరుచుకున్నా కడుపు నిండని దయనీయమైన పరిస్థితిలో ఉన్నారు. వారికి దానాలు, బిక్షాలు ఇవ్వండి, క్యూలో నిలబడతారని చెప్పడం లేదు. వాటు పని చేయడానికి సిద్ధంగా ఉన్నారు. పనికి సరైన ఫలితం వచ్చేట్లు శాసనాన్ని తీసుకొని రండి, అటువంటి వాతావరణం కల్పించండి. పేద స్త్రీలు వ్యవసాయంలో పనిచేస్తున్నారు. మధ్య తరగతి స్త్రీలు కూడా పనిచేస్తున్నారు. ఈ కూలి పని చేసే స్త్రీలకు కొన్ని పని గంటలు నిర్ణయించాలి. కొద్ది సంవత్సరాల క్రిందట సమాన పనికి సమాన కూలి అనేది తీసుకు వచ్చారు. సమానమైన పనికి సమాన కూలి అని కాదు, వారు ఏ పని చేసిన సరిపోయే కూలి ఇవ్వాలి. మొత్తం సమాజం కోసం తమ శక్తిని ధార పోస్తున్నారు. వారు సృష్టి కర్తలు. వారు ఉత్పత్తిలో పాల్గొంటున్నారు. వారికి బట్టలు మొదలైన సౌకర్యాలు, ఆరోగ్య సదుపాయాలు కలుగజేయవలసిన భాధ్యత ప్రభుత్వానికి ఉంది. సమాజానికి ఉంది ఈ ప్రభుత్వం ఆ రకమైన దృక్పథాన్ని కలిగి ఆ స్త్రీలకు సహాయం చేయాలని కోరుతున్నాను. వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వారి పిల్లలకుమధ్యాహ్నం ఒక పావు శేరు పాలు పోసే స్కీమును ప్రభుత్వం జయప్రదం చేస్తే ఆ పిల్లలను ఆకలిబాధనుంచి తప్పించిన వారు అవుతారు. సరైన ఆహారం లేక ఎన్నో కోట పిల్లలు చనిపోతున్నారని పిల్లలు ఎదగడం లేదని, కుంటివాళ్ళు, గ్రుడ్డి వాళ్ళు అవుతున్నారని తెలిసిన వారు, శాస్త్రజ్ఞులు ఎన్నోసార్లు చెబుతున్నారు. ఆ విషయం పేపర్లలో కూడా వస్తూనే ఉన్నది. అయినా ఈ ప్రభుత్వం ఎందుకు గమనించడం లేదు. వారు శారీరకంగా కష్టపడి పనిచేయడానికి పనికి వచ్చేట్లు తయారు చేయటానికి ఎందుకు సిద్ధపడడం లేదు. ఏ గ్రామంలో అయినా ఒక పావు శేరు పాలుపోసే స్కీము ఇప్పటికి పెట్టారా? మహిళా మండలుల పేర కొన్ని లక్షల రూపాయలను విడుదల చేస్తే అది దుర్వినియోగం అవుతున్నది. ఆ డబ్బు అక్కడున్నటువంటి పెత్తందార్ల చేతులలో పడుతున్నది. ఆ మహిళా మండలులలో జరిగే కార్యక్రమం ఎట్లాగుంటున్నదో సభవారి దృష్టికి తీసుకొని రాదలచుకున్నాను. అక్కడ వంటలు చేయడం, వార్పులు చేయడం, ఇల్లు సర్దుకొనడం, తల దువ్వుకొనడం, ఇంటిని ఆందంగా ఎలాగ తీర్చిదిద్దుకోవాలి అనేవి చెబుతున్నారు. కడుపు నిండా తిండి ఉంటే ఒండుకొనడం ఆర్థ

మహిళలకు బాగా తెలుసు ఇంటిలో సరుకులు ఉంచే వండుకోవడం ఎలాగో ఆంధ్ర మహిళలకు బాగా తెలుసు కాని తినడానికి తిండి లేదు. ముందు తిండిని సమకూర్చుకోవాలి. ఆంధ్ర మహిళలు చాలా రుచికరమైన వంటలు చేస్తారని ప్రతీతి. మీరు వంటలు నేర్పినా వారికి సరుకులు ఉండడం లేదు. తల ఏవిధంగా దువ్వుకోవాలో మహిళా ఉద్యోగినులు చెబుతున్నారు. వారికి నెత్తిన పెట్టుకొనుటకు నూనె లేదు, దువ్వుకోవడం నేర్పడం ఎందుకు? ఆ నూనె ఉంచే మేమే దువ్వుకుంటాము అని ఆ మహిళలు చెబుతున్నారు.

ఉదయం నాలుగు గంటలకు లేచిన స్త్రీకి స్నానానికి చాటు లేదు. అంతా నిద్రించిన తరువాత మూడు రోజులకొకసారి అర్ధరాత్రి స్నానాలు చేయవలసిన దుస్థితి ఏర్పడింది. భారతదేశంలో నూటికి డెబ్బదిమంది ఉన్న కూలి స్త్రీల పరిస్థితి ఈ విధంగా ఉందని చెప్పడానికి విచారిస్తున్నాను. ఆ స్త్రీని శుభ్రంగా ఉండమని నీతులు చెబితే వినడానికి ఆశక్తి ఎట్లాగ ఉంటుంది. విన్నతరువాత చేసేది ఎట్లాగ? వారు మంచినీళ్ళ కోసం ఏడుస్తున్నారు. బజారకు ఒక పంపు, లేక ఒక బావి లేకుండా వారు ఇబ్బంది పడుతున్నారు. వారు అర మైలు దూరం వెళ్ళి త్రాగడానికి వాళ్ళుకూడ నీళ్ళు తెచ్చుకోవలసిన దుస్థితి ఈనాడు ఉంది. ఈ దుస్థితినుంచి వారినిరఖించుటకు ప్రభుత్వం ఏ మి ప్రయత్నం చేస్తున్నదని అడుగుతున్నాను. ఒక గ్రామంలో మహిళా కుండలికి ఒక భవనం కట్టారు అక్కడికి కొంచెము ఉన్నటువంటివారు వెళతారు సక్రమంగా వెళ్ళారు. మీరంతా అక్కడికి ఎందుకు వెళ్ళడం లేదని అడిగితే అక్కడ వారు నేర్పేది ఏమి ఉంది అంటున్నారు కాబట్టి ఆ భవనం ఉండి కూడా నిరుపయోగం అవుతున్నది. పిల్లలకు పాలు పోయడానికి ఆభవనాన్ని ఎందుకు ఉపయోగించరు? 5-20 p.m.

గ్రామగ్రామాన గర్భిణీ స్త్రీలకు కావలసిన మందుల సహాయం అందజేయ వలసిన బాధ్యత ప్రభుత్వం ఎందుకు తీసుకోకూడదు? జీవించడంకోసం ఈనాడు స్త్రీలు వలసపోవడం చాలా ఎక్కువైనది. నల్గొండ జిల్లాలో సాగర క్రిందకు ఎక్కువ వలస పోతున్నారు. వారంతా వలస పోయేడప్పుడు నెత్తిన మూటలు, చంకన పిల్లలు, చేతిలో పిల్లలు ఉంటున్నారు. ఇలాగ బస్ దగ్గరకువస్తే బస్ దొరకదు. దొరికితే నలుగురికో, ముగ్గురికో సీట్లు ఇచ్చి మిగిలినవారిని నిలబడమని మగవాళ్లు కూర్చుంటారు. పిల్లలతో ఉన్నటువంటి స్త్రీలు కదా అని లేచి మర్యాద ఇచ్చే నైతిక బాధ్యత కూడా రానురాను ఈ భ్రష్టులోకం కోల్పోతున్నది. కాబట్టి ఆ విధంగా వలసపోతున్న స్త్రీలకు అదనంగా బస్‌లు వేసి సౌకర్యం కలుగజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని మనవిచేస్తున్నాను. ఆ రకంగా ఎప్పుడు వీలైతే అప్పుడు వాళ్ళకు సహోర్టు ఇచ్చే పద్ధతిలో దీనిని ఉపయోగించాలి తప్ప వీళ్ళకు ఏదో కొంత డబ్బు ఇచ్చినంత మాత్రాన ఇచ్చాము, మా బాధ వదిలింది అనుకుంటే మాత్రం మార్పు వచ్చే స్థితి లేదు. అందుకే మీరు కొన్ని ముఖ్యమైనటువంటి పద్ధతులను అనుసరించి ఈ స్త్రీ శిశు సంక్షేమాన్ని

చేయవలసిన అవసరం వుంది, అలాగే మురుగుదొడ్ల సంగతి, ఎన్నాళ్ల నుంచో ఆందోళన చేస్తున్నా కూడ అధ్వాన్నంగా ఉంది కనీసం ఇది వినే వాళ్లు చేసే వాళ్లు లేరు. అందువల్ల గ్రామాలు అశుభ్రమయి పోతున్నాయి. ఇది వరకు ఎన్నోసార్లు చెప్పాను. గత మూడు సమావేశాలలోనూ చెప్పాను. ఇప్పటికీ దీనివిషయంలో ప్రభుత్వం ఏమీ నిర్ణయం తీసుకోలేదు. వాళ్ల కలా డబ్బు ఊరికినే ఇవ్వమని అడగడం లేదు. ప్రతి గ్రామంలోనూ కొంత స్థలం కేటాయించండి కనీసం వాళ్లకు దొడ్ల రూపంలో కాకపోతే గోడల రూపంలో అయినా నరే కట్టి ఇవ్వండి. ఇది ఏర్పాటు చేయకపోతే కనీసం ప్రాథమిక చర్యలను కూడా మీరు చేయనట్లు లెక్కకు వస్తుంది. ఈ సంక్షేమాలు అన్నీ ఉట్టి దండుగ చెత్త కాగితాలుగా ఉపయోగపడే పరిస్థితి వస్తుంది. మీరు ఏదో ఒకటి చేద్దామని కొంత మంది ఉద్యోగులను పెట్టినప్పటికి సమితులలో ఈ ఉద్యోగినుల అవస్థ చూడలేకుండా ఉన్నాము. వారు కనీసం ఊరిలోని ఒక మెషిన్ తీసుకువెళ్లాలి అంటే సహకరించే వాడుడు లేడు. సర్ పంచిగాని, బి. డి ఓ. గాని సహకరించే స్థితి లేదు. అందుచేత వారు నిద్రపోతున్నారు. ఆ గ్రామంలో ఏమి పని చేయలేని స్థితిలోకి వచ్చారు. ఏదో కొంత ఎమవుంటు ఉంటుంది. వారు ఏమి చేయాలి? ఊరిలోకి వెడితే జనం సహకారం సర్ పంచి సహకారం ఉండదు. ఎందుకంటే జనాన్ని బాగుపరచే స్కీము కాదు కనుక వారు సహకరించరు. తీరా సర్ పంచి అయినా ఆ మెషినో గిషినో తీసుకుపోవయ్యా అంటే బండి ఆయన తోలము. ఈ బి.డి.ఓ గారు ఏమయ్యా జీపువేసుకొని 24 గంటలూ తిరుగుతావు ఒక పూట వారికి ఇవ్వరాదయ్యా అంటే కానూనులో అది లేదని చెబుతాడు ఇట్లా ఉద్యోగులను ఏమీ చేయలేని పరిస్థితిలో ఉంచితే వారు కూడా అలవాటు పడిపోయారు. ఏదో మోన జీతం మనకు వస్తుంది అని ఏదో ఉన్నాము అంటే ఉన్నాము అన్నట్లు ఉంటున్నారు. మోజరు తవు తున్నారు. మోజరులో మాత్రం పురుషులకన్న స్త్రీలే అభివృద్ధిలో ఉన్నారు. ఆఫీసులో. ఊరికే కూర్చునే స్థితి వారికి వచ్చింది.

మీరు ప్రసూతి శాలలు ఊరూరా ఏర్పాటు చేయాలి. మంత్రసానులకు రక్షణ, వారికి శిక్షణ ఇచ్చి, పెన్షిన్ ఇచ్చి అక్కడ ఫస్టు ఎయిడ్ మందులు తాయి నా ఇచ్చి వాళ్లను ఇన్‌చార్జిగా ఉంచండి. మీరు దేవాలయాలు పెట్టిన వాడు పెడుదురుగానీ. జాలింతలకు ధనుర్వాతం వచ్చి వెనుకటి రోజుల్లో, హాస్పటల్స్ లేని రోజుల్లో ఇప్పటికీ అట్లాగే పోతూ ఉన్నారు. దీనికి జనం ఏమి అనుకుంటున్నారంటే కుటుంబ నియంత్రణ ఇందిరాగాంధీకి ప్రధాన కార్యక్రమం కాబట్టి ఈ ప్రభుత్వం, వాళ్లు చస్తే చచ్చారు, ఇక కనకుండా పోతుంది, పీడ అనే వరసలో చూస్తున్నట్లు ఉంది అన్నట్లు ఇప్పుడు జవాబుదారీ ప్రచారం అవుతూ ఉంది, దానిని ముందుకు పోనీయకండి. అలాగే మంచి నీటి వసతులు. వారి శ్రమకు మీరు ఏమైనా సహాయం చేయగలిగితే బజారుకి ఒక బావి బజారుకి ఒక పంపో, ఇంటింటికి అనడం

లేదు, బకారుకి ఒకటి కనీస కోరిక, దీనిని ఏర్పాటు చేయండి. ఇది ఆడవాళ్ల కోరికేనా అని మీరు అనగవచ్చు అవును, వాళ్ల నెత్తినెనే పడింది ఈ చాకిరి కనుక వాళ్లకే సహాయం ఇది. ఎక్కడికి పోయినా వాళ్లే అడుగుతాగ ఇది. మంచి నీళ్లు తెచ్చుకునే ఏర్పాటు చేయమని. సోషలిస్టు దేశాలలో ఇంటింటికి పంపులు పెట్టారట. సోషలిస్టు దేశాలలో గాస్ సప్లయి చేస్తున్నారట. నెలకు రెండు రూపాయలు అదనంగా ఇస్తే చాలు, వండుకోడానికి గాస్ మంచినీళ్లు పంపిస్తున్నారట. కాని మన స్త్రీల అవతారం ఏమిటో తెలిసిందా? చీకటి పడేదనుక పొలాలలో పని చేసి వస్తూ వస్తూ వెనకాల కట్టెలు తెస్తే తప్ప బువ్వ ఉడుకదు రాత్రికి అయ్యగారి దెబ్బలు ఈపున పడుతాయి బువ్వనుక వండకపోతె. ఇట్లా ఉంది స్త్రీల పరిస్థితి, అట్లానే ప్రతి గ్రామాలలో శిశు సంరక్షణాలయాలు పెట్టండి. మీరు వారికి ఏదో నేర్పవలసిన పనిలేదు, జీవితంలో సహకరించడం ఒక్కటే వారికి కావలసింది. వ్యవసాయం కూలీలకు బస్సుల వసతి కల్పించండి. తరువాత ప్రతి గ్రామంలోనూ పద్మసాలి కుటుంబాలు చాలా దెబ్బ తిన్నాయి. వాళ్లు పొలములో పని చేయలేరు. అటువంటి ఆలవాటు వారికి లేదు. వాళ్లకు అంబర్ చర్కాలు పెట్టి శిక్షణ ఇప్పించండి. వారు చాల దెబ్బతిని ఉన్నారు. ఆ పద్మసాలి కుటుంబాలు ఎక్కువగా ఉన్న పెద్ద పెద్ద గ్రామాలలో అయినా వాళ్లకోసం అంబర్ చర్కా అభివృద్ధి చేయండి దాని వల్ల వారికి కొంత ఆదాయం వచ్చే పరిస్థితి వస్తుంది, అంతేగాని వృత్తి శిక్షణ అని మీరు ఎక్కడో ఒక చోట పెట్టి దానివి చేస్తూ మీరు బ్రతకండి, పోషణిజం వచ్చి ది అంతే మాత్రం అది బాగా లేదు. అందరికీ అందుబాటులోనికి తీసుకురావాలి,

మనకు ఒక నైతిక బాధ్యత కూడా ఉన్నది, ఒక నాడు భారతదేశంలో స్త్రీ ఎంత గౌరవించబడిందో ఈ నాడు సమాజంలో స్త్రీ ఆంతగా అగౌరవం పడుతూ ఉంది. దానిని పెద్దలు ఎట్లా చూడగల్గుతున్నారో, అట్లనే చూస్తూ ఊరుకుంటున్నారు. ఈ నైరాశ్యం పనికిరాదు. స్త్రీ అంటే దాదాపు వ్యాపార వస్తువుగా ఈ నాడు ఉపయోగించుకుంటున్నారు. దానికి ఏ మాత్రం అవరోధం మీరు కల్పించడంలేదు. స్త్రీని పతనం చేసే మార్గాలు, ఈ సమాజంలోకి రాకూడదు. ఈ సమాజం యొక్క భావాలను ప్రచారాలను పత్రికలు సినిమాలు అన్ని కూడా నడిపిస్తున్నాయి. ఒక సినిమా వచ్చింది స్త్రీ అని. ఆ సినిమా చూడలేని విధంగా ఉంది. ఆ సినిమాను ప్రభుత్వం ఎందుకు తీయనిచ్చిందో నాకు అర్థము కాలేదు. దీనిమీద గౌరవనీయులైన స్త్రీలు చాలామంది వ్యతిరేకత తెలిపారు. ఈనాడు స్త్రీ ఇట్లా ఉందా? ఈ దేశానికి స్త్రీ అంటే ఇట్లా ఉందా? లేదు. వారు ఎందుకని ఇట్లా చెప్పారో అర్థంకాలేదు పతిత అయిన స్త్రీ మాత్రమే ఈనాటి స్త్రీ అని చెప్పడం చాల్ల దుర్మార్గం. దానికి కలియుగ సీత అని పేరుపెట్టబోయి సీతకు అవమానం కనుక కలియుగస్త్రీ అని పెట్టారు. సీతకు అవమానం చేయాలని నా ఉద్దేశం కాదు కాని ఈవాడ్డు ఉన్న స్త్రీలు అంతా ఇట్లవే ఉన్నారనేటట్టు వీరే అనే దీనిని ఎందుకు అనుమతించారో, ఇది స్త్రీ లోకానికే ద్రోహం ఇది మాత్రం సహించలేమని పడ్డుకేకెడ్ పీపుల్ కూడా స్త్రీలుఆందోళన చెందుతున్నారు స్త్రీని వ్యాపార

వస్తువుగా ప్రచారం చేసేదీనిని తిరస్కరించాలి. స్త్రీసంక్షేమానికి ఇంకా డబ్బు పెంచాలని కోరుతున్నాను.

(శ్రీ పి. శ్రీరామమూర్తి:— అధ్యక్ష మహోళయా, గౌరవ మంత్రిగారు పెట్టివట వంటి డిమేండులను బలపరుస్తూ కొన్ని విషయాలు తమద్వారా వారి దృష్టికి తీసుక వస్తున్నాను. ఈ గిరిజన డెవలప్ మెంటుతో వీరి తాలూకు అభి వృద్ధిని గురించి గత కొద్ది సంవత్సరాలుగా ప్రాముఖ్యత చూపిస్తున్నాము. అయితే ఈ డిమాండులో మాత్రం ఈ సంవత్సరం మన మంత్రిగారు ఫైనాన్సు లోపము వల్ల గాని దేనివల్లనోగాని ఆశ్రమ స్కూల్స్ అనేవి ఈ సంవత్సరం ఒక్క స్కూలు కూడా ఏడిషనల్ గా గ్రాంటు చేయలేదు. ఉన్నటువంటి ఆశ్రమస్కూల్స్ చూస్తే ఇళ్లకి వాటికి ఏమాత్రం తేడా లేదు. మంత్రిగారు కూడా విశాఖపట్టణం జిల్లానుంచి వచ్చిన వారే గిరిజన ఏరియా అంతా కూడా వారికి బాగా తెలుసు ఇంటి పరిస్థితులకు ఆశ్రమస్కూలు ఎన్విరానమెంట్సుకి ఏమీ తేడా లేదు. ఏమీ మార్పులేదు. స్కూల్స్‌కి పెర్మనెంటు బిల్డింగ్సు లేవు భోజనం పెడుతున్నారు. టీచర్స్‌ని పెడుతున్నారు టీచింగు ఇస్తున్నారు, గాని స్కూలుకి ఇంటికి తేడా మాత్రం ఏమీ కనిపించడంలేదు. ఆ పాకలలోనే ఇంతవరకు వారికి టీచింగు జరుగుతున్నది. దానికి పెర్మనెంటు బిల్డింగు కన్‌స్ట్రక్టు చేసి ఈ అమాయకులైన గిరిజనులకు, తర తరాలుగా ఉన్న వీరికి విద్యాసౌకర్యం కల్పించాలి. మిగతా దళిత వర్గాలు అనండి, హరిజనులనండి వారు గట్టిగా మీతో దెబ్బలాడి అయినా సరే కొంతవరకు సాధించుకునే పద్ధతి వారికి ఉందిగాని ఈ గిరిజనులు అన్నవారు అమాయకానికి బలి అయిపోతున్నారు అందుచేత ఆశ్రమ స్కూల్స్ ఎడిషనల్ గా పెట్టకపోయినా ఉన్నటువంటి స్కూల్స్‌కి అయినా పెర్మనెంటు బిల్డింగ్సు కన్‌స్ట్రక్టు చేసి దానిని బాగుచేయాలి. ఇప్పుడు కాంగ్రెస్‌లో ప్రతిపక్షనాయకులుగా ఉన్న భాట్టం శ్రీరామమూర్తిగారు వారు ఈ పోర్టుపోలియో నిర్వర్తించే ప్పుడు విశాఖపట్టణం గిరిజన కార్పొరేషన్‌లోనే 6 లక్షల రూపాయలు మిన్ అప్రాప్రియేషన్ అయింది. దానికి 200 మంది మీద వేశాము, ఏజన్ తీసుకున్నాము అని ఈ హవుసులో కూడా ఒక స్టేటుమెంటు ఇచ్చారు. ఆ కార్పొరేషన్ చేస్తున్నటువంటి కార్యక్రమాలు ప్రతిపక్షనాయకులు నర్దారు గౌతు లచ్చన్నగారు కూడా చెప్పారు. ఫారెస్టు పొడ్యూసు తీసుకువచ్చిన వాళ్లు అమ్ముకునేప్పుడు వారికి సవ్యమైన రేటునుఅందజేసి కార్పొరేషన్‌కి నష్టము లేకుండా అది మామూలు ప్రజానీకానికి అందజేసి పరిస్థితిలో పెట్టాలి అని. మీరు ఇచ్చినటువంటి కోటి రూపాయల వ్యాపారం ఈ నాడు గిరిజన కార్పొరేషలో చూడండి. హైదరాబాదులో గిరిజన కార్పొరేషన్ తాలూకు డిపో ఉంది. ఇంపోర్టెడ్ గుడ్స్, టెరిలిన్ శారీస్ అవి అన్ని దానికెందుకు అధ్యక్షా' ఏమిటి అంటే, మాకు లాస్ వస్తుంది. కాబట్టి మేము ఈ బిజినెస్ చేస్తున్నాము అన్నారు హాయిగా గిరిజన మెంటే ఒక దుకాణం పెట్టుకొని కావాలంటే లోన్ తీసుకొని ఆ వ్యాపారం చేసుకోవచ్చు. కాని ఏ గిరిజన పేరిట అయితే మనం ఆ డబ్బు తీసుకొని వచ్చి సద్వినియోగం చేస్తామనిఅంటున్నామో ఆ గిరిజన కార్పొరేషన్‌లో టెరిలీన్

గుడ్డలు కన్స్యూమర్ స్టోర్స్‌నుంచి తెచ్చి, కాన్‌ఫిస్కేటెడ్ గుడ్స్, ట్రాన్స్‌పోర్టర్స్ దేవు రికార్డర్, టెలివిజన్ సెట్స్ వ్యాపారం చేసుకుంటే గిరిజనుడిని ఏ రకంగా ఈ కార్పొరేషన్ బాగు చేస్తుంది అని అడుగుతున్నాను ఎన్నోసార్లు ఎసెంబ్లీలో డిస్కషన్ వచ్చినా కూడా దీని పరిధి మాత్రం పరిమితంచేవాడు తేకపోయాడు. పద్మనాభరాజుగారు అంటే మాకు ఆ విశ్వాసం ఉంది ఆ మంత్రిగారు తప్పకుండా దీనికి న్యాయం చేస్తారని నేను ఆశిస్తున్నాను.

అధ్యక్షమహాశయా, సోషల్ వెల్ఫేర్ డిమాండులో ఈ గిరిజనులు ఎంతో 5-30 p m
వెనుకబడి యున్నారు, వీరిని ముందుకు తీసుకురావలసిన బాధ్యత మనమీద ఉంది. అటువంటి పరిస్థితిలో గత 4 సంవత్సరాలుగా ఉన్న డిమాండ్ కంటే అధికంగా కొన్ని వనరులు సమకూర్చి వారికి ఏదుపాయలు చేయడంకోసం మంత్రిగారు ఇందులో పేర్కొన్నారు చాలా సంతోషం. విలేజి ఆఫీసర్లు ట్రయినింగ్ ప్రోగ్రామ్ ఒకటి పెట్టారు. వారికి ప్రభుత్వం ఇచ్చే జీతం ఎంత? గ్రామనాయుడు అయితే 90 రూపాయలు, గ్రామ కరణానికి 100 రూపాయలు ఇస్తున్నారు. ఈ 100రూపాయలతో అతను బతికే అవకాశం లేదు. ఏ ల్యాండు రెవిన్యూ ఎంబెజెల్ మెంటు చేస్తాడో. చేస్తే నాలుగు రోజులలో ఉద్యోగం తీసివేయడం జరుగుతుంది. పంచదార డిపోలు ఇచ్చారు వాళ్లకు. బస్తాకు 2 రూపాయలు లాభం వస్తుంది. ఆ రెండు రూపాయలతో అతను జీవించలేడు. ఇచ్చిన 10 బస్తాలలో 5 బస్తాలు బ్లాకు మార్కెట్‌లో అమ్మేస్తున్నాడు. దానివల్ల ప్రజలకు ఎంతో యిబ్బంది కలుగుతుంది. ఈ విధంగా లేనిపోని కాంప్లికేషన్సు క్రియేట్ చేస్తున్నాము. అలా కాకుండా ఆర్థికంగా వారి పరిస్థితి డెవలప్ చేసే స్కీమ్సు పెట్టాలి. మనకు చాలా స్కీమ్సు ఉన్నాయి, చాలా కార్పొరేషన్సు ఉన్నాయి. ఆర్.టి.సి.లో డ్రయివర్సుగా కండక్టర్సుగా ట్రయినింగ్ ఇవ్వండి. ఈ దళితవర్గాల వారిని తీసుకు వచ్చి అందులో ఎప్పాయింట్ చేయండి. అంతేగాని విలేజి ఆఫీసర్ పోస్టు ఇచ్చి 50 రూపాయలు జీతం ఇస్తే వాడు బ్రతకలేక కరప్షన్ చేస్తాడు గాని బ్రతకడం మానడు. అందువల్ల అలాంటి ఉద్యోగాలు కల్పించి లేనిపోని కాంప్లికేషన్సు క్రియేటు చేయడం కూడా మంచిపని కాదని మనవిచేస్తున్నాను. బి.సి.ఎస్.సి. ఎస్.టి. ఫైనాన్స్ కార్పొరేషన్సు ఉన్నాయి. బి.సి ఫైనాన్స్ కార్పొరేషన్‌కు 80 లక్షలు, ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు 60 లక్షలు, ఎస్.టి. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు 30 లక్షలు ఇచ్చారు సన్నకారు రైతులకు సంబంధించినంతవరకు బ్యాంక్సు 80 శాతం లోన్ ఇచ్చేప్పుడు మార్జినల్ మనీగా ఇది రిలీజ్ చేస్తున్నాము. కానీ బ్యాంక్సు ఎంతవరకు మనవరకు ముందుకు వస్తున్నాయి? సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు వచ్చారంటే నాలుగు బ్యాంకులు ముందుకు వస్తాయి. ఆ 4 బ్యాంకుల నుంచి ఆ చుట్టూ ఉన్న గ్రామాలలోని వారికే లోన్సు అందుతుంది. బ్యాంకులు 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లు మించి అవ్వమంటున్నారు. బాగుపడిన వాడు బాగుపడుతున్నాడు. బాగుపడిన గిరిజనుడే బాగుపడుతున్నాడు మిగతా వాళ్లంతా కనీసం తిండి, బట్టలేని పరిస్థితిలో ఉన్నారు. మనం ఒకడికే భూమి ఇస్తున్నాము, ఆయనకే గేదెలు ఇస్తున్నాము, ఆయనకే పాడిపశువులు ఇస్తున్నాం,

ప్లవ్ బుల్లక్కు ఇస్తున్నాము, కాపులు ఇస్తున్నాము. అలా ఒక గ్రామాన్ని పైకి తీసుకువచ్చి సేంపిల్‌గా చేశాము హరిజనులకు, మిగతా హరిజనులనందర్నీ మిమ్మల్ని ఉద్ధరిస్తున్నాము చూడండి అంటే అది మన సమస్యకాదు, ఈ బ్యాంకుల నన్నిటినీ రూరల్ ఏరియాస్‌లోకి పంపించాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఇందిరాగాంధి గారి తాలూకు ప్రభుత్వం వచ్చిందనే ఉద్దేశ్యంతో నా నియోజకవర్గంలోని హరిజనులకు నేను కలెక్టరుతో చెప్పి ఒక్కొక్క ఇంటికి 200 రూపాయలు ఇప్పిస్తాము మీరు ఇళ్లు కట్టుకోండి అని చెబితే మీరు ఎన్ని చెప్పండి మా ఇందిరమ్మ పార్టి ఆంధ్రప్రదేశ్‌లో వచ్చింది. మాకు 2,000 3,000 రూపాయలు పెట్టి ఇళ్ళు కట్టిస్తారు ఈ 200 రూపాయలు మాకు అవసరం లేదు అన్నారు. అటువంటి ఆశతో వారు మన పరిభుత్వానికి ఓటు చేశారు. పేదపరిజానీకం అటువంటి ఆశతో ఉన్నారు. కనుక మనం చేసేది ఎదో వారికి సాలిడ్‌గా చేయాలని, వాళ్లను అభివృద్ధికి తీసుకువచ్చేట్లుగా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను భారతదేశంలో బి. సి. లు 60 శాతానికి ఎక్కువగా ఉన్నారు. ఎస్.సి.లు, ఎస్.టి.లు తక్కువ ఉన్నారు. స్కూల్సులో చదువుకుంటున్న వారందరికి హాస్టల్సులో సీట్లు కలుగ చేసేటటువంటి విధానం అమలుపరచాలని కోరుతున్నాను. మంతిగారు ఈ సంవత్సరం 5 శాతం సీట్లు ఎక్కువ చేశాము అన్నారు. కానీ జిల్లాలలో పరిపాలన ఎలా ఉన్నది ఒక ఉదాహరణ చెబుతాను. శ్రీకాకుళం జిల్లా పొందూరులో 10వ తరగతి చదివే విద్యార్థి ఒకరు అక్కడి హాస్టలులోఉన్నాడు. అతను ప్యాసయి ఇంటర్మీడియట్ కు అక్కడే సీటు వచ్చింది. కానీ మా డిస్ట్రిక్టు సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరుగారు అతనికి 60 మైళ్ల దూరంలో ఉన్న సారంకోటలో మీకు హాస్టలు సీటు ఇచ్చాను పొమ్మన్నాడు. ఎవరు చెప్పినా వినిపించుకోడు ఇక్కడ ఎకామొడేషన్ లేదంటాడు. అప్పుడు మంత్రిగారితో చెప్పి ఫోను చేయించాల్సి వచ్చింది. ఇట్లా ఎన్నిసార్లు హైదరాబాదు వస్తాము, మంత్రిగారికి చెప్పుకుంటాము. పాలకొండ కాలేజి ప్రిన్సిపాలుగారు డీనోటిఫైడ్ ట్రయిబ్సుకు గానీ, బి. సి. లకు గానీ స్కాలర్ షిప్స్ రికమెండ్‌చేయలేదు, రెఫ్యూజ్ చేశాడు. 1970కి ముందు బి.సి.లకు రిజర్వేషన్ లేదు. అప్పుడు ఏ కులం కూడా మెన్షన్ చేయలేదు. కాపులంటె హిందు కాపులు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో కాపులంటే తూర్పు కాపులు, వాళ్లు బి.సి.లో ఉన్నారు. 1970కి ముందు రిజర్వేషన్ బి.సి. లకు లేనందున హిందు కాపులు అని వ్రాసుకున్నారు. తరువాత తాసిల్దారు సర్టిఫికేటు తీసుకు వెళ్ళి తూర్పుకాపులకు స్కాలర్ షిప్ ఇవ్వాలి అని ప్రభుత్వ నోటిఫికేషన్ చూపిస్తే, తాసిల్దారు సర్టిఫికేటు లేకపోతే స్కాలర్‌షిప్ రికమెండ్ చేయడు, తాసిల్దారు సర్టిఫికేటు ఉంచే నీ స్కూలు సర్టిఫికేటులో నువ్వు కాపు అని ఉంది కనుక నేను స్కాలర్ షిప్ ఇవ్వను అంటున్నాడు ఆ ప్రిన్సిపాల్. అప్పుడు నేను హైదరాబాదు వచ్చిమంత్రిగారితో చెప్పి, డైరక్టరుగారితో మాట్లాడి జి. ఒ. జారీ చేయించాను. మేము ఈవిధంగా హైదరాబాదు ఎన్నిసార్లు రాగలము, ఎంత మంది పిల్లలకు న్యాయం చేయించగలుగుతాము? ఎడ్మినిస్ట్రేషన్ అలా ఉంది. మీరు 10 రూపాయలు ఇవ్వండి, పేదవారిని బాగుచేయండి. సంతో

పిస్తాము. కోటి రూపాయలు ఇవ్వలేము ఎందుకంటే మన ఆర్థిక పరిస్థితి బాగాలేదు. ఉన్న డబ్బు సద్వినియోగం చేయకపోయిన ఉద్యోగి మీద మీరు వెంటనే యాక్షన్ తీసుకోండి. అప్పుడు ఏ ఉద్యోగి అయినా మీకు దడిసి పని చేస్తాడు. మన ప్రభుత్వం అంటే ప్రజలలో విశ్వాసం ఉంటుంది. ఆఫీసర్ల లో కూడా భయం ఉంటుంది. 1955 సివిల్ రైట్సు చట్టం క్రింద అన్‌టచబిలిటీని సివిల్ రైట్సు క్రింద పెట్టారు. మహాత్మాగాంధి దానితోనే సంపాదించిన స్వరాజ్యంలో అన్‌టచబిలిటీ ఉండాలని నేను కోరను. కాని మా శ్రీకాకుళంజిల్లాలో 8 గిరిజన నియోజకవర్గాలు ఉన్నాయి. రెండు ఎస్.సి. వారివి ఉన్నాయి. జిల్లాలలో 16 తాలూకాలు ఉన్నాయి. కాని ఒక గిరిజనుడు అయినా కేస్టు హిందువులు ఫైరేజ్ చేసి అన్యాయం చేశారనేటువంటి ఆరోపణ చేయలేదు. ప్రతి గ్రామంలో కేస్టు హిందువులు హరిజనులను హెరాజ్ చేస్తున్నారు అన్‌టచబిలిటీ క్రింద కేసులెన్నో రిజిస్టరై ఉన్నాయి హరిజనులు పేదవారు, అమాయకులు. నేను వెళ్ళి నాకు ప్రత్యర్థిగా ఉన్నవారిని కేసుపెట్టమని చెప్పి కేసులు పెట్టిస్తున్నాను. ఏ ఎలక్షన్‌కు అయినా సరే అంటచబిలిటీ చట్టం క్రింద సైన్ పడితే ఆనర్హుడని చట్టం తీసుకున్నాము ఆ విధంగా కోఆపరేటీవ్ ఏక్టు పాసయింది పంచాయితీ ఏక్టు పాసవబోతున్నది. గ్రామాలలో ఆల్లకల్లోలం రాకూడదు. ఇందులో మీరు స్పెసిఫిక్‌గా చెప్పారు. The Cell in Police Department in the Office of the Crime Branch CID is for proper enforcement of Civil Rights Act. మీరు ఇవ్వండి. సి.ఐ.డి. బ్రాంచికి ఇవ్వండి. వాళ్లచేత థరోగా ఇన్‌వెస్టిగేట్ చేయించండి, తప్పు చేస్తే అరెస్టు చేయండి. అరెస్టు అయినంత మాత్రాన ముద్దాయి కాలేదు. ఫైన్ పడదు. కాని క్రిమినల్‌గా నేరారోపణ అయిన తరువాత ఫైన్ పడిందంటే పొలిటికల్‌గా వాడి కెరియర్ పాడై పోతుంది లోకల్‌గా ఉన్న రాజకీయాలు గ్రామాలలో ఇంప్లిమెంట్ చేసి ఆరాచకం రెచ్చగొట్టకండి. పోలీసు సి.ఐ.డి.కి హేండోవరు చేసి నేరం నిరూపణ చేసి మాత్రమే చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మంత్రి గారు ఇవన్నీ కూడా పరిశీలనచేసి న్యాయంగా చేస్తారని ఆశిస్తూ, తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

* శ్రీ ఆర్. ఎమ్. మనోహర్ (అచ్చంపేట) :—అధ్యక్షా, మనం ఈ 5-40 p. m
పెద్యోళ్లు కేస్టు వారి సమస్యల గురించి ఆలోచన చేయవలసియున్నది. ఒక్క ఈ రాష్ట్రంలోనే కాదు భారత దేశం అంతా కూడా వారి పరిస్థితులు ఒక భయంకరమైన సమస్యగా ఏర్పడి ఉంది. ఈ ప్లానింగ్ కమిషన్ విషయంలో నెహ్రూగారు, ఇతర పెద్దలు అందరూ కూడా ఒక డిఫెక్టివ్ ప్లేస్ చేశారు. మనం పెద్ద పొరపాటు ఏమీ చేశామంటే హరిజనులకు సపరేట్ కాలనీస్ కట్టించి, అందులో మళ్లీ హరిజనులలో మాలలు, మాదిగలు అని విడివిడిగా కాలనీస్ కట్టించి, వాళ్లకు త్రాగే నీరు కూడా సపరేట్‌గా ఏర్పాటు చేసి ఈ ప్రకారంగా మనం హరిజనుల సమస్యను సరిగ్గా చెకిల్ చేయలేక పోయాము.
It has become an eternal problem. You want to crush these people.

oppress these people and suppress these people under untouchability? అయితే ఈ ప్రాబ్లమ్‌ను సాల్వ్ చేద్దామని అనుకొన్నారు. కాస్ట్ షెడ్యూల్డ్ కేస్టుల వారికి సెపరేట్‌గా ఇళ్లు కట్టించడం వల్ల ఈ ప్రాబ్లమ్‌ను మరీ పెంచినట్లు అయింది. వారిని మిగతా కులాల వారితో కలసి ఉండడానికి అవకాశం ఇవ్వడం లేదు. మొగల్ ఇన్ వేజన్ టైము నుంచి తరువాత బ్రిటిష్ ఇన్ వేజన్ లోను కూడా వారు నానా బాధలు, కష్ట నష్టాలు పడుతూనే ఉన్నారు. ఈనాడు హరిజన ప్రజలు మలయా, సింగపూర్, బర్మా, సిలోన్ వంటి దేశాలలోకి ఇక్కడ వారికి కూడు, గుడ్డ, ఉండడానికి ఇళ్లు లేకపోవడం వల్ల వెళ్లడం జరిగింది. ఇక్కడ ఇవి లేకపోవడం వల్లనే వారు ఆ దేశాలకు చేరారు. ఈనాడు నాకు మీ అందరి దయవల్ల అవకాశం వచ్చింది. నేను అమెరికా, యూరోపియన్ దేశాలు ఏషియన్ దేశాలు వెళ్ళడం వల్ల అక్కడ తెలుగు, కేరళ, తమిళం మాట్లాడే హరిజనులను చూస్తూ ఉంటే నాకు వీరు ఇక్కడకి రావలసినటువంటి భయంకర పరిస్థితులు జ్ఞాపకానికి వచ్చాయి. ముఖ్యముగా ఈ దేశములో, ఈ రాష్ట్రములో హరిజనులను అసహ్యించుకుంటున్నారు, అమెరికాలో నీగ్రోలను చూస్తే అక్కడి అమెరికన్లు అసహ్యించుకుంటారు. ఎంతకు అసహ్యించుకుంటున్నారో అర్థం అవుతుంది. ఎందుకంటే నీగ్రో నల్లగా ఉంటాడు. అమెరికన్లు తెల్లగా ఉంటారు. కాని ఈ హిందూ దేశములో 20, 25 ఏళ్ళ నుంచి హరిజనుల పరిస్థితి మారలేదు. ఈ దేశములో బ్రాహ్మణులు నల్లగా లేరా? రెడ్లలో నల్లని వారు లేరా? నల్లగా ఉండడమే వారు చేసిన తప్పా? ఇది ఏ దేశములోనూ లేదని ఇక్కడే వీరిని అసహ్యించుకుంటున్నారని నేను మనవి చేస్తున్నాను. బడ్జెటులో సోషల్ వెల్‌ఫేర్, ట్రైబల్ వెల్‌ఫేర్, బలహీన వర్గాల గురించి డిమాండ్సు అంటున్నారు. ఈ హరిజనులు ఏమి తప్పు చేశారో నాకు అర్థం కావడం లేదు. తరతరాల నుంచి వీరి పరిస్థితి అధ్వాన్నంగానే ఉంటోంది. ఒక్కొక్కసారి మనము ఎందుకు పుట్టాము ఈ దేశములో అనిపిస్తోంది. హరిజనులకు ఏమయినా కాళ్లు చేతులు లేవా? లేక వంకరా? తెలివి తేటలలో చూస్తే వీరు ఇతరులతో ఏమి తక్కువ? వీరిని ఎందుకు సెపరేట్ చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పుడు హరిజనులలో 18 రకాల వారు ఉన్నారని అందులో మాల, మాదిగలు వేరని మాజీ మంత్రి గారు చెప్పారు. నాకు చాలా కష్టముగా ఉంది. మాల మాదిగలు వేరని చెప్పడం చాలా అన్యాయమని మనవి చేస్తున్నాను.

Is it baseed Colour ?

I appeal to your heart, mind and soul to dedicate and rededicate to the cause of this community. You cannot compare these Scheduled Caste people to Tribals, Backward or any other class people. Barbers, dhobies and weaker sections, including caste Hindus do not like to treat them as their brothers and sisters You try to identify them and treat them as animals. As such I do not want to say that there are no poor people in other communities There are. I would like to say that almost all the people should enjoy equality of work towards the direction of removal of untouchability. You take the data Untouchability is an offence. I would like to ask the Hon'ble Minister for Social Welfare how many cases he has booked under 'untouchability'? How many people you have punished? Are you going to pay lip-sympathy to these people?

Sir, there are people, not only like me, but all over the country, who would like to see that we must enjoy equality among other communities Are we doing this? Why should we not? In the name of party politics, and in the name of the individual politics, we are spending all the time that is given in this august house.

If you take up inter-caste marriages, what is the per centage of scheduled caste people who got married with other caste people? How many other caste people married scheduled caste? I am asking the Minister for Social Welfare to answer. I would like to express my thanks to the Hon'ble Chief Minister for the initiative he has taken particularly in my constituency. I have seen all the caste people irrespective of Reddies, Brahmins, Muslims, they have got house-sites in one particular colony, If you take real action in this direction. it will be good otherwise, it is a great shame on the part of the people to treat a great section of people as untouchables. Are we on the right direction? Are we trying to implement what Mahatma Gandhi preached? I would like to ask whether a Harijan has become the President of India? Are you allowing a single Harijan to become the President of India the Prime Minister of India? No.

Sir, it is nothing but a white-wash. As I said earlier, the every planning is defective. It has got to be changed. I would very much appreciate if the change starts from Andhra Pradesh because we stand alphabetically number one. Let us allot house sites to all people irrespective of caste, creed and religion. According to the note circulated to us, it is stated that some voluntary organisations gave some aid to some uppressed people. To whom it was given?

I am sorry to inform the House that tution-fee reimbursement for the scheduled caste people is not given so far, I ask the Minister

for Social welfare to let me know how many scheduled caste children got admission in Public School, Convent Schools and other important institution? It is zero, I know this very well. As my friend Mr. Machinder Rao said no Scheduled caste boy or girl was given admission and no tution-fee was reimbursed to them in time as such great injustice is done to scheduled caste community.

Coming to other point though there are M.As. and equally qualified people from S.Cs and Tribals, they were not promoted to I A.S. or I.P.S. Officers. I request the Minister for Social welfare to make special efforts to see that many of the Joint Directors (SC&ST) working under the Director of Social Welfare and Tribal welfare are promoted to the post of Director.

I would also appeal the Minister for Social Welfare that his Department needs reorganisation. I would very much appeal the Chief Minister to give free hand to the Minister for Social Welfare and he (Minister for S.W) in turn to his officers to implement the programmes very effectively. The fund that is earmarked from the Telangana Development Board to my Constituency, Achampet is not sufficient to carryout the programmes that are meant for development of the weaker sections, particularly those who are living in the forest areas for a number of years and I request that additional funds are necessary.

Agriculture labour:-As we all know agricultural labourers are given advances of Rs. 1000/- or Rs 500/-by the land lords either for their children marrige or get themselves married. Thereby, they become bonded labourers. This type of bonded labour has not been identified. It is a serious question. I appeal to this House to consider this problem in its seriousness and see that the Harijans should be relieved from the chains of slavery from the so called landlords both medium and big.

Women and Child Welfare :—I am to say that my sister Smt. Roda Mistry with whom I had the opportunity to work for 20 to 25 years, worked for the upliftment of women and children. She, in the capacity of President of Indian Council of Social Work of which Iwas also a Member, has one a lot for the cause of the women and children. These activities should be spread to almost all the Districts. The amount earmarked for the welfare of this project is not sufficient The problem of the poor Harijans should be collectively sortedout otherwise it is a major danger to the nation and to the country.

5-50 p.m. శ్రీ బి. ఆర్ముగం (వేపంకిరి) :— అధ్యక్షా, ముమారు 30 సంవత్సరాలుగా ఈ డిమాండ్స్ జరిగినాయి. అయినా ఈ సాంఘిక సంక్షేమం విషయంలో ఎంత వరకు పురోగమనం చెందాము అనేది ఒక తూరు వెనుకకు చూడవలసి ఉన్నది. 30 సంవత్సరాలుగా హరిజనుల పేర యిటువంటి కేటాయింపులు ఎన్నో జరిగినా హరిజనులను తీరని అన్యాయం జరిగింద నే దానిలో సందేహం లేదు. స్వతంత్ర్యం వచ్చి 30 సంవత్సరాలు అయినా యింతవరకు అంటరానితనం పోగొట్టలేదు అంటే

సిగ్గు చేటు అని మనవి చేస్తున్నాను. కేటాయించిన సొమ్ము ప్రతి సంవత్సరం దుర్వినియోగం కావడం, లేదా లాప్స్ అవడం అందరికి తెలిసిన విషయమే. అది తప్పు అని చెప్పలేరు. కొన్ని గ్రామాలలో ప్రభుత్వం యిండ్ల జాగాలు సేకరించినదో అక్కడ వారికి డబ్బు యివ్వకపోవడం మూలంగా హరిజనులకు ప్రవేశించనివ్వకుండా పోవడం జరిగింది. ఇంకొక చోట ఎకరియొక్క భూమినే రెండు చోట్ల ఎక్వయిర్ చేయడం వల్ల దాని లోనికి ప్రవేశించే వీలు లేకుండా పోతున్నాయి. కొన్ని ప్రాంతాలలో కలెక్టర్స్, వారు ఎంతో కృషి చేసి సంపాదించిన లాండ్స్ మీద ప్రభుత్వం స్టే ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఎన్నికలలో హరిజనులకు అది చేస్తాము యిది చేస్తామని చెప్పడమేగాని చేసేది కనబడడం లేదు. 10 కోట్ల రూపాయల ఖర్చుతో యిండ్ల స్థలాలు కొన్నామని అన్నారు. ఎంత పర్సంటేజ్ హరిజనులకు యిళ్లు కట్టుకొన్నారు, ఎంత స్వాధీన పరచుకొన్నారు అని పరిశీలిస్తే హరిజనులకు ఏడ్చే బిడ్డకు వెలక్కాయ చూపించినట్లు ఉన్నది గాని 30 సంవత్సరాలుగా సాధించినది ఏమి లేదని మనవి చేస్తున్నాను. ఈ దేశంలో 30 సంవత్సరాలుగా అంటరానితనం వున్నది అంటే సిగ్గు చేటు అని మరీ మరీ మనవి చేస్తున్నాను. హరిజనులకు కుంటల లోనో కోనల లోను అర ఎకరం యిచ్చినంత మాత్రాన హరిజన సమస్య తీరిపోదు. హరిజనులకు ఎవరి నేలలో తీసి యిచ్చి యిండ్లు కట్టుకోండి అంటే తీరిపోదు. హరిజనుడు ఎంత బలవంతుడు అయినా, చదువుకొన్నవాడు అయినా, ధనవంతుడు అయినా అంటరాని వాడు అన్నప్పుడు మానసికంగా బాధ కలుగుతుంది. ఏ మతానికి లేనటువంటి మానసికబాధ హరిజనుడు అనుభవిస్తున్నాడు అంటే సిగ్గు చేటు. ఎన్నికలలో చెప్పేది వేరు, తీర్మానాలలో చెప్పేది వేరు అని హరిజనులు కూడ గుర్తిస్తున్నారని మనవిచేస్తున్నాను. గ్రామాలకు ఎలక్ట్రిసిటీ అన్నారు. అనేకవేల గ్రామాలలో ఎలక్ట్రిసిటిఉన్నా, పంచాయితీలలో ఎలక్ట్రిసిటి ఉన్నా పంచాయితి ప్రక్కన ఉండే వాడలో ఎలక్ట్రిసిటి లేదు అంటే అవమానకరం. ఎలక్ట్రిసిటి హరిజన వాడలకు వేయాలంటే రెండు పోల్స్ వేయడం, రెండులైట్స్, వేయడం రెండు బల్బులు మంత్రిగారువెలిగించి రావడం జరుగుతుంది, ఆరెండు బల్బులు పోయినట్లయితేమళ్ళీ వేయడం లేదు. హరిజన వాడలలో 100 యిండ్లు, 400 యిండ్లు ఉన్నా ఎలక్ట్రిసిటి వేయడం లేదు. అక్కడవేస్తే ఎక్కువ ఖర్చు అవుతుందని చిన్న చిన్న పల్లెలకు వేసి హరిజనులకు తీరని అన్యాయం చేస్తూ ఉన్నారు.

పట్టాలు యిచ్చాము అన్నారు, ఎ స్టేట్‌మెంట్ పీక్ అన్నారు. ఏమో మో చెపుతున్నారు. తాలూకా ఆఫీసులలో ఒక గుమాస్తా 400 పైళ్ళు 500పైళ్లు పెట్టుకుంటాడు. హరిజనులకు పట్టాలు యిచ్చేటప్పుడు ఒకరిది యింకొకరికి యిచ్చి వేస్తూ ఉంటాడు. రంగయ్యకు యిచ్చినది చెంగయ్యకు, మునయ్యకు యిచ్చినది రామిరెడ్డికి చెంగయ్యకు పట్టాలు యిస్తాడు. అందుచేత స్టాఫ్‌నుయింక్రీజ్ చేసి హరిజనులకు సరిగా పట్టాలు యిచ్చే ఏర్పాటు చేయాలి. హరిజనులకు ఏక్‌సాల్ పట్టాలు యిస్తున్నారు. దానివల్ల లోన్ తీసుకునే అవకాశం లేదు. ఎన్నికల సందర్భాలలో వారికి వాగ్దానాలు చేస్తున్నారు. గాని హరిజనులకు మాత్రం

వున్నదా? లో ను తీసుకునే అవకాశం ఉన్నదా? అని ఆలోచన చేయాలి అభూములకు సొసైటీలో లోన్ కావాలంటే లోన్ యివ్వరు, సొసైటీలలో ఓవర్ డ్యూస్ ఉన్నాయి. ఆసొసైటీలలో భాగస్థులే పంచు కుంటారు. హరిజనులకు యివ్వరు. హరిజనుడు అర్హుడు అయితేనే యివ్వమన్నారు. 250 రూపాయలు ప్రతి వాడికి యిస్తామని ఎమర్జెన్సీలో చెప్పారు యిప్పుడు అర్హత ఉంటేనే యివ్వాలనే నిబంధన విధిగా పెట్టించారు. అర్హత అన్నప్పుడు ఎవరికి అర్హత? ఆ ప్రెసిడెంట్ యిష్టం ఉంటేనే ఇస్తాడు లేకపోతే లేదు, అటువంటి సందర్భంలో హరిజనులకు లోన్స్ దొరికేలాగా చేయాలని మనవి చేస్తున్నాను, ఏ బ్యాంకులలోను లోన్స్ యివ్వడం లేదు, బాక్ వార్డ్ క్లాస్ వారికి యివ్వాల్సిన పర్సంటేజ్ యివ్వాలి. వారికి యిచ్చారు. హరిజన్స్‌కు యివ్వడం లేదు, దేశంలో హరిజనులపైన అంటరానితనం ఉన్నంతవరకు వందల కోట్లు కేటాయించినా. వేల కోట్లు కేటాయించినా, కోటాను కోట్ల రూపాయలు కేటాయించినా హరిజనులకు న్యాయం జరగదు. అంటరానితనం పోవడానికి ఏదైనా పరిష్కారం చేయడానికి ఇంకా ఎక్కువ ఎమౌంట్ కేటాయించి దాని పైన చర్య తీసుకొని వారి హృదయాలలో ప్రవర్తన వచ్చేట్లుగా ప్రచారం చేయవలసి వున్నది. హరిజన డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పెట్టారు. హరిజన కాలనైజేషన్ అని పెట్టారు. చిత్తూరు జిల్లాలో కాలనైజేషన్‌కు కలెక్ట్ చేసిన బియ్యం ప్రైవేటు వ్యాపారస్థులకు అమ్ముకొన్నారు. ఆ విధంగా అమ్మివేస్తే ఎంత వరకు హరిజనులకు న్యాయం జరుగుతుందో ఆలోచించాలి. చిత్తూరు జిల్లాలో సొసైటీలు పెట్టారు. హరిజన డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ అని సొసైటీలు చేసి 100 రుపాయలు యిచ్చి పోస్ట్ చేశారు. ఆ సొసైటీలు రద్దు చేశారు. వారికి ఉద్యోగాలు లేవు, సొసైటీ నుంచి తీసివేశారు. ఎప్పుడైతే తీసివేశారో వారికి వేరే ఉద్యోగం కల్పించాలి. ఆ సొసైటీలు సేకరించిన బియ్యం హరిజనులకు యివ్వకుండా ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవడం హాస్యాస్పదం కాదా? బాగా యోచన చేసి న్యాయం చేకూర్చేటట్లు చేయాలి. గాని ఎన్నికల వాగ్దానాలు, సంతాప వాగ్దానాలు ఉత్సవాల వాగ్దానాలు, సమావేశాలలో వాగ్దానాలు, నాటకాలలో వాగ్దానాలు చేస్తూ హరిజనులకు న్యాయం కలుగజేస్తున్నారనేది కల్ల. కరణాల ప్రెయినింగ్ యిచ్చారు. ఏదో విధముగా వారిని ఉద్యోగంలో నుంచి తీసివేస్తారు. కరణాల ప్రెయినింగ్ యిచ్చినా కరణాల పేకెన్సీలు ఉంటే కూడా ఇవ్వకుండా ఉండడం హరిజనులను ఏమార్చడానికి కాదా? ఆలోన్స్ ఆ దొంగతనాలు కని పెట్టి బైటపెడతాడు అని భయపడి ప్రెయినింగ్ యిచ్చి కరణాలుగా వేయకుండా ఉన్నారని మనవి చేస్తున్నాను.

6-00 p m

*శ్రీ జి. తిమ్మారెడ్డి (ఆళ్ళగడ్డ):—అధ్యక్షా, పోషల్ వెల్ ఫేర్ బడ్జెట్ పై నేను కొన్ని సూచనలు, మాత్రం చేస్తాను. ఎందుకంటే యీ బడ్జెట్‌ను నేను బలపరచడంగాని, వ్యతిరేకించడంగాని చేయడం లేదు నేను, ఇండిపెండెంట్ అభ్యర్థిని ఒక్కడిని, అంతా ఎవరి దారి వారు చూసుకున్నారు. నేను బలపరిచినా, బలపరచకపోయినా, దానివల్ల నష్టమూలేదు, లాభమూలేదు, అందువలన, యీ పోషల్ వెల్ ఫేర్ గురించి, వెనుకబడిన తరగతుల వారి

గురించి కొన్ని సూచనలు మాత్రం చేస్తాను. గ్రామాలలో హరిజనులకు, వెనుకబడిన తరగతులవారికి ఇళ్ళస్థలాలు యిచ్చారు. మన రాష్ట్రంలో ఎన్ని గ్రామాలలో యిచ్చారో ప్రభుత్వానికి తెలుసు, అయితే, ఆ చిన్న వాటిలో ఎంత పర్సెంటేజ్ లో ఇళ్ళు కట్టారో నేది చెప్పవలసిందిగా నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఏ పర్సెంటూ కూడా మీరు యిచ్చిన వాటిలో వారు ఇళ్లు కట్టుకోలేకపోయారు. కారణమేమిటి? ఒకటి ఆర్థిక యిబ్బందులు, వారికి వున్న ఒక్క గుడిశెకు సంవత్సరాని కొకసారి కూడా రిపేరు చేసుకునే స్థోమతు వారికి లేదు. ఇటువంటి పరిస్థితిలో వారి యిట్లో వుండి ప్రతి నేడరుకు ఇళ్లస్థలాలు యిచ్చారు ఆ విధంగా ప్రతి ఇట్లోనూ మూడు నాలుగు ఇళ్లస్థలాలు యిచ్చినట్లు వుంది. వారు వాటిని ఏవిధంగా కట్టుకోగలరు? కాటి, భూములు బంజర్లుగా పడివుంటున్నాయి, అవి మంచి ఫెర్టయిల్ లాండ్స్, భూములు, వారికి ఇళ్ళ స్థలాలుగా యివ్వడం వలన యిప్పుడు ఆ భూములు. బంజరు భూములుగా ఉండిపోయినవి, రెండవది – వారికి ఉపయోగం లేకుండా కూడా పోయినవి. ఈ విధంగా చేయడం వేద వారికి ఏ విధంగా వుపయోగపడినట్లు? నేను ప్రభుత్వానికొకటి చెబుతున్నాను–చాతనయితే ప్రతి గ్రామంలో వారికి ఇండ్లు కట్టించి యివ్వండి, ఒక్కసారిగా స్టేట్ వైడ్‌గా చెయ్యలేకపోయినా, ఫిగ్కా వైజ్‌గానో, గ్రామం వైజ్‌గానో. అక్కడ ఎంత మంది యిం జాతులవారు, వీరివారు వున్నారో చూసి వారికి ఇళ్ళు కట్టించి–జాతి కుల మత సంబంధం లేకుండా–ఎలాట్ చేస్తే తద్వారా, ఇళ్ళ సమస్య తీరుతుంది. జాతి కుల మత తత్వం కూడా లేకుండా పోతుందనే నేను మనవిచేస్తున్నాను. ఇప్పుడు కూడా కుల ప్రాతిపదికపై యిస్తున్నారు. దానివలన వుపయోగం లేదు. యీ షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన జాతుల వారిని ఉద్ధరిస్తామనే ఆయా డిపార్టుమెంటు హెడ్స్‌పోయి బ్రేలు కొనుక్కోవడానికి, ఎద్దుల కొనుక్కోవడానికి, గొర్రెలు కొనుక్కోవడాని . లోన్స్ ఇస్తామని అప్లికేషన్స్ పెట్టుకోమని చెబుతున్నారు. వారు అప్లికేషన్స్ పెడుతున్నారు. లోన్స్ మాత్రం శాంక్షన్ చేస్తున్నారు చేసేటప్పటికి నానా అవస్థలూ పడి ప్రతిగ్రామంలో ఒక ఎజెంటును పెట్టుకుని, ఎప్లికేషన్‌కు ఆయిదు రూపాయలు, పది రూపాయలు వారికి యిస్తున్నారు. వారు వాటిని శాంక్షన్ చేయించి ఆ విధంగా అయిదు, పది రూపాయలు తీసుకుంటున్నారు. ఆ లోన్స్ శాంక్షన్ చేసిన తరువాత, వారిని బ్యాంకు కూడా ఆర్డర్ చేయ్యడం లేదు బ్యాంకు వానికిబడిగితే వారేమంటున్నారంటే–మేము ప్రైవేట్ వ్యక్తులవద్దను చిడిపాజిట్స్ తీసుకని బ్యాంక్స్ రన్ చేస్తున్నాం; మేము ఈ లోన్స్ ఇస్తే, మకు రీ పేమెంట్ రావాలి; రి పేమెంట్ రాకపోతే బ్యాంకు ఎట్లా నడుస్తుంది? కాబట్టి గవర్నమెంట్ శాంక్షన్ చేసిన వాటిని మేము అనర్ చేయ్యడం లేదు అంటున్నారు. అందువలన, ప్రభుత్వం ప్రతి జిల్లాలోను జిల్లా లెవెల్‌లో ఆఫీసర్‌ను పెట్టి ఈ లోన్స్ శాంక్షన్ చేస్తున్నాం అని ప్రజలను మభ్యపెట్టి, ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించి వారిని

ఈ విధంగా సర్వనాశనం చెయ్యడంమంచిదికాదు. అట్లాగాకుండా, గవర్నమెంటు ఈ లోన్స్ శాంక్షన్ చేసి వూరుకోవడంకాకుండా, గవర్నమెంటే బ్యాంకి వారికి హామీ వుండి ఈ లోన్స్ బ్యాంకులనుంచి వారికి ముట్టేటట్లు చూడాలి. వారినుండి రి పేమెంట్ కాకపోయినప్పటికి, గవర్నమెంటే హామీఉంది కాబట్టి బ్యాంకువారు అప్పులు ఇస్తారు అప్పుడుమాత్రమేవారు కొంతవరకయినా అభివృద్ధి సాధించడానికి వీలవుతుంది. కాని, అట్లా చెయ్యడం లేదు. ఇదంతా డిపార్టుమెంటు పోషణ క్రిందనే అయిపోతున్నది తప్ప బడ్జెట్‌లో కేటాయించిన నిధులు వారికి పోవడము లేదు. కాబట్టి వాటిని సక్రమంగా అందేట్లు చూడవలసిందిగా మనవిచేస్తున్నాను.

ఇంక, హరిజనులతో కులాంతర వివాహాలు అంటున్నారు. ఎంతోమంది హరిజనుల పిల్లలను చేసుకున్నారు వారికి ప్రభుత్వము తగిన ప్రోత్సాహము యిచ్చింది? అంటే, ఎక్కడా తగిన ప్రోత్సాహము యివ్వడము లేదు వారికి వెయ్యి రూపాయలు యిస్తాము అంటున్నారు. ఆ వెయ్యి రూపాయలు సంవత్సరం, రెండుసంవత్సరాలు తిరిగితేనేగాని, ఎంతోమందికి మెండ్ చేస్తేనేగాని రావడంలేదు. వారికి ఉద్యోగ సౌకర్యం కల్పిస్తున్నాము అంటున్నారు. అది కూడా జరగడంలేదు నేను, శ్రీ బి శేషశయనారెడ్డి (ఎమ్ ఎల్.ఎ.) — మేం జాయింట్ డైరెక్టర్, ఎడ్యుకేషన్‌వద్దకు పోయినాము. ఈ అబ్బాయి హరిజన అమ్మాయిని చేసుకున్నాడు, ఇంటర్వ్యూ అయింది, ఉద్యోగ సౌకర్యం చూపించండి అని చెప్పాము. ఆయన దానికి ఒకటే చెప్పాడు. ఎంప్లాయ్‌మెంట్‌లో ఆయన పేరు వచ్చే వరకూ మాత్రమే యీ వర్ణాంతర వివాహాలకు సంబంధించిన ఫెసిలిటీ, అవతల మాత్రం మెరిట్ పైనే రావాలితప్ప ఇంకేలాంటి ఫెసిలిటీ లేదు అన్నాను మరి, ఏ విధంగా వారిని ప్రోత్సహించినట్లు?

కాబట్టి యీ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకుని, వర్ణాంతర వివాహాలను ప్రోత్సహించడానికిగాను, తప్పకుండా కొన్ని ఫెసిలిటీస్ క్రియేట్‌చేస్తే, ఉన్నత జాతి వారు యీ సంబంధాలు చేసుకోవడానికి ముందుకు వస్తారని నేను మనవి చేస్తున్నాను.

మరొక విషయం, హరిజనులకు ఇళ్ళస్థలాలు పంచిపెడుతున్నారు మన రాష్ట్రంలో. ఒక వైపున జి.ఒ. యిస్యూ చేశారు — హరిజనుల స్థలాలు తీసుకోకూడదని; చిన్నచిన్న కమతాలువుంటే వారి భూములు తీసుకోకూడదని కాని, మరొక వైపున జరుగుతున్నదేమంటే—వారి భూములు తీసుకుని తిరిగి వారికే యీ విధంగా యిస్తున్నారు. మా తాలూకాలో (ఆళ్ళగడ్డ) టి. లింగందిన్నెలో హరిజనులు తలా 5రి సెంట్లు కొన్నారు పన్నెండు వేలు పెట్టి ఆ కరణం దగ్గర జీతానికి వుండి, పన్నెండువేలు పెట్టి తలా 5రి సెంట్లు కొన్నారు. ఆ భూమిని యిప్పుడు హరిజనులకు పంచుతున్నారు అది మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే యిచ్చారు. దీనిపై ఏమి జరిగిందో చెప్పలేదు. ఇటువంటి అన్యాయాలు జరగకుండా చూడాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ) సి, నారాయణ (చెన్నూరు) :—అధ్యక్షా, సోషల్ వెల్‌ఫేర్, వుమెన్ వెల్‌ఫేర్ బడ్జెట్స్‌ను సపోర్టు చేస్తూ కొన్నివిషయాలు మనవిజేస్తాను,

6-10 p. m.

హరిజనులకు ఇళ్ళ స్థలాలు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు నుంచి యిచ్చారు, 30 ఏళ్ళ నుంచి యిచ్చుకుంటూవస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా, చెన్నూరు తాలూకా నా నియోజకవర్గంలో ఊరిబయట హరిజనులకు యిళ్ళుకట్టారు, ఆ భూస్వామి యింటరెస్టులో, ఆ ఆఫీసర్సు యింటరెస్టులో ఆ భూమిని ఎక్వయిర్ చేయడం జరిగింది. ఊరికి వదిమైళ్ళ దూరంలో కాలనీస్ కట్టారు. మొన్న ఇళ్ళ స్థలాలు పంచేటప్పుడు నేను మొత్తం కానిస్టిట్యూయెన్సీ అంతా తిరిగాను. కనీసం 30 హరిజన కాలనీస్ కట్టారు, ఒక్క ఇంట్లో కూడా హరిజనుడు లేడు, ఖాళీగా వున్నాయి, కుక్కలు వుంటున్నాయి. గొడ్లు వుంటున్నాయి, ఒక్క హరిజనుడు లేడు. కొంతమంది ఆఫీసర్సు, భూస్వామి యింటరెస్టు వల్ల ఆ కాలనీస్ కట్టబడినవి, అధ్యక్షా, నా కాన్స్టిట్యూయెన్సీలో, మొన్న హరిజనులకు ఇళ్ళ స్థలాలు, వ్యవసాయ భూములు పంచాము మా ఏరియాలో అన్ని దుబ్బ భూములు, వ్యవసాయ భూములు లేవు. మామిడి చెట్లు కొట్టుకొని అక్కడ బ్రతుకుతున్నారు. అక్కడ కొన్ని భూములు గవర్నమెంటు పంచింది. సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారికి మనవిజేసేదేమంటే వారికి మామిడి మొక్కలు యిప్పి చమని. 30 ఏళ్ళట్టీ ఒక్క పని కూడా నా కానిస్టిట్యూయెన్సీలో జరగ లేదు. ఈ ఆరు నెలల్లో 15 వేల ఎకరాల భూమి పంచడం జరిగింది, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు హరిజనుల గురించి వున్నది, ఫ్లైలలోగాని, పట్టణాలలోగాని హరిజనులపై అన్యాయంగాని, అత్యాచారంగాని జరిగినప్పుడు, అంటరానితనం పాటించినప్పుడు, హరిజనులపై దౌర్జన్యం జరిగినప్పుడు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు తరపునుంచిగాని, పోలీసు డిపార్టుమెంటు తరపునుంచిగాని యీ 30 ఏళ్లలో ఒక్క కేసు కూడా బుక్ చేసినట్లుగా లేదు. షెడ్యూల్డులాలకు ఫైనాన్సు కార్పొరేషను అంటున్నారు. సాంఘిక సంక్షేమం అంటున్నారు. కాని అక్కడ పర్మనెంటుగా 50-100 మంది పైరవీకారులుంటారు. ప్రతిసారి వారికే లోన్సు ఇస్తారు. హరిజనులు కాని వాళ్ళు హరిజనులమని సర్టిఫికేట్లు తెచ్చుకుని లోన్సు తెచ్చుకుంటున్నారు. ఇటువంటి అవక తవకలు జరుగుతున్నాయి. హరిజనులకు న్యాయం జరగాలంటే పోలీసు డిపార్టుమెంటు వంటి చోట్ల హరిజనులకు మెజారిటీ ఉండాలి అసిస్టెంటు కమిషనర్లలో సబ్ ఇనస్పెక్టర్లలో సగం స్థానాలు వారికి ఉండాలి. కలెక్టర్లలో ఇద్దరు ముగ్గురు హరిజనులయితే చాలదు. మెజారిటీ కలెక్టర్లు హరిజనులుండాలి. కేబినెటులో హరిజనులు మెజారిటీ ఉండాలి. అప్పుడే హరిజనులకు సహాయం జరుగుతుందని మనవిచేస్తున్నాను ఎస్ సి ఫైనాన్స్ కార్పొరేషను పేరు మీద 30 వంవత్సరాలుగా ఇక్కడ సిటీలో ఉండే హరిజనులలో పవరులో ఉండే వారి పిల్లలకే లాభం జరుగుతోంది. వారికి సంబంధించిన వారికే అప్పులు దొరుకుతున్నాయి. వారి పిల్లలే పబ్లిక్ స్కూలుకు పోతున్నారు. ఆఫీసర్లుగా నాయకులుగా వారికి సంబంధించిన వారికే లాభం కలుగుతోంది హరిజనులలో 88 కులాలున్నాయి. నేను మాదిగ కులానికి చెందినవాణ్ణి. పోలీసు డిపార్టుమెంటులో ఇటీవల అప్పాయెంట్‌మెంట్సు జరిగాయి. 10 వేలు. 20 వేలు ఇచ్చిన వాళ్ళకి ఉద్యోగాలు దొరికాయి. మా వాళ్ళు ఒక్కరూ రాలేదు. సెలక్టు అతే బాడీ బాగా లేదన్నారు. టవో చెప్పారు. మాకు న్యాయం జరుగలేదు. హరిజనులకు సంబంధించి మాట్లాడే ఏప్పుడు హరిజన సభ్యులకు ఎక్కువ అవకాశం ఇవ్వాలి. మేము మొట్టమొదట

స్తారి మాట్లాడుతున్నాం. ఇక స్త్రీ సంక్షేమం, శిశు సంక్షేమం. దిల్‌కుషా పక్కన ఆంధ్రప్రదేశ్ చైల్డ్ వెల్ఫేరు సెంటరు ఉంది. ఇంతకుముందు దానిని శాకూరు హాజ్రాప్రసాదుగారి ఆధ్వర్యంలో నడిపారు. అది సరైన పద్ధతులలో నడవడంలేదు అక్కడ స్త్రీలకు ట్రైనింగ్ ఇవ్వాలని ఇన్‌స్టిట్యూట్ పెట్టారు. అక్కడ ఉండే లేడీస్‌కు రెండు మూడు నెలల కడుపు రావడం, వారిని తల్లిగారింటికి తరలిస్తున్నారు. స్త్రీ సంక్షేమ మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే ప్రభుత్వమే దానిని తీసుకుని ఒక సీనియరు ఆఫీసరు చేత నడిపించాలని కోరుతున్నాను. పట్టణంలో భూములు ఎక్వైర్ చేసే విషయంలో తమరు మంత్రిగారికి దగ్గరగా ఎవరున్నారో, ఎవరైతే బాస్ చెప్పాలుగా ఉన్నారో, వారికే సిటీలో భూములు ఎక్వైర్ చేసారు వారికి ఎంత పర్సంటేజీ దొరుకుతుందో చూసుకుని భూములను ఎక్వైర్ చేసారు. వెంగళరావుగారి కాలంలోను బ్రహ్మానందరెడ్డిగారి కాలంలోను ఇదే జరిగింది. ఆఫీసర్లకు ఇంటరెస్టు ఉండి శాసన భ్యుడికి లాభం దొరికేచోట్ల ఎక్వైర్ చేసారు హరిజనుల పేరుమీద దుకాణాలు పెట్టారు ఎన్నో కమిటీలు వేసారు 30 సంవత్సరాలుగా మాకు న్యాయం దొరకడంలేదు ఎవరూ మామీద దయతో చేసేదేమీలేదు అంటరానితనం మీద పోలీసులు ఏమైనా కేసులు బుక్ చేసారా? లేదు ఐజి హోం సెక్రటరి హరిజనులు కావాలి. అప్పుడు మాకు న్యాయం జరుగుతుంది ఈ సమయం ఇచ్చినందుకు పదివేల నమస్కారములు.

శ్రీ శ్రీనివాసరావు (నాగరకర్నూలు) :—అధ్యక్షా, నిన్ననే సాంఘిక సంక్షేమ మంత్రిగారు ట్రైబ్స్‌లో హాస్టల్సులో చేరడానికి పెట్టుకున్న వారిలో 152 మందికి ఎస్‌సి హాస్టల్సులో పెట్టున్న వారి 7 36 విద్యార్థులు 1200 విద్యార్థినులకు మొత్తంగాతీసుకుంటే 10585 మంది విద్యార్థి విద్యార్థినులకు అప్లికేషన్లు పెట్టున్నప్పటికి ఎడ్మిషన్లు దొరకలేదని చెప్పారు. వీరు అట్టడుగున ఉన్నవారు. వారి పిల్లలకు హాస్టల్సులో సీటు దొరకలేదని అప్రతిష్ట లేకుండా చూడాలని కోరుతున్నాను. వారందరికీ సీట్లు ఇస్తే మొత్తం 25 వేలకంటే కాదు. వారికి వైద్య సౌకర్య నిమిత్తం కూడా కొంత డబ్బు కేటాయించడం అవసరం. మనం చాలా డబ్బు కేటాయించినాము కాని ఇది అన్నిటి కంటేముఖ్యమైన హ్యూమన్ ఇన్వెస్ట్‌మెంట్. భావిపౌరులను నిర్మించేది. కనుక దయచేసి 10 శాతం, 20 శాతం అనే మీమాంసలోనికి పోకుండా అప్లికేషన్లు పెట్టుకున్న వారందరికి ఇవ్వండి. బిసి లలో ఐదు వేల కంటే దొరకదు. వారితో కలుపుకుని మొత్తం 15 వేల మందికి అవకాశం కల్పిస్తే రాష్ట్రానికి ఉపయోగకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఇండ్ల స్థలాల విషయంలో ఒక ప్రోగ్రాంగా తీసుకొని ఒక మాసంలోపల చేయిస్తే బాగుంటుంది. స్త్రీ సంక్షేమానికి మూడు కోట్ల తొమ్మిది లక్షల కేటాయింపు చేసారు. స్త్రీలు మొత్తం జనాభాలో సగం మంది. కేటాయించిన దానిలో సగం ఎడ్మినిస్ట్రేషనుకు ఖర్చు అవ్వగా మిగతాదే రెండు కోట్ల మంది స్త్రీలకు కేటాయించినది. రెండు కోట్ల మందిలో 25 శాతం మంచి స్థితిలో ఉండవచ్చును మిగతా 75 శాతం స్త్రీలు అనాథలుగానో ఉపాధి

లేనివారిగానో ఎవో ఇబ్బందులలోనే ఉన్నారు అటువంటి వారికి మనం ఇచ్చేది నగటున రుపాయి పడుతుంది. వారికి మరొక కోటి రుపాయలైనా కేటాయిస్తే కొంత మేలు జరగవచ్చును. బడ్జెటు నోట్ 15వ పేజీలో ఎకనమిక్ ప్రోగ్రామ్ స్కీములు గురించి ఇచ్చారు స్త్రీల కోరకు 2.45 లక్షలు కేటాయించబడింది. అందులో తెలంగాణా నిల్. రాయలసీమకు 0.1 లక్షలు. హాస్టల్ ప్రాంతానికి 2.35 లక్షలు ఇవి చాలా తక్కువగా ఉన్నాయి. ఇవి ఎక్కువగా చేసినట్లయితే స్త్రీలు తమ కాళ్ళపై తాము నిలబడే అవకాశం కలుగుతుంది. నేను ఆంచనా వేసిన దానినిబట్టి మరొక 75 లక్షలు దీనికింద కేటాయిస్తే కొంత ప్రయోజనం చేకూర్చవచ్చు ఇక్కడవుతురాలైన స్త్రీ సంక్షేమ మంత్రిణి ఆర్థిక మంత్రితో విన్నవించి మరొక కోటి రుపాయలు స్త్రీ సంక్షేమానికి సంపాదించాలని మనవిచేస్తున్నాను. సమితులలో స్త్రీ సంక్షేమానికి 5 శాతం ఉంచారు. దానిని 10 శాతం చేయాలి. మహిళా మండలులుగా రిజిష్టరైనవి 5500 ఉన్నాయి. ఒక్కొక్క మండలికి రు 500 లైనా ఇస్తే ఎకనమిక్ ప్రోగ్రాంలు తీసుకుంటారు. దానికి 27 లక్షలు అవుతుంది. మొత్తం కోటి రూపాయలతో ఇంతమంది స్త్రీలకు ఎనలేని సేవచేసినట్లు అవుతుందని మనవిచేస్తున్నాను టూరిజం గురించి—ఢిల్లీలో మన శాఖలేదు బొంబాయిలో లేదు అక్కడ పెట్టడంఅవసరం టూరిస్టు కార్పొరేషను అనిపెట్టారు. అదొం ఎట్ఛెంట్, డెవలప్ చేస్తారా అది పూర్తిగా చేయండి. అంతేకాని అనవసరంగా డబ్బులు ఖర్చుచేసి అటూఇటూ కాకుండాచేసే బదులు దానిని వైండ్ అప్ చేసి డిపార్టుమెంటే చేక్ష్ చేయండి. బిసి. కార్పొరేషను ద్వారా లక్షల రూపాయలు అప్పులుగా ఇస్తున్నాం. పర్చేజి సిస్టంలో డెనిఫిషియరీలను కూడా పెట్టాలని ఉంది. 95 శాతం సందర్భాలలో మెషన్సు కొంటున్నారు. మీరిచ్చే 20 శాతం సబ్సిడీ ఆఫీసర్లకు బాంకు మేనేజర్లకు కమీషనుగా పోతుంది. చాలా ఎక్కువ ధరలో తెచ్చి రైతులకు అమ్మేస్తున్నారు. డెనిఫీషియరీలచేత నామినల్‌గా వ్రాయించుకొంటున్నారు తప్ప వాస్తవానికి వారిని తీసుకువెళ్ళి చేయడం లేదు. దీనిని పరిశీలించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

6-20 p. m.

(శ్రీ ఎ రాజారాం(బుగ్గారం).—ఒక హరిజన సభ్యుడు క్రైయినింగ్ సెండర్సులోని స్త్రీలను గురించి చాల అవమానకరంగా మాట్లాడారు. దానిని రికార్డునుంచి తొలగించాలని కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్.—నేను రికార్డు చూస్తాను.

*శ్రీమతి బి. రుక్మిణీదేవి(సింగవమల):—అధ్యక్షా, తమద్వార సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారి దృష్టికి కొన్ని ముఖ్యవిషయాలను తీసుకువస్తున్నాను. సంఘములో ఆట్టడుగున వున్న దళిత జాతులకు సాంఘికంగా, ఆర్థికంగా, వైజ్ఞానికంగా వారి అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు రూపొందిస్తున్నాం, నిర్వహిస్తున్నామని చెబుతూ వున్నారు కాని ఇన్నిచేసినప్పటికి యీ దళితజాతులలో వున్న అస్పృశ్యత అనే మచ్చను పోగొట్టడానికి ఏమి చేస్తున్నారో తెలియడములేదు. ఆ మచ్చ తొలగడానికి ఏ కార్యక్రమాలను అమలుచేస్తున్నారో కన్పరచలేదు. ఈ కార్యక్రమములను బట్టి చూస్తే దినదినానికి ఎక్కువ అవుతున్న దేమో.హరిజనులు

ఇళ్ళ స్థలాలకోసము దరఖాస్తు పెట్టుకుంటే వెల్ ఫేర్ ఆఫీసర్ పోయి చూస్తారు. సరే. ఈ స్థలాన్ని హరిజనులకు యివ్వవచ్చునని నిర్ణయించిన వెంటనే భూస్వామి కోర్టుకు వెళ్ళి స్టే తీసుకువస్తాడు. ఆ స్టే ఆర్డర్సు కాన్సిల్ కావడానికి దాదాపు 3, 4 సంవత్సరాలకు పైగా పడుతోంది. అనంతపురం జిల్లాలో యీ స్టే ఆర్డర్సు 50 కంటే ఎక్కువగా వున్నాయి హరిజనులకు ఇళ్ళ స్థలాలు యిస్తున్నాం యిస్తున్నాం అంటున్నారు, కాని ఎక్కడ ఇస్తున్నారు అవి ఊరి బయట ఎక్కడో ఇస్తున్నారు. ఇంకా హరిజనవాడలు ఊరిబయట వుండవలసిందేనా యని వేచి చూడవలసి వస్తోంది. స్టే ఆర్డర్సు కాన్సిల్ కావాలి అంటే లాండ్ అక్విజిషన్ ప్రొసీజరు మారిస్తే ఇళ్ళ స్థలాల విషయములో ఇంత ఆలస్యము వుండదేమో ? త్వరగా పరిష్కారం చేయడానికి వీలుంటుంది. ప్రతి గ్రామంలోను గ్రామ కంఠం అని వుంటుంది. ఆ విలేజి సైట్ ఎక్కువ వెంచి దానిని ప్లాట్స్ చేసి హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన వారికి ఎవరికైతే ఇవ్వాలనుకొన్నారో వారికి వుచితముగ ఇచ్చి ఇంకా ప్లాట్స్ మిగిలితే ఆ గ్రామములోని మిగతావారికి నామినల్ రేట్ కి అమ్మవచ్చును. ఈ విలేజి సైట్సు అన్ని కులాలవారు వుండుటవల్ల అస్పృశ్యత కొంతవరకు తొలగడానికి దోహదపడుతుంది. హరిజనవాడలకు కరెంట్ ఇవ్వకపోతే మెయిన్ విలేజి ఎలక్ట్రిసిటీ స్కీము ఆమోదించబడదు అంటున్నారు. అందువలన ఏదో అప్పటికి వేస్తాము. తరువాత ఏమి అవుతుంది ? కరెంట్ పోల్స్ కనిపిస్తాయి. కాని బల్బులు వుండవు. హరిజనవాడలు గ్రామానికి వూరి బయట చీకటి వాడలుగ వుంటున్నవి. పంచాయతీలలో హరిజన సంక్షేమానికి 15 శాతము ఖర్చు పెట్టాలని వుంది. ఎట్లా ఖర్చు పెడుతున్నారు ? ఊరంతా త్రిప్పి, హరిజనవాడకు ఒక రోడ్ వేస్తారు. దానికి 15 శాతము సరిపోయిందంటారు ఆ విధంగ కాకుండ హరిజనవాడలకు మంచినీటిబావులు, బాత్ రూమ్స్, మరుగు దొడ్డు కట్టటానికి ఆ 15 శాతము ఖర్చు పెడితే బాగుంటుంది ఊరంతా త్రిప్పి రోడ్ వేయడానికి ఖర్చు పెట్టడం మంచదంగా లేదు. లాండ్ సీలింగ్ క్రింద వచ్చిన మిగులు భూములను యిస్తున్నారు. అవి ఏమి భూమిలోకాని ఎందుకూ పనికిరావు. వాటిని బాగుచేసుకోడానికి బ్యాంకులు అప్పులు యివ్వవు ఈ హరిజనునికి వూరిలో యిల్లు లేదు. అడవిలో చేను లేదు. అప్పెవరిస్తారు ? గ్రామాలలోనివారు ఆస్థి ఏమీ లేదు కనుక అప్పు యివ్వము అంటున్నారు. బ్యాంకులలో అప్పు అడిగితే సెక్యూరిటి కావాలంటారా సెక్యూరిటి యెవరిస్తారు ? 20 సూత్రాల ఆర్థిక పథకం వల్ల హరిజనులను ఉద్ధరిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది ఈ ఆర్థిక పథకం గ్రామాలలో రైతులిచ్చిన అప్పులు ఎగగొట్టాలని చెప్పడం వల్ల సెక్యూరిటీ లేకుండా అప్పు యెలా ఇవ్వాలంటున్నారు. ఊరిలో ఉప్పు పుట్టదు. బ్యాంకులలో అప్పు పుట్టదు. మరి వారి పరిస్థితి ఏమిటి యస్.సి. ఫైనాన్స్ కార్పొరేషను వుంది. 20 శాతము యిస్తున్నాం అన్నారు. మిగతా 80 శాతం బ్యాంకులు యివ్వాలి. వారు యివ్వడం లేదు. సెక్యూరిటీ తీసుకురండి అంటున్నాయి బ్యాంకులు. హరిజనులకు సెక్యూరిటీ ఎవరు ఇస్తారు? బ్యాంకుల నుండి 80% గవర్నమెంటే అప్పు తీసుకుని

దానిని హరిజనులకు పంచి యిస్తే తిరిగి గవర్నమెంటుకే అప్పు కడతారు. కాబట్టి అట్లా చేయాలని ప్రభుత్వమునకు మనవిచేస్తున్నాను.

హాస్టల్స్ వున్నాయి. హైస్కూలు వున్న ప్రతి చోట ఒక హాస్టల్ పెట్టడం అవసరం. హాస్టల్ వార్డెన్‌కి క్వార్టర్స్ ఇస్తే బాగుంటుంది. హాస్టల్ అంటే వారి ఇల్లు అనుకుంటున్నారు వార్డన్లు సొంత ఆస్తి అనుకుంటున్నారో తెలియదు. వారికి పిల్లల బాగోగులు కాని, చదువు సంధ్యలు కాని పట్టవు. పిల్లలు ఏమి అవుతున్నారో వారికి పట్టదు హాస్టల్ నుంచి అన్ని తీసుకపోయి బాగా తింటారు. క్రమ శిక్షణ లేకుండా పిల్లలను తయారు చేస్తున్నారు. ఎంతో డబ్బు ఖర్చు పెడుతున్నాము. ప్రయోజనము కన్పించడం లేదు. వార్డెన్స్‌ను ఫుల్ టైమ్ వర్కర్సుగా ఆర్డరు జారీ చేయడం మంచిది. ఏదో 3 రోజులకొకసారి విజిటర్ క్రింద విజిట్ చేసి పోతారు. యీ వార్డన్లు ఔనులోనో, జిల్లా కేంద్రములోనే ఎక్కడో వుంటారు. గ్రామాలలో వుండరు. 3, 4 హాస్టల్స్‌ని క్లబ్ చేసి ఆ హాస్టల్సు వార్డన్సుకు వారికి రెండు గంటలో, 8 గంటలో డ్యూటీ పర్వాటు చేసి ఫుల్ టైమ్ వర్కర్సుగా పెట్టాలి అప్పుడే పిల్లలలో క్రమశిక్షణ పర్వడిచదువుకోవడానికి వీలు వుంటుంది. ఫుల్ టైమ్ వర్కర్సుగా చేసి 24 గంటలు వుండేటట్లు చేయాలి యీ వార్డెన్సును ఆడపిల్లల హాస్టల్స్ చాల ఘోరము స్త్రీలను ఎంత పవిత్రముగా చూస్తామో ఆడపిల్లల హాస్టల్స్ అంత అపవిత్రముగా తయారవుతున్నాయి వాటిని చూస్తుంటే బాధ వస్తుంది ఆడ పిల్లల హాస్టల్స్ వార్డెన్‌కి ఎయినా ఫుల్ టైము డ్యూటీ పర్వాటు చేసి క్రమశిక్షణ 6-30 p. m.
పెంచి చదువును అభివృద్ధి చేయాలి హాస్టల్సు బాగుపడటానికి, హరిజన సమస్యలు చూడటానికి జిల్లా కమిటీలో వేయడం అవసరం.

ఇక ఓల్డ్ ఏజ్ పెన్షన్స్. మారుమూల గ్రామాలలోనికి నిరుపేదలైన వృద్ధులకు, దీనులకు ఈ పెన్షన్ అందడం లేదు. సిటీలోను, టౌన్సులోను వుండి పెద్దవారిని పట్టుకున్న వారికి ఇవి అందుతున్నాయి. భూవసతి బాగా వున్నవారికి కూడ వృద్ధాప్యపు పెన్షన్ దొరకుతున్నది. తండ్రి, కొడుకు, తల్లి కూతురు. ఒక స్త్రీయే మూడు పేర్లమీద పెన్షన్ తీసుకొంటున్న సంఘటనలున్నాయి. ఇది టౌన్సులో జరుగుతున్న విషయము. ఈ వృద్ధాప్యపు పింఛనుకు బదులు ప్రతి తాలూకాలోను ఓల్డ్ ఏజ్ హోమ్స్ పెడితే బాగుంటుంది. దీనివలన ఫండ్స్ మిస్‌యూజ్ కావు కాబట్టి తాలూకాలలో ఈ హోమ్స్ పెడితే అసలైన సహాయాన్ని అందించవారవుతారు. అందువలన మారుమూల గ్రామాలలోకి నిరుపేదలైన వృద్ధులకు, దీనులకు సహాయము చేసినవారమవుదుము. స్త్రీ సంక్షేమ శాఖ గురించి మనవిచేస్తాను. గ్రామాలలో ఈనాడు స్త్రీ సంక్షేమ శాఖ స్త్రీ సంక్షోభ శాఖగా తయారైనది. స్త్రీలకు రక్షణ లేదు. ముఖ్య సేవికలకు రక్షణ లేదు. గ్రామ సేవికలకు రక్షణ లేదు. జిల్లాలో వుమన్ వెల్‌ఫేర్ ఆఫీసరుకు రక్షణ లేదు. వారికి కల్గిస్తున్న సౌకర్యాలు ఏమీ లేవు. జిల్లా ఆఫీసర్‌కు జీపు లేకుండా వుండటం చాలా శోచనీయమైన విషయం. జిల్లాలో నలుమూలల ప్రాంతాలకు తిరిగి చూడాలంటే జీపు లేక

పోతే ఎంత అవస్థ పడాలో అ దగకూ తెలుసు. అధ్యక్షా! మన ఆర్.టి.సి బస్సు లలో ప్రయాణం చేస్తే ఎప్పుడు వెడతారో, ఎప్పుడు చేరతారో తెలియని పరిస్థితులు వున్నాయి. అందువలన వుమన్ వెల్ ఫేర్ ఆఫీసర్లు గ్రామాలకు పోకుండా వున్నారు. జిల్లా వుమెన్ వెల్ ఫేర్ ఆఫీసరును వేసేటప్పుడు ఒక విషయం దృష్టిలో వుంచుకోవాలి. దగ్గరగా వుండే జిల్లాల వారినే వేయండి. దూరంగా వున్న వారిని వేస్తే ఒకటి రెండు రోజులు వుండి సెలవు పెడుతున్నారు. మా జిల్లా అనంతపురమునకు ఒకసారి మెదక్ జిల్లా నుండి వుమెన్ వెల్ ఫేర్ ఆఫీసరును వేస్తే ఒక నెలనుండి వెళ్లిపోయింది. వెస్ట్ గోదావరిజిల్లా ఆవిడను వేస్తే రెండునెలలు పనిచేసి వెళ్లిపోయింది. ఇప్పుడు ఖమ్మంజిల్లాఆవిడనువేస్తే రెండుదినాలు అనంతపురంలో వుంటే 4 దినాలు ఖమ్మంలో వుంటున్నది ఆవిధంగా వేస్తే పనులు ఎలా జరుగుతాయి? ఇక, ఈ డిపార్టమెంటులో పనిచేస్తున్న ప్రమోషన్ విషయం చూస్తే 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నవారికి ప్రమోషన్ లేదు ముఖ్య సేవికలకు ప్రమోషన్ వుంది కాని Service Homes, State Homes లో ఎని చేసే ముఖ్య సేవిక ఎల్.టి. టీచర్స్‌కు ప్రమోషన్ లేదు. అది యీ హోమ్స్‌లో పని చేసే ఎల్.టి. టీచర్సుకి కొరకు లేదు అటువంటి రూల్స్ ఎందుకు వున్నాయో అర్థం కావడం లేదు. వారిని మార్చడం అవసరం ఇంటర్నేషనల్ వుమెన్ ఇయర్ జరిపి వుమెన్ కార్పొరేషన్ ఒకటి పెట్టారు. అది ని ర్వహిస్తున్నదో. మెలకువగా వున్నదో అర్థం కావడం లేదు ఏ స్కీమూ అమలు జరగడం లేదు. అసలు వున్నదో లేనిదో కూడా తెలియడం లేదు అంతా అగమ్యగోచరంగా వుంది. పాలిటెక్నిక్‌లో చదివే స్త్రీలకు 50 రూపాయలు స్టయిఫండ్ ఇస్తూ మగ పిల్లల పాలిటెక్నిక్‌లలో చదువు విద్యార్థులకు 75 రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది ఇంతకంటే అన్యాయం మరొకటి లేదు. మగవారికంటే ఆడవాళ్ళకి 75 రూపాయలు స్టయిఫండు యివ్వాలని కోరుతున్నాను ఖర్చులుంటాయి, కనుక మగవారితో పాటుగా సమానంగానైనా ఆడవారికి ఇవ్వాలని కోరుతున్నాను. ఉమెన్ వెల్ ఫేర్ ఆఫీసర్లకు జీపులు యివ్వాలి. జిల్లాలో వున్నా యితర శాఖల జిల్లా ఆఫీసర్లందరికి జీపులుంటున్నవి మరి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆఫీసరుకు జీపు లేకుండడము చాలా శోచనీయము ఈ ఉమన్ వెల్ ఫేర్ ఆఫీసరుకు జీపు యివ్వడము చాలా అవసరము.

అధ్యక్షా, ఇక టూరిజం గురించి రెండు మాటలు చెప్పి ముగిస్తాను. మా జిల్లాలో లేపాక్షి, తాడిపత్రి దేవాలయాలు వున్నాయి, అక్కడ శిల్పకళ చాలా సుందరమైనది. కదిరి తాలూకాలో తిమ్మరమద్దిమాను వుంది. అక్కడ వేల ఎకరాల భూమిని ఆక్రమించుకొని వున్నదో మద్రాసు బొటానికల్ వారు వచ్చి చూస్తూవుంటారు చాల బాగుంటుందక్కడ ఆ తాలూకాలోని యోగి వేమన సమాధి వుంది గుత్తి కోట వుంది. మడకశిర తాలూకాలో రత్నగిరి కోట వుంది. అంతేకాదు మడకశిర తాలూకాలో హేమావతి గ్రామంలో సిద్దేశ్వరస్వామి ఆలయం వుంది. అన్నిచోట్లా ఈశ్వరుడు లింగాకారంలో వుండే ఇక్కడ మూర్తి రూపంలో వున్నారు. చాలా సుందరమయిన శిల్పమది ఇటువంటి మంచి స్థలాలు

మాజిల్లాలో వున్నాయి. యాత్రికులను ఆకర్షించటానికి టూరిజం మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాటిని యాత్రా క్షేత్రాలుగా అభివృద్ధి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

سری امبا جی ۔ جناب اسپیکر صاحب میں دو چار باتیں ہی اس سلسلہ میں ہاوز کے سامنے رکھنا چاہتا ہوں ۔ میں خود بھی عادل آباد کا ایک ٹرائبل ایم ایل اے ہوں اس لئے ٹرائبل ویلفیر ڈپارٹمنٹ کے بارے سے کچھ باتیں کہنا چاہتا ہوں ۔ ٹرائبل ویلفیر کا ڈپارٹمنٹ عادل آباد کے سسٹم پر رہتا ہے ۔ لیکن تعلقہ اوٹنور میں اس ڈپارٹمنٹ کا کوئی آفیسر نہیں رہتا ۔ جسکی وجہ سے ٹرائبلس کو جتنی کے سہولتیں ملنی چاہئیں نہیں مل رہی ہیں ۔ اس لئے اوٹنور پر بھی ایک ٹرائبل ویلفیر آفیسر کو متعین کرنا چاہئے ۔ ایک اور بات یہ ہے کہ وہاں جنگلات کے لوگ ٹرائبلس کو خواہ مخواہ ستاتے ہیں ۔ پرسوک زمینات ٹرائبلس کے لئے ہیں بول کر پولیس کے ذریعہ انکو گرفتار کروایا جاتا ہے اور جیلوں میں ڈالا جاتا ہے ۔ اس قسم کا وہاں پر ٹرائبلس پر ظلم ہورہا ہے ۔ اس کا انسداد ہونا چاہئے ۔ اسی طرح سے ٹرائبلس جو قرضہ جات منظور کرنے کا سبسیڈی دینے کا یا فرٹیلائزرس اور گائے بھینسیں دینے کا کوئی اچھا انتظام نہیں ہے ۔ چونکہ ٹرائبل ویلفیر آفیسر تعلقہ پر نہیں رہتے اس لئے ٹرائبلس کی صحیح نہیں ہوسکتیں ۔ اور نتیجہ یہ ہوتا ہے کہ انکی ضروریات اور سہولتیں پوری نہیں کی جاتیں تعلیم کے سلسلہ میں ٹرائبلس کو ہاسٹلس کی سہولتیں مہیا نہیں ہیں ۔ وہاں پر بد انتظامی بہت ہے ۔ وہاں اس سلسلہ میں کوئی اچھا کام نہیں ہورہا ہے ۔ اوٹنور تعلقہ ایک پہاڑی مقام ہے وہاں پینے کے پانی کی بہت تکلیف ہے ۔ کئی سالوں سے اس سلسلہ میں درخواستیں دیجاتی رہی ہیں اور گورنمنٹ سے بھی کئی مرتبہ نمائندگی کیگئی لیکن پینے کے پانی کا انتظام ابھی تک نہیں ہوسکا ۔ عادل آباد میں ایک مقام ہے جہاں پر ایک آبشار ہے ۔ وہاں کے جنگل کا منظر بہت اچھا ہے وہاں اگر ایک ٹورازم کا سنٹر کھولا جائے تو بہت سے لوگ آسکتے ہیں ۔ اتنا کہہ کر میں اپنی تقریر ختم کرتا ہوں ۔

(శ్రీ వి. బి. తిరుమలయ్య :—అధ్యక్షా, మంత్రులు ప్రవేశపెట్టిన డిమాండు లను బలపరుస్తూ కొన్ని విషయాలను వారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. హరిజన వెల్ఫేర్ డిపార్టుమెంటు హరిజనుల కోసం ఏమి చేస్తున్నదని ఆడుగుతున్నాను. తాలూకాలలో ఏమి పనులు జరుగుతున్నాయో ఎవరూ పట్టించుకోవడం లేదు. హరిజనులకు ఇండ్ల స్థలాలు ఇచ్చినట్లు చెబుతున్నారు, కాని ఏ తాలూకాలో, ఎన్ని గ్రామాలలో ఎంతమందికి ఇచ్చారో రికార్డు వున్నదా అని అడుగుతున్నాను. 6-40 p.m.

ఎండకంటే యిచ్చామనే పేరు తప్ప మా తాలూకాలో నాలుగైదు గ్రామాలలో భూములిచ్చి యింకావరకు ప్యాండోవరు చేయలేదు. హ్యాండోవరు చేసే ప్రోగ్రాం తీసుకుంటే బాగుంటుంది హరిజనులకు భూములు యిస్తున్నాం, యింట్లు స్థలాలు యిస్తున్నామని బదనాం చేయడ తప్ప ఏమీ లేదు. ఏ తాలూకాలో ఎన్ని యిచ్చారో రికార్డు వుంటే మంత్రిగారు సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను. సిలిగు యాక్టు కిసుంవచ్చి పుట్టలు, అకులున్న పొలాలను రెండు మూడు ఎకరాలు యిస్తే లాభం లేదు. ప్రభుత్వం చేసింది మంచి పని కాదు, హరిజనులకు భూస్వాములకు జగడాలు చేయడానికి చేసింది. సక్రమమైన పద్ధతిలో ఎంచడం లేదు ప్రభుత్వ చర్యలు అన్ని ఫైల్సు మీదనే ఉంటాయి, అమలులో లేవు నేని హరిజన ఎం ఎల్ ఎ గా ఏడు సంవత్సరాల నుండి చూస్తున్నాను. ఏ గ్రామములో సక్రమమైసి పద్ధతిలో యివ్వ లేదు, ఆఫీసర్లు శ్రద్ధ తీసుకోరు. చదువుకున్న వారు అని పోతే అప్లికేషను వ్రాయడానికి ఆయిదు రూపాయలు తీసుకుంటున్నారు. 30 సంవత్సరాల నుండి హరిజనలను బాగు చేస్తున్నాము, విద్య చెబుతున్నామని చెబుతున్నారు గాని వారు ముందుకు రావడం లేదు. పేరుకు మాత్రం ప్రతి బడ్జెటు నెపనులో హరిజనులకు ఉద్యోగాలు యిస్తున్నాము. రిజర్వేషన్ యిస్తున్నామని చెబుతున్నారు. ఏ ఆఫీసరు అమలు చేస్తున్నాడని గట్టిగా అడుగుతున్నాను. హరిజన వెల్ఫేరు కమిటీలో నేను మెంబరుగా వుండి జిల్లాలు తిరిగినప్పుడు ఆఫీసరును అడిగితే రిజర్వేషను అమలులో లేదు. ఆ కమిటి రిపోర్టు సబ్మిటు చేయండి. ఇంతవరకు జవాబు లేదు. హరిజనులకొరకు పెట్టిన డబ్బు ఎక్కడ పోతుంది, ఆఫీసర్లకు పోతుంది. హరిజన గిరిజన వెల్ఫేరు వాటి నుండి వచ్చే దానిలో 20 పర్సంటు వారే తింటున్నారు. ఖర్చు కాకుండా లేదు ఆ యిచ్చే లోన్సును ప్రభుత్వమే డైరక్టుగా యిచ్చే ప్రయత్నం చేస్తే గాని లాభం లేదు. లక్షల రూపాయలు ఆఫీసర్లు తినివేశారు.

ఇక వుమెన్ వెల్ఫేరు గురించి చెప్పాలంటే మా వద్ద ఒక బిల్డింగు కట్టి రూఫ్ వేయలేదు. కలక్టరుకు చూపించాము, పంచాయతిరాజ్ సెక్రటరీకి చూపించాము. ఆ రూఫ్ వేస్తే స్త్రీలు చదువుకోవడానికి వీలుంటుంది 20,30 వేలు ఖర్చు లవుతుందేమో, అది వేస్తే బాగుంటుంది. దానిని వుమెన్ వెల్ఫేరు బడ్జెటులో యివ్వక పోతే ఎట్లా? స్త్రీ సంక్షేమం అంటే డబ్బు లేకుండా ఎట్లా? వుమెను వెల్ఫేరు గురించి ఏ జిల్లాలలో ఏమి అవసరముందనే విషయం యిందులో చూపెట్ట లేదు. మినిస్టరుగారు ఎందుకు చూపించ లేదు? వుమెను వెల్ఫేరు డైరక్టరు వీమి చేస్తున్నారు, స్త్రీలకు కావలసిన హాస్టల్సు. కుట్టు కేంద్రాలు వున్నయా? వుమెన్స్ వెల్ఫేరు డైరక్టరేటును సక్రమమైన పద్ధతిలో పెట్టకపోవడం వల్ల డబ్బు తినివేస్తున్నారు. మాట్లాడితే హరిజనులకు యిండ్లు యిస్తున్నామంటున్నారు, ఎక్కడైనా వారి కొరకు కమ్యూనిటిహాలు కట్టారా? హరిజనులు వివాహాలు జరగడానికి గాని పది మంది కూర్చోడానికి కానికట్టారా? ప్రభుత్వం చేస్తున్న సహాయం ఎక్కడ పోతుంది? లక్షల రూపాయలు ఎక్కడ పోతున్నాయి? ఇచ్చే డబ్బు అంతా ఆఫీసర్ల జీతాలకు మరి వారి ఖర్చులకు పోతుంది అందుకని జాగ్రత్తగా చూడాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి :—ఆధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖా పేదవారికి ముఖ్యంగా హరిజనులకు స్థలాలు పంచిపెడుతున్నామని పేరుకు చెప్పడమే తప్ప నిజంగా పంచిపెట్టడం జరగం లేదు. పంచిపెట్టిన స్థలాల్లో ఇండ్లు కట్టుకోడానికి కావసిన సదుపాయాలు చేయడం లేదు. పట్టాలు యిస్తున్నారు, కాని వాటి మీద వారికి అమ్ముకోడానికి గాని అప్పు తెచ్చుకోడానికి గాని పూర్తి అధికారము యివ్వనంతన కోఆపరేటివ్ సంఘాల ద్వారా కూడా లోన్సు యివ్వకపోవడం వల్ల యిండ్లు కట్టుకోడానికి ఆవకాశం లేకుండా పోతున్నది. అందుని పూర్తి అధికారము యిచ్చి అప్పులు యిచ్చే ఏర్పాటు చేసి యిండ్లు కట్టుకోడానికి అవకాశం యివ్వాలి. హరిజనులకు ఎక్కడో దూరాన యిండ్లు కట్టకుడదు అందరిగోవుండేట్లు కడితే బాగుంటుందని సోదరులు అందరు గట్టిగా చెప్పారు. కాని ఆ విధంగా హరిజనుల ఉద్ధరణ జరగడం లేదు దూర దూరంగా వుంచుతున్నారు అది మంచిది కాదు. అర్బన్ డెవలప్‌మెంటు పేరుతో ధనవంతులకు గృహాలు కట్టిస్తున్నారు. పేదవారికి కూడా కట్టిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఇక సోషల్ వెల్ఫేరు హాస్టీళ్ళలో ఆర్థికంగా వెనుకబడిన వారికి ఎలాంటి అవకాశం లేకుండా పోతున్నది. 30 సంవత్సరాలుగా యీ ప్రభుత్వము వెనకబడిన వారికి హరిజనులకు ఎంతో చేశామని చెబుతున్నారు కాని జరిగింది చాలా తక్కువ. ఈ విషయాన్ని అధికార పక్షములోని వారు ప్రతిపక్షములోని వారు అందరు చెబుతున్నారు. పోతే వర్గపోరాటం ప్రారంభం అయిందని చెబుతున్నారు. అందరికి సమాన అవకాశాలు లేవు మదరాసులో రాష్ట్రపతిసంజీవరెడ్డిగారు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు బ్రాహ్మణుడు అయి పుట్టినంత మాత్రాన చాలా బీదవాడు అయితే అతని అవకాశం ఎందుకు కల్పించకూడదు. అలాగే హరిజనుడు ధనవంతుడు అయితే ఎందుకు కల్పించాలి అన్నారు. అన్ని కులాల్లో పేదవారు వున్నారు. తినడానికి తిండి లేనివారు వున్నారు. ఆర్థికంగా వెనుకబడినవారి అందరికి రిజర్వేషను కేటాయించవలసిన అవసరముంది. లేకపోతే గ్రామాలలో పోట్లాటలు పెరిగిపోతాయి. వానిటి తగ్గించే ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. 6-50 p.m.

ఇక టూరిజం గురించి రెండు విషయాలు చెప్పాలి. విశాఖపట్నం, పాడేరు, మీనుమారు ప్రాంతాలకు ఆభివృద్ధి చేస్తే చాలా చక్కటి టూరిస్టు కేంద్రాలుగా అవుతాయి విశాఖపట్నం బీచ్ రోడ్డున శాంతి ఆశ్రమము వద్ద నాలుగు సంవత్సరాల నాడు ఒక టూరిస్టు బిల్డింగు కట్టారు. ఫ్లోచరు ఏర్పాటు చేశారు. నాలుగు సంవత్సరాల నుండి ఆలాగే వుంది. ప్రారంభోత్సవం చేయడం గాని దానిని వుపయోగించే పద్ధతి గాని ఎందుకు జరగడం లేదో అర్థం కావడం లేదు భీముని పట్నముకుచక్కటి బీచ్ రోడ్ ఏర్పాటు చేశారు. గత సంవత్సరం టూరిస్టు మంత్రి గారు, భీముని పట్నాన్ని అభివృద్ధి చేస్తే చక్కని యాత్రా కేంద్రముగా మారుతుందని చెప్పారు ఆ విధంచా చేస్తే బాగుంటుంది.

స్త్రీ సంక్షేమం గురించి ఒక మాట చెప్పాలి. సోదరీమణులు అనేకవిషయాలు తెలిపారు. అధికార పార్టివారు గుర్తించాలి. ఇందిరా గాంధీగారి పేరుతో హరిజన గిరిజన ఓట్లతోనే గాకుండా అనేక మంది ఓట్లు స్త్రీల వల్ల గెలిచారు.

ఆలాంటి స్త్రీలకు 30 సంవత్సరాల కాంగ్రెస్ ఏమి జరగలేదని మా సభ్యురాలు చెప్పారు. ముఖ్యంగా మానభంగాలు పెరగాయి. ఈనాడు వారికి రక్షణకేంద్రాలు కంటే, సంక్షేమ కేంద్రాలు కంటే వ్యభిచార గృహాలు ఎక్కువై నాయని మనవి చేస్తున్నాను. స్త్రీలకు అనేకమైన పనిచేసే ఉద్యోగినులకు కేంద్రాలు ఏర్పాటు చేసారు. వాటిలో అవకతవకలు జరుగుతున్నాయి. వాటి నుంచి వారిని రక్షించడానికి ఆవకాశం కల్పించాలని కోరుకూ సెలవు తీసుకొంటున్నాను.

شری شیو لال - ادھیکسہ مہودے۔ سوشیل ویلفیر ڈپارٹمنٹ کے جو ڈمانڈس رکھے گئے ھیں اس کے سمبندہ میں اپنے کچھ وچار رکھنا چاھتا ھوں۔ جیسا کہ کہا گیا (man is a Social animal) آدمی خود ایک سماج پراتی ھے۔ وہ اپنے جیون کو استیر بنانا چاھتا ھے اسے جیون کا وکاس چاھتا ھے اور سوسل ویلفیر ڈپارٹمنٹ سہیوگی کے روپ میں ایک سہائک کے روپ میں اسکی مدد کرتا ھے۔ اس کے انترگت بہت سے وچار سمبندہ کے سدسیوں نے آپ کے سمیوک رکھے ھیں۔ سوسیل ویلفیر ڈپارٹمنٹ کا جو بجٹ یہاں پیس کیا گیا ھے اگر اسکے آنکڑوں کا حساب یہاں کی آبادی اور اسکی غرنت کے لحاظ سے لگایا جائے تو معلوم ھوگا کہ ھر ایک کلاس ھر ایک کاسٹ پچھڑی ھوئی جاتی سمجھی جائیگی۔ آج یہاں ھریجنوں۔ گریجنوں۔ آ۔ی واسیوں اور بیک ورڈ کلاس کے سمبندہ میں بہت کہا جا رھا ھے اور کہا جا چکا ھے۔ وسیس کوئی اس اوسر سے اٹھاتے ھوئے ادھیکشہ مہودے کا دھیان اس اور لانا چاھتا ھوں کہ جسطرح ھر کلاس میں ایک ھائر کلاس ھوتی ھے اور ایک مڈل کلاس ھوتی ھے اسی طرح بیک ورڈ کلاس بھی تمام کاسٹ میں مڈل کلاس میں گنی جاتی ھے۔ اسکی آبادی دوسری کاسس سے زیادہ ھے۔ لیکن بیک ورڈ کلاس ویس کے لئے ۶۰ لاکھ کا بجٹ رکھا گیا۔ یدی حساب لگایا جائے تو آبادی کے لحاظ سے یہ بجٹ بہت کم ھے۔ ویمن ویلفیر کے سمبندہ میں جو بجٹ پرستت ھے ''ھوم فار ایجڈ'' کے لئے صرف ۴۰ ھزار کا بجٹ پرستت ھے۔ ورده استریوں کیلئے سدن چلانے کے لئے جو کہا گیا ھے وہ پرشنیہ اور اچھی بات ھے۔ لیکن یہ بات سمجھ میں نہیں آتی کہ یہ ۴۰ ھزار روپیہ کس پرکار ورده استریوں سہائیتا کرنے میں یا انکی حالت کو اونچا اٹھانے میں دوسرے دیشوں اور ودیشوں میں جب کوئی آدمی ورده اسستی کو پہنچ جاتا ھے تو اسکا پریوار اسکی دیکھ ریکھ برابر نہیں کرسکتا اسکی پرتیا میں یہاں یہ سمجھاو پرستت کیا گیا ھے۔ لیکن جو آنکڑے دیئے گئے ھیں انکے دیکھنے سے پتہ چلتا ھے کہ وہ اس کام کے لئے پورے نہیں ھوںگے۔ ساتھ ھی ساتھ ڈومیسٹک اسٹاف ٹریننگ سنٹر کے بارے میں ذکر کیا گیا ھے۔ آج کے بدلتے ھوئے زمانہ میں آج کے ادھونک یگ میں ھر پریوار اپنی بیتی پتانے کے سمبندہ میں اس استتھی میں نہیں رھتا کہ وہ اپنے بال بچوں کی اچھی طرح دیکھ ریکھ کرسکے۔ اس لئے ڈومیسٹک ٹریننگ کی جو بات کہی گئی ھے وہ

بہت اچھی بات ہے۔ اس سرکار کے اسسٹنٹ سیکرٹریٹ مدراس میں بھی چلائے جاتے ہیں جنہیں (Madras Guild of Services) کہتے ہیں۔ وہ بہت اچھی بات ہے۔

اب میں ٹورازم کے سمبندہ میں کچھ کہنا چاہتا ہوں۔ ہمارے ٹورازم کی منتری شریمتی روڈا مستری ہیں ان کو اس سمبندہ میں کافی انبھو ہے۔ میں اس اوسر سے لابھ اٹھاتے ہوئے ادھیکسہ مہودے میں آپ کا دھیان اس طرف اکوشت کرنا چاہتا ہوں کہ بھارت سرکار کی اور سے "Lunar Lighting System" کی ایک اسکیم منظور کی گئی تھی ممکن ہے نہیں کہا دقیں پیش آئیں کہ اس اسکیم کو امپلیمنٹ نہیں کیا گیا۔ ٹورازم کے سلسلے میں گولکنڈہ کے تعلق سے بھی کہا گیا ہے۔ ویسے بھی حیدرآباد نگر کا چار مینار ایک اتہاسک چیز ہے۔ آپ بھارت کے کسی کونے میں جائیں یا دنیا کے کسی حصے میں جائیں چار مینار ایک اتہاسک استھانوں میں گنا جاتا ہے۔ لائٹ سسٹم تو رکھا گیا لیکن لائٹ کب سلگتی ہے اور کب بجھی ہے پتہ نہیں چلتا۔ میں شریمتی روڈا مستری کا دھیان اس طرف آکرشت کرنا چاہتا ہوں کہ گولکنڈہ کے سمبندہ میں جو اسکیم منظور کی گئی تھی اسکو جلد سے جلد امپلیمنٹ کیا جائے۔ اس میں مہیلاؤں کے سمبندہ میں کچھ کہونگا۔ اس سمبندہ میں بہت سی باتیں کہی جارہی ہیں جسطرح کہ مہاراشٹرا اور کرناٹک میں ویمن ولفیر کے تحت بیکس کھولے گئے ہیں یہاں آندھرا میں بھی کھولے جائیں۔ یہاں اس وقت ایسی کوئی اسکیم نہیں ہے۔ میں ویمن ولفیر منسٹر سے پرارتھنا کرونگا کہ ویشیس کرکے ویمن ولفیر بیکس کا شبھ آرمبھ کیا جائے۔ تاکہ یہاں کی مہیلاؤں کو لابھ ہوسکے۔

پالی ٹیکنک کے سمبندہ میں میں یہ کہونگا حیدرآباد میں ایک کملا نہرو پالی ٹیکنک کالج ہے وہ پرائیویٹ سکٹر میں ہے اور پرائیویٹ طور پر چلایا جارہا ہے۔ میں سوشل ولفیر ڈپارٹمنٹ کا دھیان اس طرف آکرسٹ کرنا چاہتا ہوں کہ استریوں کے لئے بھی پالی ٹیکنک ڈپارٹمنٹ کی جانب سے کھولا جائے۔

چونکہ سمئے کم ہے میں ادھیکشہ مہودے کو دھنیاواد دیتے ہوئے اپنے وچار ختم کرتا ہوں۔

(శ్రీ) కె. వి. సుబ్బారెడ్డి :—అధ్యక్షా, ఈనాడు ప్రవేశ పెట్టిన సోషల్ వెల్ఫేరు, ట్రయిబల్ వెల్ఫేర్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేరు, టూరిజం డిమాండులను సమర్థిస్తూ కొన్ని విషయాలను తమద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తాను. అంధ్ర ప్రజానీకం అంతా-హరిజనులు. గిరిజనులు, వెనుక బడిన తరగతులవారు, స్త్రీలు మనకు ఓట్లు ఇచ్చి గద్దె నెక్కించి ఎన్నో కొర్కెలతో మన వైపు చూస్తున్నారు ఈ బడ్జెటులో పొందుపరచిన అనేకమైన అంశాలు ఉపయోగకరంగా ఉన్నప్పటికి వాటిని సమకూర్చిన వనరులు చూస్తే నిజంగా మనం చేయదలచుకున్న దానిలో ఒక శాతం అయినా చేయగలమా అనిపిస్తుంది. కేవలం వారికి ఆశలు చూపించి విరాశయములు జేయడం మన వంతుగ

ఉంటుం నిపిస్తున్నది. హరిజనుల సమస్య ఈనాటిది కాదు, గిరిజనుల సమస్య ఈనాటిది కాదు మనకు స్వాత్రంత్ర్యం రాకముందు వారు ఏ పరిస్థితులలో ఉండేవారో అదే పరిస్థితులలో ఇప్పుడూ ఉన్నారు. అదే పరిస్థితిలో వుంచి మిస్తున్నాము గాని మాటలకు తగినట్లుగా చేతలు లేవేమోదానికి. ఒక విప్లవ రూపముగా ఒక యుద్ధప్రాతిపదికవా ఆర్థిక వనరులు సమకూర్చి ఏదైనా చెయ్యగలిగితే తప్ప మనం ఆశించిన విధంగా వారికి సేవ చేయ లే ము. ముఖ్యంగా దీనికి ఈ కుల మతాలు అడ్డము రాకుండా విద్య చాల ప్రధానమైన కాబట్టి ప్రాథమిక విద్య ఎన్..న్.ఎల్.సి వ కు నిర్బంధ విద్యగా చేసి వారం రిని విజ్ఞా వంతులుగా చేసి వారిని ఏదో ఒక ఉద్యోగంలోగాని ఇండస్ట్రీ లోగాని వెడితే ముఖ్యంగా హరిజన గిరిజనులకు ఒక ఆత్మ సంతృప్తి వస్తుందిగాని మనం వారిని వేరు వేరుగా విభజించి వారి తలిదండ్రులు ఎలా ఉన్నారో వీరిని అదే విధంగా పెంచి పెద్ద చేసినంతమాత్రంచేత ఈ సమాజంలో వారికి ఉన్నత స్థానం రాదు. ఈ నాడు ఆంధ్రప్రదేశ్‌లో నూటికి 10 వంతు జనాభా హరిజ నులు గి జ లు ఉన్నారు. వారు చాల సౌమ్యులు. వారు చాల బలహీనులు అటువంటి వారి సంక్షేమం చూస్తున్నాము అంటే అనేక గ్రామాలలో ఆ నాడు ఎలా ఉన్నారో ఊరువెలుపల, కాలవ గుట్టు మీద ఈ నాడు కూడా అదే పరిస్థితిలో ఉన్నారు. వారికి ఉన్న నిధులు చాల స్వల్పముగా ఉన్నాయి. వారు గ్రామంలో బాగుగా ఉండాలి.

ఇకపోతే స్త్రీ సంక్షేమం విషయంలో అనేక సభ్యులు కోరారు, నూటికి 50 వంతులు పైగా స్త్రీలు ఉన్నారు. ముఖ్యంగా ఈ కార్మిక ఉపాధి క్రింద రోజూ పనిపాటలకి పోయే వారికి శిశు శరణాలయాలు పెట్టాలి. ముఖ్యంగా చంటిబిడ్డలకు రక్షణ కల్పించి వారికి నిర్బంధ విద్య ఏర్పరచాలి. ఆదే విధంగా వారికి భాగస్వామ్యులుగా చేయాలి. అక్కడ కంట్రాక్టులన్నిటిని బలహీన వర్గా లకి వెనుకబడిన వర్గాలకి ఏదైనా ఒక ప్రాతిపదిక ఏర్పరచి కాంట్రాక్టులు అన్ని కూడా పెద్ద పెద్ద వారి జేబుల్లోకి పోకుండా అరికట్టి గ్రామంలో చెరువు పని ఉన్నా లేకుంటె ఎక్కడైనా పని ఉన్న, వారి అందరిని సొసైటిగా ఏర్పరచి ఏమైనా కొన్ని రాయితీలు ఇచ్చి వారు చేసుకునేటట్లు వారికి వారి ఆర్థిక వనరులు బాగు పరుచుకోవాలి అనే ఆ ఆకాంక్ష వారిలో కలిగేటట్లు చేయాలి.

ఆంధ్రప్రాంతంలో సుమారు వెయ్యిమైళ్ళవరకు కోస్తాలో సముద్రతీరం ఉంది. మన మద్రాసు రాష్ట్రంలో చూస్తే అక్కడ సముద్రతీరము ఏమీ ఎక్కువ లేక పోయినాకూడా ఏదో ఒక ఆకర్షణంగా ఒక టూరిస్టు ప్లేసుగా ఏదో ఒకటి చేసి అందరినీ అకర్షించేటట్లు చేస్తారు. అట్లాగే మా నెల్లూరులో ముఖ్యంగా మహామహిపాడు ఉన్నది అటు ముత్తుకూరు ఉన్నది. ఇటుపోతే ఇంకా అనేక ప్రాంతాలు ఉన్నాయి. వాటి అన్నిటిని కూడా టూరిస్టు ప్లేసెస్‌గా ఏదైనా చేసి అటు విదేశీయులకు మనకు మొత్తం మీద ఈ సముద్రతీరం జనాకర్షణగా తయారు చేయాలి. కాబట్టి ఆన్ని వైపులా ఈ బడ్జెటు చూస్తే వచ్చే సంవత్సరంగాని తరువాత 5 ఏళ్ళలోగాని

యుద్ధ ప్రాతిపదికలో ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకురాని పక్షంలో మనం వారికి ఇచ్చిన హామీని నిర్వర్తించినవారము కాలేము.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం):—అధ్యక్షా, ఆర్డినెన్సు ఎవరికి పనికిరాదు ప్రభుత్వానికి అంతకంటే పనికిరాదు. దానివల్ల చాలా ప్రమాదం ఉంది. మాకు ఇచ్చిన నోటులో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన దగ్గరనుంచి ఈ రోజు వరకు 16 కోట్ల రూపాయలు ఇళ్ళ స్థలాలకి ప్రభుత్వం ఖర్చు పెట్టింది. ఇది 31-3-1978 వరకు. 43 వేల ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించి ఇచ్చింది. ప్రభుత్వానిది 17 వేల ఎకరాలు. మొత్తం 60 వేల ఎకరాలు ఇచ్చారు. 10 లక్షల మందికి ఇచ్చారు. ఈ రోజున ప్రభుత్వానికి ధైర్యం ఉంటే ఎంతమంది ఈ ఇళ్ళ స్థలాలు ఆక్రమించుకొని ఉన్నారో ఒక శ్వేత పత్రము ఈ సభకు సమర్పించవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే డెల్టా ప్రాంతంలోనే కాక మెట్ట ప్రాంతాలలో కూడా అనేక చోట్ల ఇచ్చినటువంటి ఇళ్ళ స్థలాలు ఆక్రమించుకోలేదు. అయితే ఇంకా ఇళ్ళ స్థలాల కోసము ఒక క్లేంగు, డిమాండు ఉన్నది. అది అట్లా ఉంచండి. ఆందోళన చేయగా చేయగా వచ్చినాడు రాజుగారు, రంగారావు గారు మంత్రులందరూ ఎక్కడెక్కడ ఏమీ చెప్పారో మొన్న మన శాట్ల శ్రీరామమూర్తి గారు అంతా ఏకవుపెట్టి చెప్పారు. ఇదేని వందల రూపాయలు ఇళ్ళ స్థలాలు లెవల్ చేసేదానికి ఇస్తాము అని చెప్పారు ఈ బడ్జెట్టులో ఒక కోటి రూపాయలు ప్రొవిజన్ చూపించారు. 500 రూపాయల చొప్పున లెక్క వేస్తే కోటి రూపాయలు ఒక 20 వేల ఇళ్ళ స్థలాలకి లెవెల్ చేసేదానికి వస్తుంది మీరు ఇచ్చిన 10 లక్షల ఇళ్ళ స్థలాలలో ఈ 22 సంవత్సరాలలో రెండు లక్షల ఇళ్ళ స్థలాలు కూడా ఆక్రమణ చేయలేదు. మేము సేకరించిన సమాచారాన్ని బట్టి 8 లక్షల ఇళ్ళకి సంవత్సరానికి 20 వేలకి ఒకరొకరికి 500 రూపాయల చొప్పున ఇస్తూపోతే ఎన్ని ఏళ్ళకి మీరు ఇచ్చిన ఇళ్ళ స్థలాలు పూర్తిచేసి వారు ఆక్రమణ చేసుకునేదానికి సాధ్యపడుతుందో ఆలోచించండి కాబట్టి ఈ విధంగా ఆత్మవంచన చేసుకొని పోతూ ఉంటే చాలా శోచనీయమైన పరిస్థితి. ఇచ్చి ఇళ్ళ స్థలాలు ఆక్రమణ చేసేది లేనిది చూసి వారు ఎందుకు చేయడం లేదూ ఆలోచన చేసి దానికి కావలసినటువంటి డబ్బు దానికి కావలసిన వనరులు ఇవ్వకుండా ఊరికినే ప్రచారం కోసం ఇళ్ళ స్థలాలు ఇస్తున్నామని రేడియోలో చెప్పుకుంటే ఏమి ప్రయోజనం: కాబట్టి ఇప్పటికైనా చిత్తశుద్ధితో ఆలోచన చేయండి ఏ విధంగా ఇచ్చిన స్థలాలను ఆక్రమణ చేస్తారు. ఇల్లు కట్టుకుంటారు అని, దానికి రెండు సూత్రాలు ఉన్నాయి, ఒకటి, ఇప్పుడు ఉన్నటువంటి డబ్బును కూడా దానికి డైవర్టు చేసి ఖర్చు పెట్టడం, రెండు, లేదా ఎదైనా ఇతర వనరులనుంచి తీసుకువచ్చి ఇళ్ళ స్థలాలు లెవెలప్ చేసేదానికి అయినా ప్రయత్నం చేయాలి దీనిని గురించి ఇంతకంటే ఎక్కువ చెప్పవలసిన అవసరం లేదు.

ఓల్డేజి పెన్షన్ గురించి రెండు సూచనలు చేస్తాను. ఇది రివెన్యూ డిపార్టుమెంటువారికి ఇచ్చారు. అన్ని పనులూ రెవిన్యూవారికే ఉంటాయి తుఫాను వచ్చినా వారికే ఏదైనా కరువు వచ్చినా వారికే శిస్తులు వారికే.

అందుచేత వారు వీటికి న్యాయం చేయడంలేదు. అందుచేత దీనికి జనవరిలో ఒకసారి జూన్ నెలలో ఒకసారి ఓల్డేజి పెన్షన్ కేసులు తాలూకాలో ఎన్ని ఉన్నాయో వాటికి మీరు ఒక టైము పెట్టండి. జనవరి 1 వ తారీఖు నుంచి 30 వ తారీఖు వరకు ఒక తాలూకాలో ఉన్న ఓల్డేడి పెన్షన్ అప్లికేషన్స్ అన్నీ తుణ్ణంగా పరిశీలన చేయండి. వచ్చి జూన్ మాసములో తీసుకోండి. ఇది పల్లెటూళ్ళలో 20 రూపాయలు, లక్ష జనాభా ఉన్నచోట 25 రూపాయలు, హైదరాబాదులో 30 రూపాయలు. ఇది బాగాలేదు. ఇది 1-1-1977 నుంచి రివైజు చేశారు. కాని ఈ గడచిన ఆరు మాసాలలో ధరలు ఎంతవిపరీతంగా పెరిగిపోయాయి. అదీగాక అసలు ఈ వ్యత్యాసమెందుకు ? ఓల్డేజిలో ఉండేవాళ్ళు ఏమాత్రము పని చేసుకోలేని అశక్తులయికదా ఈ ఓల్డేజి పెన్షన్ కోరేది. అందరికీ 30 రూపాయలు చేయడం ధర్మం. పోతే లీగల్ ఎయిడ్ టూ పూర్. ఇది ఒక పెద్ద ఛార్సు. నేను లాయరుగా 7, 8 కేసులు చేస్తే ఒక్క చాంట్లో కూడా లీగల్ ఎయిడ్ ఇవ్వలేదు లీగల్ ఎయిడ్ ఎంతో ఎమవుంటు లాప్స్ అయిపోతోంది దీనికి తాలూకా కమిటీలు ఉన్నాయి. జిల్లా కమిటీ కలెక్టరు గారు ఈ సమావేశం జరపడంలేదు. తాలూకా కమిటీలో తాసీల్దారు అసలు ఈ సమావేశం జరపడంగాని వేదలకు లీగల్ ఎయిడ్ ఇవ్వడంగాని లేదు. దీనికి ఒక సూచన చేస్తున్నాను. ఎక్కడా జరగడంలేదు. ప్రతిచోటా తాలూకాలో జిల్లా మున్సిఫ్ మేజస్ట్రేటులు ఉన్నారు. ఆయనను అధ్యక్షుడిగా పెట్టి బార్ అసోసియేషన్ ప్రెసిడెంటును ఒక మెంబరుగా పెట్టి మరి రివెన్యూ సైడున వారికి వారి ఎలిజబిలిటి చూసుకం తెలియాలి కాబట్టి తాసిల్దారుని కూడా ఒక మెంబరుగా పెట్టండి. అప్పుడు డబ్బు ఖర్చు అవుతుంది ఆ లీగల్ ఎయిడ్ డబ్బు ఖర్చు అవుతుంది. ఎందుకంటే ఇప్పుడు ఎవరైనా పూర్ పెర్సన్‌కి జిల్లా జడ్జి సర్టిఫికేటు ఆయనే ఇస్తున్నాడు. అటువంటప్పుడు తాలూకా లెవెల్‌లో జిల్లా మున్సిఫ్‌ని చైర్మన్‌గా పెట్టి చేయడంలో తప్పు ఏమి ఉంది.

7.10 p m. There are several programmes for women. But I request mstead of these multifarious activities, you concentrate on 2 things- One is Creches. There are 76 creches Guntur is having 75% of tobacco barrels and factories There are women and children. There, we do not have baby sittings, In Guntur where the women workers constitute75% of the working class, we are not having these creches. So, that should be provided.

Seeonly. in regarded to old age comes. There are two at present one at Hyderabad and another at Chittoor. Instead of that, why do not you provide old age homes in each district ? You start one such home at each diatrict for old people, either for men or women, which would be most helpful to the old people.

With these words, I take I leave Sir

Mr. Deputy Speaker :—Now, the Minister for Municipal admnistration would make a statement.

Statement by the Minister for Municipal Administration re: strike by the Health employees working under Municipalities

(శ్రీ వి.నాగేశ్వరరావు :—అధ్యక్షా, మీ అనుమతితో మునిసిపల్ సిబ్బంది చేస్తున్న సమ్మె సందర్భంలో ఒక స్టేట్ మెంట్ చేయదలిచాను. 8-9-1978వ తేదీ నుండి మునిసిపల్ సిబ్బంది రాష్ట్రంలో సమ్మె చేస్తున్నారు. పాల్గుకు సంబంధించినవారు చేస్తున్నారు, ముఖ్యంగా కోస్తా అంధ్రజిల్లాలో, రాయలసీమ జిల్లాలో సమ్మె జరుగుతున్నట్లు మాకు వార్తలు అందుతున్నాయి. ప్రభుత్వం వారి కోర్కెలు కొన్ని సానుభూతితో పరిశీలిస్తున్నది. రాబోవు కొన్ని రోజులలోనే ఈ కోర్కెలపైన ప్రభుత్వం ఆర్డర్సు జారీ చేస్తుందని అనుకుంటున్నాము. సమ్మె చేయటంలో ఎట్టి ఔచిత్యం లేదు. సమ్మె చేస్తున్నవారు సమ్మె విరమించుకొని, ప్రజలకు ఎట్టి అసౌకర్యం కలుగజేయవద్దని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఎల్లప్పుడు వారి కోర్కెలపట్ల సానుభూతి కలిగి ఉంది. గడచిన మే నెలలో వారి కోర్కెలు చాలావరకు పరిశీలించి ఆర్డర్సు జారీ చేయడం జరిగింది. నేను సోమవారం సిబ్బంది నాయకులతో సమావేశం జరుపుటకు ఏర్పాటు చేస్తున్నాను.

(శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు :—సమ్మె విరమించమని అపీల్ చేస్తున్నప్పుడు కనీసం ఒకటి, రెండు ముఖ్యమైన కోర్కెలు అంగీకరించాము తదిమ్మాది తరువాత చూస్తాము అని చెబితే ఏమన్నా అర్థం ఉంది గానీ మంత్రిగారు ప్రత్యేకించి ఇంటర్ వీన్ అయి స్టేట్ మెంట్ ఇచ్చారు.అందులో మేము పరిశీలించబోతున్నాము. ఆలోచించబోతున్నాము సమ్మె విరమించుకోండి. అనిచెప్పే పద్ధతి న్యాయంకాదు.

(శ్రీ వి నాగేశ్వరరావు:—ఆ సమ్మె చేస్తున్న వారి నాయకులతోటి మేము మాట్లాడిన తరువాత ఒక స్టేట్ మెంట్ ఇస్తాను.

(శ్రీ సి హెచ్, రాజేశ్వరరావు:— వారి నాయకులు మిమ్మల్ని ఎప్రోచ్ కాలేదా ? మీ ముందు వారి డిమాండ్సు పెట్టలేదా ? డిమాండ్సు మీకు తెలియవా ?

(శ్రీ వి. నాగేశ్వరరావు:— మమ్మల్ని వారు ఎప్రోచ్ కాలేదు.

(శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు : — డిమాండ్సు పత్రం మీకు ఇచ్చారు. పత్రికలలో వచ్చింది. మెమోరాండాలు ఉన్నాయి. రిప్రజంటేషన్సు ఉన్నాయి. స్టేయిక్ నోటీసులో ఉంది. దానిలోని ప్రధాన డిమాండ్సు మీరు ఎప్పుకోగలిగితే ఎప్పుకోండి.

Mr. Deputy speaker.— He is going to have the discussion on Monday.

Sri Ch Rajeswara Rao :-He wanted to attract the attention of the workers and want to stop the strike.

(శ్రీ వి. నాగేశ్వరరావు:— నేను వారికి అపీల్ చేస్తున్నాను. మహేంద్ర గారితో నేను మాట్లాడినప్పుడు కేవలం కూర్చుందామంటే మహేంద్రగారు వాళ్ళంతా కూడా ఇతర ఊళ్ళలో పర్యటన చేస్తున్నారు, మాకు సోమవారం

వీలవుతుందన్నారు. వారితో మాట్లాడిన తరువాత నేను ఒక స్టేట్ మెంట్ ఇవ్వ దలచుకున్నాను.

(శ్రీ ఎస్ జైపాల్ రెడ్డి:—రెగ్యులర్ బిజినెస్ను ఇంటరప్టు చేసి ఒక మంత్రి గారు అఫీషియల్ స్టేట్ మెంటు చేసినప్పుడు దానిలో ఏదో ఆపరేటివ్ పోర్షన్ ఉంటుందని మేము ఆలించడం సహజం. ఒక అపీల్ చేసేందుకు ఈ హౌసును దుర్వినియోగపరచడం సబబుగా లేదు ఆ స్టేట్ మెంటులో ఆపరేటివ్ పోర్షన్ ఏమిటో చెప్పాలి.

He has not informed as to what are the demands and what is the operative portion,

Mr. Deputy Speaker :—The operative portion is that they are meeting on Monday. It is a step to consider their demands.

Sri S. Jaipal Reddy :—What are the demands that the Government wanted to concede ? ఆ స్టేట్ మెంటులో వారి డిమాండ్సుఏమిటి ఏ డిమాండ్సు విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమిటి అనేది ఏమీ లేకుండా రెగ్యులర్ బిజినెస్ ఇంటరప్టు చేసిస్టేట్ మెంట్ చేయడం చాలా అన్యాయంగా ఉంది. కాబట్టి వాళ్ళ ప్రిన్సిపల్ డిమాండ్సుఇవి, దాంట్లో ఒకటి, రెండు కన్నిడరు చేస్తున్నాము, మిగతావి మేము సోమవారం కూర్చుంటున్నాము, అందుని మేము అపీల్ చేస్తున్నామంటే అర్థంఉంటుంది. ఇప్పటికయినా మంత్రిగారు...

Mr. Deputy Speaker: —I do not allow any discussion on this, today. The Minister wanted to take the House into confidence and he was kind enough to inform the House about the latest position. Let us not waste further time on this.

7-20 p.m. Sri S. Jaipal Reddy:—We are not wasting the time.

(Interruptions)

Annual Financial statement (Budget) for 1978s79
Voting of demands for grants
(Discussion Contd.)

శ్రీ జి. సైదయ్య (గజ్వేల్) :—అధ్యక్షా, ఈ డిమాండ్సును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. హరిజనులకు, గిరిజనులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామంటున్నాము. కాని ఇంతవరకు ఇవ్వలేదు. సర్టిఫికెట్లు ఇస్తామంటున్నాము. కానీ ఇంతవరకు ఇవ్వలేదు. వ్యవసాయ బావులు, కమ్యూనిటీ బావులు ఇచ్చారు. ఒక్కొక్క బావికి 15, 20 వేల రూపాయలు ఇచ్చారు. కానీ అది సరిపోదు ఎందుకంటే ఒక్కొక్క దగ్గర మంచి భూమి ఉంటుంది, ఒక్కొక్క దగ్గర ఉండదు. అటువంటి పరిస్థితులు చూసి వాళ్ళకు డబ్బు ఉల్టా కాకుండా ఇవ్వాలి. కమ్యూనిటి బావులకు చాలావరకు అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాను. మా గజ్వేల్ తాలూకాలో పేదవాళ్లు చాలా విపరీతమైన కష్టం చేస్తారు. వాళ్ళ కష్టాలు కడతేరాలంటే కరంటు ఉన్న గ్రామాలలో ఒక టాంకు కట్టి వ్యవసాయానికి తోడ్పడాల్సి ఉంటుంది. వారికి రోజూ 10 గంటలు 20 గంటలు నీళ్ళు తోడాలంటే చాలా కష్టంగా ఉంది. గ్రామాలలో ఎప్పటి పరిస్థితి అక్కడే కనిపిస్తున్నది. పంచాయతీరాజ్ మంత్రిగారు గోబర్ గ్యాస్ స్కీము తెచ్చారు. గ్రామాలలో పెద్దపెద్ద రోడ్లు వేయమన్నారు. గ్రామాలలో వెనకటికి ఉన్న పుతలు బాటలు గట్టిగా ఉన్నాయి. వాటిపైన కొంత మొరం పోయించాలి. గ్రామాలలో మంచి రోడ్లు వేయించాలి. మా తాలుకాలో 4 హాస్టల్సు ఉన్నాయి. తూప్రాన్‌లో హాస్టలు 20 ఏళ్ళ నుంచి ఉన్నా అక్కడ బిల్డింగ్ లేదు. వరిగలలో, తిరుమలలో ఉన్న హాస్టల్సుకు కూడా బిల్డింగులు లేవు, డైదపురంలో కూడా బిల్డింగు లేదు. వాటికి బిల్డింగ్సు కట్టించాని కోరుతున్నాను. ఇప్పుడు ఉంటున్న అద్దె ఇళ్ళు కూలిపోయేట్లుగా ఉన్నాయి. పిల్లలకు కష్టం చేసిన వారమవుతాము. తప్పకుండా వెంటనే బిల్డింగ్సు కట్టాలని కోరుతున్నాను. పిల్లలకు చదువులు చెప్పిస్తున్నారు. చాలా సంతోషం. మా దగ్గర కొందరు గిరిజనులు ఉన్నారు. వాళ్లు కట్టెలు కొట్టుకుంటుంటే జంగ్లాతువాళ్ళు పట్టుకొని కట్టెలు గుంజుకుంటున్నారు. వారిని జంగ్లాతు వారి నుంచి విడిపించాలని కోరుతున్నాను. లంబాడీలకు కూడా ఇళ్ళు కట్టాలని కోరుతున్నాను మా దగ్గర లంబాడీలు, ఎరకలు ఉన్నారు. వారికి కూడా తప్పకుండా సహాయం చేయాలని కోరుతూ నెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. యెల్లయ్యరెడ్డి (భద్రాచలం) :— అధ్యక్షా, వెల్ఫేర్ డిమాండ్సు మీద అనేకమంది సభ్యులు మాట్లాడారు. మీకు నేను చెప్పేది ఏమంటే, అసలు ఒరిజనల్‌గా వెల్ఫేర్సు యొక్క అవసరాలు ఏమిటి, వారి యొక్క సమస్యలు పరిష్కారము కావాలంటే వారికి స్కోప్ ఇస్తే వారే ఈ సభముందు పెడతారు. అటువంటి అవకాశం దొరికేంతవరకు నిరుత్సాహంగా వెయిట్ చెయ్యనలసి ఉంటుంది. మన ప్రభుత్వము కొన్ని కోట్ల రూపాయలు వెల్ఫేర్ స్కీమ్సు మీద ఖర్చు పెడుతోందని, డెవలప్ చేస్తున్నామనిచ్చే

చెప్పారు. కాని నేను చెపుతున్నది అది కాదు. గవర్నమెంటు ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా ఆ ధనము ఈ స్కీమ్సులో దుర్వినియోగం అవుతోందే తప్ప సద్వినియోగం మాత్రం కావడంలేదు. నేను ఉదాహరణకు చెపుతున్నాను. ఈ ట్రైబల్ ఆశ్రమ స్కూల్సు అనేక చోట్ల పెట్టారు. అట్లాగే భద్రాచలం నియోజకవర్గంలో పాపికొండలలో ఒక పెద్ద బిల్డింగు రు. 60 వేలు 70 వేలు ఖర్చు పెట్టి కట్టారు. ఆ ప్రదేశం పిల్లలు చదువుకొనే దానికి అనుకూలమైన ప్రదేశము కాదు. అక్కడ ప్రభుత్వం ఏ ఉద్దేశముతో కట్టిందో అన్నది నాకు తెలియదు. అది మలేరియా కేంద్రము. అక్కడికి పోవడానికి ప్రయాణ సౌకర్యములు ఉండవు. అక్కడ 100 పిల్లలు ఉండడానికి ఆశ్రమ స్కూలు కట్టారు. ఆగస్టు నెలాఖరులో వరదలు వచ్చాయి. ఇంతకు ముందు కూడా రెండు మూడు సార్లు వరదలు వచ్చాయి. నేను మొన్న అసెంబ్లీ సెలవులకు అక్కడికి వెళ్ళి నా నియోజకవర్గములో పర్యటించేటప్పుడు చూశాను. అక్కడ మలేరియా ప్రాంతములో అక్కడి వారికి తిండిలేని సమయంలో, రవాణాకి సౌకర్యములు లేని ఆ ప్రాంతములో అక్కడి వారికి తిండి, మందులు సప్లయి చేయలేకపోతే ఇంక ట్రైబల్ స్కీములు ఎట్లా సక్రమంగా చేయగలరు. ఇంక ఏమి డెవలప్‌మెంటు జరుగుతుందని నేను అనుకుంటున్నాను, అంతేకాకుండా మారుమూల నున్న ట్రైబల్ ప్రాంతములలో రవాణాకి సౌకర్యములు లేవు ఈ 30 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో ఏజన్సీ ప్రాంతంలో మూల నున్న ప్రాంతాలకు ఇంతవరకు రవాణాకి సౌకర్యమ్ము లేదు. రవాణా సౌకర్యం లేదు. తిండి లేదు. గత సంవత్సరం అతివృష్టి, అనావృష్టి వల్ల పంటలు దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరము అసలు గిరిజన ప్రజలు వ్యవసాయం నడిపే పరిస్థితి లేదు. ఎందుకంటే ఇప్పటికి అతివృష్టి, అనావృష్టి మరల ఎక్కువగా కురిసిన వర్షాల వల్ల వ్యవసాయం సాగుచేసే పరిస్థితి లేదు. వారికి ఈ మధ్య పరపతి సౌకర్యములు కల్పించాలని చెప్పి ప్రభుత్వం కొన్ని గ్రామీణ బ్యాంకులు పెట్టింది. ఈ గ్రామీణ బ్యాంకుల పరిస్థితి ఈ వేళ ఏమిటంటే అయిదు ఎకరాలు ఉన్నటువంటి అసామీకి అప్పుఇవ్వడం లేదు అయిదు ఎకరాలు తక్కువగా ఉన్నటువంటి సన్న కారు రైతులకు ఈరుణముఇస్తారు. అయితే లక్షాది రూపాయలు మేము ఇస్తున్నాము అని చెపుతున్నారే కాని అసలు ఈ బ్యాంకులు దరఖాస్తులు పెట్టుకున్న రెండు మూడు నెలల తరువాత కూడా శేషు రూపాయా అనిపిస్తున్నారే కాని లోన్ ఇచ్చిన పాపాన పోలేదు. ఒక అయిదు ఎకరాలు గల వ్యక్తికి రు.60 వేలు అప్పుగా ఇవ్వాలంటే వీరు ఇతరులకు రు.40 వేలు, రు.50 వేలు అనేకమందికి ఇచ్చినటువంటి ఉదంతాలు ఉన్నాయి. సన్న కారు రైతులకు కనీసం రు 100, రు.200 కూడా దొరకడం లేదు.

ఇంక వైద్యసౌకర్యములు విషయంలో వెంకటాపురం, భద్రాచలం, కూనవరం బ్లాకులలో కొన్ని మొబైల్ హాస్పిటల్సు పెట్టారు. అయితే ఈ గిరిజన హాస్పిటల్సులో మందులు ఉండవు, డాక్టర్లు ఉండరు. మందులు ఉంటే డాక్టర్లు ఉండరు. డాక్టర్లు ఉంటే మందులు ఉండవు, ఈ మధ్య కాలములో

ఏజన్సీ ప్రాంతాలలో డాక్టర్లు హాస్పిటల్సులో లేరు. హాస్పిటల్సు డాక్టర్లు లేకుండానే ఉన్నాయి. ఈ మధ్యకాలంలో దీని గురించి నేను మంత్రిగారికి మెమరాండము ఇచ్చాను

గిరిజన ప్రాంతములలోని ప్రజలకు వరద వచ్చినప్పుడు అధికారులు చెపుతూ ఉంటారు. ఎందుకంటే వారు సురక్షిత ప్రాంతాలకు వెడతారని చెపుతారు. వీరు చెప్పకపోయినా వారు వెడతారు. అక్కడ ఆ ప్రాంతాలలో వీరికి తిండి, మందులు ప్రధానంగా కావాలి. ఆ సమస్యను పరిష్కరించారో లేదో ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరం ఉంది. అందుకు నేను చెప్పేది ఏమిటంటే, ప్రధానంగా ప్రైబల్ కి ఇది అవసరమని చెపుతున్నాను.

చదువుకొన్నటువంటి గిరిజనులకు ఉద్యోగము కాని నిరుద్యోగ భృతి కాని కల్పిస్తున్నారా అని నేను ప్రశ్నిస్తున్నాను. కొంత చదువుకొన్న గిరిజనులను స్కూలు టీచర్సుగా వేయవచ్చు. 10వ క్లాసు వరకు చదువుకొన్న వారికి ట్రయినింగు ఇచ్చి స్థానికంగా వారికి ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతున్నాను.

(శ్రీ సి. రామచంద్రారెడ్డి (ఆదిలాబాద్) :- అధ్యక్షా, గౌరవనీయులైన హరిజన వెనుకబడ్డ కులాల శాసనసభ్యులు పరిశీలనకు పెట్టిన ప్రతిపాదనలను బలపరుస్తూ, సభాముఖంగా మీ ద్వారా కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను ముఖ్యంగా సాంఘిక శాసనసభ్యులు ఈ సంవత్సరము కొత్తగా ఇన్ ఫెంటు తరగతి నుంచి పిల్లలకు రు 30 స్కాలరుషిప్పు ప్రవేశపెట్టినందుకు వారికి నా కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలుపుతున్నాను. ఎందుకంటే హరిజన పిల్లలను స్కూల్సుకు పంపించినంటే వారు వారి ఆర్థిక పరిస్థితి వివరించుకొని తమపిల్లలను బడికి పంపలేక పోతున్నామని చెప్పేవారు. ఇప్పుడు అటువంటి వారికి ఒక ఇన్ సెంటివ్, అలకల్పించి వారికి చదువుకొనేదానికి ఒక ఆధారం చూపినందుకు మంత్రిగారికి నా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. రెండు మూడు సంవత్సరములనుండి 20-సూత్రాల కార్యక్రమం వచ్చిన తరువాత ఈ రాష్ట్రములో హరిజన, గిరిజన, వెనుకబడిన కులాల వారికి, స్త్రీలకు కూడా అనేక కార్పొరేషను పెట్టారు. ఇదికూడా ఇప్పటివాతావరణమైనప్పటికీ ఆశ్చర్యమనిపించినా ఆశ్చర్యపడవలసిన పనిలేదు ఎందుకంటే జాతీయము చేసిన బ్యాంకులు, సహకార బ్యాంకుల తలుపులు వీరికి ఎప్పుడూ బందు ఉండేవి. కాని నేడు యీ కార్పొరేషన్ తెరవడం వల్ల వీరికి కూడా అవకాశం కలిగింది. కాని ఈ బ్యాంకులలో కమిషనర్ ఆఫీసర్లు లేకపోవడం వల్ల, వారి రూల్సువల్ల, రిజర్వు బ్యాంకు వారి రూల్సు వల్ల, వారికి అప్పు తెచ్చుకొనే దానికి అవకాశం ఎక్కువగా దొరకడం లేదు. వీరికి ఇటువంటివి ఏమీ. అడ్డము లేకుండా చూసి అప్పులు ఇప్పించే దానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను. ఇప్పటి వరకు ఒక లక్ష మందికి ఆర్థిక సహాయము దొరికి ఉండవచ్చు. ఆంధ్రప్రదేశ్ లో ఇటువంటి వారు కోసము 8 కోట్ల జనాభా ఉన్నారు. వారంతా ఈ ఆర్థిక సహాయము కోసము ఎదురు చూస్తున్నారు. మనము ఆర్థిక సహాయము ఎప్పటికి చేస్తామోనని వారు

ఎదురు చూస్తున్నారు. కాబట్టి ఒక విప్లవాత్మకమైన కార్యక్రమము ఏర్పరచి ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయము కల్పించే విధంగా చేయాలని కోరుతున్నాను.

7-30 p. m. శిక్షణ కార్యక్రమాలు సాంఘిక సంక్షేమ మంత్రిగారు ప్రవేశపెట్టారు. అది బాగా నడుస్తున్నది గాని కుటీర పరిశ్రమలు. వట్వారీ ట్రెయినింగ్, డైవర్ ట్రెయినింగ్, ట్రాక్టర్ డ్రైవర్ ట్రైనింగ్. వీటిలో ఎవరు అయితే ట్రెయినింగ్ పొందిన వారు ఉన్నారో వారికి పట్వారీ పోస్ట్స్ యివ్వకుండా బైట వారికి యిస్తున్నారు. సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు రెవెన్యూ శాఖామాత్యుల ద్వారా ఆర్.డి.ఓ. ద్వారా యిన్స్ట్రక్షన్స్ యిచ్చి ఎవరయితే ట్రెయినింగ్ పొందినారో వారికి యివ్వాలి. ఎవరైతే డబ్బు యిస్తున్నారో అగ్రకులాల వారికి, భూస్వాములకు శ్రద్ధ ఉన్నదో ముందర వతందారులు ఉన్నారో వారికి యిస్తున్నారు. కనుక అది తప్పని సరిగా అమలు జరిగేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

ట్రైబల్ వెల్ఫేర్‌లో అదిలాబాదు జిల్లాలో ఎక్కువ గ్రామాలు, రెండు బ్లాక్స్, రెండు కాన్‌స్టిట్యూయన్సిలు యిక్కడ నోటిఫై అయి ఉన్నాయి. ఈ కాన్‌స్టిట్యూయన్సిలలో ఉన్న గిరిజనుల యొక్క అటవీ సంపదను మార్కెట్‌లోకి తీసుకువచ్చే బదులు గిరిజన కార్పొరేషన్ ద్వారా అమ్ముతున్నారు. కాని వారికి న్యాయం జరుగుతున్నదా? బజారులోగాని బాంబే మార్కెట్‌లో హైదరాబాద్‌లో గమ్ రేటు 16 రూపాయలు వున్నది. వారికి యిచ్చేది మూడు రూపాయలు. అక్కడ ఎ త అన్యాయం జరుగుతున్నది? దాని ద్వారా సమాజంలో సాంఘిక న్యాయం, ఆర్థిక న్యాయం, రాజకీయ న్యాయం చేయాలి అనుకుంటున్నామో అది సాధ్యం అవుతుందా అని ప్రశ్నిస్తున్నాను. గౌరవనీయ మంత్రిగారు 5 రూపాయల రేటు పెట్టి వారికి మొత్తం లాభం అయ్యేటట్లు, ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జెస్ కూడా, ఆఫీసర్స్‌కు ఎంత ఖర్చు అవుతున్నదో దానిని సబ్సిడీగా యిచ్చి మీట్ అవుట్ చేయాలని, దానివల్ల న్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. వుమెన్ వెల్ఫేర్ మంత్రిగారు ఇక్కడే వున్నారు. వారు టూరిజం మంత్రి అదిలాబాద్‌లో కుంటాలలో వాటర్‌ఫాల్ డెవలప్ చేస్తాము అన్నారు. అది వారికి జ్ఞాపకం చేస్తున్నాము. మామూలవాడ టూరిస్టు పార్కుగా డెవలప్ చేస్తారని ఆశిస్తున్నాము.

స్త్రీ సంక్షేమమునకు సంబంధించి ఒక విషయం మనవి చేయదలచుకున్నాను గ్రామాలలో పంచాయితీ సమితిలలో జిల్లా పరిషత్‌లలో 5 పర్సంట్ ఎమౌంట్ వేదైతే ఖర్చు పెడుతున్నారో ముఖ్యసేవికులు, గ్రామ సేవికులు మొదలైనవి ఎస్టాబ్లిష్‌మెంట్ మీద ఖర్చు పెట్టినదంతా వేస్ట్ అయిపోతున్నది. వారు ఏమి పని చేయలేక పోతున్నారు. పల్లెలలో ఆర్థిక వ్యవస్థ తక్కువ ఉండడం చేత వారు ఈ కార్యక్రమాలలో ముందుకు పోవడం లేదు. ఒకటి నుంచి ఆరు సంవత్సరాల వయస్సు కలిగిన వ్యవసాయ కార్మికుల పిల్లలను చూడడానికి క్రెచి సెంటర్స్ పెట్టినట్లయితే

ప్రోగ్రామాలలో ఉన్న ప్రతి స్త్రీకి లాభం చేసిన వారం అవుతామని గౌరవనీయులైన స్త్రీ సంక్షేమ శాఖా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ జయరాములు (వనపర్తి):—అధ్యక్షా, ఈ డిమాండ్‌ను నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ డిమాండ్స్‌లో కనబడుతున్న విషయాలు అన్ని పల్లెలకు చేరేవరకు చిల్లులు పడతాయి. ఆ విషయంలో సాంఘిక సంక్షేమశాఖా మాత్యులు జాగ్రత్తగా ఉండాలి. చిల్లులు పడేటప్పటికి మనం చేసిన వాగ్దానాలు కల్లలుగా మారిపోతాయి. ఎంత బడ్జెట్ చేసినా, ఎంత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా వాటిని అమలు పెట్టేటప్పుడు జాగ్రత్తగా లేకపోతే పల్లెలలో దానివల్ల వచ్చే నష్టాలు కష్టాలు మంత్రులు తలచడం లేదు. ప్రజలలో జవాబు చెప్పుకోలేము. సాంఘిక సంక్షేమ మంత్రిగారు అనేక విషయాలు చూపించారు. గొల్ల వారికి యిస్తాము అన్నారు. బెస్త వారికి యిస్తాము అన్నారు. కాని వీరికి ఆ డబ్బు చేరుతుందా? హాస్టల్స్‌కు ఏవైతే ఉపయోగిస్తున్నారో ఆ హాస్టల్స్ వరకు సక్రమంగా చేరుతుందా? సంక్షేమ కార్యక్రమాలు అన్నిటిలో మంచి విషయాలు ఉన్నాయి. అవి ఆచరణలో సాధ్యం కావాలి, మంత్రులు చెపుతారు. బడ్జెట్ పాస్ చేయించుకుంటారు. కలెక్టరులకువెళ్ళి అక్కడి నుంచి పల్లెలకు చేరేవరకు చిల్లులు పడి పల్లెలవరకు చేరదు. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని మనవి చేస్తున్నాను. హైస్కూల్ ప్రతి చోట ఒక హాస్టల్ పెట్టాలని మనవి చేస్తున్నాను. 22 హాస్టల్స్ క్రొత్తగా తెరుస్తున్నారు. ఏ శాలుకాలో తెరుస్తారు? ఏ నియోజక వర్గంలో తెరుస్తారుః ఈ విధానం బాగా లేదు. 22 జిల్లాలకు 22 హాస్టల్స్ తెరిస్తే ఏమి లాభంగాఉండదు. శాలల సంక్షేమం, పల్లెలలో మహిళా మండలులు నామ మాత్రంగా ఉంటున్నాయి. పిల్లల సంక్షేమం అంటున్నారు గాని నామ మాత్రంగా ఉన్నాయి, గత సంవత్సరం కన్న తక్కువ డబ్బు పెట్టారు. చాకలి వారు బట్టలు ఉతుకుటకు ప్రత్యేకంగా చాకలి రేవులు పెట్టాలి. హరిజనులకు యిళ్ళ స్థలాలు యిస్తున్నారు. మా నియోజకవర్గంలో 48 గ్రామాలలో హరిజనులకు యిళ్ల స్థలాలు యిచ్చారు. కాని బాక్‌వర్డ్ క్లాస్ వారికి యివ్వలేదు. హరిజనులకు ఏవిధంగా కొరత లేదు అని చెపుతున్నారో అదే విధంగా బాక్‌వర్డ్ క్లాస్ వారికి డబ్బు లేదు అనే కొరత లేకుండా విరివిగా యివ్వాలని మనవి చేస్తున్నాను. కులాంతర వివాహాలు చేసుకొన్న వారికి 500 రూపాయలు యిస్తున్నారు. మా దగ్గర కులాంతర వివాహాలు విద్యావంతులు చేసుకుంటున్నారు. 500 రూపాయలు ఏ ఖర్చుకు సరిపోతుందని ఆలోచించి ప్రభుత్వం దీనిని 1500 రూపాయలకు పెంచితే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాము. స్త్రీ సంక్షేమం విషయంలో అక్కడ గ్రామ సేవికలు ఉన్నారు. మా దగ్గర ఒక గ్రామ సేవిక వున్నది. ఆమెకు 3 మంది పిల్లలు. పిల్లల యంత్రాంగంగా ఉంటుంది. ఆమె పేరు నారాయణమ్మ. ఆమెకు చదువు చెప్పించి కండెన్స్‌డ్ కోర్స్ పెట్టి నౌకరి యిప్పించాము. చంకలో పిల్ల కడుపులో పిల్ల. కుటుంబ నియంత్రణ గురించి చెప్పేటందుకు ఆడవాళ్ల దగ్గరకు వెళ్లేటప్పటికి వాళ్లు నవ్వుతూ ఉంటారు. కుటుంబ

నిండేమ కార్యక్రమాలలో పాల్గొనే వారు ఎక్కువ మంది పిల్లలను కంటూ ఉంటే చెప్పేవారికి ఏమి చెపుతారు. ప్రభుత్వం యిటువంటి వారిని మార్చాలి.

7-40 p. m.

శ్రీ సిహెచ్. యర్రయ్య (ఎల్లందు) :—అధ్యక్షా, ఇంతకుముందు మన సభ్యులు చెప్పినట్లుగా—హరిజనులకు, గిరిజనులకు భూములు, ఎద్దులు, గొడ్లు యిస్తున్నామని మన గవర్నమెంటు చాలా గొప్పగా చెప్పుకుంటున్నది కాని, ఎక్కడా యిస్తున్నట్లు కనబడడం లేదు. మా ఎల్లందు తాలూకాలో ఫారెస్టులో కట్టెలు కొట్టుకోమన్నారు, దరఖాస్తులు యిచ్చారు. కలెక్టరుగారు వచ్చి చూశారు. వారిని చేసుకోమన్నారు అక్కడ ఒక సంవత్సరం పంట పండించుకున్నారు రెండవ సంవత్సరం దున్నుకుంటూంటే ఫారెస్టు వారు వచ్చి అరకలు, నార్లు అంతా తీసుకుపోయారు కోర్టులో పెట్టారు. ఇదంతా చినవీరకట్ట అనే గ్రామ ప్రాంతంలో జరిగింది. అదేవిధంగా మెట్టపల్లి అనే గ్రామం వుంది అక్కడ కూడా తహసిల్దారు వచ్చి భూములు చూపించి కొట్టుకొమన్నారు. రైతులు కొట్టుకొన్నారు కొట్టి, ఆ కట్టెను కాల్చేద్దామని రైతులు అనుకుటున్న సమయంలో వారేమన్నారంటే—ఆ కట్టె మాకు అప్పగించండి, మీకు భూములు యిస్తాము అన్నారు. సరే, భూములు వస్తారుయని రైతులు కట్టె కొట్టి బండ్లకెత్తినారు. తదుపరి వారు దున్నుకుంటుంటే వారిని ఏమన్ననివ్వకుండా వచ్చి ఆకర్షించుకుంటున్నారు. వారు కష్టపడినప్పటికి వారికి భూమి దక్కలేదు. అందుచేత అక్కడ మీరు పట్టాలు యిప్పించవలసినదని కోరుతున్నాను.

శ్రీ కె. అప్పలనరసింహంభక్త (పాలకొండ్రాపురం) :— అధ్యక్షా, ఈది చాలా ఇంపోర్టెంట్ డిపార్టుమెంట్. నేను టూరిస్టు డిపార్టుమెంటుకు కాన్ గ్రెస్ అయి మాట్లాడతాను. మనకు చాలా అందమైన, మందరమైన ప్రదేశాలు చాలా వున్నాయి. కాని దీనికి 81 లక్షలు మాత్రం యిచ్చారు. చాలా బిగర్ ఎమౌంట్, దీనితో నేను ఏవిటి చెయ్యాలి అని మినిస్టర్ గారు అంటే, మేము చెప్పేదేమీ లేదు. కనీసం కోటి రూపాయలైనా దీనికొరకు కేటాయించి ఆంధ్రప్రదేశ్‌తో టూరిజమ్‌ను డెవలప్ చెయ్యాలని నేను కోరుతున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో అరసవల్లి, చిత్తూరు జిల్లాలో హార్స్‌లీహిల్స్ వంటి ప్రదేశాలు ప్రతి జిల్లాలోనూ చాలా వున్నాయి. మిగతా రాష్ట్రాలలో అక్కడ పెద్దగా లేకపోయినా వారు చాలా గొప్పగా ఎడ్వర్ టైజ్ చేస్తూవుంటారు. తద్వారా వారు చాలా డబ్బు సంపాదిస్తున్నారు. గత అసెంబ్లీ టర్మ్‌లో మేము ఎస్టిమేట్స్ కమిటీలో కేరళ వెళ్లాము. ఏ రైల్వే స్టేషన్‌లో చూచినా కేవలం బీచ్ గురించిన ఎడ్వర్ టైజ్‌మెంటే బహుశా చాలా గొప్పగా వుంటుందని వెళ్లాము. నిజమే, చాలా చక్కగా వుంది. అందంగా, ఆహ్లాదకరంగా వుంది. కాని, భీమ్లీ దీనికి ఏవిధంగా తీసిపోతుందో విశాఖపట్నంలో భీమ్లీ డెవలప్ చేస్తే అది కేవలం బీచ్ కాకుండా తీసిపోదు. మినిస్టర్ గారు కూడా చూస్తే ఉంటారు. రెండవది—కొట్టాయం నుండి వచ్చిన తరువాత్ చెక్కడి నాయర్ కాంక్ష్యూవరీ అన్నారు. వన్యమృగాలు స్వేచ్ఛగా తిరుగుతూ నీళ్లు తాగుతాయి

అన్నారు. అక్కడినుంచి చెరియార్ లేక్‌లో మూడు గంటలు బోట్ పై తిరిగాము. వన్యమృగాలన్నారు, సింహాలు లేవు, ఏనుగులు లేవు చివరకు ఒక నక్క కూడా కనబడలేదు. ఒక్కొక్క ఎం. ఎల్. ఏ కి 150 రూపాయలు మాత్రం ఖర్చయింది. ఈ విధంగా వారు అక్కడ ఏమీ లేకపోయినా ఎడ్వర్ టైజ్ చేసి ఆకర్షిస్తున్నారు. ఏ రైల్వే స్టేషన్‌లో చూచినా కేరళ గురించి, మద్రాసు గురించి, సముద్రంలో కొట్టుకుపోయిన చెంపుల్ గురించి, మహాబలిపురం గురించి, ఒరిస్సాలో కోణార్క్ గురించి, అక్కడ సన్‌గాడ్ వున్నాడు అంటారు, అక్కడకు వెళితే సన్నా లేదు, గాడూ లేదు, సగంపడిపోయిన చెంపుల్ వుంది. మీరు శ్రీకాకుళం జిల్లాలోని అరసవిల్లి చూడండి. నిత్యం నైవేద్యం, పూజలు జరుగుతున్నాయి. అలాగే యింకా అనేక సుందరమైన ప్రదేశాలు యాత్రికులను ఆకర్షించేవి మనరాష్ట్రంలో వున్నాయి. రాయలసీమలో గండికోట వుంది. ఆది టూరిస్టు డిపార్టుమెంటువారి దృష్టికి వచ్చిందో, లేదోనాకు తెలియదు, చాలా చక్కని ప్రదేశం. అక్కడ కోట, వాలీ చాలా అందంగా వున్నాయి. దానిని కూడా టూరిస్టు డిపార్టుమెంటువారు షేర్ చెయ్యాలి, ప్రతి జిల్లా కేంద్రంలోనూ టూరిస్టు తిరగడానికి వెహికిల్స్ ఏర్పాటు చెయ్యాలి. ఎక్కువ మొత్తం కేటాయించి యాత్రికులను ఆకర్షించడానికి ప్రయత్నించాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న:—అధ్యక్షా, ఒక మనవి. ఈ డిబేటుపై వైండింగ్ అప్ మంత్రిగారి రిప్లయ్ దయచేసి సోమవారం ఉదయానికి వాయిదా వేయండి. ఏడు గంటలవరకు అని చెప్పి ఎనిమిది వరకూ వున్నామని పత్రికలవారుకూడా వ్రాసిపోయారు. అందువలన, దీనిని సోమవారం ఉదయం తీసుకోమని నా మనవి, ఆలోచించండి.

మిస్టర్ డెప్యూటీస్పీకర్:—ప్రోగ్రాం యిదివరకే ప్లేనత్రెడ్ అయిపోయింది కాబట్టి, తరువాత తీసుకోవ్వాలంటే కష్టమవుతుందేమో.

శ్రీ జి. లచ్చన్న:—సోమవారం సాయంత్రం కూడా మనము సమావేశమవుతామయ్యా.

శ్రీ కె. వి. ఆర్. యస్. పద్మనాభరాజు:—అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన వర్కు. ప్రభుత్వం చీరందరికిగురించి ఏమి చేస్తున్నదో ప్రజానీకానికి తెలియడం అవసరం. ప్రతిపక్షనాయకులు సూచించినవిధంగా సోమవారము ఉదయానికి వాయిదా వెయ్యడానికి నాకు అభ్యంతరంలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—వైండింగ్ అప్ మంత్రుల సమాధానాలు సోమవారం ఉదయానికి వాయిదా వేసి ఇంకా మాట్లాడే వారుంటే ఇవ్వండు పూర్తి చేద్దాం.

శ్రీ కె. వరసింహారెడ్డి:—అధ్యక్షా, సాంఘిక సంక్షేమానికి ఇదివరకు 7-50 p. m. ఖర్చు చేస్తున్న డబ్బు కంటె కొంత ఎక్కువగా కేటాయించడం జరిగినందుకు

సంతోషదాయకమే. వాస్తవానికి పీటి అమలులో జరుగుతున్న పొరపాట్లు గురించి కొన్ని సూచనలు చేయదలచుకున్నారు. వెనుకబడిన తరగతులకు, షెడ్యూల్డు కులాలక, స్త్రీలకుమాత్రమే, షెడ్యూల్డుట్రైబ్స్‌కు కార్పరేషన్లను ఏర్పాటు చేసారు వారు 20శాతము మార్జిన్ మనీ ఇస్తామని మిగతా 80శాతం బాంకులనుంచి ఇప్పిస్తామని అన్నారు. నిజానికి ఈ స్కీములన్నీ బాంకుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడి పని చేస్తున్నాయి కార్పరేషన్లపై ఆధారపడి పని చేయడం లేదు. బి. సి. కార్పరేషను ను-చి 126415 మంది! మార్జిన్ మనీ ద్వారా అప్పులు ఇప్పించామని ఇందులో అంటున్నారు నా అనుమానం ఏమిటంటే పీటిలో బాంకులు 80 శాతం ఇచ్చినవి ఎన్ని ఉన్నాయని. నాకు తెలిసినంతవరకు చాలా సందర్భాలలో మార్జిన్ మనీ శాంక్షన్‌చేసారు. కాని బాంకులనుంచి లోన్ రావడం లేదు. ప్రతి కార్పరేషలోను మార్జిన్ మనీ ఇస్తున్నారు. బాంకులనుంచి లోన్స్ లేవు. నాగార్జునసాగరు గ్రామీణ బాంకువారు ఎన్నో గ్రామాలలో బ్రాంచీలు పెడుతున్నారు. వారు కొంతవరకు పని చేస్తున్నటికి డిఐఆర్ లేకుండా, జాతీయం చేసిన బాంకులలో 4 శాతం ఉంటే ఇక్కడ 16 శాతం ఇంటరెస్టు కావడం వల్ల పేదవారికి లాభం కలుగడం లేదు. ఇందులో కూడా ఎదైనా ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను. పట్టణాలలోను గ్రామాలలోను ముస్లిములు చాలామంది ఉన్నారు రిక్షా వర్కర్లుకూలున్నారు. వారిలో హరిజనులు, గిరిజనులు కంటె వెనుకబడిన వారున్నారు. వారిలో రు. 1500లు ఆదాయం లోపు వారికి బి! కార్పరేషను నుంచి అవసరమైన లోన్స్ ఇప్పించాలని కోరుతున్నాను. నేద్యపు భావులకు సంబంధించి కమ్యూనిటీ ఇరిగేషను భావులకు హరిజనులకు ఈనాం భూములకు ఇస్తాం అన్నారు. సంతోషం మనవద్ద ఈనాం భూములు హరిజనులకేకాక చాలా కుమ్మరి, కమ్మరి అనేక మందికి ఉంటాయి. తెలంగాణా ప్రాంతంలో వీరందరికి వేరే అవకాశం లేదు కనుక వీరికి కూడా నేద్యపు భావులకు ఇప్పించాలని కోరుతున్నాను. వారికి విద్యుచ్ఛక్తికి కూడా ఇప్పించాలని కోరుతున్నాను. కమ్యూనిటీ భావులు ఎన్నో మంజూరు చేసారు. వాటికి ఎలక్ట్రిసిటీ ఇవ్వడం లేదు. మిగతా కులాల వారికి ఈనాం భూములకు కమ్యూనిటీ భావులకు ఇవ్వాలని కోరుతున్నాను. ఇండ్ల స్థలాల విషయం. పట్టణాలలో ఎంత జాగా ఇస్తున్నాం? 100 గజాల జాగాలో మంచి బిల్డింగ్ కట్టుకోవచ్చును. ఎకరానికి 40 మందికి ఇండ్ల స్థలాలు ఇవ్వవచ్చును. ఇప్పుడు ఎకరానికి 10 మందికే ఇస్తున్నారు. ఐదు సెంట్ల చొప్పున ఇచ్చి మిగిలింది సమిష్టిగా వదిలిపెడుతున్నారు. ఈ విధంగా 80 మందికి ఇవ్వాలంటే మూడు ఎకరాలు తీసుకుంటున్నారు. మధ్య ఒకటిన్నర ఎకరాలు మాత్రమే ఇండ్లు కడుతున్నారు. మిగతాది కమ్యూనల్ పర్పస్ కోసం వదిలిపెడుతున్నారు. ఈ విధంగా హరిజనులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేటికి గ్రామాలలో మిగతా వెనుకబడిన వారికి కూడా ఇండ్ల స్థలాలు లేనివారు చాలామంది ఉన్నారు. ఈ విధంగా ఎకరం పది మందికి ఇచ్చే బదులు ధనంతి జాగా ఇచ్చినట్లయితే ఎకరానికి 80 మందిని ఎకమడేట్ చేయవచ్చును.

10 సెంట్లు సమిస్టిగా వదల వచ్చును. ఈ విధంగా మార్పు చేయాలి. భోన్‌గిరి చిన్న పట్టణం. ఇండ్ల స్థలాల సమస్య అక్కడ తీవ్రంగా వుంది. 200 మందికి జాగా ఇవ్వాలంటే 24 ఎకరాలు ఎక్వయిర్ చేయడానికి ప్రపోజల్ పెట్టారు. మునిసిపల్ రేటు ప్రకారం గజానికి రు 10-20 లుంటే ఎన్ని లక్షల రూపాయలు కావాలో ఆలోచించండి. పట్టణాలలో లౌన్‌షిప్‌లలో ఎంత జాగా ఇస్తే సరిపోతుందనుకుంటున్నారో గ్రామాలలో కూడా అదే విధంగా వర్తింపచేయాలని కోరుతున్నాను. ఇండ్ల స్థలాల విషయంలో మనం ఇచ్చినప్పటికి కేసులు హైకోర్టు వరకు పోతున్నాయి. ఇక్కడ ఎన్ని లంబాడీ తండాలున్నాయో తమకు తెలుసు. వారికి చిలకలలోను గ్రామ కంఠాలలోను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. గ్రామాలలో ఇండ్ల స్థలాలను హరిజనులకు మిగతా వెనకబడిన వారికి ఇచ్చే నిమిత్తం ఒకచోటనే ఎక్వయిర్ చేసి ఒక్కొక్కరికి పది సెంట్లు కాకుండా 3-4 సెంట్లు చొప్పున ఇచ్చినట్లయితే ఎకరానికి 30 మందికి ఇవ్వవచ్చును. అందులోనే రోడ్లకు కమ్యూనిటీ బావులకు ఇవ్వవచ్చును. హాస్టలు విషయం. హరిజనులకు బాలికల హాస్టల్సు వేరే ఏర్పాటు చేస్తున్నారు. వెనుకబడిన కులాలలోని బాలికలకు కూడా వేరే హాస్టల్సు ఏర్పాటు చేస్తే బాగుంటుందని నేను అనుకుంటున్నాను రిజర్వేషన్లను తప్పకుండా ఉండాలి. ఒక స్టేజికి పోయిన తరువాత ప్రొఫెషనల్ కోర్సులు వచ్చినప్పుడు ప్రమోషను విషయం వచ్చినప్పుడు ఆదాయం చూడాలి కాని రిజర్వేషన్లు ఉండాలి. ఎక్కడైనా రు.750లు లోపల ఆదాయం వారు అని పెట్టండి బిసి రిజర్వేషను విషయంలో ఆదాయం పెట్టి ఆ లోపల ఉన్న వారికి రిజర్వేషన్లు అంటే న్యాయం అవుతుంది. నేను డాక్టరును, ఐనా కొడుక్కి రిజర్వేషను కావాలి నేను పెద్ద ఆఫీసరును ఐనప్పటికి నా కొడుక్కు రిజర్వేషను కావాలి అంటే పేదవారిని అణగద్రొక్కినట్లు అవుతుంది. కనుక ఆర్థికంగా సీలింగు పెట్టాలని కోరుతూ విరమిస్తున్నాను 8-00 p. m.

Mr. Dy. Speaker:—Now the House stands adjourned till 8-30 a.m. on Monday the 11 September. 1978.

(The House then adjourned till 8-30 A. M. on Monday the 11th September, 1978).